Vol. X

No. 2

13th November, 1981.
(Friday)
22 Kartik, 1903 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

PAGES

Oral Answers to Questions. .. 133

Short Notice Questions and Answers. .. 157

Matters under Rule 329:

Lathi charge by the police in the pricincts of Shrine of Lord Venkateswara, Tirupathi, during Brahmotsavam. .. 159

Calling Attention to Matters of Urgent Public Importance:

Impending danger of collapse of Karamchedu road bridge in Chirala Taluk. 175

Papers Laid on the Table. 176

Papers Placed on the Table:

(1) Decisions of B.A.C. 177

(2) Copy of Memorandum of understanding executed by the State Government with the Chairman, Zauri Agro Chemical Ltd. 177

(3) Discussions with representatives of Reserve Bank of India in connection with cyclone. 177

Government Bills:

(1) The Andhra Pradesh Public Property (Prevention of Destruction and Loss) Bill, 1981. 178

(2) The Andhra Pradesh Marriages Validation (Repeal) Bill, 1981. 178

(3) The Andhra Pradesh places of Public Resort (Extension and Amendment) Bill, 1981. 178

(4) The Hyderabad Municipal Corporations (Second Amendment) Bill, 1980. 179

(5) The Andhra Pradesh Local Authorities [illegible] Bill, 1980. 179

(Contd. [illegible])

[illegible]

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Deputy Speaker : | .. | Sri A. Eswara Reddy |
| Panel of Chairmen: | | 1. Smt. D. Indira.<br>2. Sri B. Gnanaprakasam.<br>3. Sri C. Narayana Reddy.<br>4. Sri G. Mallikarjuna Rao.<br>5. Sri Poola Subbaiah.<br>6. Sri P. Janardhan Reddy. |
| Secretary : | .. | Sri E. Sadasiva Reddy. |
| Joint Secretary : | .. | Sri D. L. Narasimham. |
| Deputy Secretary: | .. | Sri M. Ramanadha Sastry. |
| Assistant Secretaries: | .. | 1. Sri S. Purnananda Sastry.<br>2. Sri Md. Ghouse Khan.<br>3. Sri T. L. Balaram.<br>4. Sri M. Viswanatham.<br>5. Sri J. V. Ramana Murthy.<br>6. Sri P. Bashaiah.<br>7. Sri A. V. G. Krishna Murthy.<br>8. Sri M. V. Hanumantha Rao.<br>9. Sri K. Seshaiah. |
| Chief Reporter: | .. | Sri Habeeb Abdur Rahman. |

CONTENTS — (Contd.)

PAGES

Short Discussion on:

Fixing of remunerative prices to Agricultural commodities and opening of purchasing centres by F.C.I. or by State Civil Supplies Corporation. .. 179

Government Bills:

(1) The Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1981. .. 222

Messages from the Council. .. 229

Government Bills. (Contd.)

(2) The Vijayawada Municipal Corporation Bill, 1981. .. 231

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Eigth Day of the Ninth Session of the
Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 13th November, 1981.

The House met at Half-past Eight of the Clock

(MR. DEPUTY SPEAKER IN THE CHAIR)

## ORAL ANSWERS TO QUESTIONS

### Laying of Railway Line from Tirupati to Tirumalai Hills

61—

*8755-Q.—Sri A. Mohan Reddy (Thamballa Palli):—Will the Minister for Roads & Buildings be pleased to state :

(a) whether the Government are considering to recommend to Central Government to lay a Railway Line from Tirupati to Tirumalai Hills; and

(b) if so, the present stage?

(రోడ్లు, భవనాల శాఖ మంత్రి) శ్రీ దివి కొండయ్య చౌదరి :—

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

### Loss to Fisheries Corporation

62—

*8767—Q.—Sri G. Mallikarjuna Rao (Gurzala) :—Will the Minister for Fisheries be pleased to state:

(a) whether it is a fact that the Fisheries Corporation is ruuning on loss;

(b) if so, the amount of loss being incurred ;

(c) the reasons therefor; and

(d) the steps being taken by the Government thereon?

---

* An asterisk before the name indicates confirmation by the Members.

Minister for Fisheries (Sri G. Rama Swamy):—

(a) Yes, Sir.

(b) Year wise cash and depreciation losses are as under:

| Year | Cash loss (Rs. in lakhs) | Depreciation (Rs. in lakhs) | Total (Rs. in lakhs) |
|---|---|---|---|
| 1974–75 | 1.97 | 1.23 | 3.20 |
| 1975–76 | 4.88 | 3.91 | 8.79 |
| 1976–77 | 14 29 | 14.22 | 28.51 |
| 1977–78 | 45.23 | 17.42 | 62.65 |
| 1978–79 | 19.78 | 15.37 | 35.15 |
| 1979–80 | 33.88 | 13.66 | 47.54 |
| Grand total | 120 03 | 65.81 | 185.84 |

(c) The main reasons for losses are increase in overhead charges, losses in export and domestic Marketing activity establishment of Ice Plants, Freezing Plants and Boat Building Yard.

(d) The Corporation has been directed to undertake the unit-wise financial analysis to pinpoint which of them and to what extent they have been contributing to the losses and to take appropriate action to revamp the Corporation to carryout the responsibilities entrusted to it.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— అధ్యక్షా మంత్రిగారి సమాధానం చదువుతూ లాసెస్‌లో ఎస్టాబ్లిష్‌మెంటు ఆఫ్ అయిస్ ఫ్యాక్టరీ గురించి అన్నారు. ఈ సహకార సంస్థలయొక్క మెంబర్ షిప్ ఎంత?

Sri G. Ramaswamy:— The whole point is this - the Corporation is not created to have profits. This is created only to help the fishermen, to give a support price because they are most exploited people by the monopolist companies. After the creation of the Corporation in 1974, it is in a position to protect the interests of the fishermen by offering support price; it has created a huge network of icing plants, freezing plants and other facilities. If these are not there the big companies will purchase at a low level. ఈ అయిస్ ప్లాంట్సు, ఫ్రీజింగ్ ప్లాంటులు మరియు పడవల నిర్మాణ క్షేత్రాలు నెలకొల్పడానికి యీ ఖర్చు అయింది. ఇంతకు ముందు ఫిషరీస్ డిపార్టుమెంటులో ఉండే యీ అయిస్ ఫ్యాక్టరీస్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అయింది. ఫిషర్ మెన్‌కు ఫిష్ సప్లయి చేయడంలో మార్కెటులో ఉండేదానికంటే తక్కువ రేటుకు ఇవ్వడం వల్ల వారికి హయ్యర్ ప్రయిస్ వస్తున్నది.

శ్రీ జి. మల్లికార్జునరావు :— కార్పొరేషన్ ప్రతి సంవత్సరం 1974 నుంచి చూస్తే నష్టం మాత్రం ఇంక్రీజ్ అవుతున్నది నష్టం అనేది వారు చెప్పిన పాయింట్స్ కాకుండా ఫిషర్ మెన్ దగ్గర నుంచి తీసుకొనే రేట్ ఏమిటి? ఎక్స్‌పోర్టు రేటు ఏమిటి? ఇంత నష్టం రావడానికి ఉన్న తేడా ఏమిటి? 8-40 a. m.

శ్రీ జి. రామస్వామి :— నష్టాలు యింక్రీజ్ అవుతున్నాయి. 1977-78 లో నష్టం రు. 45 లక్షలు. 1978-79లో 19 లక్షలు., 1978-80లో 33 లక్షలు. ఏ విధంగానైనా ఫిషర్ మెన్‌కు అవకాశాలు యివ్వాలి. ఇప్పుడు 82 రూపాయలు కార్పొరేషన్ రేట్ యిస్తున్నది. మామూలుగా ప్రైవేటు వారు కొనేటప్పుడు 60, 65 రూపాయల కంటె ఎక్కువ యివ్వడం లేదు. సపోర్టింగ్ ప్రైస్ కార్పొరేషన్ 82 రూపాయలు యిస్తున్నది. అలాగే ప్రైవేటు వారు యివ్వాలని కార్పొరేషన్ క్లైండ్ చేసి 82 రూపాలు వచ్చేటట్లు చూస్తున్నది.

శ్రీ జి. మల్లికార్జునరావు :—82 రూపాయలకు తీసుకొన్నప్పుడు కార్పొరేషన్ ఎంతకు అమ్ముతున్నది?

Sri G. Ramaswamy:— The Corporation is not for profit. It is only to help the fishermen this Corporation is created

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :— చిన్న చేపలు నీళ్ళలో వేస్తే పెద్ద చేపలు అవుతాయి. లాసెస్ పెరిగిపోతున్నవి. కార్పొరేషన్‌కు లాసెస్ రావడానికి వారు ఓరల్‌గా చెప్పిన కారణం, చదివిన కారణం వేరు వేరుగా ఉన్నాయి. చదివిన కారణాలలో సపోర్టింగ్ ప్రైస్ యివ్వడం. ఓవర్ హెడ్ చార్జెస్ పెరగడం, ఫ్రీజింగ్ ప్లాంట్ పెట్టడం వల్ల ఈ లాసెస్ వచ్చినట్లుగా చెప్పారు. కార్పొరేషన్‌లో ఉండగా ఓవర్ హెడ్ చార్జస్ పెరిగినందువల్ల ఫిషర్ మెన్‌కు వచ్చే లాభం లేదు. కోటి రూపాయల చిల్లర నష్టం వచ్చింది. ఇంకా నష్టం రాదనే గ్యారంటి ఏమి లేదు. దీని కోసం హౌస్ కమిటి నియమిస్తారా? 82 రూపాయలు ఫిషర్ మెన్‌కు యిచ్చే రేట్. వీరు ఎంతకు అమ్ముతున్నారు?

శ్రీ జి. రామస్వామి :—కొనడం అమ్మడం కాదు. ఫిషర్ మెన్‌కు లాభం ఏవిధంగా జరుగుతుందనేది తప్ప కార్పొరేషన్‌కు లాభం రావాలని కాదు, కార్పొరేషన్ స్టార్ట్ చేసినది. సపోర్టింగ్ ప్రైస్ కావాలంటే ఫ్రీజింగ్ ప్లాంట్ చేయాలి, బోట్ బిల్డింగ్ యార్డ్ మెయిన్‌టెయిన్ చేయాలి. లేకపోతే ఫిషర్ మెన్ ఎక్స్‌ప్లాయిట్ అవుతారు. నో ప్రాఫిట్ నో లాస్ బేసిస్ మీద నడపాలనే ప్రయత్నాలు చేసుకుంటూ వచ్చినప్పుడు సపోర్టింగ్ ప్రైస్ యిచ్చినప్పుడు తగ్గుకుంటూ వస్తున్నది గాని ఎక్కువ రావడం లేదు.

Sri M. Venkaiah Naidu:—What is the price they are offering and what is the price at which they are selling?

Sri G. Ramaswamy:—I am trying to explain to the hon. Member that we are purchasing for Rs 82 and the cost of personel will be added to it and that will be the price In spite of the slump in the export prices we are offering the price The fishermen are happy and the Corporation is not getting any profit.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు (వుయ్యూరు):—ఫిషర్ మెన్‌కు హెల్ప్ చేసే ఉద్దేశ్యంతో పెట్టాము అన్నారు. ఈ సంస్థ 10 కాలాల పాటు ఉపయోగపడాలంటే — కోటి 20 లక్షల రూపాయలు నష్టం వస్తే హైదరాబాద్‌లో కల్పలత సూపర్ బజార్ లాగా దీనిని మూసివేయవలసి వస్తుంది. ఈ చెప్పిన నష్టాలు రావడానికి కారణాలు క్షుణ్ణంగా పరిశీలించడానికి హౌస్ కమిటి వేసి స్టడి చేయవలసిన అవసరం వున్నది. ఇద్దరు గౌరవసభ్యులు అడిగినప్పటికి కొనేది ఎంతకో, అమ్మేది ఎంతకో సమాధానం చెప్పడం లేదు. వారి చేత సమాధానం చెప్పించాలని కోరుతున్నాను.

Sri G. Ramaswamy :—The Fisheries corporarion is one of the competitors and there are big companies in the fisheries industry; it calls all the companies every week, reviews the position and fixes the price. If this Corporation is not there the fishermen will be exploited and the world market prices are falling. The fishermen are not exploited by the Corporation. The working charges will be added and then the sale price will be fixed. There is no profit involved and the Corporation is not getting profits. It is working on a no-loss no-profit basis.

శ్రీ పూల సుబ్బయ్య :—మంత్రిగారు కాకినాడ పోయి చూసి వచ్చారో లేదో నాకు అర్థం కావడం లేదు. నేను స్వష్టంగా రెండు సార్లు కాకినాడ పోయినప్పుడు ఫిషరీస్ కార్పొరేషను చూచాను. వారి విషయం తెలిసినది. వీరు ఫిషరీస్‌కు సహాయం చేస్తున్నారా అని అడుగుతున్నాను. అవతల ప్రైవేటు వారు ఎక్కువ యిస్తున్నారు. మంత్రిగారు కార్పొరేషన్ వారు 81 రూపాయలు యిస్తున్నారని, ప్రైవేటు వారు 65 రూపాయలు యిస్తున్నారని అన్నారు. రొయ్యలు ఉన్నాయి. రొయ్యలకు జపాన్, అమెరికా యితర దేశాలకు పెద్ద మార్కెట్ వున్నది వీరు తక్కువ రేట్ యిస్తున్నారు. ప్రైవేటు వారు ఎక్కువ ధర యిస్తూ వారే కొంటున్నారు. నష్టం రాక లాభం ఎలా వస్తుంది? నేను వాడరేవు వెళ్లి చూసి వచ్చాను. ఫిషరీస్ కార్పొరేషన్ కొనడానికి డబ్బు లేదని చెపుతున్నారు. వీరు ఎక్కువ డబ్బు యిచ్చినట్లయితే ఫిష్ వీరికే ఎక్కువ వచ్చేవి. ఎక్కువ ఆదాయం వచ్చేది. దాని ఫంక్షనింగ్ లోపభూయిష్టంగా వున్నది. ఫిషర్ మెన్‌కు సహాయం చేయాలంటే మంత్రిగారు హౌస్ కమిటి వేయడం ఒక్కటే మార్గం.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి: —పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటిలో గౌరవ సభ్యులు సభ్యులుగా ఉన్నారు. కార్పొరేషన్ జూరిస్‌డిక్షన్ అంతా వారికి వున్నది. పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటి వారు వెంటనే ఫిషరీస్ కార్పొరేషన్ ఎగ్జామిన్ చేయమనండి. కాకినాడ పొమ్మనండి. ఎంటైర్ సిస్టమ్‌ను ఎగ్జామిన్ చేయండి. They have got a right to examine and they have got a right to make a recommendation.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటి అల్‌రెడి షెడ్యూల్ అయి వున్నది. హౌస్ కమిటి వేయడానికి మీకేమి అభ్యంతరం?

శ్రీ ఇ. అయ్యప్పరెడ్డి :— పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీకి కంప్లీట్ జూరిస్‌డిక్షన్ వున్నది. పి.యు.సి. యింకొక సబ్ కమిటి వేసుకొని దీనిని ఎగ్జామిన్ చేయవచ్చు. హౌస్ కమిటీకి ఉండే పర్పస్ అంతా పబ్లిక్ అండర్ టేకింగ్స్ వారు ఎగ్జామిన్ చేయవచ్చు. త్రిమాన్ కమిటి ఏర్పాటు చేసుకొని ఎగ్జామిన్ చేస్తారు.

శ్రీ కె. గోవిందరావు :— విశాఖపట్టణం, కాకినాడ వీటిలో ఈ కార్పొరేషన్ పని చేస్తున్న తీరు చూసినప్పుడు నష్టాలు వచ్చినటువంటిది వేరే ఎగ్జామిన్ చేయకుండానే కనిపిస్తున్నది. ప్రైవేటు కంపెనీస్ ఎక్స్‌ప్లాయిట్ చేస్తుంటే ప్రాన్స్ గాని, ఫిష్ గాని వేరే వారు కొంటున్నప్పుడు కొనుగోలు చేయడానికి కాంపిటిటర్ గా ముందుకు రాకుండా ఉండడమే నష్టం రావడానికి కారణంగా కనిపిస్తున్నది. ఎంతో లాభాలు రావలసింది నష్టంవస్తున్నది. ఇతర ప్రైవేటు వారికి లాభాలు వచ్చేటట్లుగా చేస్తున్నది తప్ప యింకొకటి కాదు.

Sri G. Ramasamy :— Because of the Corporation only they are giving the support price; otherwise the private people were fully exploiting the fishermen and I would like to assure the hon. Members these things are only because of the infrastructure created by the Corporation. If you do not have the infrastructure, then we cannot compete with them; if we do not have the processing plant, de-freezing and ofher plants we cannot stand in competitiOn. That is the whole point. The Corporation is only to help the fishermen.

శ్రీ ఇ. సుబ్బారావు :— నా కాన్‌స్టిట్యుయన్సిలో 10 వేల మంది ఫిషర్ మెన్ ఉన్నారు. ఫిషింగ్ హార్బరు కూడ కట్టారు. నిజామ్ పట్టణం, కొత్త పల్లిలలో 10 వేల మంది ఉన్నారు. కార్పొరేషన్ కొనడం లేదు. ప్రైవేటు వారు 82 రూపాయలకు కొనాలి అంటున్నారు కాని ప్రైవేటు వారు 72 రూపాయలకు కొంటున్నారు. ఫారెన్ ఎక్స్‌పోర్టు ప్రైవేట్ కంపెని వారికి కాన్సిల్ చేసి కార్పొరేషన్ వారే పంపించినట్లయితే నష్టం రాదు అని చెప్పుతున్నాను.

Sri G. Ramaswamy :— The hon. Member is saying that the private people are giving a lower price and the Corporatton is not competing. The Corporation is a competitor and it is because of the corporation the private entrepreneurs are coming to terms.

**Bull and Goat Slaughter Houses in Heart of the City of Vizag.**

60—

*8034–(B) Q. Sarvasri N.S.N. Reddy (Visakhapatnam) & M.Venkaiah Naidu (Udayagiri) :—Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that Bull and Goat slaughter houses in Visakhapatnam Municipal Corporation are situated in the heart of the city;

(b) whether there is any proposal to shift them; and

(c) if so, the stage at which it stands?

మున్సిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఉపమంత్రి (శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్) :— (ఎ) ఔనండి.

(బి) ఔనండి.

(సి) విశాఖపట్నం మునిసిపలు కార్పొరేషను తగిన స్థలం కోసం చూస్తున్నది. 1981-82 బడ్జెటులో ఇందు నిమిత్తం రూ. 3.00 లక్షలు కేటాయించడం జరిగింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, యీ ప్రశ్న వేసినాయన మేయరు అయినాడు కాబట్టి ఆయన ఆ విషయం చూస్తారు అనుకుంటాను. హి విల్ చెక్ అప్ ఇట్. అయితే, విశాఖపట్నం దగ్గర స్థలం దొరకడం కష్టం. అందువలన, ప్రభుత్వం తన పలుకుబడిని వుపయోగించి వీలయినంత త్వరలో మంత్రిగారు కార్పొరేషన్‌కు స్థలాన్ని యిప్పించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :— నేను ఇంతకుముందు యిచ్చిన జవాబు వ్రాత పూర్వకంగా వచ్చినటువంటిది. అయితే, మొన్న మా మేయరుగారు ఫోన్ చేసి-ఇంతకు పూర్వంవారు, నేను చూసిన స్థలం యిప్పుడు ఖరారు చేశామని చెప్పారు. అందుచేత, వెంటనేపని ప్రారంభ మవుతుందని మనవి జేస్తున్నాను.

శ్రీ ఇ. సుబ్బారావు :— ఈ స్లాటర్ హౌసెస్‌లో ఎద్దులను దొంగతనంగా తోలుకు వెళ్ళికోస్తున్నారు. అందువల్ల రైతులకు నష్టం వస్తున్నది. ఆ ఎద్దు ఎక్కడ నుంచి వస్తున్నదో విలేజ్ ఆఫీసర్ నుంచిగాని, ఆర్.ఐ. నుంచి గాని సర్టిఫికేటు లేనిదే కొయ్యడానికి వీలుకాదనే పద్ధతి ప్రవేశపెడతారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— అది వెయిట్స్ అండ్ మెజర్స్ వారు చూస్తారు, యీ శాఖకు సంబంధం లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ఈ మత్స్య ప్రెస్‌లో చూశాము-మీట్ కార్పొరేషన్ అన్నారు. ఈ మాంసం కోసి కార్పొరేషన్ వారికి అప్పగించడం-దీనివలన యీ వృత్తిలో వున్నవారు నిరుద్యోగులయ్యే ప్రమాదం వుంది. అందుచేత, దీని గురించి ఏమైనా ఆలోచన వుందా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— దానికి సంబంధ మేమీ లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— స్టేట్ అంతటికీ సంబంధించినది మీట్ కార్పొరేషన్. అటువంటి ప్రపోజల్ ఏమైనావుందా?

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :— అదేమీ లేదు.

Scheme for Utilisation of Krishna and Godavari Waters

64—

*8034-(O)-Q.-Sri Srinivasa Rao :— Will the Minister for Major Irrigation be pleased to state :

(a) whether Sri M. Gopal Rao Ex. Chief Engineer (PWD) and Ex-Chairman Andhra Pradesh Construction Corporation has submitted a scheme to the Chief Minister on proper utilisation of Krishna and Godavari river waters :

(b) whether a copy of it be placed on the table of the House: and

(c) whether the state Government considered the schemes and the action taken on it ?

పెద్ద తరహా నీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ జి. వి. సుధాకరరావు): —
(ఎ) అవునండీ.

(బి) (సి) ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ నివేదికను శ్రీ ఎమ్. గోపాలరావు గారి చేత తయారు చేయించలేదు. ఆయన ఈ పథకాన్ని ప్రజల పరిశీలన కోసం తయారు చేశారు. సాధారణ స్వభావం గల ఈ పథకం పట్ల ఆసక్తి కలిగిన వారెవరైనా నేరుగా శ్రీ ఎమ్. గోపాలరావుగారి నుండి దీనిని పొందవచ్చు. కాబట్టి పథకపు ప్రతిని సభా సమక్షంలో వుంచే సమస్య ఉత్పన్నం కాదు. అయితే, రాష్ట్రానికి సంబంధించిన సాధారణ విషయాలను గురించి ఎవరైన నిపుణుడు గాని, విషయావగాహన గల సమర్థుడైన వ్యక్తి గాని ఎట్టి పథకాన్ని లేదా, ప్రతిపాదననైనా సమర్పించుకోదలచుకుంటే ప్రభుత్వం స్వాగతం పలుకుతుంది. అట్టి సూచనలను ప్రభుత్వం పరిశీలించగలదు. అదే విధంగా పై పథకాన్ని ఇప్పుడు పరిశీలిస్తున్నది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—గోపాలరావు గారిచ్చిన రిపోర్టు ప్రభుత్వానికి అందిందా ?

శ్రీ జి. వి. సుధాకరరావు :—ముఖ్యమంత్రిగారికి ఒక కాపీ యిచ్చారు. నాకు కూడా ఒక కాపీ యిచ్చారు. మీకు కూడా ఒక కాపీ కావాలంటె పంపుతాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—సంతోషం, ఒక కాపీ లైబ్రరీలో పెట్టించండి, అందరూ చదువుకోవడానికి వీలవుతుంది. ఈ కృష్ణా గోదావరి జలాలను సక్రమంగా వినియోగించడం విషయంలో ఎవరు ఎటువంటి సూచన యిచ్చినా ప్రభుత్వం వెల్‌కం చేస్తుంది, అన్నారు. సంతోషం. వారిచ్చిన సూచనలపై చీఫ్ ఇంజనీరు, ఇతర అధికారులతో డిస్కషన్స్ స్టార్టు అయినవా, లేకపోతే, వీలయినంత త్వరలో చేస్తారా ?

శ్రీ జి. వి. సుధాకరరావు :— ఈ రిపోర్టును గురించి చీఫ్ ఇంజనీరుగాని, ఏ కమిటీగాని పరిశీలించవలసిన అవసరం లేదు ఎందుకంటే, యిది జనరల్ సమస్య. ఆయన రిజినల్ గ్రిడ్ సిస్టమ్ గురించి వ్రాశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కూడా అదే ధోరణిలో ఆలోచిస్తున్నది. దస్తూర్ స్కీము, గార్ లెండ్ స్కీము, ఇరిగేషన్ పర్‌స్పెక్టివ్స్ అని ఉత్తర, దక్షిణ నదుల భాగాలను కలపడానికి అనేక స్కీములు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం యీ మధ్య కాన్‌స్టిట్యూషన్‌ను కూడా సవరించడం జరిగింది. కంకరెంట్ లిస్టులో

చేర్పడం జరిగింది. అందువలన దీన్నిగూర్చి వారు కూడా చెయ్యడానికి అవకాశం వుంది. ఈ సందర్భంగా వాటర్ డెవలప్‌మెంట్ సొసైటీ అని కూడా యీ మధ్య ఒకటి రిజిష్టర్ చేశారు. అది మొత్తం దేశవ్యాప్తంగా ఇన్వెస్టిగేషన్ జరుపుతుంది. ఐతే, దీనిలో ఎన్ని నీళ్లు వస్తాయి అని గోపాలరావుగారు పది స్కీమ్సు గూర్చి చెప్పారు, ఇందులో కొత్తవి ఏమీ లేవు. ఇవి తీసుకుంటే కరువు ప్రాంతాలకు మనం నీరు యిచ్చే అవకాశం వున్నదని చెప్పారు.

శ్రీ ఎం. శ్రీనివాసరావు:— మంత్రిగారు సెలవిచ్చినట్లుగా, కృష్ణా-గోదావరి వాటర్స్‌ను సక్రమంగా వినియోగించి కరువు ప్రాంతాలకు నీరు అందించడం గురించిన పథకాన్ని వారు ప్రభుత్వానికి సమర్పించారు. దానిని అమలుజరపడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు ? స్పెసిఫిక్‌గా చెబితే బాగుంటుంది, ఎందుకంటే—తెలంగాణా, లెఫ్ట్ రాయలసీమ రెగ్యులేటర్‌కు నీళ్లు వస్తాయా, రావా మొదలయిన వాదనలు వస్తున్నాయి. కృష్ణా—గోదావరి వాటర్స్ విషయంలో యిటువంటి పథకాన్ని అమలుజరిపి నీరు సమృద్ధిగా లభ్యమయితే యీ రెండు ప్రాంతాలలోని పథకాలకు వినియోగించడానికి వీలవుతుంది ఇవన్నీ పరిశీలించి, దీనిని అమలుజరపడానికి తగిన చర్యలు తీసుకుంటారా ?

శ్రీ జి.వి. సుధాకరరావు:— గోపాలరావుగారు వారి రిపోర్టులో కొత్త విశేషమేమీ చెప్ప లేదు. వారిచ్చిన స్కీమ్సు అన్నీ కూడా, వారిచ్చిన ఐడియాస్ అన్నీ కూడా ఏదో ఒక సందర్భంలో అవి ప్రభుత్వ దృష్టికి వచ్చినవే, ప్రభుత్వ ఆలోచనలో వున్నవే. ఐనప్పటికీ, ఓవర్ ఆల్ స్కీముగా వచ్చే వంద సంవత్సరాలలో రావలసిన స్కీమ్సు వివరాలు నావద్ద వున్నాయి, సభ్యులకు ఓపిక వుంటే, వింటామంటే చెబుతాను. దాదాపు అటువంటివి 25 స్కీమ్సు వున్నాయి. నాగార్జున సాగర్-పూర్తయింది, లెఫ్ట్ కెనాల్-పూర్తయింది. రైట్ కెనాల్-అవుతున్నది. పోచంపాడుడామ్ అయిపోయింది, పోచంపాడు సౌత్ కెనాల్, నార్త్ కెనాల్, లోయెరు మానేరు, ఇల్లంపల్లి రిజర్వాయరు-యిది గోదావరిపై కరీంనగర్-వరంగల్లుల మధ్య వుంటుంది, లోయర్ మానేరు హైలెవెల్ కెనాల్, శ్రీశైలం డాం, శ్రీశైలం రైట్ అండ్ లెఫ్ట్ కెనాల్స్.

శ్రీ ఎం. ఓంకార్:—ఒక కాపీ, ఆ వివరాలకు సంబంధించినది, మాకు అందజేస్తే మేము చదువుకుంటాము....ప్రభుత్వం దానిని అధికారిక డాక్యుమెంటుగా కాకపోయినా, ఇన్‌ఫర్‌మేషన్ డాక్యుమెంటుగా యివ్వవచ్చు.

శ్రీ జి.వి. సుధాకరరావు:— ప్రభుత్వం యీ కాపీ వారికి పంపించాలంటే-గోపాలరావుగారికి దీనిపై కాపీరైట్ ఏమైనా వుందేమో చూడాలి. గౌరవ సభ్యులకు కాపీ కావాలని వారిస్తే, గోపాలరావు గారి స్వభావం నాకు తెలుసును కనుక, వారే స్వయంగా ఒక కాపీ తెచ్చి తమకు ఇస్తారు. Already the Government has appointed an Expert Committee to go into the question of availability of water and how the water should be allocated to various drought prone areas. In that Committee

Mr. Raja Rao, Secretary is the Chairman. In addition to him, Mr. Swamy, Mr. Srinivasa Rao, Mr. Ranganatha Swamy and Mr Sathyanarayana Singh are also there.

శ్రీ వి. శ్రీరంజనరావు — గోదావరిలో నీరు 10 శాతం మాత్రమే మనం వాడుకుంటున్నాము. మిగిలిన 90 శాతం సముద్రంలోనికి పోతున్నది. కృష్ణా నీటికి సంబంధించి రాయలసీమ గాని, మహబూబ్ నగర్ గాని ఇంకా ఎన్నో వ్యవహారాలున్నాయి. గోదావరి నీటిని కృష్ణలోకి మళ్ళించే పథకం ఇందులో ఉంది. దానిపై చర్య తీసుకుంటారా? 9–00 a. m.

శ్రీ జి. వి. సుధాకరరావు — వారు ఆ పథకాన్ని ఎది చేయాలి, జాగాలలో ఎన్ని రిజర్వాయర్లలోనికి గోదావరి నీరు తరలించుకోవాలో వారికి తెలిసే ఉండాలి. ఎందుకు ఇచ్చంపల్లి వద్ద డాము కట్టాలి. అక్కడ నుంచి డైవర్ట్ చేయాలి. తరువాత పోలవరం వద్ద డాము కట్టి డైవర్ట్ చేయాలి. అన్ని డాములు కట్టిన తరువాత డైవర్టు చేయాలి. అప్పుడు డైవర్టు చేయడానికి ఏ పరిత్వం ఉంటుందో తెలియదు. ఇప్పుడు తాత్కాలికంగా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక వారితో కుదిరిన ఒప్పందం ప్రకారం పోలవరం స్కీము ఉంది. దాని క్రింద నీరు డైవర్టు అవుతుంది. మొదట ఎడమ కాలువ పూర్తి అయిన తరువాత కుడి కాలువలో డైవర్షన్ వస్తుంది.

Three Urban Development Authorities for Twin Cities

65—

*8029–Q.–Sri B. Machender Rao (Secunderabad S. C.) :–Will the Minister for Urban Development Authorities be pleased to state:

whether there is any proposal to have Three Urban Development Authorities for Twin Cities of Secunderabad and Hyderabad ?

శ్రీ ఎస్. ఆళ్వారుదాసు :—లేదండీ.

శ్రీ బి. మచ్చేందర్ రావు — హైదరాబాద్ ఉభయ నగరాలను కలిపి భాగ్యనగర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ అని పేరు పెట్టడానికి కి బీకుకుల్ పా డెవలప్ మెంట్ అథారిటీ అని ఏర్పాటు చేసినట్లు పత్రికలలో వచ్చింది. అట్లాగే సికిందరాబాదు-మల్కాజిగిరి ప్రాంతానికి వేరే డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎస్. ఆళ్వారు దాసు — అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీని ఏర్పాటు చేయాలంటే చట్టంలోని నెం. 13 (1) ప్రకారం డెవలప్ మెంట్ ఏరియా డిక్లేర్ చేయాలి. నెం. 3 ( ) ప్రకారం డెవలప్ మెంటు అథారిటీని కాన్స్టిట్యూట్ చేయాలి. ఆ విధంగా చేసినది హైదరాబాదు అర్బన్ డెవలప్ మెంటు అథారిటీ. ఇప్పుడు భాగ్యనగర్ డెవలప్ మెంటు అథారిటీ అంటున్నాము. ఏ పట్టణానికి సంబంధించి అట్లా చేసినది కాదు. అందువల్ల వారి ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— పాత పట్టణ అభివృద్ధి కులి కుతుబ్ షా డెవలప్‌మెంటు అథారిటీ అని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రిగారి ప్రకటన పత్రికలలో వచ్చింది అందరమూ నిజమే అనుకున్నాము అందువల్లనే మచీందర్ రావు గారు ప్రశ్న అడిగారు. ఇప్పుడు మంత్రిగారు లేదంటున్నారు. ఇదేమిటో వివరిస్తారా ?

శ్రీ ఎస్. అళ్వారుదాసు:— పాత పట్టణ ప్రాంతం వెనుకబడి ఉందని చాలా రిప్రజెంటేషన్సు వచ్చాయి. అందుకై దానిని ఎట్లా అభివృద్ధి చేయాలన్న అభిప్రాయంతో ఒక కమిటీని కన్‌స్టిట్యూట్ చేశారు దాని ఆశయం ఏమిటంటే- To promote the Development of old city with emphasis on better civic amenities including communication, electricity, water supply, housing and drainage and also provision of education, recreation and market facilities which are the general functions of a civic body.

ఈ ఫంక్షన్స్ అన్నీ సివిక్ బాడీస్, అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీవి కావు.

Abolition of Court Fees

66—

*8587 Q.–Sri Vadde Sobhanadreshwara Rao (Vuyyur) :—Will the Minister for Law be pleased to state:

(a) whether the Central Government have proposed to abolish Court fees; and

(b) if so, the result thereof?

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :—(ఎ) అట్టి ప్రతిపాదనలు ఉన్నట్లుగా మన రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదు.

(బి) ఇది ఉత్పన్నం కాదు.

శ్రీ వి శోభనాద్రీశ్వరరావు:— కోర్టు ఫీజు చాలా ఎక్కువగా ఉందని పేదవారికి తక్కువ ఆదాయం కలవారికి చాలా ఇబ్బందిగా ఉంది అని దీనిని రద్దు చేయడం, లేదా తగ్గించే విషయం పరిశీలిస్తున్నామని మంత్రిగారు లోగడ బడ్జెటు సమావేశంలో చెప్పారు, అనేక సందర్భాల్లో అన్యాయానికి గురి అయిన వ్యక్తి కోర్టు ఫీజు కట్టుకోలేక న్యాయాన్ని పొందలేకపోతున్నాడు. వారికి తెలియనిది కాదు. మన రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ఫీజు రద్దు చేయాలని కేంద్రానికి రికమెండ్ చేసి వారు ఒప్పుకున్నా మానినా మనకు మనమే ఏదైనా మంచి చర్యలు తీసుకోడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి – శోభనాద్రీశ్వర రావు గారు పత్రికలలో చదివి ఉంటారు. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదన చేయలేదు. ఒక పార్లమెంటరీ కమిటీ మాత్రం కోర్టు ఫీజు రద్దు చేయాలని ప్రతిపాదన చేసింది, అంతకు

పూర్వమే మన రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ఫీజును సంస్కరించి సామాన్య పౌరునికి అందుబాటులో ఉండే పద్ధతిలో చేయాలని తీర్మానం చేసింది కేబినెట్ కూడా అప్రూవ్ చేసింది. రివైజ్డు కోర్టు ఫీజు చట్టం తయారు చేస్తున్నాము. వచ్చే సమావేశంలోనైనా తప్పకుండా ప్రవేశపెడతాము.

## Associated Glass Factory

67—

*8644-Q.–Sarvasri Ch. Rajeswara Rao (Sircilla), Poola Subbiah, D. China Mallaiah and S.R.T P.S. Veerapa Raju:—Will the Minister for Major Industries be pleased to state:

(a) whether it is a fact that it is proposed to amalgamate the Associated Glass Factory, a State Government undertaking with the Hindustan Sanitaryware and Industries Limited, Calcutta;

(b) If so, the reasons therefor; and

(c) The terms and conditions stipulated for amalgamation?

Minister for Major Industritries (Sri M. Baga Reddy) :—

Sir, Answer is laid on the Table of the House.

Statement placed on the Table of the House

(a) The associated Glass Industries, a joint sector Project of Andhra Pradesh Industrial Development Corporation, is proposed to be merged with the Hindustan Sanitaryware and Industries Limited, Calcutta.

(b) The working of the Company from its inception had been unsatisfactory resulting in heavy losses year after year. The total accumulated losses of the company upto June 1981 were of the order of Rs. 860 lakhs as against its paid up capital of Rs. 120 lakhs. The financing institutions led by Industrial Development Bank of India came to the conclusion that in view of the substantial funds required for the rehabilitation of the unit and also expertise necessary to run the unit efficiently and successfully, it would be necessary to change the management by induction of a suitable new party with necessary financial capacity and expertise in the line Glass Industry. It was further felt that nursing of this unit with uncertain prospects with further financial assistance and reliefs would not be prudent and the only course left to revive the sick unit was to get the involvement of some well established unit in the country through merger/take over. Accordingly, offers were called for from various parties. The institutions at a joint meeting approved the proposals of Hindustan Sanitaryware and Industries to merge the Associated Glass Industries with their company.

(c) The following are the main terms and conditions of taknig over of the Associated Glass Industries by the Hindustan Sanitaryware and Industries Limited as agreed to by the parties below:

HINDUSTAN SANITARYWARE INDUSTRIES

1. Restarting of the factory and employment of workers on lay off in stages and continued payment of lay off compensation till they are provided work.

2. Further investment of Rs. 825 lakhs by Hindustan Sanitaryware Industries (by way of tax savings under section 72-A of the Income Tax and their own funds) without asking further investment from State Government or any of the financial institutions.

3. Expansion of the present capacity of 20,000 tonnes per year to 40,000 tonnes per year under a scheme of modernisation/expansion.

4. Repayment of the loans due to the institutions, banks and Government as per terms agreed.

5. Releasing the Andhra Pradesh Industrial Development Corporation/Co-promoter from all the guarantee obligations towards the institutions and Bank.

I. D. B. I., I. C. I. C. I., I. F. C., AND A. P. S. F. C.

(i) To exchange equity shares of Rs. 10/- each in Associated Glass Industries in the ratio of 15 equity share of Rs. 10/- each of Hindustan Sanitaryware Industries for every 200 equity shares of Associated Glass Industries plus Rs. 3/- in cash per share payable in 3 equal annual instalments of Rs. 1/- per share after 3 years from the appointed date of merger i. e., 29th June 1981. The cash instalments will not carry any interest. Hindustan Sanitaryware Industries should agree to secure the instalment payments by ceding second charge on the existing and future assets of Associated Glass Industries.

(ii) To exchange preference shares of Rs. 100/- each in Associated Glass Industries in the ratio of 100% - 9.5% redeemable cumulative preference shares of the face value of Rs. 100/- each of Hindustan Sanitaryware Industries for every 200 - 9.5% redeemable cumulative preference shares of the face value of Rs. 100/- each of Associated Glass Industries. The shares would be redeemable between 12 and 15 years.

(iii). To waive the arrears of preference dividend till the date of approval for merger is received from High Court.

(iv). To fund arrears of interest up to 30-6-1981 on existing term loans to Associated Glass Industries at documented rate(s) and make it interest free and repayable in four equal annual instalments after a moratorium of 7 years from the appointed date of merger i. e. 29th June 1981.

(v) To waive penal interest accured upto 30–6–1981 on existing term loans to Associated Glass Industries.

(vi) To reschedule repayment of existing loans to Associated Glass Industries repayable in 7 years in half-yearly instalments after a moratorium of 4 years.

(vii) To grant interest holiday for 1 year i. e.. 1981–82 (from 1–7–1981 to 30–6–1982) on existing loans to Associated Glass Industries.

(viii) To grant interest moratorium for next 3 years (from 1–7–1981 to 30–6-1985). During this period, interest on the term loans shall accrue at document rates on the basis of simple interest The accrued interest as above shall be paid in the 5th, 6th and 7th year i. e. 1985–86, 1986-87 and 1987–88 along with the current interest payable during those years. In the event of default in meeting the accrued interest instalments, the defaulted amounts will carry the current lending rate of interest prevailing at that time.

(ix) To waive right to convert a part of our loan into equity.

(x) All the institutions put together will have a right to appoint one nominee director on the Board of Hindustan Sanitaryware Industries. However, in case default is committed in payment of interest/principal or compliance with the provisions of the loan agreements entered into between Associated Glass Industries and the institutions, the institutions shall reserve the right to increase the number of nominee directors to two.

2. ANDHRA BANK:

(i) Waiver of interest, on interest if any, charged on Complex account and term loan.

(ii) Interest accrued on principal amount of Complex account and term loan shall be charged at 12½ p. a. on simple interest basis from inception. Interest so charged shall be funded interest-free and repaid in 4 yearly instalments after a moratorium of 3 years. In case of default in payment of instalment on due dates, interest at 12½% p. a. (simple basis shall be charged by the Bank on the defaulted instalments.

(iii) Existing term loan of Bank to be repaid in 4 years after a moratorium of 3 years.

(iv) Interest at 12.5% (simple interest basis) to be charged on term loans by Bank for a period of 3 years will be under moratorium. From the 4th years onwards, it will be paid in 4 yearly instalments.

(v) The irregular portion of the working capital will be converted into a working capital term loan with the following terms and conditions;

(a) First 3 years interest-free

(b) Repayable in 7 years in half-yearly instalments after a moratorium of 4 years at par with the existing term loans of institutions under the pakage deal; and

(c) Rate of interest shall be 13½ p. a. inclusive of tax from 4th year on simple interest basis.

(vi) Existing regular portion of cash credit will carry interest at 15% p. a inclusive of tax for the first 3 years period and the same would be reviewed thereafter.

(vii) The Bank shall provide necessary working capital limits to the Company with suitable reductions in the margins as may be applicable to sick units. Enhanced working capital facilities will carry interest at 15% p. a. for the first 3 years and it will be reviewed thereafter.

3. A. P. Industrial Development Corporation Ltd.

(i) Transfer of A. P. I. D. C.'s shareholdings in Associated Glass Industries on terms indicated para (i) above.

(ii) Waiver of interest accrued upto 20th June, 1981 on its loans.

(iii) Reduction in interest rate from 15% p. a. to 11% p. a. on its loans.

(v) To obtain reliefs regarding interest holiday and interest moratorium and payment thereof as indicated in para 1 (viii) above – (modified to the extent of 3 (iii) above), and repayment as in the case of other financial institutions.

4. Government of Andhra Pradesh:

(i) Waiver of overdue interest and interest to be accrued upto 30-6–1985 on loan of Rs. 40 lakhs.

(ii) Repayment of the loan of Rs. 40 lakhs (carrying interest at 11%) in 7 years after repayment of institutional loans i. e. from 1993 to 1999.

శ్రీ పూల సుబ్బయ్య:– ఈ సంస్థ ఎప్పుడు స్థాపించబడింది ? దీనికి నష్టం వచ్చింది కదా. అందుకు కారణాలు ఏమిటి ?

శ్రీ ఎం. బాగారెడ్డి:—ఈ సంస్థను 1972లో ఏర్పాటు చేసారు. దీనిని మొదలు పెట్టినప్పటినుంచి నష్టాలే వస్తున్నాయి. హంగేరియన్ కొలాబరేషన్‌తో దీనిని ఏర్పాటు చేశారు. మేనేజీరియల్ డిఫెక్ట్స్, టెక్నికల్ డిఫెక్స్ ఉన్నందు వల్ల నష్టం వచ్చింది.

శ్రీ పూల సుబ్బయ్య:– 1972 నుంచి 81 వరకు 880 లక్షలు నష్టం వచ్చింది. అసలు మొట్టమొదట ఫీజబిలిటీ రిపోర్టు లేదా ? మార్కెట్ లేకపోవడం వల్ల నష్టం వచ్చినదా ? టెక్నికల్ డిఫెక్టు అంటే ఏమిటి ? నష్టము రావడానికి గల కారణము ఏమిటి ? 9–10 a.m

శ్రీ ఎం. బాగారెడ్డి:– మేనేజిరియల్ డిఫెక్టు అని మనవిచేస్తున్నాను. రెక్టిఫై చేయడానికి ప్రయత్నం చేయడం జరిగింది. వీలుపడలేదు వరుసగా లాస్ వచ్చింది.

శ్రీ ఎం. ఓంకార్:— హిందూస్తాన్ సానిటరీ వేర్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పబ్లిక్ సెక్టారా లేక పబ్లిక్ అండర్ టేకింగా ?

శ్రీ ఎం. బాగారెడ్డి:– పబ్లిక్ సెక్టారు కాదు.

శ్రీ పి. జనార్దనరెడ్డి:– ఇన్ని సంవత్సరాలుగా మేనేజిరియల్ డిఫెక్టు వల్ల నష్టము వస్తున్నప్పుడు సంబధించిన అధికారులమీద ఏమి చర్య తీసుకొన్నారు ?

శ్రీ ఎం. బాగారెడ్డి:–డి. ఆర్. కె. రెడ్డి చీఫ్ ప్రొమోటర్‌గా స్టార్ట్ చేశారు. ఎ.పి.ఐ.డి.సి. జాయింట్ వెంచర్‌గా పని చేసింది కాని మేనేజిమెంటు వారిది అని మనవిచేస్తున్నాను.

## Rude Behaviour of Police Officials at Sattenapallly Police Station

68—

*8575 Q.-Sri G Vedantarao (Duggirala):- Will the Minister for Home be pleased to state

(a) whether it is a fact that Sri P.Pamulaiah, Advocate from Sattenapally Bar Association in Guntur district was entrusted with a search warrant by the Judicial First Class Magistrate, Sattenapally to a person by name Korabandi Chinnappa in Sattenapally Police lock up on 20-6-1981;

(b) if so, whether the said advocate was assulated, humilitated and further prevented from executing the warrant by Sri P. Babu Rao, Inspector of Police' Sattenapalle and his subordinates;

(c) if so, the action by the Government against the erring police officials; and

(d) whether it is fact that various Bar Associations boycotted the Courts for the above episode protesting the rude shocking behaviour of the police.

The Minister for Home (Sri C Jagannadha Rao):—(a) Yes Sir,

(b) No, Sir.

(c) Does not arise.

(d) Yes. Sir.

శ్రీ జి. వేదాంతరావు :— రమేజాబీ కేసునుంచి న్యాయవాదుల కేసు వరకు జరిగిన పోలీసుల అక్రమాలు చూస్తూంటే పోలీసులు రక్షకభటులుగా కాక భక్షక భటులుగా తయారైనట్లు కన్పిస్తున్నది. ప్రస్తుత కాలములో ప్రజలను పోలీసులు ఏ విధంగాను రక్షించలేని ఒక పెద్ద సమస్యగా తయారైనట్లు ఒక విదేశీ రచయిత చెప్పారు మన రాష్ట్ర ప్రజలను పోలీసులనుంచి రక్షించడానికి ఏదైనా ఒక పథకాన్ని మంత్రిగారు సూచిస్తారా ? ఒక కమీషన్ చేత జరిగిన సంఘటనపై విచారణ జరిపించి పోలీసు వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తారా ?

( సమాధానము లేదు )

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— బి. కి సమాధానమిస్తూ లేదన్నారు. డి కి సమాధానమిస్తూ అవును అన్నారు. కోర్టులో వున్న న్యాయవాదులందరూ కోర్టు మానివేసిన మాట నిజము. కాని పోలీసు సూపరింటెండెంట్ యిచ్చిన సమాధానమును మంత్రిగారు యిక్కడ చదువుతున్నారు. జనరల్‌గా న్యాయవాదులు ఎవరిపైనా ఫిర్యాదు చేయరు. వారిని అవమానపరచుట వల్లనే కోర్టును బాయ్‌కాట్ చేయడం జరిగింది. అందువల్ల ఇక్కడ నుంచి ఒక సీనియర్ అధికారిని పంపి విచారణ చేయిస్తారా ?

శ్రీ సి జగన్నాథరావు :— అలాంటి కోరిక వున్నప్పుడు విచారణ జరపించడానికి ఏమీ అభ్యంతరం లేదు.

శ్రీ కొరటాల సత్యనారాయణ :— ఏమీ జరగనట్లు వారికి రిపోర్టు వచ్చింది. సత్తెనపల్లి న్యాయవాదులే కాకుండా గుంటూరు జిల్లాలోని అందరు అడ్వకేట్స్ బాయ్‌కాట్ చేయడం జరిగింది. ఇనస్పెక్టరు, అతని సబార్డినేట్స్ అవమానపరచడమే కాక దెబ్బ కూడ వేశారని, పత్రికలలో వచ్చింది. ఇక్కడ నుంచి ఒక అధికారిని పంపి విచారణ జరిపించడం జరగాలి. ఋజువు చేయడానికి న్యాయవాదులు సిద్ధముగా వున్నారు. పోలీసు అధికారులతో ఉపయోగం లేదు. రెవెన్యూ అధికారులవల్ల లాభము లేదు. బయటనుంచి ఒక సీనియర్ అధికారిని పంపించి విచారణ చేయిస్తారా ?

శ్రీ సి. జగన్నాధరావు :— పంపించి విచారణ చేయిస్తాను, వెంకయ్య నాయుడిగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పివున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— ఎవరిని పంపిస్తారో చెప్పాలి. Sir, no Minister can afford to give such type of vague and evasive answer. He has to state which officer would be sent, some officer who is not directly connected with the Police Department-an officer of the Secretariat.

Sri C. Jagannadha Rao :—How can it be possible? After all, if you do not have faith in the entire Police system, then I am sorry.

Sri K. Satyanarayana :– An officer other than Police Officer should be sent.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— అడ్వకేట్లు బాయ్‌కాట్ చేస్తే కూడ సత్యము కాదంటే ఎట్లా? ఏ రాంక్ ఆఫీసరును పంపిస్తారో చెప్పండి.

Mr. Deputy Speaker :– You cannot hold the Minister in tight corners.

శ్రీ యం. ఓంకార్ :— ఆ డిపార్టుమెంటుకు సంబంధించిన అధికారులవల్ల న్యాయం జరగదు. హోమ్ డిపార్టుమెంటు డి.ఎస్. డైరెక్టుగా లా అండ్ ఆర్డరు చూసుకోరు కాబట్టి ఇక్కడ నుంచి పంపించి విచారణ జరిపించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. జగన్నాధరావు :— సరే.

Sri S. Jaipal Reddy :— Sir, he has to say the officer of which rank would be sent.

Sri C. Jagannadha Rao:— I have replied and there is on need.. I have said that an officer would be sent.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— ఆఫీసర్ అంటే సబ్ ఇనస్పెక్టరా?

శ్రీ సి. జగన్నాధరావు :— ఇనస్పెక్టరు ఇట్లా చేశారన్నపుడు ఎస్ ఐ.ని పంపిస్తామనుకోంటే ఎల్లా?

Sri E. Ayyapu Reddy:—We are equally interested in protecting the rights of the advocates. We have already taken steps in that direction and I hope, we will be able to satisfy the advocates at the particular place.

శ్రీ ఎం. ఓంకార్ :— పాయింట్ ఆఫ్ ఆర్డరు ... న్యాయవాదులు ... మాట్లాడుతున్నది వున్నట్లుగా చెప్పారు. ఆ సంఘటన జరిగింది, దానిమీద కొంత యాక్షన్ తీసుకొన్నాము.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— జరిగిందనేది కాదు. అడ్వకేట్స్ రిప్రజెంట్ చేశారు. We are considering and we are also getting it examined. హోమ్ మినిష్టరుగారు చెప్పినట్లు, ఇండిపెండెంట్‌గా, దాన్ని గూర్చి ఇంక్వయిరీ చేయించి ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తరువాత అప్రాప్రియేట్ యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— ఎంక్వయిరీ ... రిపోర్టు మెంటు ఆఫీసరు చేశారు. ... ఉన్నారు. ఏ ర్యాంక్ ఆఫీసరో చెప్పకపోతే ఎట్లా?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— డి.ఎస్.పి, ... కనుక లా అండ్ ఆర్డరుతో సంబంధం లేనివారిని పంపిసారా?

శ్రీ సి. జగన్నాధరావు:— వారు సాటిస్‌ఫై అయ్యేటట్లు ...

Sri S. Jaipal Reddy:—We are not satisfied with his answer.

Sri C. Jagannadha Rao:— It is not necessary that I should satisfy and I may not be able to satisfy him.

Sri S. Jaipal Reddy:— The Minister is not able to satisfy the entire House.

Mr Deputy Speaker:— At this stage

Sri S. Jaipal Reddy:—Are you satisfied, Sir ? Let the Chair be satisfied.

శ్రీ పి. సుబ్బయ్య: — ఈ పరిస్థితులలో ... జరుగుతుందో లేదో ... న్యాయం జరగకపోతే ... జరిగితే శాటిస్‌ఫై అవుతాము.

శ్రీ సి. జగన్నాధరావు:— సాధ్యమైనంత ... విచారణ జరుగుతుంది. అది తెలిసిన తరువాత ... చేయడం జరుగుతుంది.

శ్రీ వి. శ్రీరామా దీక్షితరావు:— అయ్యపురెడ్డిగారు వివరంగా చెప్పారు. It is a fact that the advocates were hurt. ... అయ్యారనేది వుంది. అది జరగలేదని పోలీసు ఆఫీసరు రిపోర్టు ఇచ్చారు

తిరిగి పోలీసు డిపార్టుమెంటు నుంచే విచారణకు ఆఫీసరును పంపిస్తే లోగడ పంపించిన రిపోర్టునే సపోర్టు చేయటానికి ప్రయత్నిస్తారు కనుక వేరే డిపార్టుమెంటు నుండి ఐ.ఎ.ఎస్. ఆఫీసరును పంపించాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి:— ఎస్. పి. లేదని రిపోర్టు పంపారు కనుక ఇప్పుడు పంపే ఆఫీసరు ఎస్.పి.కన్నా పెద్ద ర్యాంకులో వుండేవారు అయి వుండాలి.

శ్రీ సి. జగన్నాధరావు:— లీడర్ ఆఫ్ ది హౌస్ ఒక మాట చెప్పారు. వారి దగ్గరకు కూడా ఇటువంటి ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. నేనూ, వారు కూర్చుని ఎవరిని పంపాలో నిర్ణయిస్తాము.

Mr. Deputy Speaker:— They want the rank of the officer.

Sri C. Jagannadha Rao:— Definitely, it cannot be otherwise.

Sri S. Jaipal Reddy:— We have not been able to understand the Sanskrit of both of you, Sir?

Sri E. Ayyapu Reddy:— Anyway, that comment is uncalled for. Kindly withdraw it.

Sri S. Jaipal Reddy:— You cannot divert the attention of the House based on our ignorance.

Mr. Deputy Speaker:— I have been asking which rank officer would be sent.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— డెఫినెట్లీ అన్నారు. అంటే ఏమిటో నాకు అర్థం కాలేదు. This House cannot be taken for granted like this, Sir?

Sri C. Jagannadha Rao:— Sir, I have already stated that we have to sit together and decide.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— అని మీరు అన్నారు. మంత్రిగారు డెఫినెట్లీ అన్నారు. దాని అర్థం ఏమిటో చెప్పండి.

శ్రీ సి. జగన్నాధరావు:— చీఫ్ మినిష్టరు గారితో కన్సల్టు చేసి చెప్తాము.

శ్రీ సి. జగన్నాధరావు:— శ్రీ మినిష్టరుగారితో మాట్లాడిన తర్వాత చెబుతాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:— ఎప్పుడు చెబుతారు?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— సోమవారం చెబుతాము.

Release of certain Prisoners from Vizag Central Jail

69—

8607 Q.–Sarvasri M. Omkar (Narasampet), M. Yerraiah Reddy (Badrachalam) and Smt. G. Dhanasuryavathi (Nidumolu):—Will the Minister for Home be pleased to state:

(a) whether the State Government have complied with the Judgment of the Supreme Court in the Special leave to appeal CRL No. 1354-56 of 1981 dated 6-5-1981 regarding the release of D. Nagabhushanam Patnaik and others who underwent 11 years or more than 11 years imprisonment in Visakhapatnam Jail: and

(b) if not, the reasons therefor?

Sri C. Jagannadha Rao:—(a) & (b) The order of the Supreme Court dated 6-5-1981 consists of two directions:

1. A direction to the Government to release petitioner No. 1 Sri Nagabhushanam Patnaik at once on parole unconditionally because he is seriously ill. This part of the order has been fully complied with by the Government by releasing unconditionally on parole Sri Nagabhushanam Patnaik on the night of 8-5-1981.

2. The second direction to the Government is to consider the desirability of releasing Sri Nagabhusham Patnaik and the other petitioners who are five in numbers, as soon as possible since they have already spent more than 11 years in Jail. The Government have not yet taken a final decision since the matter is under active consideration. The duty cast on the Government is only to consider the desirability of releasing the petitioners but not straightaway to release them from prison. The Government are considering all the relevant factor in order to take a decision in obedience to the orders issued by the Supreme Court.

శ్రీ ఎం. ఓంకార్ :— గవర్నమెంటుకు విచారించే, పరిశీలించే అధికారం పూర్తిగా వుంది. దానిని మేము కాదనడం లేదు. కోర్టు ఇచ్చిన డైరెక్షనులో "since they have already done more than eleven years in Jail,, అని వుంది. వారు షుమారు 11 సంవత్సరాల నుండి జైలులో వున్నారు కనుక విడుదల చేయాలనే డైరెక్షను ఇచ్చారు. చౌదరి తేజేశ్వర రావు గారు పదహారున్నర సంవత్సరాలు, చిలకపాటి సామ్యూల్ గారు 16 సంవత్సరాల 11 నెలలు జైలులో వున్నారు. కోర్టు డైరెక్షన్ క్రింద వారిని విడుదల చేయటానికి మీకు అధికారం వుంది. వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు తాము హింసా పద్ధతులు, పాత పద్ధతులు మార్చుకుంటున్నాము, చట్టబద్ధంగా పని చేస్తాము అని స్టేటుమెంటు ఇచ్చిన వారిని విడుదల చేస్తామని చెప్పారు. అనేకమంది ఆ ప్రకారం వ్రాసి ఇచ్చారు. వెంగళరావు గారు చెప్పిన ప్రకారం గవర్నమెంటుకు ఆ విధమైన అండర్ టేకింగ్ వ్రాసి ఇచ్చిన వారిని విడుదల చేయటానికి కనీసం పది రోజులలో ఒక నిర్ణయం తీసుకుంటారా ?

శ్రీ సి. జగన్నాధ రావు :— పరిస్థితులు అనుకూలించిన మరుక్షణం విడుదల చేస్తాము.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— 16 సంవత్సరాల నుండి జైలులో వున్నవారు వయలెన్స్‌లో పాల్గొన లేదని స్టేట్‌మెంటు కూడా వ్రాసి ఇచ్చారు. అటువంటి వారిని వెంటనే విడుదల చేయటానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ సి. జగన్నాథరావు :— వారిని వదిలిపెట్టటానికి అభ్యంతరం లేదు కాని వారు బయటకు వచ్చి వయలెన్స్ చేస్తారా అనేది పరిశీలిస్తున్నాము. అది పూర్తి కాగానే నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ ఎం. ఓంకార్ :— అవసరమైన సెక్యూరిటీ తీసుకొని చేయవచ్చుకదా.

(సమాధానం లేదు)

శ్రీ ఎస్. వెంకటరత్నం :— దీర్ఘ కాలం శిక్ష అనుభవించి, వారి ప్రవర్తన బాగా వుందని రిపోర్టు వచ్చిన వారిని ఆంధ్రప్రదేశ్ రజతోత్సవాల సందర్భంగా విడుదల చేసే ఆలోచన వున్నదా ?

శ్రీ సి. జగన్నాథ రావు :— ఆంధ్రప్రదేశ్ రజతోత్సవాల సందర్భంలోనే కాదు, నార్మల్‌గా వారి ప్రవర్తన బాగా వుందంటే, అలా రిపోర్టు వస్తే విడుదల చేస్తున్నాము.

శ్రీ ఎ. వెంకయ్య నాయుడు :— మామూలు ఖైదీల విషయం వేరు. చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు హౌస్‌లో ప్రకటించారు. హింస విడిచిపెడతామని ఏ క్షణంలో వారు వ్రాసి ఇస్తారో వారిని ఆ క్షణంలో విడుదల చేస్తామని వారు ఆనాడు చెప్పారు. ఓంకార్ గారు కూడా అడిగింది ఇదే. చౌదరి తేజేశ్వర రావు గారు హింసను వదులుకుంటాను, ప్రజాస్వామ్యం మీద విశ్వాసంతో వుంటాను అని ప్రకటించారు అటువంటి వారిని ఒకటి రెండు నెలలలో విడుదల చేస్తారా ?

శ్రీ సి. జగన్నాథ రావు :— అలాంటి ఎస్యూరెన్స్ ఇప్పుడు ఇవ్వటానికి 9-30 a.m.
అనుకూలంగా లేను.

## Loss Incurred By Lidcap

70—

*8685—Q.—Smt. G. Dhanasuryavati, Sarvasri M. Omkar, K. Satyanaryana, and N. Raghava Reddy:—Will the Minister for Small Scale Industries be pleased to state:

(a) whether it is a fact that about rupees one crore loss was incurred by the LIDCAP; and

(b) whether it is also a fact that about three months back one Committee for internal enquiry was ordered if so the action taken by the Committee?

అటవీశాఖాపరిశ్రమల శాఖామంత్రి (శ్రీ కె. కేశవరావు) :-

(ఎ) అవునండీ, ఆంధ్రప్రదేశ్ చర్మ పరిశ్రమల అభివృద్ధి సంస్థకు 31-3-1981 నుండి రూ. 10.39 లక్షలు నష్టం వచ్చింది

(బి) లెదరంటీ, అట్లాంటి స్కీం గురించి విచారణ జరపటానికి శాఖాపరమైన సంఘం ఏదీ ఏర్పాటు చేయలేదు.

అయినప్పటికి ఆంధ్రప్రదేశ్ చర్మ పరిశ్రమల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టరు ఒకరిపై ఒకరు చేసిన ఆరోపణలపై విచారణ జరపటానికి ప్రభుత్వం ఒక సీనియరు అధికారిని నియమించింది. విచారణ నివేదిక అందవలసి వుంది.

శ్రీ యం. ఓంకార్ :- అధ్యక్షా, ఆ నియమించబడినటువంటి సీనియర్ అధికారి ఎవరు? ఎప్పుడు నియమించారు, ఎప్పటిలోగా విచారణ పూర్తి అవుతుంది?

శ్రీ కె. కేశవరావు :- సీనియర్ అధికారి సుబ్బయ్యగారు, స్పెషల్ ఆఫీసరుగా వుంటున్నారు. 1981 సెప్టెంబరులో ఎపాయింటు చేశాము. ఎంక్వయిరీకి మూడు నెలల టైము కావాలని చెప్పారు. జనవరి వరకు రిపోర్టు రావచ్చు.

శ్రీ బి. మచ్చేందర్ రావు :- నష్టాలు వచ్చాయన్నారు. నష్ట పరిహారం గురించి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? ఇకముందు లిడ్ క్యాప్ ఏ రీతిగా నడుస్తుందో క్లుప్తంగా చెబుతారా?

శ్రీ కె. కేశవరావు :- నష్టాలకు చాలా కారణాలు వున్నాయి. స్టడీ చేయడం జరిగింది మేనేజిమెంటు, మార్కెటింగు, ఫైనాన్స్ యుటిలైజేషను, యుటిలిటి, యివి అన్నీ వున్నాయి. సభ్యులకు మనవి చేసేదేమంటే 1982 లో మాత్రం లాభాలు వచ్చేటట్లు చూస్తాము.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :- నష్టపడినవారికి పరిహారం కట్టి యిస్తారా? అని అడుగుతున్నారు.

శ్రీ కె. కేశవ రావు :- నష్టం రాకుండా చూస్తామని చెబుతున్నాను.

శ్రీ కె. గోవింద రావు :- లిడ్ క్యాప్ ఆడిట్ రిపోర్టులో ఈ సంస్థను ఆడిటు చేసే దురదృష్టం పట్టిందని [illegible] దృష్టికి వచ్చిందా? వస్తే దానిపైన ఏమి చర్య తీసుకున్నారు?

Sri K. Keshava Rao :—If you look at the various Audit Reports it is the same thing. As far as the Audit Reports are concerned, all other actions are based on such audit reports. Having taken the spirit of it, we have seen it and we are meeting all the ingradients to make a successful organisation.

Sri K. Govinda Rao:—He has not understood it properly. The auditors wrote "We had the misfortune of auditing the accounts for the third successive year of the Lidcap

Sri K. Keshava Rao:—The auditor said it is their misfortune to audit it But they wanted to make fortune out of it. I am not getting into that now. It has come to our view I wanted to know what exactly the misfortune for which I have to go through. The reasons could be that the accounting system was not correct. They are trying to lay stress on that. We have seen to that. A senior Accountant from the Accountant General's office has come. We have also seen that the system goes changed.

శ్రీ జి సుందర రామయ్య:-అధ్యక్షా, లాభనష్టాల పట్టి చూచి నష్టం వచ్చిందని అన్నారు మిస్ మేనేజిమెంటు వల్ల నష్టం ఎక్కువ వచ్చిందా? స్వర్గ్వెత్ చేసినా మిషనరీని ఉపయోగించనందున ఎక్కువ నష్టం వచ్చిందా. వీటి అన్నింటి వల్ల లిడ్ క్యాప్ ను స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలో వుంచడం మిస్ ఫార్చ్యూన్ అని మంత్రిగారు అనుకుంటున్నారా?

శ్రీ కె. కేశవరావు:—అన్నింటికి కలిపిన నష్టాలు రావడం జరిగింది,

It is not one. It is not a misfortune to be a small scale industry. It is most fortunate that we have it in the Small Scale Sector.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—లిడ్ క్యాప్ కు నష్టం వచ్చిందా అంటే మిస్ మేనేజిమెంటు అన్నారు. నష్టాల గురించి విచారణ జరగాలని ఛైర్మన్, మేనేజింగు డైరెక్టరు మధ్యన వచ్చిన తగాదాలను విచారణ జరిపించడానికి కమిటీని నియమిస్తారా. లిడ్ క్యాప్ నష్టాలపైన సమగ్ర విచారణ జరుపుతారని అనుకుంటున్నారా?

శ్రీ కె. కేశవరావు:—కమిటీని వేశాము on separate allegations. The very existence is not proved by its own functioning కాబట్టి స్పెషల్ కమిటీ చూడవలసిన అవసరం లేదు. LIDCAP can own its allegiance to its own management అదే వుండేటట్లు ఎప్పుడు ఏర్పాటు చేయవలసిన పని. So we are looking into it. There is no special Committee required.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—మొత్తంగా మేనేజిమెంటు మార్చి వెరిదిదాలి. లేకపోతే పై కమిటీ వుండి పాత అనుభవం దృష్ట్యా మేనేజ్ చేయడం అవసరం. లిడ్ క్యాప్ కు టోపి పెట్టకుండా చూడాలి.

శ్రీ కె. కేశవరావు:—ఇప్పుడు ఎం. డి. చైర్మన్ ను ఛేంజ్ చేశాము. The former Chairman and the Managing Director are now removed. They are shifted from that place. We have appointed as the Chairman and the Managing Director Mr. Bhandarkar, a seniormost man from the National Textile Development Corporation and he has taken

charge on the 1st. It is one of the surgical operations we have done. So we have taken all these in view and did this, to see its proper working.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—మూడు సంవత్సరాల క్రితం యీ లిఫ్ట్ ర్యాక్‌కు 75 లక్షల రూపాయల నష్టం వచ్చిందని యీ సభకు సమాచారం అందజేశారు. ఆ 75 లక్షల రూపాయలు ఎ దువల్ల నష్టం వచ్చింది? ఎవరి వల్ల నష్టం వచ్చింది? బాధ్యులైన వారిపైన చర్య తీసుకున్నారా? తీసుకోకపోతే ఎందుకు తీసుకోలేదు.

శ్రీ కె. కేశవరావు:—మూడు సంవత్సరాల క్రితం 75 లక్షల నష్టం వచ్చిందనే కాదు. అది తప్పు ఫిగరు. ఇప్పటివరకు లాస్ వస్తున్నది. 25 లక్షల నష్టానికి తగ్గింది.

The fact remains that it is running in losses. It is a process we are doing. If you look into the figures. the losses are reduced this year, ended for March. The loss has been reduced from Rs. 25 lakhs to Rs. 11 lakhs. I can assure that the losses would come down by 1982-83 and it will reach a stage of profitability.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— అధ్యక్షా, మంత్రిగారు మూడు సంవత్సరాల నాడు ఎంత నష్టం వచ్చిందో చూడలేదు అన్నారు. It is his responsibility. As an Hon. Minister he has got every responsibility to go into the Audit reports that have been submitted for the previous years. దానిలో చాల స్పష్టంగా పాలకవర్గం నుండి వేయబడిన నాన్ అఫిషియల్ వ్యక్తులు మరి అందులో పని చేస్తున్న వారు యింక్లూడింగ్ సీనియర్ అఫీసరు — ఏ రకంగా మిస్‌పోప్రియేషను చేసింది, ఏ రకంగా వారు కారణభూతులైంది చెప్పబడింది. లోగడ దానిపైన తగు చర్య తీసుకొని యీ సంస్థ సమర్థవంతంగా పని చేసే రాష్ట్రములో వున్న చర్మకారులకు సహాయం చేస్తుందని చెప్పబడింది. ప్రతి సంవత్సరం ఆడిటు రిపోర్టును కేవలం అసెంబ్లీలో పెట్టడమేనా ప్రభుత్వ బాధ్యత? లేకపోతే ఆ రిపోర్టుపైన యాక్షను తీసుకోవడమా? I am sorry to say that Government has not taken any action.

9-40 a. m. ప్రభుత్వం చర్య తీసుకోకుండా కొంత మందికి పదవులు యిచ్చి టెలిఫోన్లు, కార్ల సౌకర్యం కల్పించడానికి చేసినట్లు వుంది. ఇప్పటికైనా హౌసు కమిటీని వేసి కుణ్ణంగా పరిశీలింపజేసి దానిలో నష్టాలకు కారణమైన వారి మీద చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. కేశవరావు :—8 సంవత్సరాల క్రిందట దీనికి 45 లక్షలు నష్టం వచ్చింది. తగిన చర్యలు తీసుకొంటూ నష్టాన్ని తక్కువ చేసుకుంటూ రావడం జరిగింది. మార్కెటింగు షో రూమ్సును తక్కువ చేసారు. యుటిలైజేషన్ ఆఫ్ ది యూనిట్సు తక్కువ చేసారు. పార్టీవారిని రిహాబిలిటేట్ చేయడానికి చేసామని గౌరవసభ్యులు అన్నారు. There is no non-official. It is an

official functioning. I am telling that next time you will have the profitability. Now it is reduced to less than Rs. 10 lakhs. By next year you will get the profitability.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—ఇప్పటికి వచ్చిన నష్టాలకు బాధ్యులైన వారిమీద ఏమి యాక్షను తీసుకుంటారు? చైర్మన్ తన స్వంత నియోజక వర్గానికి తరచు టెలిఫోనును వాడడంవల్ల ఎంతో నష్టం వచ్చిందని తెలిసింది. దానిమీద ఏమి చర్య తీసుకుంటారు ?

శ్రీ కె. కేశవరావు :—ఈ సందర్భంలో 7గురు ఆఫీసర్లును టెర్మినేట్ చేయడం జరిగింది. 10 మంది ఆఫీసర్లును సస్పెండు చేయడం జరిగింది. ఇంకో 10 మంది మీద యాక్షను తీసుకుంటాము.

శ్రీ బి మచ్చింద్ర రావు :—మంత్రిగారు ఏఏ సంవత్సరాలలో ఎంతెంత నష్టం వచ్చిందో చెబుతారా? దీనిలో డిపార్టుమెంటల్ ఆడిట్ చేసారా? అకౌంటెంటు జనరల్ వారు ఆడిట్ చేసారా?

శ్రీ కె. కేశవరావు :— 1973-74లో 25 వేలు, 1974 75లో 2 లక్షలు, 1975-76లో 7 లక్షలు, 1976-77లో 19 లక్షలు, 1977-78లో 20.16 లక్షలు, 1978-79 లో ఆడిట్ కాలేదు, 1979-80లో 20.12, 1980-81లో 11.50 లక్షలు నష్టం వచ్చింది. ఎ.జి. ఆడిట్ ఉంటుంది.

## SHORT NOTICE QUESTION AND ANSWER

### Diversion of Ship-Load of cement from Visakhapatnam to Kerala

70—A

S. N. Q. No. 8898 K—Sri K. Govinda Rao (Anakapalli) :—Will the Minister for Major Industries be pleased to state:

(a) whether a ship-load of Cement meant for Andhra Pradesh State to meet the needs of the Steel Plant at Visakhapatnam and other Districts had been ordered to be diverted to Kerala State a few days back from the Visakhapatnam Port: and

(b) if so, the reasons therefor?

భారీ పరిశ్రమలశాఖ మంత్రి (శ్రీ ఎమ్. బాగారెడ్డి):-(ఎ) (బి) సిమెంటు తెస్తున్న "బ్లూవిక్టరీ" అనే ఓడ 26-10-1981 తేదీన విశాఖపట్నం రేవుకు వచ్చింది. సిమెంటు విడుదల చేయడానికి ఆఓడను కొచ్చిను రేవుకు పంపవలసిందని భారత ప్రభుత్వ వ్యాపార సంస్థ బ్రాంచి మేనేజరుకు 28-10-1981 తేదీన ఆదేశాలు అందాయి. ఆ ప్రకారంగా ఆ ఓడను 30-10-1981 తేదీన కొచ్చిన్ ఓడరేవుకు పంపడం జరిగింది.

శ్రీ కె. గోవిందరావు:—ఓడలో వచ్చినటువంటి సిమెంటు విశాఖపట్టణం ప్లాంటుకు, ఇతర ఇండస్ట్రీస్‌కు మొదట ఉద్దేశించి పంపించిన మాట నిజమా? కేరళలో జరిగినటువంటి రాజకీయ మార్పులకు దీనికి సంబంధం ఏమైనా ఉందా వెనుకకు పంపించటంలో.

శ్రీ ఎమ్. బాగారెడ్డి: — కేరళలో జరిగే రాజకీయ మార్పులకు దీనికి సంబంధం ఉంటుందనే దానిగురించి నా దగ్గర ఇన్ఫర్మేషను ఏమీ లేదు. ఇంత చిన్న విషయం రాజకీయ మార్పులకు అవసరం ఉంటుందో లేదో చెప్పడం కష్టం. ఈ సిమెంటు కంట్రోలర్ ఆదేశానుసారం విశాఖపట్టణం నుంచి కొచ్చిన్‌కు తరలించడం జరిగింది. ఈ ఓడ 26-10-81 తేదీన విశాఖపట్టణం వచ్చింది. వచ్చిన తరువాత స్పెసిఫిక్ ఇనస్ట్రక్షన్సు-సిమెంటు కంట్రోలర్ నుంచి దీనిని రిలీజు చేయాలని రాలేదు. అక్కడున్నటువంటి ఎస్. టి. సి. ఆఫీసరు ఇది వచ్చింది కనుక ఇక్కడ అన్‌లోడ్ చేయవలసి ఉంటుందని సివిల్ సప్లయిస్ వారికి అన్‌లోడ్ చేయమని చెప్పడం, 437 టన్నులు అన్‌లోడ్ చేయడం జరిగింది. తరువాత సిమెంటు కంట్రోలర్ నుంచి ఆర్డర్సు వచ్చాయి. అందులో 337 టన్నులు స్టీలు ప్లాంటుకు, 100 టన్నులు సివిల్ సప్లయిస్‌కు ఇవ్వడం జరిగింది.

శ్రీ పి. సుబ్బయ్య:—ఆ ఓడలోని సిమెంటు మన రాష్ట్రానికి కేటాయించ బడిందా? కేటాయించబడితే ఇక్కడినుంచి కేరళకు మార్చినప్పుడు మీరు తీసుకున్నటువంటి చర్యలు ఏమిటి?

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—అది మన రాష్ట్రానికి కేటాయించబడలేదు. రాష్ట్రానికి ప్రతి క్వార్టరుకు 8 లక్షల 18 వేల టన్నులు ఎలొకేషను జరుగుతున్నది. అక్కడ కేటాయిస్తే ఎలొకేషనులో తగ్గుతుంది. అది మన రాష్ట్రానికి లోటు అని భావించడం లేదు. ఒకవేళ కేటాయించినది అటు మరలించినా ఓవర్ ఆల్ ఎలొకేషనులో వస్తుంది ఓవర్ ఆల్ ఎలొకేషనులో ఏమీ తేడా ఉండదు.

శ్రీ కె. గోవిందరావు :— ఓవర్ ఆల్‌గా మనకు ఇచ్చినటువంటి ఎలాట్‌మెంటులో నష్టం లేదని అంటున్నారు. విశాఖపట్టణం స్టీల్ ప్లాంటుకోసం ముందు ఎలాట్ చేసి కొంత దించిన తరువాత కొచ్చిన్ పంపించారని పత్రికలలో వార్త వచ్చింది. అది అసలు విశాఖపట్టణం స్టీలు ప్లాంటుకు కేటాయించినదా కాదా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—రాష్ట్ర ప్రభుత్వానికి అటువంటి ఎలొకేషను చేసినట్లు తెలియదు. ఆర్డరు రానందువల్ల 437 టన్నులు అన్‌లోడ్ చేయడం జరిగింది. తరువాత ఆర్డరు రావడం, దానిని కొచ్చిన్ తరలించడం జరిగింది దించిన 437 టన్నులలో 337 టన్నులు స్టీల్ ప్లాంటుకు ఇవ్వడం జరిగింది.

## MATTER UNDER RULE 329

re Lathi charge by the Police in the precincts of the shrine of Lord Venkateswara during Brahmotsavam, at Tirupathi.

శ్రీ బి. జ్ఞానప్రకాశం — అధ్యక్షా, తిరుపతి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్న ఆఖరి రోజున జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమైనది. ఆ రోజున దాదాపు 60 వేలమంది భక్తులు అక్కడికి వచ్చారు ఆ రోజున ఉదయంనుంచి దాదాపు 17 గంటలు దర్శనం ఉంటుంది. అందులో 3 గంటలు అర్చనలు చేయడం వల్ల దర్శనం ఉండదు. దాదాపు 2 వేల మంది వి.ఐ.పి. లు ఉంటారు వారికి 2 గంటలు ఉంటుంది. మిగిలిన 12 గంటలు సర్వదర్శనం ఉంటుంది. ఒక్కొక్క భక్తుడు ఒక నిమిషం అయినా దర్శనం చేసుకోవాలంటే 12 గంటలలోను 720 మంది దర్శనం చేసుకోగలరు. అటువంటప్పుడు 60 వేలమంది భక్తులు 12 గంటలలో దర్శనం చేసుకోవాలంటే భక్తులను ఏవిధంగా నెట్టుతారో మీరే ఊహించండి చిత్తూరు జిల్లా కుప్పం ఎస్.ఐ. శ్రీ రాజశేఖర్ అప్పుడు చాలా దౌర్జన్యకరంగా ప్రవర్తించారు. వారు ఆ విధంగా ప్రవర్తించడం న్యాయం కాదు మీరు కూడా మామూలు దర్శనంకు వెళ్ళేవారి విధంగానే వెళ్ళాలని అచ్చటివారు అంటే మీ అంతు తేలుస్తానని చెప్పి దర్శనం చేసుకొని కొద్ది గంటలలో కొన్ని వందలమంది పోలీసులను తీసుకొని వచ్చి మెయిన్ హుండీలోని డబ్బు గుంజడానికి ప్రయత్నంచేసి స్టాఫ్ నే కాకుండా అక్కడున్నటువంటి భక్తులను కూడా కొట్టారని మనవిచేస్తున్నాను దాదాపు 40 వేలమందికి దెబ్బలు తగిలాయి. ఎందుకంటే కొన్ని క్షణాలలో అంతమంది వచ్చేదానికి ముందుగా ప్లాను వేసుకుంటే తప్ప జరగదు. వారికి అక్కడ -50 a.m. పేకాట జూదాల మీద వచ్చే ఆదాయం రాకుండా పోయింది. వారికి అక్కడ నుంచి బయటనుంచి సుమారు 300 రూపాయలు ఆదాయం వస్తూ ఉండేది. మేనేజిమెంటు అక్కడ అక్రమాలను కంట్రోలు చేసి వారి ఆదాయాన్ని తక్కువ చేసింది. అందుచేత ఎస్. ఐ. దురుద్దేశంతో కుట్ర పన్ని చేసిన పని. ఇది యాక్సిడెంటల్ గా జరిగిందికాదు. ఇంటెన్షనల్ గా పోలీసువారుచేసింది. ఇటువంటిది తిరుమల దేవస్థానంలోనే జరిగింది అంటే ఇక బయట పోలీసువారి ఆగడాలకు లెఖ్ఖ ఏమిటి ? దీని మీద జుడిషియల్ ఎంక్వయిరీ చేయించమని కోరుతున్నాను. ఇప్పటివరకు ఏమి విచారణ జరిగిందో ఏమి తేలిందో ఎవరికీ తెలియదు. అక్కడ ఇప్పటికీ తీవ్ర పరిస్థితి ఏర్పడి ఉన్నది. వెంటనే పోలీసులను విత్ డ్రా చేసి నిష్పక్షపాతమైన ఎంక్వయిరీ కమిటీ వేసి దానికి బాధ్యులైనవారిని శిక్షించమని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపురం) :— అధ్యక్షా, ఈ ఘటన పోలీసు దౌర్జన్యానికి ఒక మచ్చుతునక. ఇప్పుడే మన వకీలు పైన పోలీసు దౌర్జన్యం చేస్తే మనం ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నట్లు ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో చూశాము. ఇది బ్రహ్మోత్సవ సందర్భంలో జనం వేనకు వేలు వచ్చిన సందర్భంలో జరిగింది. పోలీసు సబ్ ఇన్ స్పెక్టర్ కూడా అక్కడకు పోవాలి. పోవలసిందే కాని తనను ప్రత్యేకంగా మర్యాదలతో లోపలకు పోనివ్వని కారణం

చేత అక్కడ ఉన్న వారిని బూటు కాలితో తన్ని కొట్టడం నానా హింసలకు గురి చేసినట్లు మనం పత్రికలో చదివినాము. నాకు కొన్ని ఫోటోలు కూడా పంపారు. నేను తీసుకురాలేదు. ఆ భీభత్సకాండ అంతా బాగా చిత్రించే ఫోటోలు మాకు పంపారు. నేను తరువాత పంపిస్తాను. ఆ విధంగా ఒక పుణ్యక్షేత్రంలో అక్కడ ఉన్నవారిని హింసించడం న్యాయమా ? దైవ దర్శనానికి వచ్చిన వారిలో ఆయన కూడా ఒకరు. ఆయన సబ్ ఇన్స్పెక్టరే కావచ్చు. కాని ఆయనకు ప్రత్యేకమైన స్థాయి ఏమీ లేదు కదా ? అక్కడకు వచ్చిన భక్తులు అంతా నివ్వెర పోయి చూస్తూ ఉన్న పరిస్థితి. అటువంటి కార్యక్రమం ఇక కొనసాగకుండా ఉండేదానికి అక్కడ జరిగిన ఆ ఘటనల పరంపరను అంతా కుణ్ణంగా పరిశీలన చేసేందుకు ఒక జుడిషియల్ ఎంక్వయిరి వేయడం సబబు. న్యాయం. అక్కడే ఉండే ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకి మెజిస్టీరియల్ పవర్సు లేవు. అక్కడ ఉన్నటువంటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఐ.ఏ.ఎస్. రేంకులో ఉన్నవారే కాబట్టి ఇలాంటి సందర్భంలో సక్రమంగా లా అండ్ ఆర్డరుని అమలు పరిచే నిమిత్తం వారికి అధికారాన్ని దఖలు పరిచేదానికి ప్రభుత్వం ఆలోచించాలి ఇంత హింసా కాండ జరిగి పేపర్లలో చదివిన తరువాత ప్రతి ఒకరు, ప్రభుత్వం తన కర్తవ్యాన్ని ఎట్లా నిర్వహిస్తుందో చూస్తున్న సందర్భంలో ప్రభుత్వం తాము తీసుకోవలసిన చర్య తీసికోక పోగా, మేము ఇక్కడ చేసిన దానికి మంత్రివర్యులు ఇప్పుడు ఎలా సమాధానం చెబుతారో ఏవిధంగా వారి కర్తవ్యాన్ని నిర్వహించారో వారి సమాధానం ద్వారా తెలుసుకుంటాము.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట) :—ఆడనేర్చిన కాలు రోటి క్రింద పెట్టినా ఆగదు. ఈ జూద గృహాలు సారా బట్టీల మీద సంపాది చే పద్ధతి పోలీసులు తిరుపతి కొండమీద కూడా సాగించక తప్పలేదు. చాలమంది ఇక్కడ ఇష్యూని డైవర్టు చేస్తున్నారు. ఎట్లా? ఎంప్లాయీ నే పోలీసు మీద దౌర్జన్యము చేశారు లేక పోలీసు కుటుంబ మీద దౌర్జన్యం చేశారు అని. అది పచ్చి అబద్ధము. లేదు, ఎవరైనా ఒక ఎంప్లాయీ దురుసుగా ప్రవర్తించి ఉంటే చట్టము ప్రకారం అతనిమీద చర్య తీసుకోవచ్చుకదా, అతనిని డిస్ మిస్ చేయవచ్చు కదా. నేను ఒక ఫోటో పంపిస్తున్నాను, బహుశః పాకిస్థాన్ మీద యుద్ధానికి ఎట్లా పంపారో పోలీసులు అట్లా దాడిచేయాలా దేవస్థానంమీద, బూటు కాలుతో పవిత్రి దేవాలయంలోనికి రావడం విరిగిన చేతులు పగిలిన వీపులు తెగిన పెదిమలు కారిన నెత్తురులు అన్నిటికి సంబంధించిన ఫోటోలు మీ ద్వారా మంత్రిగారికి అందచేస్తున్నాను. తరువాత ఈ సంఘటన జరిగేప్పుడు డి.ఐ.జి. ఆఫ్ అనంతపూరు, డిస్ట్రిక్టు కలెక్టరు చిత్తూరు డి ఎస్.పి. తిరుపతి అంతాఅక్కడ ఉన్నారు. ఎంతమంది చెప్పినా ఆ దండు మాత్రిం ఆగలేదు. ఎడిషనల్ ఎస్.పి.నెత్తిమీద టోపి తీసి "వీరు మేము ఎంత చెప్పినా నా ఆజ్ఞ పాటించడం లేదు ఇక నేను ఎడిషినల్ ఎస్.పి గా పని చేయలేను" అని క్రింద వేసి లేచిపోయాడు. గౌరవ సభ్యులు, మిత్రులు చెప్పినట్లు ఒక సబ్ ఇన్‌స్పెక్టరు కావాలని చేసిన దుర్మార్గం ఇది. ఎంత దూరము పోయిందంటే వారు కరపత్రాలు వేశారు. ఏ ఉద్యోగు యూనియనో

ఏ విధంగా తలెత్తి తిరగాలని అనిపించే విధంగా పోలీసులు ప్రవర్తిస్తున్నారా అనేదానికి యిది ఆఖరి ఉదాహరణగా చెబుతున్నాను. మీకు తెలుసు అదే తిరుపతి దేవస్థానం కాకుండా మరే పవిత్ర స్థానంలో అయినా అట్టి సంఘటన జరిగి ఉంటే వీరిని కాళ్ళకు కాళ్ళు, చేతులకు చేతులు, తల ఉరితీసివేసి ఉండేవారు. కాని యీ నాడు మన హిందూ ధర్మంలోని మొదటి నుంచి వస్తూ ఉండే సహనం కారణంగా యిట్టి అపవిత్రం జరిగినప్పటికీ, వారు గర్భ గుడిలో ప్రవేశించి దౌర్జన్య చర్యలకు దిగినప్పడు హిందూ దేవాలయాలలో ఉండే పవిత్రతను పోగొట్టే ప్రయత్నంగా జరుగుతున్నట్లు భక్తులకు అనిపిస్తోంది. ఆ సబ్ యిన్స్పెక్టర్‌ను లోపలకు పోనివ్వనంత మాత్రాన ఆయన ఆ విధంగా ఎందుకు దౌర్జన్యం చేయవలసి వచ్చింది? మిగతా డిపార్టుమెంటు వారు యెందుకు ఊరుకుని నిలబడ్డారో అర్థం కాకుండా ఉంది. కావాలంటే ఆ సబ్‌యిన్స్పెక్టర్ వి. పి. ఐ. గా వెళ్ళవచ్చును. పేష్కార్‌తో అధికారులతో మాట్లాడి దర్శనం చేసుకోవచ్చును. కాని ధర్మ దర్శనం సందర్భంలో ఆయనను నివారించినప్పుడు యెందుకు యీ విధంగా దౌర్జన్య చర్యకు పూనుకున్నారంటే మిత్రులు ప్రకాశంగారు చెప్పినట్లు మనము తిరుపతి దేవస్థానములో మద్యం సేవించకూడదని, మాంసాహారం భుజించకూడదని, యితరత్రా కార్యక్రమాలు నిర్వహించకూడదని రూల్స్ ఫ్రేమ్ చేసుకున్నాము, అవి జరుగుతున్నాయని దానిని అమలు జరపవలసిన రక్షకభటులుగా ఉన్న వ్యక్తులు యీ విధంగా ప్రవర్తిస్తూ ఉంటే వీటిని దేవస్థానం అధికారులు యెప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నారనే బాధతో వారు యీ పనికి పూనుకున్నారు. అక్కడ దేవస్థానం అధికారిగా ఉండే ప్రసాదరావు గారు యెంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్న సందర్భంలో వీరి మాటలు కూడా ఖాతరు చేయకుండా చేతులు జోడించి నమస్కారం పెట్టినప్పటికి లెక్క చేయకుండా లోపలకు వెళ్ళి దొరికిన వారిని యిష్టం వచ్చినట్టుగా కొట్టినారు. కాళ్ళు చేతులు ఒక భాగం అని కాకుండా అన్ని భాగాలు విరగగొట్టే విధంగా పోలీసులు ప్రవర్తించారు. ఒక విషయం హోమ్ మినిస్టరుగారికి మనవి చేస్తున్నాను. ఇదేదో ప్రభుత్వ పరమైన ప్రెస్టేజ్‌గా తీసుకొని యేదో ఉందనే దృష్టితో ఆలోచించకూడదు. ఈనాడు యిన్‌డిసిప్లైన్ పుట్ డౌన్ చేసే ఏ చర్యలు తీసుకున్నా మేము అరమరకలు లేకుండా ప్రభుత్వాన్ని సమర్థించడానికి సిద్ధంగా ఉన్నాము. ఇందాక ఓంకార్ గారు చెప్పినట్లు వారు చేసిన తప్పులు కప్పిపుచ్చుకుంటూ కరపత్రాలు వేశారు. ప్రెస్ స్టేట్‌మెంట్ కూడా యిచ్చారు. వారికేవిధంగా యిట్లా అధికారం యిచ్చారు? ఆ రోజు డ్యూటీలో యెవరయితే ఉన్నారో, యెవరయితే దేవస్థానంలోకి యూనిఫారం, పోలీసు బూట్లతో ఎంటర్ అయినారని తెలిసిందో వారిని సస్పెండ్ చేయాలని కోరుతున్నాను. ఈ సబ్ ఇన్స్పెక్టర్ పైన ఆ తర్వాత అదనపు దళాలను తీసుకువచ్చి రైడ్ చేయించి ఉద్యోగస్థులను భయపెట్టిన అధికారులపైన తక్షణం సస్పెన్షన్ చర్యను తీసుకోవాలని, మెజిస్ట్రేట్ చేత

ఎంక్వయిరీ జరిపితే ప్రయోజనం లేదని, న్యాయమూర్తి చేత విచారణ చేయించాలని లేకపోతే యే మాత్రం కూడా మనము భక్తులలో నమ్మకాన్ని కలిగించి ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుంది, మన యొక్క మత నమ్మకాలను పరిరక్షిస్తుందనే నమ్మకాన్ని పోగొడుతుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, యీ విషయంలో తగిన చర్యలు తీసుకొని ప్రాథమికంగా వారిని సస్పెండ్ చేసినట్లుగా ప్రకటించవలసిందిగా మంత్రిగారిని కోరుతూ, వారు తీసుకున్న చర్యలు ఎటువంటివో తెలియజేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri S. Jaipal Reddy :—Of late the atrocities of Police have been on increase. Recently one journalist reported about the growing crime in Palacole. That journalist was manhandled by the hirelings of the Police. In Rajahmundry a S.I. tried to obtain the signature of the accused person on blank papers right in the premises of the court. In Anantapur when the President of India present, the A.P.S.P. went to Shanti Deluxe theatre and asked for tickets. On refusal of cinema tickets the policemen, on their own, opened fire and beat up everybody and caused damage to the theatre. But of all the incidents, this incident is the most outrageous one. That apart it is also distinct from a number of extraordinary features. Firstly, it happened in the sanctum sanctorum of the temple. Secondly, the policemen took action on their own without the orders of any police officer whatsoever. Thirdly, they openly defied the orders of the S.P., Additional S.P., D.I.G- of Police District Collector and all the rest. And the most important of all is the failure of the State Government in taking any action. This incident took more than five weeks back. The Chief Secretary of the State was an eye witness to the incident. He was present. A magisterial enquiry was ordered, as an eye-wash operation. We do not know what happened to the report. No action has been taken whatever. I don't know what lame excuses, our Home Minister, is going to tell just now, but whatever he may say, it does dramatically demonstrate the political importance of this Government in curbing the indiscipline and atrocities of its own Police Department.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :—అధ్యక్షా, ఈ సంఘటన గురించి హోం మంత్రి గారికి గాని, ఏ మతం వారికి గాని, మతం మీద విశ్వాసము లేని ఏ వ్యక్తికైనా గాని, ఈ సంఘటన అంతటి అరాచకమైన, దుర్మార్గమైన సంఘటన మరొకటి వుండదనే విషయంలో బేధాభిప్రాయం వుండదనే నా నమ్మకము. ప్రత్యేకంగా మా వాళ్లు చాలా విషయాలు చెప్పారు. చెప్పినవే చెప్పాలనే ఉద్దేశము నాకు లేదు. వెంకటేశ్వర స్వామి గుడి అనేది ఈనాడు ఒక హిందువులకే కాకుండా అన్ని మతాల వారికి కూడా, వెంకటేశ్వర స్వామి మహాత్మ్యం గాని, తిరుపతికి క్రైస్తవులు, మహమ్మదీయులు అందరూ 10.10 a.m.

వచ్చి దర్శనము చేసుకొనేటటువంటి దేవాలయాలలో అది అగ్రస్థానము పొందిన దేవాలయం. అంతే కాదు, ప్రత్యేకంగా ప్రధాన మంత్రి గారికి వెంకటేశ్వర స్వామి మీద వున్న భక్తి విశ్వాసాలు వర్ణించటానికి వీలులేదు. మంత్రులందరూ ప్రత్యేకమైన భక్తి విశ్వాసాలతో వెంకటేశ్వర స్వామి ఆలయంలోనే కాక ఆ బొమ్మ ఎక్కడ కనబడినా నిలిచి దర్శనము చేసుకొనేవారు. ఆ వెంకటేశ్వర స్వామికే మన ప్రభుత్వములో రక్షణ లేకపోతే మరి ఎవరికి రక్షణ ఇస్తారు? వెంకటేశ్వర స్వామికి రక్షణ లేని పరిస్థితి ఎందుకు వచ్చింది? అక్కడేమైనా ఎస్. ఐ. కి డిపార్టుమెంట్ వారి సిబ్బంది వల్ల ఏదయినా అవమానము జరిగివుంటే ఏమైనా అనుకోవచ్చు. అది ఏమీ జరగలేదే! ఎస్. ఐ. ఎవరి మీదనైనా కక్ష తీర్చుకోవలెనని అనుకుంటే ఎస్. ఐ. వాని మీద తలచుకుంటే చార్జిషీట్ ఫయిల్ చేస్తాడు. మనము పోలీసు శాఖలో నిత్యం చూస్తూనే వున్నాము. సిబ్బంది అవమానం చేశారని, దేవాలయము యొక్క సాంప్రదాయాన్ని, ప్రతిష్టను, పవిత్రతను భంగ పరచే చర్యను గైకొన్నపుడు, ప్రభుత్వము ఎట్లా మౌనము వహించి సహించింది. రూల్స్ ప్రకారం ఏదో మేజిస్టీరియల్ ఎంక్వాయిరీ వేశారని అంటే అది చావు కాదు, బ్రతుకు కాదు. న్యాయముగా, ఏమాత్రమైనా మన పవిత్రమైన స్థలం మీద భక్తి విశ్వాసాలుంటే, వెంటనే ఏనాడో నిష్పాక్షికమైన జడ్జీచేత ఎంక్వయిరీ చేయించి వుండవలసింది. అదిచేయలేదు. ఎందుకీ దుర్మార్గము ఇక్కడ జరిగింది? దేవాలయము యొక్క ప్రతిష్టని ఈ ప్రభుత్వము చేతులారా చెడగొట్టడానికి పరోక్షంగా దారి చూపుచున్నది. వారికి ఉద్దేశము ఉందని నేను అనను. గుడిలోకి బూట్లతో వెళ్లి, పురోహితుడిని కొడితే, మరి ఈ ప్రభుత్వాన్ని ఈ దేశములో ఎవరు రక్షిస్తారు? అనే భావం ప్రజలలో కలుగుతుంది, అది సహజం. సి. ఎస్. అక్కడే వున్నారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు అక్కడే వున్నారు. వారు చెప్పినమా వినలేదు. ఈ చర్య ప్రత్యక్షంగా జరిగింది. స్థూలంగా జరిగింది. ప్రియిమా ఫేసీ కేసు వుందా అనే ప్రశ్న వుదయించిందా? ప్రియిమా ఫేసీ అనేది ఎస్టాబ్లిష్ అయిపోయింది. స్థూలంగా, సి. ఎస్. ఎదుట, ఇ. ఒ ఎదట ప్రియిమా ఫేసీ ఎస్టాబ్లిష్ అయింది, అయితే ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు, గాని, సి ఎస్. కు గాని, ఎందుకు లాఠీ తగలలేదో ఆశ్చర్యంగా వుంది. వారికి తగలవలసి వుంది. వారు కూడా బట్టలు విప్పి జంధ్యముతో వెళ్లివుంటే, ఈయన పని కూడా అయి వుండేది. దీనితో దేవాలయ మంత్రి గారు నిరాశ చెంది, దిగ్భ్రాంతి చెంది, నిస్పృహ చెందారా లేక ముఖ్యమంత్రి గారు "నీవు ఏమీ మాట్లాడవద్దు" అని సలహా ఇచ్చారా ఏమి! దేవాలయ మంత్రిగారు హోం మంత్రి గారికి నిద్ర పోకుండా చేయించవలసిన బాధ్యత వారి మీద వుంచితే, ఆయన పలుకలేదు. హోం మంత్రిగారు సాధారణంగా సౌమ్యంగా మర్యాదగా. ఉద్రేకానికి అవకాశము లేకుండా వున్న పరిస్థితిలో వున్నపుడు, చేయవలసిన పని వచ్చినప్పుడు వారు వెనుకాడే వాడు కాదు అని నా నమ్మకము. ఏదయినా పని చేయవలసి వస్తే గట్టిగా పని చేసే మనిషి ఉద్రేకంగా మాట్లాడకపోయినా, అయినా

వెంకటేశ్వర స్వామి కూడా దిగ్భ్రాంతి చెంది ఆయన కూడా ఉద్రేకాన్ని పోగొట్టారా అనిపిస్తున్నది. లేకపోతే ఎందుకీ అలసత్వం. ఈ రోజు వరకు కూడా చర్య లేదు. చాలా సిగ్గుమాలిన పని. మన రాష్ట్రములో వున్నవారే కాదు. అక్కడకు వేరే రాష్ట్రాల నుండి కూడా అనేక మంది భక్తులు వస్తూ వుంటారు. ఇపుడు చర్య తీసుకొన్న వారిని వెంటనే సస్పెండు చేయడం, జుడిషియరీ ఎంక్వయిరీ చేసి తగిన చర్య తీసకోవడం చాలా అవసరం; ప్రభుత్వాన్ని కూడా పోలీసు లాఠీ చార్జి చేస్తుందేమోనని భయపడి మంత్రి వర్గమంతా స్తంభించి, మౌనం వహించిందా అనే అపోహ ప్రజలలో కలగకుండా చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri C. Jagannatha Rao (Home Minister) :—Sir, on 8–10–1981, the Annual Brammotsavam at Tirumala, pilgrims who participated Chakrasnanam were anxious to have Darshan of Lord Venkateswara and hence there was heavy rush of pilgrims. Police persons drafted from different parts for bandobasth duty had been posted to all important points to regulate queue and also to maintain law and order.

Sri Raja Shekhar, Sub-Inspector of police of V. Kota is one of the police officers posted for bandobasth duty. He wanted to go inside the Temple with his wife and other family members and requested the concerned Peshkar Sri Peeraiah on duty for permission to go inside for Darshan. He managed to get inside, but was stopped in between and was asked to join the queue. The Sub Inspector did not comply with this and went inside direct. However on his return from the Temple Sri Raja Shekhar was stopped by the queue inspector Sri Nagendra Prasad and an altercation took place between them. when Sri Peeraiah was also present. The matter was however..settled. This incidence, according to the Magisterial Enquiry sparked the incidence which followed thereafter in which Sri Raja Sehkar, S.I., with three other S. Is and about 100 Reserve and local police personnel rushed to the Temple Mahadwaram with lathies and entered the Temple and beat the T.T.D. Employees. This incidence took place between 11 a.m., and 12.30 p.m. on 8–10–1981, about 30 (thirty) T.T.D. Employees are reported to have received injuries. There has been no evidence that the police beat the pilgrims and no case of injuries, the pilgrims had reported. The injured were given First-Aid at Tirumala and then taken to the Hospital at Tirupati for treatment.

The Sub–Divisional Magistrate has observed: (1) that the whole issue rests only on a simple point about Darshan of Srivaru and the S.I, who was one of the officials drafted for duty could have waited for some more time instead of creating the scene.

(2) The T.T.D. Employees who were on duty, having allowed the S.I, and his family members should not have stopped them at some stage and humiliated him in the presence of his family members pilgrims and the queue lines and in the presence of his colleagues.

(3) Both the police and the T.T.D. Employees could have acted with presence of mind and could have averted this unhappy incidence.

(4) The fact that the T.T.D. Employees on duty were beaten by the police inside the Temple is not disputed and against law and therefore cannot be pardoned. The local police namely the Circle Inspector of Police, Sub-Inspector of Police of I-Town and II-Town Tirupathi who were witnessing as silent spectators forgetting their primary functions as Police Officers are not free from the responsibility.

(5) The Police should not have resorted to indecent action, taking Law into their own hands on the trivial incidence commenced with one of the Police personnel that is Sub-Inspector of Police V-Kota and hence it is unjustifiable to take action against the erring police officials who have beaten the T.T.D., employees on duty.

(6) The Police was restricted to enter suo-moto even to arrest the convict or culprits inside Temple, Mosque and Church-leave alone the Police beat like this inside the Temple premises:

Generally local police people will remove their shoes and leather belts before they enter the Temple on duty. They are accustomed with the day in and day out duties of the Temple. Therefore the Special Police drafted from outside Tirupathi for bandobasth duty might have enterted the temple with shoes.

(7) Necessary action may be taken against the erring police officials who were identified by the T.T.D. Employees and as it was not clear as to how many more police officials were involved in beating an independent agency might take up a thorough investigation in this regard.

Government have examined and accepted the Report of the Sub-Divisional Magistrate, forwarded by the Collector and the D.M., Chittoor and instructed the D.G.P., to take immediate action against the Constables who have been identified by the T.T.D. Employees. In this connection I would like to mention, that one Head-Constable and three Constables who were identified, have been suspended. Employees, as reported in the Magisterial Enquiry by placing them under suspension and proceeding both departmentally and by

by launching prosecution against them. As the Magisterial Enquiry has also held that Sri Nagendraprasad of T.T.D. was also a party to be blamed as being the cause of the incidence, the Executive Officer, T.T.D., is being asked to take suitable action against him. Since some of the police personnel who were involved in the incidence of beating could not be identified, the D.G.P., has been requested to ask the Crimes Branch to get the whole thing investigated and initiate proper action.

The Government deputed the Secretary, the Second Secretary of the Revenue Department to assess the situation arising out of the incidence of clash between the T.T.D., employees and the Police which took place on 8-10-1981 and also to examine and suggest ways and means to see that such unhappy incidents do not occur. The Second Secretary, Revenue, visited Tirupati on 14-10-1981 and submitted his Report. The various suggestions made by the Second Secretary, Revenue are under examination.

శ్రీ గౌతు లచ్చన్న :—మంత్రిగారు చదివిన స్టేటుమెంటు ప్రకారం ఒక కానిస్టేబుల్, ఒక హెడ్ కానిస్టేబుల్‌ని సస్పెన్షన్‌లో పెట్టినట్టు అన్నారు. ఈ యాక్షన్ ఎల్లాగ ఉన్నదంటే ఎద్దు పిల్లిని త్రొక్కితే పిల్లి ఎలకవైపు కన్నెర్రచేసి చూసిందిట. అట్లాగే ఒక సబ్ ఇనిస్పెక్టర్ దౌర్జన్యంగా తిరుమలలో దేవుని దర్శనము చేసే క్యూలో ఉన్న వారిని అందరినీ కొడితే అతనిని వదలిపెట్టి ఒక కానిస్టేబుల్‌ను, హెడ్ కానిస్టేబుల్ దొరికారు సస్పెండ్ చేయడానికి. రెండవది మంత్రిగారు చదివిన స్టేటుమెంటు ప్రకారంగానే "some new people might have entered with boots" అని వ్రాసినది చదివినట్లు నేను విన్నాను. అంటే ఈ విషయంలో గవర్నమెంటుకు కూడా నమ్మకం లేదు అన్నమాట. గవర్నమెంటు స్టేటుమెంటులో ఉన్నదాని ప్రకారం బూట్లతోకూడా వారు ఎంటర్ అయినారని విన్నాను. మే బి ఎంటర్డు అంటే గవర్నమెంటుకు, ఎంక్వయిరీ చేసినవారికి కూడా నమ్మకంలేదా. 10-20 a.m.

శ్రీ సి. జగన్నాధరావు :—బూట్లతో ఎంటర్ అయినట్లుగానే చెప్పాను.

శ్రీ గౌతు లచ్చన్న :— మైట్ హేవ్ ఎంటర్డు అని స్టేటుమెంటులో చక్కగా మన సెక్రటేరియట్ వారు వ్రాసినది మంత్రిగారు చదివారు. అంటే ప్రభుత్వానికి కూడా ఎంటర్ అయినారా లేదా అనేది నమ్మకంలేదన్నమాట. వారు దీని విషయంలో సందేహంలో ఉన్నారన్నమాట.

శ్రీ సి. జగన్నాధరావు :— నేను చదివింది మెజిస్టీరియల్ ఎంక్వయిరీ రిపోర్టునుంచి.

శ్రీ గౌతు లచ్చన్న :—మెజిస్ట్రేటు ఎంక్వయిరీ చేసిన తరువాత కూడా మెజిస్ట్రేటుకు, గవర్నమెంటుకు కూడా వారు ఎంటర్ అయినారా లేదా అనేది నమ్మకం లేదు. కాబట్టి యిది చాలా సీరియస్ మాటర్. తిరుమల దేవస్థానంలో వేంకటేశ్వరస్వామి మాత్రం ఈ లాటీ దెబ్బలనుండి తప్పించుకున్నారు. కాని ఆయన భక్తులను మాత్రం ఆ ఈ లాటీ దెబ్బలకు బలిచేసారు. కాబట్టి యిది సీరియస్‌గా తీసుకొని జుడీషియల్ ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను. ఇక్కడ జరిగింది ఏమిటంటే రెస్పాన్సిబుల్ పెర్సన్స్‌ను సస్పెండు చేయకుండా ఎవరినో అనామకులను పట్టుకొని వారిని బాధలు పెట్టడం జరిగింది. కాబట్టి దీని విషయంలో మంత్రిగారు పునరాలోచన చేసి జుడీషియల్ ఎంక్వయిరీ చేయిస్తారా?

Sri B Machender Rao :—Sir, it is said that Sri Rajasekhar entered inside the temple along with other two S Is. Who are the other two Inspectors and when they are not actually on Bandobasth duty, why should they go and why should they beat? What are the reasons, the Minister should answer.

శ్రీ సి. జగన్నాధరావు :—మచ్చేంద్రరావుగారు అడిగింది ఏమిటంటే ఈ సబ్ ఇనిస్పెక్టర్ క్యూలో ఎలా ఎంటర్ అయినాడని? దీని విషయంలో నేను స్టేటుమెంటులోనే చదివాను. ఇక్కడ దేవస్థానం ఆఫీసర్లు ఎవరయితే ఉన్నారో వారివద్ద స్పెషల్ పర్మిషన్ తీసుకొని ఈ సబ్ ఇనిస్పెక్టర్ వారి ఫామిలీ ఈ క్యూలో ఎంటర్ అయినారు. ఇది జరిగిన తరువాత వారిని మధ్యలో ఆపి మామూలు క్యూలో జాయిన్ కావలసిందిగా చెప్పడం జరిగింది. అందువల్ల పర్మిషన్ తీసుకోకుండా ఆ సబ్ ఇనిస్పెక్టర్ క్యూలో ఎలా ఎంటర్ అయినాడు అనే ప్రశ్న ఇక్కడ లేదు తరువాత ఆయన లోపలకు దౌర్జన్యంగా ఎలా ఎంటర్ అవడానికి ప్రయత్నించాడు అనేదానికి సమాధానం ఏమిటంటే ఆ సబ్ ఇనిస్పెక్టర్ ఏదో దౌర్జన్యం చేయాలని చెప్పి క్యూలో ఎంటర్ కాలేదు.

శ్రీ వి. శివరామకృష్ణరావు :—మంత్రిగారు మెజిస్టీరియల్ ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిందన్నారు. భారత దేశంలో హిందు సాంప్రదాయానికి తలమానికమైన యీ తిరుపతి దేవస్థానంలో జరిగిన యీ కార్యక్రమంలో మెజిస్ట్రేటు చేత ఎంక్వయిరీ చేయించడం అందులో ఎవరో తప్పు చేస్తే వారిని వదలిపెట్టి తప్పు చేయని ఎంప్లాయీస్‌ను, టి. టి. డి. ఎంప్లాయీస్‌ను బాధలు పెట్టడం ఒక హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెన్షన్‌లో పెట్టడం యిదంతా కూడా అసలు విషయాన్ని ప్రక్కకు పెట్టడం అవుతుంది. మీరు చేసినది ఏట్లాగ ఉన్నదంటే పాము చావదు, కర్రవిరగదు అనే విధంగా మెజిస్టీరియల్ ఎంక్వయిరీ జరిగిన తరువాత కూడా యీ సబ్ ఇనిస్పెక్టర్ రాజశేఖర్‌ని ఏమీ చేయలేదు. అక్కడ హ్యుమిలేషన్ పద్ధతి ఎందుకు వచ్చింది. మీకు తెలుసు దేవస్థానం స్పెషల్ క్యూలో ప్రవేశించాలంటే పెద్దవారు కూడా పర్మిషన్ తీసుకొని వెడతారు. అటువంటిది యీ సబ్ ఇనిస్పెక్టర్ దౌర్జన్యంగా తనను తన కుటుంబ సభ్యులను స్పెషల్

క్యూలో వెళ్లనివ్వలేదని యీ క్యూలో ఉన్నవారిని, టి. టి. డి. ఉద్యోగస్తులను హుమిలియేషన్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఇది మన పార్టీ ప్రతిష్టకు గౌరవానికి సంబంధించిన విషయం కాబట్టి దీనికి సంబంధించిన వారిని వెంటనే సస్పెండు చేసే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా మంత్రిగారు చదివిన మెజిస్ట్రేరియల్ రిపోర్టు ప్రకారం రాజశేఖర్ అనే సబ్ ఇనిస్పెక్టర్ మరో యిద్దరు సబ్ ఇనస్పెక్టర్సుతో కల్సి చేసినపని అని తేలింది. ఇపుడు మంత్రిగారు చెబుతున్న ప్రకారం ఏవరినైనా క్యూలోకి ఎంటర్ కానివ్వకపోతే అతను పై ఆఫీసర్లకు కంప్లెయింట్ చేసి ఉండవచ్చునుకదా? నిజంగా యీ పోలీసు ఆఫీసరుపైన హుమిలియేషన్ జరిగి ఉంటే పోలీసు డిపార్టుమెంటు యాక్షన్ తీసుకుంటుంది. అంతేగాని యీ పోలీసు ఆఫీసరు యింతమంది రిజర్వు పోలీసును తీసుకువచ్చి మిగతా సబ్ ఇనిస్పెక్టర్స్‌తో కలిసి క్యూలో ఉన్నవారిని కొట్టడం ఎందుకు జరిగింది? ఇపుడు ఇంత జరిగిన తరువాత యీ సబ్ ఇనిస్పెక్టర్‌ని మీరు ఏందుకు ఐడెంటిఫై చేయలేకపోయారు? ఈ కానిస్టేబుల్‌ను, హెడ్ కానిస్టేబుల్‌ను ఏందుకు సస్పెన్షన్‌లో పెట్టారు? ఇదంతా కూడా అసలు విషయం కప్పివుచ్చడం కోసం సైము సేవింగుకోసము చేసినట్లు కనబడుతున్నది. కాబట్టి మీరు ధర్మాన్ని పరిరక్షించేందుకు గాను ప్రజలయొక్క రిలిజియస్ సెంటిమెంట్సును హర్ట్ చేయకుండా ఉండడానికి గాను దీనికి సంబంధించిన పోలీసు ఆఫీసర్సు అందరినీ కూడా సస్పెండు చేయాలి. అట్లా సస్పెండు చేస్తామని మంత్రిగారు హామీ యివ్వవలసిందిగా మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—ప్రభుత్వం చేసిన ప్రకటన పరస్పర విరుద్ధముగా ఉంటున్నది వారి స్టేటుమెంటు ప్రకారంగా ముగ్గురు సబ్ ఇనిస్పెక్టర్లు, ఒక సర్కిల్ ఇనస్పెక్టర్ 100 మంది పోలీసులతో కలిసి దేవస్థానంలోనికి ప్రవేశించి అక్కడ వారిని దౌర్జన్యంగా కొట్టడం జరిగింది. అక్కడ ఏడిషనల్ ఎస్. పి. డి. ఐ. జి. కూడా ఉన్నారు. అక్కడ డిస్ట్రిక్ట్ కలెక్టరు కూడా ఉన్నారు వీరందరూ కూడా యీ విషయాన్ని మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరిలో ఒప్పుకున్నారు. వారు ఏవరూ కూడా యీ సబ్ ఇనిస్పెక్టర్‌ను అయిడెంటిఫై చేయలేకపోయారని మంత్రిగారు స్టేటుమెంటు చేయడం ఏసంబ్లీకి 6 వారాల తరువాత యీ స్టేటుమెంటు యివ్వడం ఎవరినో తృప్తి పరచాలని చేసినట్లుగానే ఉంది. Is it difficult for the Government to identify Mr. Rajasekhar-and I am not able to understand the same.

శ్రీ ఎం. ఓంకార్:— నేను యీ తిరుపతి దేవస్థానంలోని సంఘటనపై ముందే పసిగట్టి మొదలే దీని విషయం చెప్పాను. మెజిస్ట్రేటు ఎంక్వయిరీ కూడా ఏ విధంగా జరుగుతుందో చెప్పాను. అదే జరిగింది. ఇదంతా ఎట్లా ఉందంటే ఉరుదులో ఒక సామెత ఉంది బూచీవాలా కడ్‌గే గయేతో దాడి

వాలా పకడ్ కే గయా అని ఉంది. అట్లాగే అసలు చేసినది సబ్ ఇనస్పెక్టరు. కాని అతను బాగానే ఉన్నాడు. ఆ సబ్ ఇన్‌స్పెక్టరు తీసుకొనివచ్చి కొట్టించినపుడు సహాయపడినవారందరూ కూడా బాగానే ఉన్నారు, కాని వాళ్లు చెప్పిన ప్రకారమే ఎవరైతే లాఠీ చార్జీ చేసారో చేయించారో, వారిని అయిడెంటిఫై చేయలేదని చెప్పి ఒక కానిస్టేబుల్‌ను, హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండు చేయడంలో అర్థం ఏమిటి? ఇటువంటి స్టేట్‌మెంట్, యిటువంటి వైఖరి మంత్రులు డిపార్ట్‌మెంట్ తీసుకోబట్టె యిటువంటి నేరాలు పోలీసు అధికారులు చేయడానికి సాహసిస్తున్నారు. ఈ అసెంబ్లీలో వారు చేసిన స్టేట్‌మెంట్ వారికి డిఫెన్స్, వారిని సమర్థించే దాని క్రిందే లెక్క. మేము ఏమి చేసినా మమ్ములను సమర్థిస్తున్నారు అనేది వారికి నిర్ధారణ అయిపోయింది. సబ్ యినస్పెక్టర్ మెయిన్‌గా బాధ్యులు. సస్పెన్షన్ కాదు డిస్‌మిస్ చేయాలి. కానిస్టేబుల్స్ విషయం అది వేరే విషయం మీకు యిచ్చిన ఫోటోలు కొన్ని మాత్రమే. మిగతావి పోలీసులు లాక్కున్నారు. అందుకని కఠినమైన చర్య తీసుకొంటారా?

10-30 a.m. శ్రీ పూల సుబ్బయ్య:—మంత్రిగారు చదివినటువంటి ఎంక్వయిరి రిపోర్టులో యిన్‌సిడెంట్ మాత్రం ప్రూవ్ అయినది. చేసినది ఎవరు అనేది స్పెసిఫిక్‌గా, క్లియర్‌గా లేదు. యాక్షన్ వచ్చేటప్పటికి ఐడెంటిఫై చేయలేదని చెపుతున్నారు, ఇద్దరు కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయడం జరిగిందని చెప్పడం. మొత్తం రిపోర్టుచూస్తేనే లోపభూయిష్టంగా వున్నది. చాలా పవిత్ర స్థానంలో జరిగిన దానికి జుడిషియల్ ఎంక్వయిరీ తప్ప యింకో మార్గం లేదు. ఈ డిఫెక్టివ్ ఎంక్వయిరిని సెట్‌రైట్ చేసి ఎవరికి ఎంత శిక్ష యివ్వాలో అది యిచ్చే దానికి జుడిషియల్ ఎంక్వయిరి వేసే దానికి కట్టుబడి ఉండాలి. లేకపోతే అవమానకరమని మనవి చేస్తున్నాను

శ్రీ బి. జ్ఞాన ప్రకాశం:— అతి ముఖ్యమైన విషయాన్ని మంత్రిగారు ఎందుకు కప్పిపుచ్చడానికి ప్రయత్నంచేస్తున్నారో అర్థంకావడం లేదు. సీరియస్ యింజరీస్ అయిన వారిని హుండి దగ్గర ఉన్నవారు ఐడింటిఫై చేయగలరు. ఇంత యాజిటేషన్ సృష్టించిన రాజశేఖరంను వెంటనే సస్పెండ్ చేయవలసిన అవసరం వున్నది. ఇది ప్రభుత్వానికి పెద్ద కళంకం. తప్పకుండా జుడిషియల్ ఎంక్వయిరి పెట్టవలసిందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు:— ఏ రకంగా చూసినా యిబ్బంది కనబడుతున్నది. మేము కూడ వింటున్నాము. జుడిషియల్ ఎంక్వయిరి పెడితే సరిపోతుంది. అందరు ఒప్పుకోడానికి వీలు ఉంటుంది.

Dr. R. M. Manohar :— The matter is very serious. Lord Venkateswara is not only in Andhra Pradesh but throughout the world. We know what is happening in the United States. We have built a temple there. The matter is very serious. I would appeal to the

Government and the Home Minister that these people—whoever it is—whether it is T. T. D. employees or the Police people—they must be straightaway suspended and a judicial enquiry should be conducted.

శ్రీమతి కె. ప్రభావతమ్మ (రాజంపేట) :— అధ్యక్షా, హిందూ దేశంలో ప్రతి సామాన్య మానవుడు కూడ బాధ పడాల్సిన చాల దౌర్జన్యమైన పరిస్థితిలో అక్కడ జరిగింది. చూడనటువంటి వారు ఎంతమంది యిక్కడ మాట్లాడినా, అప్పుడు అక్కడ ఉన్నటువంటి యాత్రికులను పిలిచి అడగండి. కొంతమందిని తీసుకువచ్చి చూపమంటే చూపుతాను. ప్రసాదరావుగారు బైట తలుపు మూయకుంటే యింకా ఎంత దౌర్జన్యం జరిగేదో చెప్పలేను. ఎస్. పి. ఉన్నారు. ఎడిషనల్ ఎస్. పి. ఉన్నారు. డి. ఐ. జి. కూడ ఉన్నారేమోననిపిస్తున్నది. వారి ఎదురుగా దిగువ ఆఫీసర్ను యింత పని చేశారంటే నిజంగా కంట్రోల్ ఎక్కడ వున్నది ? పోలీసువారు లా అండ్ ఆర్డరు కాపాడాలి, ప్రజలకు మేలు చేయాలి అంటే దేవుడికే అన్యాయం చేస్తున్నారు. లచ్చన్నగారు అన్నారు. దేవుడు తప్పించకొని భక్తులను శిక్షించినాని. భక్తులే దేవుడిని రక్షించారని నేను అనుకుంటున్నాను. అది మీ (డిప్యూటీ స్పీకర్ గారి) కాన్స్టిట్యుయన్సి. మీ సామ్రాజ్యంలోనే అన్యాయం జరుగుతున్నది.

Mr. Deputy Speaker :— I am also equally agitated but I cannot move a motion.

శ్రీమతి కె. ప్రభావతమ్మ :— దీనికి ఎవరు బాధ్యులు ? ఇన్ వెస్టిగేట్ చేసిన వారిది తప్పు, ఇన్ వెస్టిగేట్ చేయడం పెద్ద నేరంగా భావించి స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకోవాలి. ప్రపంచం అంతా బాధ పడే విషయం జరిగిందని తెలుసుకొని అతనిపైన ఏదైనా యాక్షన్ తీసుకోవాలి.

శ్రీ బి. రామారావు :— హిందూ సాంప్రదాయం అని చెప్పారు. ప్రతిపక్షం వారు కూడ దానిని గురించి ఎక్కువ మాట్లాడారు. అక్కడ ఈ సంఘటన జరగడం అనేటటువంటిది చాల విచారకరమని వ్యక్తపరుస్తున్నాను. వెంకటేశ్వరుడు తప్పించుకున్నా యిక్కడ ఈశ్వరుడు తప్పుకోకుండా పట్టుకున్నారు. ఈశ్వరుడికి తెలియకుండా చీమ అయినా కుట్టదు అని సామెత వున్నది. అక్కడ జరిగిన అవాంఛనీయమైన సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలి. న్యాయ విచారణ జరిపించడానికి ఈ ప్రభుత్వం వెనుకాడదని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. ఆదెయ్య :— ఇది భక్తులకు సంబంధించిన సమస్య. అందరు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కాబట్టి న్యాయాన్ని ఆలోచించి అందరికి న్యాయం జరిగేలాగా అక్కడ ఎవరైతే తప్పు చేశారో వారిని శిక్షించడానికి జడిషియల్ ఎంక్వయిరి వేయమని కోరుతున్నాను.

శ్రీ బి. బాలయ్య :—పుణ్యక్షేత్రమైన తిరుపతిలో యిటువంటి సంఘటన జరగడం విచారకరమైన విషయం. సస్పెండ్ చేయడమే కాకుండా కఠిన శిక్ష విధించాలని కోరుతున్నాను.

శ్రీ జి. మల్లికార్జునరావు :—పై ఆఫీసర్స్ ఆర్డర్స్ యిస్తారు దానిని ఎగ్జిక్యూట్ చేసేది చిన్న ఉద్యోగులు. పై ఆఫీసర్ ఆర్డరు ప్రకారం చేశారు కాబట్టి ఆ ఆర్డర్స్ యిచ్చిన ఆఫీసర్స్‌ను సస్పెండ్ చేయడం మంచిది.

శ్రీ డి. వెంకటరెడ్డి :—మన రాష్ట్రంలో పెద్ద దేవాలయం అయినటువంటి తిరుపతిలో యింత ఘోరమైన అన్యాయం జరిగింది అంటే పాలకవర్గ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు అందరుకూడ ఆందోళన చెందుతున్నప్పుడు దానిపైన చర్య తీసుకోక తప్పదు. ఆ దేవస్థానం పేరు ప్రతిష్టలు మీకు తెలుసు. అటువంటి పేరు ప్రతిష్టలు ఉన్నటువంటి దేవస్థానంలో యిటువంటి దౌర్జన్యాలు పోలీసులు చేసినప్పుడు మంత్రిగారు చర్య తీసుకొని ఏదో ఒక నిర్ణయానికి రావాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ :—అధ్యక్షా, అక్కడ ఆ రోజున జరిగిన సంఘటన చాలా అమానుషమైనదని అందరూ ఏకగ్రీవంగా చెబుతున్నారు. అయితే, యీ విషయాన్ని యిక్కడ వరకూ తీసుకువచ్చి రాజకీయపరం చెయ్యడం మాత్రం అక్రమంగా కనబడుతున్నది. డిప్యూటీ జనరల్ ఆఫ్ పోలీసు లెవెల్‌లో చెయ్యవలసిన పనిని యిక్కడి వరకూ తీసుకువచ్చారు. అందరూ ఏకగ్రీవంగా దీనిని ఆమోదిస్తున్నారు కాబట్టి ఏమి చర్య తీసుకోవాలో నిర్ణయించవలసినది మంత్రిగారు కాబట్టి, వారిని నిర్ణయించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యావతి :—ఆపద మొక్కులవాడా, వెంకటేశ్వరా అని రాష్ట్రవ్యాపితంగా వెళ్ళి ప్రజలు వారి మొక్కులను తీర్చుకుని వచ్చే వెంకటేశ్వరస్వామి దగ్గరనే యీ విధంగా జరుగుతూ వుంటే ప్రభుత్వం చూస్తూ వూరుకోవడం ఏమైనా బాగున్నదా ? వెంటనే జ్యుడిషియల్ ఎంక్వయిరికి ఆర్డరు చెయ్యవలసిందిగా నేను మనవిచేస్తున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—అధ్యక్షా, భవిష్యత్తులో యిటువంటివి ఆ ప్రాంగణంలో పునరావృతం కాకుండా, యీ దుర్ఘటనకు కారకులైన వారిని—వారు ఎంత ఉన్నతాధికారులైనప్పటికి—వారిని సస్పెండ్ చేసి, దీనిపై జ్యుడిషియల్ ఎంక్వయిరీ జరిపించాలి. తిరిగి ఇటువంటివి జరుగకుండా చెయ్యాలి.

శ్రీ యస్. చంద్రమౌళి :—అధ్యక్షా, ఇది నాలుగు విషయాలకు సంబంధించిన సమస్య ఒకటి—లా అండ్ ఆర్డర్ వయొలేట్ చేశారు. రెండవది—పవిత్రతకు సంబంధించినది. మూడు—ఆదాయానికి సంబంధించినది. వెంకటేశ్వరస్వామి టెంపుల్ ఎంత ఆదాయం సమకూరుస్తున్నదో మీకు తెలుసు

నాలుగవది—ఇతర ఖండాలలో కూడా మత ప్రచారానికి సంబంధించినది - అందువలన దీనిని తక్కువగా చూడకుండా వెంటనే జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ఆర్డర్ చెయ్యవలసిందిగా కోరుతున్నాను

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— అధ్యక్షా, ప్రభావతమ్మగారు చెప్పినట్లుగా అక్కడ హయ్యర్ ఆఫీసర్స్ వుండగా—ఒక సబార్డినేట్ తప్పు చేశాడని తెలిసి కూడా వారిని సమర్థించడంవల్లనే యిటువంటి అరాచకాలు, లా అండ్ ఆర్డర్ లేకుండా పోతున్నది. అక్కడవున్న ఆ సబ్-ఇనస్పెక్టరును వెంటనే సస్పెండ్ చేసి జ్యుడిషియల్ ఎంక్వయిరీ జరిపించాలని కోరుతున్నాను.

Sri C. Jagannadha Rao :—In deference to the wishes of the hon. Members of this House, I am prepared to institute a judicial enquiry.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, న్యాయ విచారణకు మంత్రిగారు అంగీకరించారు, బాగానే వుంది, అయితే యీ సంఘటన జరిగి యిప్పటికి నెలా పదిహేను రోజులు కావస్తున్నది, యింతవరకు దీనిలో ప్రాథమిక చర్య ఏమి తీసుకున్నారో మంత్రిగారు చెప్పాలి. Minimum action is suspension of the Inspector and the constables involved. అది చెయ్యాలి గదా, అది చెయ్యకుండా న్యాయం ఏమి జరుగుతుంది?

Sri C. Jagannadha Rao :—I have accepted their request. Now they are making another request. Departmental action is being instituted.

Sri M. Venkaiah Naidu :—What is the action he has taken on this? There is a preliminary enquiry in which prima facie case is established.

Sri C. Jagannadha Rao :—It is not a preliminary enquiry.

శ్రీ ఎస్. నరసింహారెడ్డి :—అతన్ని సస్పెండ్ చెయ్యకుండా జ్యుడిషియల్ ఎంక్వయిరీ అనడంవల్ల ప్రయోజనమేమీ వుండదు.

శ్రీ బి. జ్ఞానప్రకాశం :—జ్యుడిషియల్ ఎంక్వయిరికి ఆర్డరు చేస్తున్నందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. అయితే మొట్టమొదట, యీ సంఘటనకు దారితియ్యడానికి కారకుడయిన ఆ ఎస్.ఐ. ని వెంటనే సస్పెండ్ చెయ్యవలసిన అవసరం ఎంతయినా వుంది.

Sri C. Jagannadha Rao :—As far as I am concerned, I must tell you that the S.I. has gone as a pilgrim. The question of his being suspended does not arise. He has gone as a pilgrim to the temple. I tell you there is no question of his being suspended,

Sri M. Venkaiah Naidu :—For your information, Sri Rajasekharam, Sub-Inspector of Police went there on bandobust duty. Subsquently he entered the temple. You cannot say he is not on duty.

Sri C. Jagannadha Rao ;—He was not on bandobust duty.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :—ఇప్పుడు జుడిషియల్ ఎంక్వయిరీ యిన్ స్టిట్యూట్ చేస్తున్నారు గదా. అందులో All the papers will go automatically before ths officer appointed as the Judicial Commissioner. అప్పుడు ప్రైమాఫేసి కేసు మేకవుట్ అవుతుంది, ఆ విధంగా వారిపై యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఎక్స్పిడైట్ చెయ్యండి.

శ్రీ సి. జగన్నాధరావు :—తప్పకుండా ఎక్స్పిడైట్ చేస్తాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, వారు జుడిషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకున్నారు, బాగానే వుంది. ఇది జరిగి ఇప్పటికి 45 రోజులైంది. ఏ ఎంక్వయిరీ అయినా న్యాయంగా జరగాలంటే ఈ నలుగురిని వెంటనే సస్పెండ్ చెయ్యాలి ఆక్కడి అధికారులు అక్కడనేవుంటే ఏమి న్యాయం జరుగుతుంది, ఎవరొచ్చి సాక్ష్యం చెబుతారు? Definitely they will try to manage and influence the witnesses.

Sri E. Ayyapu Reddy :—I make the simple appeal. After going through the papers, whatever preliminary steps the Judge recommends to the Government will be implemented implicitly. If he finds that it is necessary to suspend some people and if he makes such a recommendation, it will be implemented immediately.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, ఇప్పుడు జుడిషియల్ ఎంక్వయిరీకి ఆర్డర్ చేస్తామన్నందుకు సంతోషం. సభ్యుల అభిప్రాయాన్ని వారు గౌరవించారు. ఈ ఈవెంట్‌లో ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్స్ సస్పెండ్ అయ్యారు. అయితే, సబ్-ఇనస్పెక్టర్ గాని, మరొక ఆఫీసర్‌గాని లేకుండా వారు వెళ్ళారని అక్కడ ఈ మెజిస్టీరియల్ ఎంక్వయిరీ చేసిన ఆర్.డి.ఓ కూడా చెప్పలేకపోయినాడు, ఐడెంటిఫై చెయ్యలేక పోయినాడు, ఆయన తెలివితేటలు అలా వున్నాయి. ఆ ఆర్.డి.ఓ పేరు ఏమిటో మంత్రిగారు చెబితే రోజూ వేంకటేశ్వరస్వామివారి సన్నిధిలో వారి పేర సహస్రనామార్చన జరిపిస్తే బాగుంటుంది, ఆ ఆర్.డి.ఓ ఎవరు? ఐడెంటిఫై చెయ్యలేకపోయిన ఆయన పేరేమిటి? సబ్ ఇనస్పెక్టరు లేకుండా హెడ్‌కానిస్టబుల్‌గాని, కానిస్టబుల్స్‌గాని వెళ్ళి కొట్టారు అని మంత్రిగారు కూడా అనలేరు, సబ్-ఇనస్పెక్టర్ అక్కడ ఉన్నారని వారికి తెలుసు, యస్.పి. కూడా అక్కడ వున్నారు........

Sri E. Ayyapu Reddy :—I move for the closure of the debate Let us take up the next issue.

శ్రీ గౌతు లచ్చన్న :—ఒక ఆఫీసరు అక్కడకు వెళ్లకుండా ఈ చర్య జరిగిందని చెప్పగలరా ? ఆఫీసరు అక్కడ ఉండి చేసాడని తెలుసు. ఎవరో తెలుసు. అతణ్ణి సస్పెండ్ చేయడానికి ఎందుకు సందేహిస్తున్నారో తెలియదు అతనిని సస్పెండ్ చేసి జుడిషియల్ ఎన్‌క్వైరీ చేయించాలి. 10-50 a.m.

Sri E. Ayyapu Reddy :—I have already moved for the closure of the debate on this issue. Let us go to the next item.

శ్రీ ఎస్. నరసింహారెడ్డి :—జుడిషియల్ ఎన్‌క్వైరీకి అంగీకరించడం మంచిదే. ఆ సబ్ ఇనస్పెక్టరును సస్పెండ్ చేయకుండా జ్యుడిషియల్ ఎన్‌క్వైరీ చేయిస్తే ప్రయోజనం ఏమిటి ? హత్యలు చేసిన వారు సాక్ష్యాలు లేక బైటకు వస్తున్నారు.

శ్రీ పి. జగన్నాధరావు :—ఆ ఎస్.ఐ, సి.ఐ అక్కడ లేరు. ఇదివరకే ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది.

## CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

re : Impending danger of collapse of Karamchedu Road Bridge in Chirala Taluk.

శ్రీ డి. కొండయ్య చౌదరి :—ఈ వంతెన కారంచేడు గ్రామం సమీపంలో ఒడరేవు-నర్సారావుపేట-పిడుగురాళ్ల రోడ్డు 16/2 కి. మీ. వద్ద కొమ్మమూరు కాలువ మీద ఉన్నది. ఈ వంతెనను 1920లో నిర్మించడం జరిగింది. ఇది చాలా పాతది. దీని వెడల్పు 8.7 మీటర్లు. వంతెన పశ్చిమం వైపున కూలి పోలేదు. వంతెన మీద పోతున్న ఒక లారీ వల్ల వంతెన పశ్చిమం వైపు వున్న పిట్టగోడ దెబ్బతిన్నది. వంతెనకు ప్రమాదం ఏదీ లేనందున దీనిపై రాకపోకలు సాఫీగా జరుగుతున్నాయి.

ఇక పాత వంతెన అయినందునను, ఇరుకుగా ఉన్నందునను ఈ వంతెనకు 8 మీటర్ల ఎగువన రూ. 5.50 లక్షల ఖర్చుతో కొత్త వంతెనను నిర్మించే పనిని చేపట్టడం జరిగింది. ఈ పని సాగుతున్నది. ఇది 1982 జూన్ నాటికి పూర్తి కావచ్చు.

శ్రీ ఎస్. చంద్రమౌళి :— అక్కడి పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. ఆగ్నేయం వైపు పేరాపెట్ గోడ మునిగిపోయింది. బ్రిడ్జి బేస్ వరదల వల్ల డామేజి అయినది. మధ్యలో చాలా స్టీప్‌గా ఉంటుంది. ఒక వైపు వస్తుంటే రెండవ వైపు కనబడదు. అందువల్ల యాక్సిడెంట్సు అవుతున్నాయి. రోజూ రెండు మూడు వందల వాహనాలు దానిపై నుంచి వెడతాయి. చాలా ట్రాఫిక్ ఉంటుంది. రెండవ వంతెన నిర్మాణం ఇంకా మూడు సంవత్సరాలు పడుతుందనే అభిప్రాయం ఉంది.

శ్రీ డి. కొండయ్య చౌదరి :—మా ఇంజనీర్లు పోయి తనిఖీ చేసారు. ఇప్పుడు కూలిపోయే ప్రమాదం లేదని తెలిపోయింది. ఐరన్ గడ్డర్స్ తేసి ఆర్ సిసి తో వేసిన వంతెన. క్రొత్త వంతెన కూడా తయారవుతున్నది. 1982 లో అది పూర్తి అవుతుంది.

## Papers laid on the Table

G.O. Ms. Mo. 256, I & P. (SPF) Department dated 6-6-1981.

Sri E. Ayyapu Reddy :—On behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of the Special Order made by the State Government in G. O.Ms. No. 256, I & P. (SPF) Department dated 6-6-1981, under the proviso to clause (5) of article 371-D of the Constitution of India, as required by clause (6) of article 371-D of the Constitution of India.

Mr. Deputy Speakar :— paper laid on the Table.

G.O.Ms. No. 302 G.A. (Elecs.A) Dept. dated 9-6-1981.

Sri E. Ayyapu Reddy :—I beg to lay on the Table a copy of the notification containing amendments to the Andhra Pradesh Legislative Assembly and Legislative Council members (Free Transit by Railways) Rules, 1975 issued in G.O.Ms. No. 302, G.A- (Elecs. A) Dept., dated 9-6-1981, published in the Andhra Pradesh Gazette. extraordinary issue No. 16 dated 20th June, 1981, in accordance with sub-section (3) of section 13 of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953.

Mr. Deputy Speaker :—Paper laid on the Table.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్ 1978-79వ సంవత్సరానికి చెందిన యాన్యువల్ రిపోర్టు 1981 చివర ప్రవేశ పెట్టడానికి మీరు గౌరవనీయులైన మంత్రి కేశవరావు గారికి అనుమతి ఇస్తున్నారు. ఇంత ఆలస్యం కావడానికి కారణం ఏమిటి? ఇంత ఆలస్యంగా ప్రవేశపెట్టడానికి మీరు ఎందుకు అనుమతి ఇస్తున్నారు? ఇదివరకు స్పీకర్ ఇచ్చిన రూలింగ్స్ ఉన్నాయి,

Sri K. Keshav Rao:—He is referring to a ruling already given. This was about the Chair asking the Minister to lay on the Table of the House a report of a particular year expeditiously. I do admit that it is always good for any company to finish the report early and once it is over it must be placed on the Table of the House.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—జాప్యం జరగకుండా టేబిలుపై పెట్టాలని ఇదివరకు ఇచ్చిన రూలింగ్స్ ఉన్నాయి.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:—గురుమూర్తిగారు ఆర్ టిసికి సంబంధించిన రిపోర్టు ప్లేస్ చేయడంలో ఆలస్యమైనప్పుడు స్పీకర్ బి.వి. సుబ్బారెడ్డిగారు ఇచ్చిన

రూలింగ్ ఉంది. దీనిని కంటెంప్టు క్రింద తీసుకోవలసి ఉంటుందని వారు చెప్పడం జరిగింది. కేశవరావు గారు యువకులు. ఇంత అలస్యమైనందుకు ఫీలవ్ చేయకుండా—ఇప్పుడు పెట్టి ఏమి ప్రయోజనం మూడు సంవత్సరాల తరువాత It is all a waste of printing and discussion.

Sri K. Keshava Rao:-I totally agree with him. But I only wanted to say that there was no point of order. The Chair is within his right and hon. Member also is within his right to say that this sort of thing should not take place. As far as this question is concerned. I am admitting that any organisation must make the Annual Report ready within a reasonable time. As for the ruling, it is left to the Chair.

Mr. Deputy Speaker:—The ruling is that such thing should not recur in future.

Sri K. Keshava Rao:—That advice we are taking. Now, I beg to lay on the Table a copy of the Eighteenth Annual Report of the Andhra Pradesh Small Scale Industrial Development Corporation for the year 1978-79 together with the Audit Report and comments of the Comptroller and Auditor General of India thereon, in compliance with section 619,A(3) of the Companies Act, 1956.

Mr. Deputy Speaker:—Paper laid on the Table.

G.O.Ms. No. 474, Education dated 13-5-1981.

Sri N Chandrababu Naidu:—Minister for Archaeology, Cinematography, Film Development and Public Libraries:—I lay on the Table a copy of the amendment issued in G.O.Ms. No. 474, Education dated 13-5-1981 to the Rules issued for the making of contracts by the Zilla Grandhalaya Samsthas for supply of materials or goods or for rendering of services issued in G.O.Ms. No. 317, Education dated 25-2-1969 under sub-section (3) of section 25 of Andhra Pradesh Public Libraries Act, 1960.

Mr. Deputy Speaker:—Paper laid on the Table. 11-00 a.m.

## PAPERS PLACED ON THE TABLE

Sri E. Ayyapu Reddy :—I placed on the Table a copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 12-11-1981.

On behalf of the Minister for Major Industries I place on the Table a copy of the memorandum of understanding dated 14-6-1979 executed by the State Government with the Chairman, Zuari Agro Chemicals Limited in pursuance of an Assurance given on the floor of the House on 12-3-1981 while answering LAQ No 7738.

On behalf of the Minister for Revenue, I place on the Table a copy of the record of discussions held with the representatives of the Reserve Bank of India etc., in conneetion with the cyclone occurred

in May, 1979, in pursuance an Assurance given on the floor of the House on 15-6-1979 during the discussion on the cyclone occurred in May, 1979.

Mr. Deputy Speaker:—Papers placed on the Table.

## GOVERNMENT BILLS

### The Andhra Pradesh Public Property (Prevention of Destruction and Loss) Bill, 1981.

Sri E. Ayyapu Reddy:—On behalf of the Chief Minister, I move for leave to introduce the Andhra Pradesh Public Property (Prevention of Destruction and Loss) Bill, 1981.

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Property (Prevention of Destruction and Loss) Bill, 1981".

The motion was adopted and the Bill was introduced.

### The Andhra Pradesh Marriages Validation (Repeal) Bill, 1981

Sri E. Ayyapu Reddy:—On behalf of the Minister for Home-I move for leave to introduce the Andhra Pradesh Marriages Validation (Repeal) Bill, 1981.

Mr. Deputy Speaker;—Motion moved.

The question is; "That leave be granted to introduce the Andhra Pradesh Marriages Validation (Repeal) Bill, 1981."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### The Andhra Pradesh Places of Public Resort (Extension and Amendment) Bill, 1981.

Sri S. Alwar Das:—I move for leave to introduce the Andhra Pradesh Places of Public Resort (Extension and Amendment) Bill, 1981.

Mr. Deputy Speaker:—Motion moved.

The question is: "That leave be granted to introduce the Andhra Pradesh Places of Public Resort (Extension and Amendment) Bill,1981".

The motion was adopted and the Bill was introduced.

The Hyderabad Municipal Corporations (Second Amendment) Bill, 1980.

Sri S. Alwar Das,—On behalf of the Minister for Municipal Administration, I move for the continuance of the Hyderabad Municipal Corporations (Second Amendment) Bill, 1980."

Mr. Deputy Speaker:—Motion moved.

The question is:

"That leave be granted for the continuance of the Hyderabad Municipal Corporations (Second Amendment) Bill, 1980."

The motion was adopted and the Bill was continued.

The Andhra Pradesh Local Authorities Loans Bill, 1980.
(L.A. Bill No. 13 of 1980)

Sri S. Alwar Das:—On behalf of the Minister for Municipal Administration, I move for the continuance of the Andhra Pradesh Local Authorities Loans Bill, 1980.

Mr. Deputy Speaker:—Motion moved.

The question is:

"That leave be granted for the continuance of the Andhra Pradesh Local Authorities Loans Bill, 1980."

The motion was adopted and the Bill was continued.

## SHORT DISCUSSION

re: Fixation of remunerative prices to agricultural commodities and opening of purchasing centres either by FCI or State Civil Supplies Corporation.

(శ్రీ) వి. సుందరయ్య :—గవర్నమెంటు ఏమి చేయదలచుకొన్నదీ ఒక స్టేటుమెంటు ఇస్తే మేము చర్చను ప్రారంభిస్తాము. ముందు ఈ అంశాన్ని పూర్తి చేసిన తరువాత బిల్లులు తీసుకొనవచ్చును. బి.ఎ.సి లో అనుకొన్న ప్రకారం ముందు దీనిని పూర్తి చేద్దాము.

(శ్రీ) ఎ. అయ్యపురెడ్డి :—ఇక్కడున్న బిల్సు రెండూ చిన్నవి. వారు చెప్పినట్లు తరువాత తీసుకొందాము. ఈ చర్చను గం॥ 1–15కి పూర్తి చేసి గం. 1–15 ను చి గం. 1–30 వరకు బిల్లులు పూర్తి చేయవచ్చు.

(శ్రీ) వి. సుందరయ్య :—దీనిపై నిన్న మాకు చిన్న నోటు సర్క్యులేట్ చేశారు. మంత్రిగారి తరఫు సమాధానం ఏమిటో వివరంగా చెబితే తరువాత మేము మాట్లాడితే బాగుంటుంది

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఈ చర్చ చాలా ముఖ్యమైనది కనుక సివిల్ సప్లయిస్ శాఖా మంత్రిగారు కూడా వుంటే బాగుంటుంది. అలాగే ముఖ్యమంత్రిగారు కూడా వుంటే బాగుంటుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—సివిల్ సప్లయిస్ శాఖామంత్రిగారు కౌన్సిల్ లో వున్నారు.

శ్రీ ఎం. ఓంకార్ :—వారు వచ్చేవరకూ ఆగకుండా చర్చ మొదలు పెడతాము. ఇంతలో వారు వస్తారు,

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, మంత్రిగారిని ఒక క్లారిఫికేషన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. నిన్న ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రిగారు క్వింటాల్ కు 150 రూపాయలు అడిగామని చెప్పారు. నోటులో 135 రూపాయలని వుంది. మేము దేనిని ఆధారం చేసుకుని మాట్లాడాలి ?

శ్రీ సి. హెచ్. వెంకట్రావు :—నేను శాఖకు రాకముందు ముఖ్యమంత్రిగారు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు డి. వో. లెటర్ వ్రాశారు. లేటెస్టుగా ప్రైస్ పెరిగిన తరువాత, కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ పెరిగిన తరువాత 150 రూపాయలకు రికమెండ్ చేయడం జరిగింది. ఫెర్టిలైజర్ కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ బట్టి సివిల్ సప్లయిస్ వారు రేటు 135 అని వర్కవుట్ చేశారు. 150 రూపాయలు కరెక్టు ప్రైస్.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, దీనిని మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు, సివిల్ సప్లయిస్ మంత్రిగారు సీరియస్ గా తీసుకోవాలి. ఈ రోజు ధరలు ఏ విధంగా పెరిగాయనే విషయం గురించి నేనిప్పుడు చెప్పదలచుకోలేదు. నావద్ద వున్న ఫిగర్సు నుండి 78 నుంచి 80 చివరివరకూ అంటే మూడు సంవత్సరాలలో ధరలు ఎంతగానో పెరిగాయి. అంజయ్యగారు ముఖ్యమంత్రి అయిన తరువాత, అఖిలపక్షం ఆందోళన చేసిన తరువాత వారు ఎంతవరకూ అమలు జరిపారో మంగళవారం చర్చలో వివరంగా మాట్లాడవచ్చు. జనవరి నెలలో ప్రభుత్వం అంగీకరించిన దానికి, ఈనాటికీ ధరలు చాలా పెరిగాయి. పెరిగిన ధరల ప్రకారం రైతుకు గిట్టుబాటు ధర రావడం లేదు, ఎరువులు, వ్యవసాయ ఖర్చులు, ఇనుప సామగ్రి ధరలు ఎంతగానో పెరిగాయి. క్రాప్ ఇన్సూర్యెన్సు స్కీము మొదలులోనే వుంది కాని ఇంకా అమలు కాలేదు. 400 బ్లాకులు, 850 తాలూకాలు వుంటే 40లో మాత్రమే చేస్తామని అంటున్నారు. జనవరిలో ఇచ్చిన దానికంటే ఇప్పుడు అదనంగా ఇచ్చి తీరాలి. కేంద్ర ప్రభుత్వం ధాన్యానికి 105 ఫిక్స్ చేసింది. అదే విధంగా రాగులూ, సజ్జ, మొక్కజొన్న, మొతక ధాన్యానికి పెట్టిన ధర చాలా తక్కువని ఆందోళన చేశాము.

(శ్రీ పి. సుబ్బయ్య ఇన్ ది చైర్)

కేంద్రప్రభుత్వం చెప్పిన దానికి అదనంగా మరో 20 అయినా ఇచ్చే మొత్తం 125 రూపాయలైనా ముతక ధాన్యానికి ఇస్తే పట్టణాలలో వాటిని 188 పైసలకు అమ్ముతున్నారు కాబట్టి కాస్త ధర రావడానికి అవకాశం వుంటుంది. అదైనా సాధించాలని అనేకసార్లు మేము చెప్పాము. కాంగ్రెస్ (ఐ) వారు పాల్గొనకపోయినా అనధికారికంగా ప్రదర్శనలో పాల్గొన్నారు. దానిని చూసి పది రూపాయలు అదనంగా బోనస్ ఇస్తాము, రైతుల నుండి ధాన్యం కొంటాము, ఎఫ్.సి.ఐ. కొనకపోతే సివిల్ సప్లయిస్ ద్వారా కొంటాము, పది రూపాయలు కేంద్రం ఇవ్వకపోయినా రాష్ట్రప్రభుత్వం బొక్కసం నుండి ఇస్తామని వాగ్దానం చేసారు. సివిల్ సప్లయిస్ వారు కొన్నది కొద్ది మాత్రమే, ఎఫ్.సి.ఐ. వారు రైతుల నుండి కొనకుండా మిల్లర్ల నుండి కొనడానికి పూనుకున్నారు. రైతులయొక్క వ్యవసాయ పనిముట్లు, ఇనుప సామగ్రి, ఎరువులు తెగుళ్ళ మందులు అన్నిటి ధరలు పెరిగాయి వాటితోపాటు నిత్యజీవితావసర వస్తువుల ధరలు కూడా పెరిగాయి ఉప్పు, కారం, చింతపండు, కిరసనాయిలు, గుడ్డలు, యిల్లు బాగు చేసుకోవాలంటే అవసరమైన సిమెంటు, పిల్లలు చదువుకునే పుస్తకాలు యిట్లా జీవితావసర వస్తువుల ధరలు పెరిగాయి. ఏ దామాషాలో పెరిగాయనే దానిలోకి పోదలచుకోలేదు. మీరు అంగీకరించారు మేము అంగీకరించాము, కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుందన్నప్పుడు గిట్టుబాటు ధర అంటే వ్యవసాయ ఖర్చులు తీసి వేసి వంద రూపాయలు వ్యవసాయ ఖర్చులు అయితే దానికి పది లేక ఇరువై రూపాయలు ఎక్కువ యిస్తే అది గిట్టుబాటు ధర కాదు. ఒక ఎకరము వున్నవాడు అయినా కడుపు నిండా తిండి తినాలి. ఆఖరుకు నాలుగైదు ఎకరాల తరి వున్న రైతు కుటుంబం అంతా కష్టపడి పని చేసినప్పుడు వ్యవసాయ ఖర్చులు పోను నిత్య జీవితం నడపడానికి వీలుండాలి. దారిద్ర్య రేఖకు మించి వుండాలని కేంద్ర ప్రభుత్వం చెబుతుంది. రెండు పూటల కారంతో తిని ఒక జత గుడ్డలు, వుచితంగా ప్రభుత్వం మందులు యిచ్చినా పిల్లలు ప్రాథమిక పాఠశాలల్లో చదువుకొనడానికి వీలుండి ప్రాణం నిలబెట్టుకోవాలంటే గ్రామాల్లో మనిషికి 65 రూపాయలు, పట్టణాల్లో అయితే 75 రూపాయలు కావాలి. 78 లెక్కల ప్రకారం—ఇప్పుడు అయితే 400 రూపాయలు అవుతుంది, మూడు వంతులు అయినా పెరిగాయి. వస్తువులు వుండకుండా కారంతో తిని ఒక జత గుడ్డలు మందులు లేకపోయినా పాకలో బ్రతకాలంటే 5 ఎకరాలు వున్న రైతు కుటుంబం అంతా పని చేసినా ఎకరాకు వెయ్యి రూపాయలు అయినా మిగిలితే సంవత్సరానికి 5 వేల రూపాయలు అయితే నెలకు 400 రూపాయలు వస్తుంది. ఏ ప్లాన్‌కు అయినా 500 రూపాయలు వస్తుంది. 5 ఎకరాలు వున్న రైతుకు ఆ విధంగానైనా గ్యారంటీ వుండేటట్లు ధర యివ్వకపోతే కష్టం. అట్లా చేసినప్పుడు గిట్టుబాటు ధర అనవచ్చు. కాని యిన్‌పుట్స్ పోను పది పర్సెంటు లాభం వస్తుందనేది కాదు. ప్రైస్

కమీషను వారు దానిని దృష్టిలోకి తీసుకోవాలి. అనేక లెక్కలు చెబుతూ వుంటారు. అట్లా గాకుండా వారు బ్రతికేదానికి 105, 115 రూపాయల ధర యిస్తే సరిపోతుందనే తప్పుడు లెక్కలు చెబితే వ్యవసాయం అంటే ప్రజలు అంటే ఏ మాత్రం తెలియనటువంటి పెద్ద మనుష్యులు ప్రైస్ ఫిక్సేషను కమీషనులో వున్నారు. వారు చెప్పేదానికి విలువ లేదని చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం 150 రూపాయలు క్వింటాలుకు లెక్క వేశామని చెప్పారు. ఏ రకంగా వేశారు, 150 అవుతుందా 200 అవుతుందా అనేదానిలోకి పోదలచుకోలేదు మీరు అడిగింది 150 రూపాయల గిట్టుబాటు ధర. కేంద్ర ప్రభుత్వం ఏమి యిస్తుంది? కాంగ్రెస్(ఐ) ఇందిరా గాంధీ ప్రభుత్వం నడుపుతున్నది. కేంద్ర ప్రభుత్వం మీకు యిచ్చిన ఆదేశం ఏమిటి? గత సంవత్సరం 105 రూపాయలు యిచ్చాము, ఈ సంవత్సరం 115 రూపాయలకు మించి ఏ పరిస్థితులలోను యివ్వకూడదని గ్రామాల్లో సగానికి పైగా రైతులు వుంటారు అందులో ఎక్కువ భూమి వున్న వారికి లాభం రావచ్చు. 5 ఎకరాలు వున్నవారు, భూమి నుండి భూమి మీద బ్రతికే జనాభాలో నూటికి 80 మంది వుంటారు. కనీసం ఈ ధర అయినా వుండాలి అంటే కేంద్ర ప్రభుత్వం 115 రూపాయలకు మించి యివ్వడానికి లేదు, మీ స్వంత డబ్బులో నుండి ఖర్చు పెట్టడానికి మేము వ్యతిరేకం అని మీరు ఖర్చు పెడితే మీ ప్రణాళికలు కోస్తాము, మీ గొంతు కోస్తాము అంటే రైతులు ఏమి చేయాలి? మీరు నిన్న శాసనసభలో చెప్పారు, మేము 150 రూపాయల వరకు అడిగాము కాని కేంద్ర ప్రభుత్వము ఏ పరిస్థితులలోను కూడ యివ్వకూడదని చెప్పి మొండివేస్తూ వుంటే ఏమి చేయుమంటారు, కేంద్ర ప్రభుత్వం నుండి పర్మిషను లేదని, వారి పర్మిషన్ లేకపోతే బ్యాంకుల నుండి అప్పులు రావు అడ్వాన్సులు రావు, ఏమి చేయమంటారన్నారు. మీరు మేము కలసి ఇందిరా ప్రభుత్వం మీద దెబ్బలాడుదాము ఇందిరా ప్రభుత్వం అంటే మీకు కోపం వస్తుందేమో, సెంట్రల్ గవర్నమెంటు మీద దెబ్బలాడుదాము, దానికి తయారు అవుతారా అంటే మీ పార్టీ డిసిప్లిన్ అడ్డం వస్తుంది, కేంద్ర ప్రభుత్వముతో ఘర్షణ ఎందుకు అని వూరుకుంటారు. కాని మీకు ఓటు చేసిన రైతులుగాని మాకు ఓటు చేసిన రైతులు గాని వూరుకుంటారా? అందుకని అది దృష్టిలో పెట్టుకొని చేయాలి. రైతు రెండు పూటలు కారం మెతుకులు తినడానికి అయినా నెలకు 400 రూపాయలు అయినా గ్యారంటీ చేసేదానికి గిట్టుబాటు ధర వుండాలి. రెండవ పంటకు నీరు యివ్వలేకపోతున్నాము, మొదటి పంటకే యివ్వలేని పరిస్థితి వుంది, త్రాగడానికే నీరు లేని పరిస్థితి వున్నప్పుడు, 5 ఎకరాల మాగాణి పది ఎకరాల మెట్ట వున్న రైతులకు కనీసం కారం మెతుకులు తినడానికి అయినా గిట్టుబాటు ధర యివ్వకపోతే ఆ పార్టీ యీ పార్టీ అని ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు ఏమి సమాధానం చెబుతారు? అందుకని మేము అడిగేది రైతు బ్రతికేదానికి గిట్టుబాటు ధర యివ్వాలి. రైతు బ్రతకడానికి కావలసిన కనీస వేతనం యివ్వడానికి కృషి చేయాలి, దానికి కావలసిన ఆందోళన చేయాలి. ఈ

సందర్భంలో ఏమి చేయాలి, ఏమి చేయబోతున్నారనేది వేరు. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మన గ్రామాల్లో శాంతి వాతావరణం వుండాలంటే రైతాంగం బ్రతుకాలంటే కేంద్ర ప్రభుత్వముతో ఘర్షణ వస్తుందని పూరుకోకుండా మన మిగిలిన పనులు కుదించుకొని అయినా రైతులకు యిచ్చేదానికి పట్టు పట్టాలి కొంత మంది-పార్టీల సంగతి అవసరం లేదు-పార్టీ సమస్యతో చెప్పడం లేదు-చెప్పేదేమంటే పట్టణాలలో ప్రజలు అంతా కొనుక్కొని తింటారు-గ్రామాల్లో చేతి వృత్తులవారు మిగతా వుద్యోగస్థులు కూడ కొనుక్కొని తినాలి, అందుచేత రైతులకు ధర పెంచితే బియ్యం ధర పెరుగుతుంది. మినుములకు, పెసల్లకు ధర గ్యారంటి చేస్తే పప్పుల ధర పెరుగుతుంది, వేరుసెనగకు రైతుకు ధర గ్యారంటి చేస్తే నూనె ధర పెరుగుతుంది అంటారు.

పండించే రైతులకు కొనుక్కునే పేద ప్రజలకు మధ్య పోటీ పెట్టవద్దని 11–30 a.m. మనవి చేస్తున్నామ. రైతుకు ఎక్కువ ధర ఇస్తే వస్తువుల ధరలు పెరిగిపోతాయి, వారి జీవితం దుర్భరం అయిపోతుందని చెప్పడం కుంటివాదం అవుతుంది. రైతులకు చేతి వృత్తుల వారికి, రైతులకు వ్యవసాయ కార్మికులకు పేచీ పెట్టే విధంగా ప్రవర్తించినట్లు అవుతుంది తప్ప ఇంకొకటి కాదు. రైతులకు ఈ ధర ఇస్తే పట్టణాలలో ఉండి కొనుక్కొని బ్రతకవలసినవారికి ఏధరకు ఇవ్వగలము? ఈనాడు రైతుకు తక్కువ ధర వస్తున్నది, కొనుక్కునేవారు ఎక్కువ ధర పెట్టి కొనుక్కోవలసి వస్తున్నది. ఈ రెండింటికి సమన్వయం చేసి ధర నిర్ణయించవచ్చు. కేంద్ర ప్రభుత్వాన్ని క్వింటాలు ధాన్యానికి 150 రూపాయలు ఇమ్మని అడిగామని మీరు అంటున్నారు వారు 115 కన్నా ఎక్కువ ఇవ్వవద్దని అంటున్నారు. మేము 150 రూపాయలు అడిగాము కాని మా కేంద్ర ప్రభుత్వం 115 కన్నా ఎక్కువ ఇవ్వవద్దని అన్నదని మీరు ప్రజలకు చెబితే చెప్పుకోవచ్చు, పోనీ 150 రూపాయలు కాకపోయినా 135 రూపాయలు అయినా చేస్తే గ్రామాలలో కిలో బియ్యం 2 రూపాయలకు కాని 2-05 పైసలకు కాని అమ్మవచ్చు. ట్రాన్స్‌పోర్టు, లాభం అన్నీ కలుపుకొని పట్టణాలలో 2-10 పైసలకు మించి అమ్మవలసిన అవసరం లేదు. ఎక్కువ అయితే 2-15 పైసలకు అమ్మవచ్చును. రైతులకు ఆ విధంగా 135 రూపాయలు అయినా ఇవ్వకపోతే ఎలాగ? అది అయినా సాధించటానికి మీరు ముందుకు వస్తారా? పట్టణాలలో 2-10 పైసలకు మించి బియ్యం అమ్మకూడదు, మేము గ్రామాలలో రైతులకు 135 రూపాయలు అయినా వచ్చేట్లు చూస్తామని మీరు ముందుకు వస్తే మేము కూడా దానికి తయారు అవుతాము. అందుచేత ఆ 20 రూపాయలు రైతులకు మీరు ఇప్పించేట్లు చేయండి. ఆదే విధంగా పప్పు ధాన్యాలు. కేంద్ర ప్రభుత్వం ముతక ధాన్యానికి ఇచ్చే ధర జొన్నలు, సజ్జలు, మొక్కజొన్నలకు ఇస్తామని అన్నారు. ఇప్పుడు పట్టణాలలో జొన్నలు కిలో రు. 1-70 పైసలకు అమ్ముతున్నారు. ఆ 135 రూపాయలు అయినా జొన్నలకు ఇచ్చి పట్టణాలలో కిలో రు. 1-50 పైసలకు మించకుండా అమ్మేట్లు ప్రభుత్వం చూడవలసిన అవసరం ఉంది, కిలోకు 20 పైసలు తగ్గించి

పట్టణాలలో అమ్మితే సంతోషం. గ్రామాలలో 135 రూపాయలకు కొనేటట్లు చేయండి. వీటిని ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా వారు కొనాలి. వారు కొనకపోతే సివిల్ సప్లయిస్ కార్పొరేషను వారు అయినా కొనాలి. మీరు 185 రూపాయలు అయినా రాకపోతే మీ ధాన్యం అమ్మకండి, పన్నులు కట్టవద్దు, అప్పులు కట్టవద్దు అని మేము చెప్పవలసి ఉంటుంది. ధాన్యం ఉంది, బియ్యంచేసి పెట్టండని మిల్లర్సును ఘెరావ్ చేస్తాము. అందుచేత రైతుకు 135 రూపాయలు ఇప్పించి ఆ బియ్యం 2 రూపాయలు చొప్పున అమ్మించండి. రైతు సంఘాల ద్వారా కాని అఖిలపక్ష కమిటీల ద్వారా కాని ఒక నెల క్రెడిట్ ఇస్తే వారి దగ్గరనుంచి కాని చేయవచ్చు. రైతులకు గిడ్డంగులు కట్టి, పురులుకట్టి 5, 10 ఎకరాల లోపు వారికి ఆ గ్యారంటీ చేస్తే బాగుంటుంది. పప్పు ధాన్యాలు మినుములు; కందులు పెసలు మొదలైనవి పంట వచ్చినప్పుడు క్వింటాలుకు 800 రూపాయలు అయినా ఇవ్వాలి. వాటిని పప్పుగాచేసి కిలో 4 రూపాయలకు మించి అమ్మవలసిన అవసరం లేదు. ఇప్పుడు పట్టణాలలో 5 రూపాయలకు అమ్ముతున్నారు. అందుచేత ఇప్పుడు ఒక రూపాయి తగ్గించండి కిలోకు. ఆ విధంగా చిన్న వర్తకులకు తగిన కమీషను ఇచ్చి కూడా చేయవచ్చు. ఆ విధంగా చేయాలని మా కోరిక. అలాగే నూనెలు, వేరుశెనగ నూనె ప్రధానంగా తీసుకోండి. నువ్వులు కొద్ది భాగమే. సంవత్సరంనుంచి మార్కెట్ లోని ధరలు చూస్తున్నాము. జనవరిలో వేరుశెనగ నూనె ఖరీదు కిలో 12-50 పైసలు ఉంటే ఇప్పుడు 16 రూపాయలు ఉంది. కొన్ని సందర్భాలలో 19 రూపాయలకు కూడా పోయింది. ఇప్పుడు వేరుశెనగ కాయ వస్తున్నది కనుక కొంత తగ్గినట్లు ఉంది. ఒక నెల రోజులు పోతే మళ్ళీ పెరుగుతుంది. అది గ్రామాలలో, పట్టణాలలో కిలో 10 రూపాయలకు మించి అమ్మవలసిన అవసరం లేదు. కిలో 10 రూపాయలకు అమ్మితే రైతులకు క్వింటాలు వేరుశెనగకు 800 రూపాయలు ఇవ్వవచ్చు. అది గ్యారంటీ చేయండి. ప్రజలకు కావలసినది చింతపండు, మిరపకాయలు, మిరపకాయలు ఈ రోజు కిలో 15 రూపాయలదాకా ఉన్నది. మిరపకాయలు కిలో 10 రూపాయలకు మించి అమ్మకూడదు. మిరపకాయలు రైతు కళ్ళములో ఎండబెట్టి అమ్మినప్పుడు రైతుకి క్వింటాలుకి రూ. 700, 750 ఇచ్చి పట్టణాలలో కిలో 10 రూపాయలకు మించకుండానే అమ్మవచ్చును, చింతపండు గిరిజనులదగ్గర గిరిజన కార్పొరేషను కిలో రెండు రూపాయలకే కొంటూ ఉంది. గింజ తీసినది. మేము గిరిజనులకు కిలోకి 5 రూపాయలు ఇచ్చి పట్టణాలలో ఉండే వారికి 7 రూపాయలకు మించకుండా అమ్మాలని అంటున్నాము. సబ్బులు ఇప్పుడు రెండురూపాయల వరకు అమ్ముతున్నారు వాటిని ఒకటిన్నర రూపాయిలకు మించి అమ్మవలసిన అవరం లేదు. బార్ సోపు 8 రూపాయలకు అమ్మవచ్చును. కిరసనాయిలు, డీసెలుకి కేంద్ర ప్రభుత్వం అనవసరంగా ఎక్సయిజు వేసి ఎక్కువ చేసింది. అది కూడా ఒకటిన్నరకు మించి అమ్మవలసిన అవసరం లేదు. ప్రత్తికి వేయిరూపాయలు

పెట్టాలి. ఇప్పుడు మీరు పెట్టిన జనతా గుడ్డ అందరికి అందదు. అందుచేత మామూలు లాంగ్ క్లాత్ మీటరు 5 రూపాయలు మించి అమ్మకూడదు. ఉల్లి పాయాలకు 3-75 ఉంది ఇప్పుడు ధర. రైతులకి చాల తక్కువ ఇస్తున్నారు. పంటవచ్చినప్పుడు అది తరుగు పోయినా రైతుకి 1.25 ఇవ్వవచ్చును.

శ్రీ బి. రామారావు :—చాల ముఖ్యమైన సబ్జెక్టు రైతుల గురించి మాట్లాడుకునేప్పుడు ఇటువైపుగాని అటువైపుగాని ఎక్కువ మంది సభ్యులు లేక పోయినందుకు నాకు చాల విచారముగా ఉంది.

(కోరం బెల్.)

శ్రీ పి. సుందరయ్య :— కనీసం ఉల్లిపాయలు పండించేవారికి రూ. 1.25 గ్యారంటి చేసి ప్రజలకు రూ. 2-00 లకు మించకుండా చేస్తే బాగుంటుంది. ఏమైనప్పటికి నేను నా సూచనలను ముందు పెడుతున్నాను. రైతుకి ప్రధానమైన పంటలు గ్యారంటి చేయాలి. ఇప్పుడు వచ్చే దాని కన్నా వారికి చాల వస్తుంది. ఇంకా వారికి ఎక్కువ ఆదాయం రావాలి కారం మెతుకులు తినమని చెప్పడం అన్యాయం. ఇట్లా చేస్తే కనీసం కారం మెతుకులకు అయినా గ్యారంటి చేసిన వారము అవుతాము పట్టణాలలో ఉన్న ప్రజలకు నేను చెప్పిన ధరల ప్రకారం ఇస్తే రైతుకి ఇచ్చికూడా ఇవ్వవచ్చు. ఈ రోజు పెద్ద పెద్ద మిల్లు యజమానులు టోకు వ్యాపారస్థులు వారు మాత్రం లాభాలు తీసుకుంటున్నారు. చెరకు గత సంవత్సరం కోపరేటివ్ సొసైటీలకు ప్రభుత్వం 22,25 కి ఇచ్చారు మన రాష్ట్ర ప్రభుత్వం రు.18½ ఇచ్చింది ఈరోజు 13 అంటున్నారు. న్యాయంగా ఉందా? 8,5 పర్సంటు దిగుబడి వచ్చేదానికి 250 రూపాయలు ఇచ్చి తీరాలి. అది ఇచ్చినప్పటికి చక్కెరధర పెంచవలసిన అవసరం లేదు చెక్కెర ధర పెంచండానే ఇది సాధ్యం అవుతుంది. కేంద్రప్రభుత్వం ఎక్సయిజు పేరుతో నిత్యావసర వస్తువులపై వేయకుండా చేయాలి. మనందరము కలిసి చేయాలి. అట్లా చేయకపోతే చిన్న చిన్న ఆదాయాలవారు చూస్తూ ఊరుకుంటారు అనుకుంటే మాత్రం సరిఅయినది కాదు. వారి కనీస కోరికలైనా ఇవ్వకపోతే కడుపుమాడి దేశంలో పెద్ద అలజడి ఆందోళన వస్తుంది. మాకు పోలీసులు ఉన్నారు, సైన్యము ఉన్నారు మేము అణచివేస్తాము అంటే అది మీకు మించిన పని అవుతుంది. మేము బెదిరిస్తున్నాము అని కాదు. మాకు ఓటు వేసిన ప్రజలే కాకుండా మీకు ఓటు వేసిన పేద ప్రజలు కూడా, పోలీసులు కూడా ఈ రకంగా బ్రతకడం సాధ్యం కాదు కాబట్టి దానిని గ్యారంటీ చేయాలి. దానికి కావలసిన స్టాకు అంతా ప్రభుత్వమే సేకరించి అన్ని పార్టీల కమిటీల యజమాన్యం క్రింద అవసరమైతే కొత్త దుకాణాలు పెట్టి నిత్యావసర వస్తువులు గిట్టుబాటు ధరలకు అందచేయాలి. మనందరము చేద్దాము. అన్ని పార్టీలు కలసి చేద్దాము. మాకు ఓటు చేసిన గిరిజనులకు మీకు ఓటు చేసిన గిరిజనులకు అందరికి ఎవరికైనా లాభకరమే, దీంట్లో

భేదాభిప్రాయం ఉండవలసిన అవసరం లేదు. నూటికి 95 మందిగా ఉన్న గ్రామాలు పట్టణాలలోను ఉన్నటువంటి సామాన్య ప్రజలకు, రైతులకు వారికి రావలసిన ధర ఇస్తూ పట్టణాలలోని ప్రజలకు వారికి వచ్చే చాలీ చాలని జీతాలకు సరుకులు అందుబాటులో ఉండేట్లు వారిని దృష్టిలో పెట్టుకుని సగానికి పైగానే దరిద్ర రేఖకు దిగువ ఆదాయం వచ్చేవారు మన దేశంలో ఉన్నట్టు ప్రభుత్వమే ఒప్పుకుంది. కాబట్టి మధ్యన ఉన్న మిల్లు యజమానులు టోకు వ్యాపారస్తులు లాభాలు తీసుకుని చేస్తున్నారు. కాబట్టి ప్రజలు అలజడి చేసి దేశం అంతా గందర గోళము కాకముందే ప్రభుత్వము మేలుకొన్న చేయాలని రైతు దగ్గరనుంచి సరాసరి గిట్టుబాటు ధర ఇచ్చి కొనేట్లు చేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురము) :— అధ్యక్షా, ఈ వ్యవసాయ పంటకు సరసమైన ధర ఉండాలనే దానిలో యెవరికీ కూడా ఇందులో అభిప్రాయభేదం లేదు. ఈ సమస్య మీద ప్రభుత్వ పక్షం యేమి, ప్రతిపక్షాలు యేమి అందరూ కూడా రైతులు కష్టించి పని చేసే అన్నదాతలకు వీరికి అవసరమైన ధర రావడానికి కృషి చేయాలనే దానిలో వివాదం లేదు. అయితే దీనిని సమగ్రంగా అర్థం చేసుకొనే వ్యవహారం మాత్రం జరగలేదు. కేంద్రంలో ఒక్కొక్క వ్యవసాయ దినుసుల ధరలు నిర్ణయం చేయడానికి కమీషన్ ఉంది. అందులో యెంతమంది వ్యవసాయం చేసే వారు ఉన్నారు? వ్యవసాయాన్ని తెలిసిన వారు ఉన్నారు? వారి కష్టసుఖాలను తెలుసుకునేవారు అనేది అది మొట్టమొదటి లోపంగా కనపడుతోంది. ఈనాడు వ్యవసాయదారునికి ఉండే జీవన ప్రమాణం యేమిటి? వారి జీవన ప్రమాణం అట్టడుగున పందులు గుడిసెలలో ఉండేటటువంటి పరిస్థితి ఉంది. మనందరం గ్రామాలకు వెళ్ళి ఉపన్యాసాలు యిస్తున్నాము. వారి జీవన ప్రమాణం పెరగాలనే చెబుతున్నాము. వారు భారత దేశానికి వెన్నెముక అని యేనాటి నుంచియో నినాదం చేస్తూ ఉన్నాము. కాని ఆ వ్యవసాయదారుని జీవన ప్రమాణం యేమిటంటే వారు తినడానికి ఉల్లిపాయలు నంచుకుంటారు. మీరు గుడిసెలలో చూసినారో లేదో. మన దేశ ప్రజలలో నూటికి 75 మంది వారే మనకు అన్నం పెడుతున్నారు. అటువంటి వారికి తినడానికి అన్నం, కట్టుకోవడానికి బట్ట, లేక దుప్పుకోవడానికి సౌకర్యం లేని పరిస్థితిలో ఉన్నారు. యుగయుగాలుగా అనేది గ్రహించాలి. గ్రామాల తాలూకు వ్యవసాయదారుని స్థితి తెలియాలంటే ఎల్లుండు ఎలక్షన్‌లో డిఫాల్టు లేని వారు ఓవర్ డ్యూ కానివారు అటువంటి అభ్యర్థి కావాలని పట్టుకోవడానికి యెంతో శ్రమ అయిపోయింది. ప్రతి గ్రామం తాలూకు బడ్జెట్టు మీరు చూడండి. గవర్నమెంటుకు లోన్ బాకీ, కోఆపరేటివ్ సొసైటీలకు బాకీ యీ బాకీలన్నీ చూస్తే కొన్ని లక్షలు అవుతుంది. అక్కడ జనాభా కొన్ని వేలు మాత్రమే ఉంటే బాకీ కొన్ని లక్షలు రూపాయలు దాకా ఉంటుంది. ఈ బాకీలు తాలూకు అర్థం యేమిటి? అంటే యిది డెఫిషిట్ కాదా? అక్కడ

మనము డెఫిషిట్ బడ్జెటును అనేక విధాలుగా భర్తీచేస్తాము. కాని ఆ గ్రామాలు తాలూకు డెఫిషిట్ సంవత్సరాల తరబడి శాశ్వతంగా నిలిచి ఉంది అక్కడ వారికి ఆ బరువు తగ్గలేదు. ఈ బరువుతో అక్కడ ఎవరయితే శ్రమించి మనకు తిండి పెడుతున్నారో వారి జీవిత ప్రమాణం చూస్తే దాని క్రైటీరియా ఏమిటి? సెంట్రల్ అగ్రికల్చరల్ కమీషన్ ప్రైస్ ఫిక్సింగ్ కమీషన్, ఆ కమీషన్ యొక్క క్రైటీరియా ఏమిటంటే కన్స్యూమర్ అయినటువంటి పట్నపు జనం క్రైటీరియా తప్ప వ్యవసాయదారుని బ్రతుకు తాలూకు స్టాండర్డ్ ఏమిటనే క్రైటీరియా వారు ఎడాప్ట్ చేయలేదు. ఇక్కడ సుందరయ్యగారు చెప్పారు. ఎవరు చెప్పినా సరైన క్రైటీరియా కావాలి. ఆ క్రైటీరియా సరైనది అయితే అన్ని విధాలుగా బాగా ఉంటుంది. మన స్టేట్ గవర్నమెంటు ఆఖరి నౌకరు బంట్రోతు తాలూకు రోజు రాబడి యెంత అని చూస్తే నెలకు 22 రోజులు ఉద్యోగం చేస్తే సుమారు రోజుకు రూ. 20 లు. స్టేట్ కళాశిధి లెక్కవేయండి, అటాగే మనము రైల్వేయిన్ దిగి ఆ ప్లేట్ ఫారమ్ నుంచి యివతల ప్లేట్ ఫారమ్‌కు సామాను తీసుకొని రావడానికి రైల్వే కూలి రు. 3 లు తీసుకుంటాడు. వ్యవసాయదారులు నాగలి పట్టకొని ఆవోతుల వెంట ఉదయం 4 గంటల నుంచి రాత్రి దాకా కష్టపడి తర్వాత గడ్డిలాంటిది తిని పడి ఉన్న వారికి స్టాండర్డు లివింగ్ యేవిధంగా ఉంది? పట్టణాలలో కాని యెక్కడయినా కాని పనిచేసే వారికి లివింగ్ ఇండెక్స్ ఉంది. ఫ్యాక్టరీలలో చూసే వారికి లివింగ్ ఇండెక్స్ కావాలి. ఎక్కడ బంట్రోతు పని చేసినా లివింగ్ యిండెక్స్ కావాలి. కాని రైతుకు మూడు మూరల గాపంచా అయినా లేదు. గోచీ కట్టుకున్న వారిని చూస్తున్నారు కదా. మామూలు సమయాలలో వెళ్లకపోయినా ఎలక్షన్స్ సమయాల్లో అక్కడకు వెళ్ళినప్పుడు చూస్తున్నారు. రైతుల యొక్క స్థితి ఇలాను యీ శాసన సభలో 294లో 220 మంది వ్యవసాయ దారుల ప్రతినిధులుగా ఉండి కూడా పని చేయలేక పోతున్నారు. ముఖ్యమంత్రిగారు స్టేట్ అగ్రికల్చర్ కమీషన్‌ను యేర్పాటు చేయాలి. వీరి తాలూకు జీవన ప్రమాణం సరియైనదిగా ఉండాలంటే కనీసం బంట్రోతు స్థాయి ఉండాలంటే యే విధంగా యీ వ్యవసాయదారులకు ధర ఉండాలని చెప్పి సిఫార్స్ చేసి కేంద్రంతో మనము పోట్లాడడానికి బేసిస్ యేర్పాటు చేయాలని కోరుతున్నాను. సుందరయ్యగారు రైతుకు ఒక్కొక్క కుటుంబానికి రూ 500 లు ఉండేటట్లు చేయాలని చెప్పడం చాలా న్యాయం. వీరికి రూ. 500 లు యేమిటి? 10 ఎకరాలు సాగుచేయాలంటే అతని భార్య, యిద్దరు పిల్లలతో యెంతో కష్టపడితే కాని ఆ పది ఎకరాలు సాగు చేస్తే పంటను తెచ్చి తిండి పెట్టగలిగే స్థితి అతనికి ఉండదు. మన రైల్వే, పోస్టల్ ప్యూన్‌కు రోజుకు రూ. 30లు, మన స్టేట్ గవర్నమెంటు ఎల్.డి.సి. కి రోజుకు రూ. 30లు, యు డి.సి కి రోజుకు రూ. 40 లు ఉంది. యివన్నీ కనుక లెక్క చూస్తే యీ రైతు యొక్క గిట్టుబాటు ధర గురించి మనందరం పోరాడవలసిన సమయంలో దీనిని గురించి అసెంబ్లీలో నాకు తెలిసినంతవరకు 20 సార్లు తీర్మానాలు చేసినాము. కాని అదే స్థితిలో ఉంది. కేంద్రప్రభుత్వం మనకు సరియైన రెస్పాన్స్

యివ్వలేదనే మాట నిజమే. ఆ విధంగా వారికి గిట్టుబాటు ధర యివ్వడానికి మనము యునైటెడ్ ఫ్రంట్ గా ఆ ప్రాతిపదికపైన వత్తిడి తీసుకురావలసి ఉంది. అందువల్ల ఒకరిని ఒకరు విమర్శించుకోవలసిన అవసరం లేదు. అది అందరూ యేకగ్రీవంగా అంగీకరిస్తున్నదే. కాని ఒకటి మాత్రం చెబుతున్నాను. ఇప్పటికి పర్చేజ్ సెంటర్స్ అంటారు రైతు కష్టపడి పండిస్తాడు. వారికి ధర యింతో అంతో యివ్వడానికి ప్రయత్నం జరుగుతోంది. మా యేరియాలో షేకు పంట ఉంది. ఒది ఆంధ్రప్రదేశ్ లో విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో షేకు పంట ఉంది. దీనికి గిట్టుబాటు ధర కావాలని అక్కడ వారు యెంతగోల చేసినా వినేది లేదు. మేము ఆ కొసన ఉండిపోయాము. ముఖ్యమంత్రిగారు దయచేసి ఆ షేకు సమస్య మీద దృష్టి ఉంచి అక్కడ వారికి రెమ్యూనరేటివ్ ప్రైస్ వచ్చేటట్లుగా చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ స్టేట్ లో పర్చేజ్ సెంటర్స్ యింకా యెక్కువగా రావాలి. ఇదివరకు కోఆపరేటివ్ సొసైటీస్ ద్వారా చేసినారు, అవి సక్రమంగా పని చేయలేదు. ఈ సంవత్సరం స్టేట్ కోఆపరేటివ్ సొసైటీస్ ద్వారా, కార్పొరేషన్ ద్వారా యేర్పాటు చేయవలసిందిగాను, ఇంకా యితర సరకులకు యీ పర్చేజ్ సెంటర్స్, మార్కెటింగ్ యార్డ్స్ను యేర్పాటు చేసి యీ రైతులకు రక్షణ కల్పించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

12-00 noon శ్రీ బి. రామారావు :—అధ్యక్షా, యిది రైతులకు, రైతు కూలీలకు సంబంధించిన సమస్య. రైతుకు గిట్టుబాటు ధర రావాలనే విషయంలో యీ ప్రభుత్వం ముందుకు వెడుతుందనే దానిలో సందేహం లేదు. సన్నకారు చిన్నకారు రైతాంగము గురించి గతములో చెప్పాము. రైతు కూలీలకు సంబంధించిన గిట్టుబాటు ధర లేకపోవడంతో పరిస్థితులు ఎలా వస్తాయో తెలియకుండా వుంది. గిట్టుబాటు ధర కావడం కోసము కేంద్ర ప్రభుత్వముతో చర్చలు జరిపి, అతి త్వరలో నిర్ణయం తీసుకోవడం ఎంతయినా అవసరము ఎందుకనగా ఇప్పటికే రైతాంగము ముఖ్యంగా పేద రైతాంగము అనేక బాధలకు గురవుతున్నారు. ముఖ్యంగా నష్టపడేది సన్నకారు చిన్నకారు రైతాంగము. పెద్ద వాళ్ళు నిల్వలు చేసుకుంటు వుంటే, వీళ్ళు ఆర్థిక యిబ్బందులతో బజారులో ధాన్యాన్ని అమ్ముకొంటూన్నారు. సన్నకారు రైతాంగము అప్పులుచేసి చెమటోడ్చి పంటను పండించే పరిస్థితి అందరకి తెలుసు. వారికి అప్పులిచ్చే కోపరేటివ్, సొసైటీలు కాని, బ్యాంకులుగాని, గ్రామాలలో పెద్ద రైతులు కానివ్వండి, తీసుకొన్న అప్పులు తిరిగి చెల్లించక పోవడంతో వారు పెట్టుబాధలకు ఎనలేని కష్టనష్టాలకు లోనవుతున్నారు. సాధ్యమైనంత త్వరలో వారికి గిట్టుబాటుధర నిర్ణయించి, వారికి న్యాయము చేకుర్చవలసిన అవసరము ఎంతయినా వుంది. తడిచిపోయిన ధాన్యాన్ని కొనే దిక్కులేదు. సివిల్ సప్లయిస్ డిపార్టుమెంట్ వాళ్ళు మంచి ధాన్యాన్ని కొంటారు. గాని తడిచిపోయిన ధాన్యాన్ని కొనడానికి ముందుకు రావడం లేదు. ఈ ధాన్యాన్ని సరియైన ధరకు కొనుటకు ప్రభుత్వము తగు

ఆలోచన చేయాలని కోరుతున్నాను. కిసాన్ ర్యాలీ నడపడంతో రైతాంగము ఎంతో ఉత్సాహపడింది. మన కష్టాలు గట్టెక్కుతాయని ఆశతో వుంది. ఆ ఆశ నిరాశ చేయకూడదని మనవి చేస్తున్నాను. ప్రజానీకం కోసము మన ప్రభుత్వము గట్టిగా నిలుస్తుందని ఆశిస్తున్నాను. రైతాంగానికి సరియైన న్యాయము చేకూర్చుటకు మన రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వముపై వత్తిడి తీసుకొని రావలెనని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. బందరు, కైకలూరు తాలూకాలలో లక్షల ఎకరాలకు రెండవ పంటకు నీరు కావలెనని రైతులు అడుగుతున్నారు. రెండవ పంటకు నీరు యిచ్చేందుకు ప్రభుత్వము సిద్ధంగా వుంటే అధికారులు కాలువలు బాగు చేయము అని చెబుతున్నారు. నీరు లేకపోతే లక్షల ఎకరాలలో నిపంట ఎగబడి దెబ్బతింటుంది. మరొకవైపు దోమకాటు తెగులు సోకే ప్రమాదము కనబడుచున్నది, కాల్వలు బాగుచేసి, సకాలములో కైకలూరు, బందరు, బంటుమిల్లికు రెండవ పంటకు సత్వరము నీరు యిప్పించవలెనని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బాపిరాజు :—అధ్యక్షా, రైతాంగము గురించి చర్చించే ఇటువంటి అవకాశము వచ్చినపుడు, అసెంబ్లి పలచగా కనబడుతున్నదంటే దురదృష్టకరమని అంటున్నాను. 80 పెర్సెంట్ రైతాంగము తరవున రైతు కూలీలనుండి గెలిచి వచ్చిన ఈ పరిస్థితిలో నలుగురు చక్కగా మాట్లాడి రైతులకు న్యాయము కలుగ జేసే అవకాశము వచ్చినపుడు ఇక్కడ సభ్యులు పలచగా కనబడడం రైతులు దురదృష్టవంతులని అంటున్నాను, ఇక్కడున్న వారంతా బాధ్యతగల వ్యక్తులు. ఇటువంటి సమయంలో సభ్యులు లేకపోతే చాలా బాధాకరమైన విషయం. ఇక్కడ ఒక ఆలవాటైపోయింది. అపోజిషన్ వారు చేసేదే సేవ అని అంటున్నారు, మాకు 85 ఏండ్ల వయస్సు వుంది. నేను మాట్లాడగలను. మా ముఖ్యమంత్రి గారు ఎపుడూ ఉల్లాసవంతంగా వుంటారు. అపోజిషన్ వారు ఏమి అన్నా అంత స్పీడుగా వుంటారు. (చప్పట్లు కొట్టారు) చప్పట్లతో మాకు అవసరము లేదు. ఇక్కడ సివిల్ సప్లయిస్ మినిస్టరు, మార్కెటింగ్ మినిస్టరు, కోపరేటివ్ మినిస్టరు ఈ ముగ్గురు ఇక్కడ లేరు. ఇపుడు అగ్రికల్చరు మినిస్టరున్నారు. రామారావు గారు చాలా సానుభూతితో బంటుమిల్లకు రెండవ పంటకు నీరు ఇవ్వాలని కోరినారు. ధాన్యం గురించి నిన్న అవకాశము వచ్చినపుడు అగ్రికల్చరు మినిస్టరు గారిని అడిగితే, వారు సివిల్ సప్లయిస్ కమిషనర్‌తో సివిల్ సప్లయిస్ మినిస్టరు గారు సంప్రతించారు. వారేమన్నారంటే తడిధాన్యాన్ని కొనే అవకాశము లేవు, ఎఫ్.సి.ఐ. వారి స్పెసిఫికేషను ఈక్వల్‌గా లేని ధాన్యాన్ని కొనే అవకాశము లేదని నిర్మొహమాటంగా అన్నారు. మరి ఆ తడిసిపోయిన ధాన్యాన్ని ఎవరు కొంటారు. ఇది చాలా బాధాకరమైన విషయంగా కనబడుచున్నది. కమిషనర్ గారు ఒక సలహా యిచ్చారు. మార్క్‌ఫెడ్ కోపరేటివ్ సెక్టారులో డబ్బులు బాగా వున్నాయి. సెంట్రల్ గవర్నమెంట్ ఎంకరేజ్ చేస్తున్నారు. ఆక్కడ

మీకు న్యాయము జరుగవచ్చునని మనవి చేశారు. రు. 250 లు రేటు అడిగితే రు. 150 లు వస్తుందనే పరిస్థితిలో మేము లేము. అడుగగలిగినంత వరకు అడిగి తెచ్చుకోవలసిన అవసరముంది. లాస్ట్ అసెంబ్లీలో రైతుల తరఫున ఒకరిని ప్రైయిస్ కమీషన్‌లో మెంబరుగా వేయండి అపుడు రైతులకు న్యాయము జరుగుతుందని అడిగితే అప్పటి మంత్రిగారు వేస్తామని హామీ యిచ్చారు. అపుడు తప్పక న్యాయము జరుగుతుందనే విశ్వాసముంది. ఆనాళ రు. 20 లు సబ్సిడీ యిచ్చిన ముఖ్యమంత్రి గారు ఇపుడు రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధర ఏర్పాటు చేసి, ఇంకనూ ప్రోత్సాహకరమైన కృషి చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

12-10 p. m. శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—అధ్యక్షా, ఈ రోజు మొత్తం ఆంధ్ర దేశం రైతాంగం అంతా కూడా ప్రభుత్వం ఏమి చేయబోతూ ఉందనే విషయం గురించి ఎదురు చూస్తూ ఉంది. గత సంవత్సరం చాల పెద్ద ఎత్తున ప్రతి పక్ష పార్టీలు అన్నీ ఒక బ్రహ్మాండమైన ఉద్యమాన్ని నిర్వహించిన తరువాత ప్రభుత్వానికి ప్రతిపక్షానికి మధ్య చర్చలు జరిగిన దాంట్లో కొన్ని విషయాలలో కొంత అవగాహనకు వచ్చి ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుని ముందుకు వెళ్లడం జరిగింది. అయితే ఈ రోజున రైతాంగం చూస్తూ ఉంది. ఈ ఉద్యమాలు లేకపోతే ఈ ప్రభుత్వం చేయరా ? ప్రతిపక్షాలు అన్నీ మళ్లీ బస్సులు ఆపో లేక పోతే తాలూకా ఆఫీసుల దగ్గర పికెటింగులు చేసో ఏదో ఒక కార్యక్రమం తీసుకుంటే తప్పితే ఈ ప్రభుత్వం నిద్ర లేవదా అని రైతాంగం అనుకుంటున్నారు. ముఖ్యంగా మన రాష్ట్రంలో ప్రధానమైన పంట ధాన్యం. దీనిని గురించి గిట్టుబాటు ధర ఎంత అని నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఎందుకంటే మన రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకి 150 రూపాయలు సామాన్య ధాన్యానికి ఇవ్వాలని చెప్పి కేంద్ర ప్రభుత్వానికి వ్రాసింది. కాబట్టి ఆ రేటు కూడా 150 రూపాయలు గిట్టుబాటు ధర అనే విషయం గురించి మేము కూడా ప్రశ్నించడం లేదు. మన రాష్ట్రంలో సగటున చూసుకుంటే 7 క్వింటాలు మాత్రమే సగటు దిగుబడి మరి మనకన్న చాల వెనుక బడి ఉన్న రాష్ట్రాలలో కర్నాటకలో ఈ వేళ 845 కిలోలు తమిళనాడు 950 కిలోలు హార్యానా పంజాబులో 1200 కిలోలు ఎకరానికి వారు పండిస్తున్నారు. దీనికి ప్రధానమైన కారణం నేను మనవిచేస్తున్నాను. ఆ రాష్ట్రాలలో అక్కడ రైతులకు అక్కడ ప్రభుత్వాలు అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికి కూడా ఎక్కువ ధర ముట్ట చెబుతూ ఉండడం వల్ల రైతాంగంలో ఇంకా ఎక్కువ పట్టుదల ఇంకా ఎక్కువ ఎరువులు వేద్దాము ఎక్కువ పోషణ చేద్దాము. ఎక్కువ క్రిమి సంహారక మందులు చల్లుదాము ఎక్కువ దిగుబడి తీసుకువద్దాము అనే పట్టుదల అక్కడ రైతాంగానికి ఉంటోంది. అక్కడ రైతాంగానికి ఆ ప్రభుత్వాలు ఊపు ఉత్సాహం ఇస్తున్నాయి.

శ్రీ టి. అంజయ్య :—అవి ఏ ప్రభుత్వాలో మరల చెప్పండి ?

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—పంజాబు, హార్యానా, కర్నాటక తమిళనాడు.

శ్రీ టి. అంజయ్య :—అక్కడ వారు ఏమి రేటు ఇస్తున్నారో నాకు ఫిగర్సు ఇవ్వండి.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు :—ఇస్తాను మీరు తొందర పడనక్కరలేదు. నేను పంపిస్తాను. ప్రధానంగా జరుగుతున్నది ఏమిటంటే కేంద్రంలో వ్యవసాయ ధరల నిర్ణాయక — —

శ్రీ టి. అంజయ్య :—మీరు చెప్పనక్కర లేదు. ఆ ప్రభుత్వాలు ఎంత ఇచ్చినాయో నేను కూడా అంత ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—మమ్మల్ని మాట్లాడనివ్వండి. మేము చెప్పేది వినండి. మీరు ఈ లోపల తొందరపడితే ఎట్లా మా స్వేచ్ఛ హరించకండి.

శ్రీ టి. అంజయ్య :—మీరు చెప్పినట్లు నేను ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—నేను చెప్పింది మీరు ఫాలో కావడం లేదు. మీరు ప్రశాంతంగా అభిప్రాయాలు వినండి. గతములో కూడా ఆ రాష్ట్రాలలో ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వాలు అక్కడ ధాన్యాన్ని పండించినటువంటి రైతాంగానికి అధికమైన ధర ముట్టచెప్పడంవల్ల ఆ రైతులకు ప్రోత్సాహంకలిగి వాళ్ళు ఇంకా ఎక్కువ పండించారు. ఎక్కువ దిగుబడిని సాధించారు. అంతేగాని నేను ప్రత్యేకించి మీ ప్రభుత్వాన్ని దెబ్బ కొట్టడంలేదు. అదిగత అనేక సంవత్సరాలనుంచి జరిగిన పరిణామం. ఆ విషయాన్ని అర్థము చేసుకోవాలని మనవి చేస్తున్నాను. ఇక్కడ మన రాష్ట్రానికి సంబధించినంత వరకు ఇప్పటి పరిస్థితిలో క్వింటాలుకు 150 రూపాయలు ఇవ్వవలసిన అవసరం ఉంది. మీరు త్వరగా నిర్ణయం తీసుకుంటేనే ప్రధానంగా చిన్న రైతుకి ఉపయోగము కలుగుతుంది. మన ప్రక్క ఉన్నటువంటి కర్ణాటక రాష్ట్రంలో ఇందిరా కాంగ్రెస్ ఉన్న చోట్లనే అక్కడ ప్రభుత్వం ధాన్యానికి అదనంగా బోనస్ అనే పేరుతో కాకుండా దానిని పండిచే చోటనుంచి ఆ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన దానిమీద ట్రాన్సుపోర్టు చార్జెస్ అనే పేరుమీద కర్ణాటక ప్రభుత్వము ఇస్తూ ఉంది. క్వింటాలుకి 10 రూపాయలు ఇస్తూ ఉంది. మరి నిన్న వ్యవసాయ శాఖామంత్రి గౌరవనీయులు చనుమోలు వెంకటరావు గారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఇవ్వమని మనకు ఇంతవరకు ఉత్తర్వులు ఇవ్వలేదు అన్నారు. కర్ణాటక ఆ రకంగా దొడ్డిదారిని ఆ డిఫరెన్సు ముట్ట జెప్పి రైతాంగాన్ని ఆదుకుంటోంది. అదే రకంగా మనం కూడా చేయవచ్చును.

మీరు తీసుకోబోయే నిర్ణయం త్వరలో తీసుకుంటూ ఉండాలి. గత సంవత్సరం ఎంతో ఆందోళన జరిగిన తరువాత మనం ఒక అంగీకారానికి వచ్చాము. క్వింటాలుకి 115 రూపాయలు ఇస్తామని ఒక అభిప్రాయానికి వచ్చాము. తీరా. నిర్ణయం అమలు కాకముందు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి ఇచ్చినటువంటి చిన్న రైతులకు సన్నకారు రైతులకు మీరు ఇస్తాము అన్నటువంటి పది రూపాయలు ముట్టలేదు. మేమంతా ఇదే హౌసులో బడ్జెట్ సమావేశములో పదారు దఫాలు వెంకటస్వామిగారిని గుచ్చి గుచ్చి అడిగినప్పటికి అయన ఇదిగో ఇదిగో అని కాలయాపన చేశాడు తప్పితే రైతులకు ముట్టలేదు. గోదావరి జిల్లాలో ఇప్పటికే ధాన్యం వచ్చేశాయి. డిస్పోజు అయిపోయింది. కృష్ణా, గుంటూరు జిల్లాలలో రాబోతుంది కాబట్టి మీరు నిర్ణయం త్వరలో తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

తరువాత రెండవది. మన రాష్ట్రములో ప్రధానమైన పంట చెరకు. అనేది తెలిసిన విషయం. 1980-81 సీజనులో ఒక టన్నుకి 130 రూ. నిర్ణయించింది, కేంద్రప్రభుత్వం. 81-82 లో కూడా 130 రూపాయలే నిర్ణయించడం అంటే ఇంతకన్నా లోగడ తుగ్లక్ ప్రభుత్వము చాల మెరుగు అని మీకు మనవి చేస్తున్నాను. ఏమాత్రం అయినా ఆలోచన ఉంటే ఎరువులు బస్తాకు 12 రూపాయలు రేటు పెంచి డీసెల్ ఆయిల్ వందకి వంద పర్సెంటు పెంచి నిన్న అగ్రికల్చర్ ప్రయిస్ కమిషన్ 155 రికమెండు చేస్తే ఒక్క రూపాయి కూడా పెంచకుండా 130 రూపాయలు నిర్ణయించడం అంటే ఇంతకన్నా రైతాంగాన్ని వ్యతిరేకమైన పెట్టుబడిదారులకు అనుకూలమైన ప్రభుత్వం షుగర్ ఏజంట్ల ప్రభుత్వం అయినటువంటి కేంద్రప్రభుత్వం ఇంత దుర్మార్గం అయిన నిర్ణయం తీసుకుందని చెప్పి మీకు చెప్పక తప్పదు. అసలు అగ్రికల్చరల్ ప్రయిస్ కమిషన్ యొక్క నిర్ణయంలోనే, ఇందాక పెద్దలు పరశురామ నాయుడుగారు చెప్పినట్లుగా వ్యవసాయదారుని వాస్తవ స్థితిగతుల గురించి గాని ఖర్చుల గురించి గాని సరిఅయిన అవగాహన లేకుండా ఎంత సేపూ అర్బన్ ఇంటరెస్టుతో కన్స్యూమర్ ఇంటరెస్టుతో అసలు ఎండనక వాననక రాత్రనక పగలనక కష్టపడి పనిచేస్తూ దోమవాలి అనేక ఎకరాలు పంట పోయినా, పొలుసు పురుగు రెట్రాల్ తెగులుతో 4000 రూపాయలు ఖర్చు పెట్టిన చెరకు రైతుకు నాలుగు రూపాయలు కూడా రానటువంటివారిని వాటి అన్నిటికి తట్టుకుని పండిస్తున్నటువంటి రైతుకి ధర తక్కువ ఎట్లా ఇస్తారు ? దీనికి కారణం ఏమంటే వ్యవసాయదారునికి గిట్టుబాటు ధర రాకుండా పోవాలి రైతు దగ్గర కొద్దో గొప్పో డబ్బు ఉంటే అది బ్యాంకులో డిపాజిట్ చేస్తే అది బిర్లాలకి టాటాలకి ఈ బ్యాంకులనుంచి అప్పుల రూపాలలో కోట్లాది రూపాయలు ఇవ్వాలని దుర్బుద్ధితో చేస్తున్న కేంద్ర ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమని మనవి చేస్తున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ బి. రామారావు :—పాయింటాఫ్ ఆర్డర్. ఆరోపణలు చేసేటప్పుడు దానికి రీజన్స్ ఉండాలి. అసలు ఏ ప్రభుత్వంలో ఉండగా ఈ రైతాంగం దెబ్బ తిన్నది అనే సంగతి బహుశః మిత్రులు శోభనాద్రీశ్వరరావుగారికి తెలుసు. రైతాంగం, రైతాంగం అనే లోకదళ్ ఉండగానే ఇది అంతా అయిపోయింది. లోక్‌దళ్ కోక్‌దళ్ అయిపోయింది. అది తెలిసి కూడా మా ప్రభుత్వం మీద ఆరోపణ చేయడం మంచిదా ?

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :—పాయింటాఫ్ ఆర్డర్ లేదు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు: —జనతా లోక్‌దళ్ ప్రభుత్వాల కాలంలో రైతాంగం అనేక దశాబ్దాలుగా వారికి జరిగిన అన్యాయం తొలగించ బడుతుందని ఆశించిన మాట వాస్తవమే. రైతాంగానికి ఆ ఆశల మేరకు ధర ముట్టనటువంటి మాట కూడ కరక్టే. అదే సమయంలో కనీసం కన్‌సూమర్ ఇంటరెస్టు అయినా ప్రొటెక్టు అయినది, చరణసింగ్ విషయంలో వంద రూపాయలనుంచి 125 రూపాయలవరకు చెరకు రేటు పెంచి ఎరువుల రేటు కూడా తగ్గించారు. శ్రీమతి ఇందిరాగాంధీగారు అధికారంలోకి రాగానే బడ్జెటులో కూడా పెట్టకుండానే ఎరువుల రేటు పెంచింది. పంచదార కిలో 7, 8, 9 అమ్ముతూ ఉంటే ఈ ప్రభుత్వం ఏమి చేస్తూ ఉంది? ఈ రోజున మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు చెరకు టన్నుకి 250 రూపాయలు ఇవ్వవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం 150 రూపాయలు. అంజయ్య గారు ప్రభుత్వానికి వచ్చిన తరువాత ప్రతిపక్షాలతో చర్చలతో ఒక అభిప్రాయానికి వచ్చాము. ఇప్పటికే చాల ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోయాయి. కాబట్టి 250 రూపాయలు ఇవ్వవలసిన అవసరం ఉంది. దీనిని మీరు తప్పనిసరిగా ఈ రేట్లు నిర్ణయించినప్పుడు కోపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలకు చెరకు పూర్తి సప్లయి అవుతుంది అని కూడా మనవి చేస్తున్నాను. అంగీకారానికి వచ్చి గిట్టుబాటు ధర వచ్చినప్పుడు ప్రభుత్వానికి ముఖ్యంగా ముఖ్యమంత్రి గారికి రైతాంగం చెరకు డైవర్షన్ చేస్తుందనే అభిప్రాయం ఉంది. అటువంటి అభిప్రాయం పెట్టుకోనక్కరలేదు. ప్రత్యేకంగా మా వుయ్యూరు కె. సి. పి. షుగర్ ఫ్యాక్టరీ ఎగ్రిమెంటు ఇవ్వని చెరకును కూడా మేము ఫ్యాక్టరీకి సప్లయి చేస్తున్నాము. దయచేసి మన రాష్ట్రంలో ఇంకా పంచదార ఎక్కువ ఉత్పత్తి చేయాలని దానికి దోహదం చేయాలని కోరుతున్నాము. తరువాత ఇంకో ప్రధానమైన పంట ప్రత్తికి దాదాపుగా మూడేళ్ళనాడు ఇచ్చినటువంటి రేటు గత సంవత్సరం రానటువంటి పరిస్థితి ఏర్పడింది. మరి కాటన్ కార్పొరేషన్ ఆవ్ ఇండియా అధికారి. అనేక గ్రామాలలో తిరిగి మేము క్వింటాలుకి వెయ్యి రూపాయలు ఇస్తాము మీరు సవిన్ ప్రత్తి పండించండి అని చెప్పి ఎంకరేజి చేస్తే ఎంతో ఖర్చు పెట్టి దాదాపు ఎకరానికి 3,500 రూలు ఖర్చుపెట్టి పండించారు. 675 రూపాయలు, 700 రూపాయలు ఇచ్చేప్పటికి తల ప్రాణం తోకకు వచ్చింది.

12-20 p.m. గత సంవత్సరం నాదెళ్ళ భాస్కరరావుగారు వ్యవసాయశాఖ మంత్రిగా ఉండగా అనేక సార్లు ఈ హౌస్‌లో చర్చించాము. ఎట్లా ఆదుకుంటారు అంటే వారు వస్తారు, వీరు వస్తారు అని చెప్పారు గాని క్రియకు ఏమి సహాయం జరగలేదు. లాంగ్‌క్లాత్ గాని అన్ని రకాలైన క్లాత్‌కు ధర పెరిగిపోతోంది. 40 పర్సంట్, 50 పర్సంట్ పెరిగిపోతున్నది. కాని ప్రత్తి పండించిన రైతులకు గిట్టుబాటు ధర యివ్వడం లేదు. ప్రైవేటు మిల్లర్ చేతులలోకి వదిలి పెట్టవద్దని మనవి చేస్తున్నాను. ప్రభుత్వానికి అధికారం వున్నది. రు. 225, 250 ధర నిర్ణయించండి. ప్రైవేటు వారు చెరుకు రైతులకు ఎందుకు యివ్వరో చూస్తాము. ప్రభుత్వం అండదండలు ఉన్నప్పుడు రైతాంగం ఎంతైనా సాధిస్తారు. ప్రభుత్వం అండదండలు ఉండాలి. రైతాంగానికి సరైన ధర యివ్వాలని, దానికి ముఖ్యమంత్రిగారు, వ్యవసాయ మంత్రిగారు దృఢమైన చర్య తీసుకొని చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ జి. రామచంద్రరాజు (ఉండి):— అధ్యక్షా, ఇవ్వాళ రైతుల సమస్య గురించి అసెంబ్లి చర్చిస్తున్నది అయితే ఈ రైతు ఎవరు? ఎక్కడ ఉన్నారు, ఏ రైతు అనేది కూడ కావాలి. ఏ రైతుకు అయినా గిట్టుబాటు ధర విషయంలో మన ప్రభుత్వం వారు ధైర్యంగా సాహసంగా కేంద్ర ప్రభుత్వానికి రు. 135 నుంచి 150 వరకు యివ్వాలని కోరారు అంటే ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఎంతో అత్యధికమైన విశ్వాసంతో, భక్తితో ప్రోత్సహిస్తారని తెలుస్తున్నది. ప్రభుత్వం వారు రైతులకు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని సహకారం చేశారు కాబట్టే ఇండియాలో ఏ రాష్ట్రంలో పండించనటువంటి చెరకు యివ్వాళ ఆంధ్ర దేశంలో పండిస్తున్నారు. దీనిని ఎవరూ కాదనలేరు. ప్రతి సంవత్సరం కంటె ఈ సంవత్సరం కొన్ని లక్షల క్వింటాల్స్ ఆంధ్రదేశం పండించింది అంటే ఈ సందర్భంగా రైతాంగాన్ని అభినందించాలి. రైతుల పైన క్రొత్త పన్నులు వేయకూడదని అంజయ్యగారు ఎన్నో సందర్భాలలో చెప్పారు. బారేజ్ పనుల విషయంలో పన్ను వేయాలి అన్నప్పుడు రైతులు రాగానే మీ బారేజ్ మీద పన్ను వేయను, వసూలు చేయను అని చెప్పినటువంటి కీర్తి ఆంధ్రరాష్ట్రప్రభుత్వానికి, అంజయ్యగారికి దక్కింది. అనేక సార్లు వారిని కలిశాము. పన్ను వేయము అని చెప్పారు. గోదావరి జిల్లాలో సంవత్సరం కంటె సంవత్సరం కొన్ని లక్షల టన్నుల ధాన్యం పండిస్తున్నారు. కాని కొన్ని ప్రకృతి వైపరీత్యాలను రైతులు ఎదుర్కొంటున్నారు. వారికి ప్రభుత్వం సహాయం చేస్తున్నది. యూనివర్సల్ ట్రూత్ చెపుతున్నాను. మా కోసం ఎన్నో మందులు సహాయం పంపించారు అగ్రికల్చర్ మినిష్టర్. మధ్యవర్తులు కొంతలాభం పొందుతారు. ప్రభుత్వంలో ఉన్నవారి వల్ల గాని, ఏజెంట్ వల్ల గాని ఎప్పుడూ దొంగతనాలు ఉంటాయి. పురుగుల విషయంలో దెబ్బతిన్న రైతులకు సహాయం చేశారు. కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఎ. గా ముఖ్యమంత్రికి అర్జీ యిచ్చాము. అర్జీలను పరిశీలన చేసి పూర్తిగా

మాఫీ చేస్తామని హామి యిచ్చారు. రైతుకు కావలసిన కొన్ని విషయాలు ఉన్నాయి. రైతుకు విముక్తి కలగాలంటే రెవెన్యూ పన్ను తీసివేయమని మూడు సంవత్సరాల క్రితం చెప్పాము. రెవిన్యూ పూర్తిగా మాఫీచేస్తే కరణాల బాధ, మున్సబు బాధ, రెవిన్యూ ఇనస్పెక్టర్స బాధ, ప్రభుత్వ ఉద్యోగస్థుల కరప్షన్ బాధ పోతుంది. మార్కెట్ పన్నులో కలిపి చేయమని చెప్పాను. రైతు విముక్తి దినం అంజయ్యగారి ప్రభుత్వంలో జరగడానికి తగిన వాతావరణం వున్నది. రెవెన్యూ పన్ను తీసివేసి పూర్తి మార్కెట్ పన్ను వసూలు చేయడానికి పెట్టినట్లు, అయితే బాగా వుంటుంది — నివల్ల పండని పొలాలు పండినట్లు వ్రాసే ఈ కరణాల బాధ పోతుందని, అది అంజయ్యగారి హయాములో జరగాలని ఆంధ్ర రైతాంగం కోరుతున్నది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్) :-అధ్యక్షా, గత సంవత్సరంకన్నా ఈ సంవత్సరం ఉత్పత్తి ఖర్చులు డబుల్ అయినాయనే సంగతి మన అందరికి తెలిసిన విషయమే. గత సంవత్సరం అశాస్త్రీయ పద్ధతిలో 135 రూపాయల ధర మన రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసినది. గాని గత సంవత్సరం శాస్త్రీయ పద్ధతులలో రికమెండ్ చేసినట్లయితే 150 రూపాయలు యివ్వవలసి వచ్చేది. కాని ఈ సంవత్సరం ఉత్పత్తి ఖర్చులు డబుల్ పెరిగినాయనేది గమనించవలసి వున్నది. క్రిమి సంహారక మందులు చూసినా, రసాయనిక ఎరువుల ధరలు జూసినా; డీసెల్ ధరలు చూసినా పారిశ్రామిక వస్తువుల ధరలు చూసినా విపరీతంగా పెరిగిపోయినాయనే సంగతి అందరికి తెలుసు. రసాయనిక ఎరువులు గత సంవత్సరం రు. 50 ఉంటే యిప్పుడు నూటికి పెరిగింది. డీసెల్ ధర రూపాయ ఉంటే మూడు రూపాయలకు పెరిగింది క్రిమి సంహారక మందుల, పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి ఖర్చులు డబుల్ పెరిగినాయని మన అందరికి తెలిసినదే ఈ వివరణలో రు. 135కు రికమెండ్ చేశామని వ్రాశారు. మంత్రిగారు యిప్పుడే క్లారిఫై చేశారు. రు. 150కి రికమెండ్ చేశామని, రు. 150కి రికమెండ్ చేస్తే సెంట్రల్ గవర్నమెంట్ రు. 115 ధర నిర్ణయించి పంపించారు. ఎంత వ్యత్యాసమో మనం అర్థం చేసుకోవలసిన అవసరంవున్నది. ఇది అశాస్త్రీయ పద్ధతులలో రికమెండ్ చేయడం జరిగింది. అయినప్పటికి సెంట్రల్ గవర్నమెంట్ అంగీకరించడం లేదు. బోనస్ రు. 10 నుంచి 20 రాష్ట్ర ప్రభుత్వం యిచ్చారు. రు. 150కి రికమెండ్ చేస్తే కేంద్ర ప్రభుత్వం రు. 115కు నిర్ణయించి బోనస్ యిచ్చే వీలులేదని చెప్పారు. ఎందుకు కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది అంటె-దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుతుందట. రైతుల గురించి ద్రవ్యోల్బణం పెరుగుతుంది. పారిశ్రామిక వస్తువుల గురించి ద్రవ్యోల్బణం పెరుగుతూ ఉంటే కేంద్ర ప్రభుత్వానికి రైతులకు ఇచ్చేటందుకే ద్రవ్యోల్బణం పెరుగుతుందట. కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల దుర్మార్గమైన నిర్ణయం చేయడం సరైనది కాదు. పెట్టుబడిదారులు తయారుచేసే పారిశ్రామిక వస్తువుల ధరలు పెరుగుతూ ఉంటే కేంద్ర ప్రభుత్వానికి ద్రవ్యోల్బణం పెరిగేది గుర్తు లేదా ? రైతులకు యిచ్చేటప్పుడు ద్రవ్యోల్బణం పెరుగుతుందని కేంద్ర

ప్రభుత్వం యిలా దుర్మార్గమైన నిర్ణయం తీసుకోవడం సరైనది కాదు. రైతులపట్ల వారు చాలా అన్యాయమైన నిర్ణయం తీసుకున్నారు. దీనిపై మన రాష్ట్ర ప్రభుత్వం మౌనం వహించడానికి వీల్లేదు. ముఖ్యమంత్రిగారు దీనిని గురించి ఆలోచించాలి. నేను ముఖ్యమంత్రిగారికి ఒక విషయం చెప్పదలచుకున్నాను. 5 [illegible] అనాక మీరు బోనసు ప్రకటించడంవలన ప్రయోజనం లేదు. ఈనాడే ఎం [illegible] రు లు ప్రకటించండి. దానివల్ల పెదరైతులు, మధ్య తరగతి రైతులు లాభం పొందుతారు. ఆందోళన చేసిన తరువాత, నెల రోజులు పోయిన తరువాత మీరు ప్రకటిస్తే అది ఎవరికి లాభం? భూస్వాములకు, వ్యాపారులకు, [illegible] వ్యాపారులకు ధనికులకు మాత్రమే లాభం. మీరు సకాలంలో నిర్ణయంతీసుకుంటే పేద రైతులు లాభపడతారు. అందువలన నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను-యిదే సభలో, యిదే సెషనులో రైతుల మన్ననలు

12-30 p.m. పొందేవిధంగా ఒక ప్రకటన చెయ్యాలని, ఆ విధంగా ప్రకటించకపోతే పేద రైతులకు చాలా హాని జరుగుతుందని నేను మనవి చేస్తున్నాను.

ఈ నాడు పారిశ్రామిక వస్తువుల ధరలు ఎట్లా పెరిగాయో మీకు తెలుసు. ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోతున్నది-అంటున్నారు. ద్రవ్యోల్బణం పెరగడానికి కారణాలు వేరే వున్నాయి. దానిని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని ఏమి చర్యలు తీసుకున్నాయి? ఈనాడు బ్లాక్ మార్కెటింగ్ చాలా విపరీతంగా జరుగుతున్నది; అలాగే, చెరుకు ధర విషయం చూడండి. ఈ ధర అశాస్త్రీయ పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం రైతులను కాపాడవలసివచ్చే పరీక్షా సమయంముందు వున్నది. ఈనాడు ఖండసారి ఫ్యాక్టరీలు, ఇతర ఫ్యాక్టరీలు వున్నాయి-రు.150 లు యిస్తేనే రైతుకు గిట్టుబాటు అవుతుంది. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం గమనించాలి. ఒక నిర్ణయం తీసుకోవాలి. కాబట్టి, యీ ప్రత్యేకమైన రైతు సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై వున్నది. ఈ సభలోనే, యిదే సమయంలో బోనసు ప్రకటించవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. తరువాత యీ ధర విషయంలో మీరు రు. 150 రికమెండ్ చేశారు, వారు 115 అన్నారు. మీరు రికమెండ్ చేసిన ప్రకారంగా యిస్తే బాగుంటుంది. పది, పదిహేను రూపాయలు యివ్వడంవలన ప్రయోజనం లేదు. అధికంగా బోనసు ప్రకటిస్తేబాగుంటుందని మరొకసారి మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—అధ్యక్షా, ఈ విషయంపై యిప్పటికే చాలా కూలంకషంగా చర్చ జరిగింది. ఇప్పుడు మీరు ప్రిన్సిపుల్స్, సిద్ధాంతాలు చెప్పడంవల్ల పెద్ద ప్రయోజనం ఉంటుందని నేననుకోవడం లేదు ఇటీవల లోక్‌సభ స్పీకర్ బలరాం జైక్కర్ గారు—యీ ఎ.పి.సి.— అగ్రికల్చర్ ప్రైస్ కమిషన్‌ను స్క్రాప్ చెయ్యవలసిన అవసరమున్నదని చెప్పారు. చాలా వున్నత స్థానంలో వున్నవారు చెప్పిన మాట అది. కారణ మేమంటే— యీ అగ్రికల్చర్ ప్రైస్ కమిషన్‌లో కూర్చున్న వ్యక్తులు నిజమైన రైతు వర్గానికి ప్రాతినిధ్యం

వహించే వారు కాదని వేరే చెప్పనక్కరలేదు లోక్‌సభ స్పీకర్‌గారు కూడా రైతే, రైతుపట్ల అభిమానం కలిగినవారే. అదే విధంగా, భారతదేశంలో వ్యావసాయికంగా ప్రముఖస్థానం వహిస్తున్న ఆంధ్రరాష్ట్రానికి అగ్రికల్చర్ ప్రైస్ కమిషన్‌లో ప్రాతినిధ్యం లేదు. ఐతే, యీ పరిస్థితిలో ప్రాతినిధ్యం వున్నా మనకేం జరుగుతుందనేది పక్కనపెట్టి చూస్తే — నేను ఒక విషయం మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ప్రతిసారి మేము గిట్టుబాటు ధర కావాలని అడగడం, మీరు — మేము సానుభూతితో వున్నామనడం, ఆ తరువాత వత్తిడి తీసుకువచ్చిన తరువాత, ఆఖరిక్షణంలో బోనసు అనో, లేక మద్దతు ధర అనో ప్రకటించడం, ఆ ప్రకటించినది వ్యాపారస్తుల చేతుల్లోకో, మధ్య దళారీల చేతుల్లోకో వెళ్ళే పరిమాణం ఎంతకుండు జరిగిందో లేదో ఆలోచించమని నేను చెబుతున్నాను. గత సంవత్సరం పొగాకుకు సంబంధించి-మనం కొంటామని ప్రకటించావు. దాదాపు కోటి రూపాయలు నష్టపోయింది రాష్ట్ర ప్రభుత్వం, నాకు ఆ విషయం తెలుసు, సొసైటీస్ నుంచి మేము కొంటాము-అని మీరు చెప్పేటప్పటికే, పొగాకు మార్కెట్లోకి వెళ్ళిపోతే మళ్ళీ సొసైటీస్ పేర్లతో అదే మార్కెట్లో వున్న దళారీలు-వారి నుంచి ప్రభుత్వం మళ్ళీ కొన్నది. ఇది వారు కాదన్నప్పటికి దాని సత్యం.

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి:—సొసైటీలకు-5 వేల టన్నులు ఎక్కువ తెస్తే నేను వారితో మాట్లాడి, వారు నియమించిన ప్రకారమే సొసైటీలకు యిచ్చాము 5 వేల టన్నులు ఎక్స్‌పోర్టు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—నేను చెప్పిన వారికి ఇష్టంలేదు. మార్కెటుకు ధాన్యం వచ్చేనాటికే ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది ఐతే, మనం ఎందుకు ఇంత ఆలస్యం చేస్తున్నాం? ఉపాధ్యాయులు సమ్మె చేస్తుంటే, మరొకరు నిరాహారదీక్ష చేస్తుంటే, ఫ్యాక్టరీ కార్మికులు స్ట్రయిక్ చేస్తుంటే, అసెంబ్లీకి ఊరేగింపుగా వస్తే మనమిక్కడ కాలెటన్షన్ మోషన్స్ పెడుతున్నాం, అర్జెంటు నోటీసులు యిస్తున్నాం. ఇక్కడ పెద్ద ఆందోళన ప్రకటిస్తున్నాం. అందరూ మాట్లాడడానికి అవకాశం దొరుకుతున్నది. ఈనాడు రైతులకు నోరు లేదు కాబట్టి, రైతాంగం ప్రతినిధులుగావున్న శాసనసభ్యులు రైతాంగం గురించి అంతగాపట్టించుకోవడం లేదు కాబట్టి, రైతాంగం ఆర్గనైజ్ ఫోర్సు కాదు కాబట్టి, రైతాంగం ఆర్గనైజ్ గా స్ట్రయిక్స్‌కు ఆందోళనకు, నిరాహార దీక్షలకు దిగదు కాబట్టి, దిగుతారనే భయం ప్రభుత్వానికి లేకపోవడంవల్లనే యీవిధంగా జరుగుతున్నదని నేననుకుంటున్నాను. ఐతే, అలుగుటయే యెరుంగని అజాతశత్రువే అలిగిన నాడు అని చెప్పినట్లుగా యీనాడు మహారాష్ట్రలో శరద్ జోషి నాయకత్వాన అక్కడ ఆందోళన జరుగుతున్నది. ఈ ఆందోళన అన్ని ప్రాంతాలకు విస్తరించి ప్రభుత్వాన్ని స్థంభింప జేసే విధంగా, రైతులు రోడ్డు వచ్చే విధంగా ప్రవర్తించకుండా ప్రభుత్వమే ముందు

మేల్కొని యీ విషయంలో చర్య తీసుకోవలసి వున్నది. ఇందాక శోభనాద్రీశ్వరరావుగారు మాట్లాడుతుంటే అంజయ్యగారు లేచి, ఏ రాష్ట్రం ఏమి ఇచ్చింది? అని అడిగారు. మిగతా రాష్ట్రాలు యిస్తేనే మీరు యిస్తారా? అందులో మీ రాష్ట్రం ముందు వుండకూడదా? 60 మంది మంత్రులను వేసుకుని మనం భారతదేశానికి ఆదర్శప్రాయమయ్యామే. అక్షరక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముందు వున్నది, తక్కిన విషయాల మాటేమిటి? ఒకసారి హోల్ సేల్ ప్రైస్ ఇండెక్సు చూడండి, 1979–80 సంవత్సరంలో హోల్ సేల్ ఇండెక్సు – ఆల్ కమొడిటీస్ – 216.8 వుంది. ఈనాడు – 1981 మార్చినాటికి – అప్పటికి వచ్చిన లెక్కల ప్రకారం 269.1 కి పెరిగింది. అన్ని నిత్యావసర వస్తువుల ధరలు, పారిశ్రామిక వస్తువుల ధరలు వద పర్సెంట్ పైన పెరిగితే, వ్యవసాయోత్పత్తులకు సంబంధించినవన్నీ పెరిగితే – మీరు రైతులకు మాత్రం రూ. 115 నుంచి 135 చెయ్యాలా, 135 నుంచి 150 చెయ్యాలా? కేంద్రప్రభుత్వం అనుమతి ఇస్తుందా, లేదా? అని మీనమేషాలు లెక్కపెడుతున్నారు. ఏమిటీ అన్యాయం అని నేనడుగుతున్నాను. వారు సంఘటితం కాకపోవడంవల్ల, వారు స్ట్రయిక్ చెయ్యరు, వారికి అనేక ఇబ్బందులు వున్నాయి, వారి అలసత్వాన్ని దృష్టిలో పెట్టుకుని మీరీవిధంగా చెయ్యడం గాక మరేమిటని నేనడుగుతున్నాను. ఇవాళ సివిల్ సప్లయ్స్ మినిస్టరుగారు సభకు రాలేదు. కారణమేమిటో నాకు తెలియదు. వారొక నోట్ ఇచ్చారు. – 'సాధారణ ధరల పోటడమీద ఉత్పత్తి వ్యయం మొదలైన వాటి మీద ప్రతీ ఏడాదీ సేద్యపు ఖర్చులు పెరుగుతున్నందువల్ల మద్దతు ధర పెరుగుతూ వున్నది' – అంటూ, 1981 జనవరికి ముందు డీసెల్ ధర 2.38 పైసలు వుండేది అన్నారు అలాంటిది జూన్‌లో 2.80 పైసలకు పెరిగితే, అదే ఏడాది జూలైలో 3.16 పైసలకు చేరుకున్నదని సివిల్ సప్లయ్స్ మంత్రిగారే చెప్పారు, డీసెల్ ధర పెరిగితే రైతుకు ఉత్పత్తి పెరుగుతుందా, లేదా? ఈ కనీస విషయాన్ని కూడా ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదు? మీరు ఇచ్చిన నోట్‌లోనే ఉత్పత్తులకు సంబంధించిన అన్ని వస్తువుల ధరలూ విపరీతంగా పెరుగుతున్నవని ఒప్పుకుటున్నారు. నేను ఒక కోరిక కోరుతున్నాను – ఈ 150 రూపాయలన్నది అసలు శాస్త్రీయమైన ధర కాదు — ఐనప్పటికి, కనీసం మీరు కేంద్రప్రభుత్వాన్ని కోరిన రేటు రూ. 150 లు మన రాష్ట్రంలోని రైతులకు యివ్వకూడదా? ఇందాక రామచంద్రరాజుగారు రాష్ట్రప్రభుత్వానికి నేను అభినందనలు తెలియజేస్తున్నాను—అన్నారు. ఎందుకు? అడిగిన దానికేనా? ఇదేలా? వుందంటే—'దేవాంతకుడు' అనే సినిమా వచ్చింది. వాడు పోతూ పోతూ—యీ ఊళ్ళో సత్రం కట్టాలి; యిక్కడ భోజనం పెట్టాలి; ఇక్కడ పిల్లలందరికీ ఉచిత విద్యకు అవకాశం కల్పించాలి—అనుకుంటూ పోయాడు; ఎందుకంటే—యమధర్మరాజుగారి దగ్గర మార్కులు వేయించుకుందామని. ఆ విధంగా అడిగినందుకే వారిని అభినందిస్తున్నారా? నేను అడుగుతున్నాను — మీరు కనీసం కేంద్రప్రభుత్వాన్ని అడిగిన రేటును రాష్ట్రంలో అమలుజరపడానికి సిద్ధంగా

వున్నారా? అందుకు కేంద్రప్రభుత్వం ఒప్పుకోకపోతే మన రాష్ట్ర వనరులనుంచి అయినా ఇవ్వడానికి ప్రయత్నం చెయ్యాలనే చిత్త శుద్ధి మీకు వుందా? కేంద్ర ప్రభుత్వం అబ్జెక్షన్ పెడుతుంది అంటారు. కేంద్రప్రభుత్వం ఎన్నింటికి అబ్జెక్షన్ పెట్టడంలేదు ఇన్‌ఫ్లేషన్ పెరిగిపోతు దట. రైతు దగ్గరికి వచ్చేటప్పటికే ఇన్‌ఫ్లేషన్ పెరిగిపోతున్నదా? మన జీతాలు పెంచుకుంటున్నప్పుడు ఇన్‌ఫ్లేషన్ పెరగదా? ఫ్యాక్టరీ కార్మికులు, ఎన్. జీ.ఓ. లకు పెరిగినప్పుడు పెరగదా? చెన్నారెడ్డిగారు వుండగా రెండుసార్లు పెంపుదల జరిగింది. మీరు వచ్చినతరువాత మరొక పెంపుదల జరిగింది. 50 కోట్లు ప్రభుత్వ ఖజానా నుంచి మనం ఉద్యోగస్తులకు యిచ్చాము. ఇవ్వవద్దని మేము అనడం లేదు. అదే కన్‌సర్న్ రైతుల విషయంలో ఎందుకు చూపించరు? లాస్టు ఇయర్ ధరలు పెరిగాయి కాబట్టి బోనసు ఇవ్వాలని ఒప్పుకున్నారు. ఈ సంవత్సరం ధరలు తగ్గాయా? ఎందుకని బోనసు వద్దు? దానికి కేంద్రప్రభుత్వం నుంచి పర్మిషన్ కావాలా? ఇది సింపుల్ లాజిక్. మీరిచ్చిన నోట్ ప్రకారమే డీసెల్ ధర 1.75 నుంచి 3.75 పైసల వరకు పెరిగింది. ఇటా వ్యవసాయోత్పత్తులకు సంబంధించిన యూరియా, సల్ఫేట్, ఫాస్ఫేట్ మొదలయిన వాటి అన్నింటి ధరలూ పెరిగిపోయినప్పుడు ఎందుకని రైతు విషయంలో మీరు వెనకాడుతున్నారు? ఎందుకని అలసత్వం వహిస్తున్నారు? ఎక్కువ మాటలు చెప్పవలసిన అవసరం లేదు. ముఖ్యమంత్రిగారిని ఒక మాట అడుగుతాను. గత సంవత్సరం ప్రకటించిన బోనసు ధరతో బాటు ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేసిన ధర ఎట్టి పరిస్థితులలోనైనప్పటికి రైతాంగానికి ఇచ్చే ఏర్పాటు చేయాలి. ఇవ్వాలనే చిత్త శుద్ధ ఉంటే ఈనాడే ప్రకటన చేయాలి.

శ్రీ టి. అంజయ్య:—మొత్తం ఉత్పత్తిలో మేము తీసుకున్నది చాలా తక్కువ మన ఉత్పత్తి 50 లక్షల టన్నులైతే మేము తీసుకున్నది నాలుగైదు లక్షల టన్నులు. మిగిలింది వారు ఎక్కువ రేట్లకు అమ్ముకోవచ్చు. మొత్తం 50 లక్షల టన్నులు తీసుకుంటే మీరు మాట్లాడవచ్చు. మేము తీసుకున్నది తక్కువ.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—మీరు నిర్ణయించిన ధర రూ. 150 లు ప్రకారం రైతాంగం నుంచి మొత్తం అంతా తీసుకోండి, బలవంతంగా తీసుకోండి. మీరు చెప్పిన రేటు మేము అంగీకరిస్తాం. ఇదివరలో 1,20,745 టన్నులు కొన్నాం. బైటకు వెళ్ళి కొనుక్కునే మార్కెటు ఉంది. ఈ రోజున బోర్డర్లు సీజ్ చేసారు. ఇంటర్-డిస్ట్రిక్ట్ మువ్‌మెంట్‌పై రెస్ట్రిక్షన్స్ పెట్టారు. సివిల్ సప్లయిస్ మంత్రి గారు లేదంటున్నారు. జిల్లా కలెక్టర్లకు ఉత్తరువులు ఇచ్చారు. రైతు పండించిన ధాన్యం మద్రాసుకు పోయి అమ్ముకోడానికి తహసిల్దారు నుంచి పర్మిట్ కావాలా? వ్యాపారస్థుడు రూ. 150 లు ఇస్తున్నాడు. అమ్ముకోనివ్వండి. మధ్య మీ సిఫార్సు ఏమిటి? ఫిషరీస్ డెవలప్‌మెంటు కార్పొరేషనుకు 130 లక్షలు నష్టం వస్తే భరించ లేదా? అది డెవలప్‌మెంటు యాక్టివిటీ అంటారా? లిడ్‌కాప్‌కు

భరించ లేదా? ప్రభుత్వం ఎన్నింటిలో నష్టాలు భరించడం లేదు. వ్యవసాయోత్పత్తుల విషయంలో ఈ విధం ఎందుకు చేస్తున్నారు? ఎందుకు వీరిపట్ల వివక్షత చూపుతున్నారు? బోర్డరులో రిస్ట్రిక్షన్స్ తీసివేయండి.

శ్రీ టి. అంజయ్య:—బియ్యంపై లేదు. ధాన్యం మీద మాత్రమే ఉంది

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—నెల్లూరు జిల్లాలో బియ్యం మీద కూడా ఉంది. లారీలను పట్టుకున్నారు? ఇంక్వైరీ పెట్టించండి. నేను రుజువు చేస్తాను. బియ్యం లారీలను విచారణ చేసాడో లేదో విచారణ చేయండి.

శ్రీ టి. అంజయ్య:—ఆ లారీ నెంబరు ఇవ్వండి, విచారణ చేయిస్తాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—మీ మంత్రిలే స్మగ్లింగ్ చేస్తున్నట్లు పార్లమెంటు సభ్యులు చెప్పారు.

శ్రీ జి. వెంకటస్వామి:—నెల్లూరు జిల్లాతో వెంకయ్యనాయుడుగారు సంబంధం ఉన్న వారు. ఆయన రైతులకు ఎక్కడకు పడితే అక్కడకు తీసుకువెళ్లి అమ్ముకునే హక్కు ఉందన్నట్లు చెప్పారు. అక్కడ స్మగ్లర్సు ఉన్నారు. రైతుల పేరు మీద మద్రాసు తీసుకుపోయి అమ్ముకునే స్మగ్లర్లు ఉన్నారు

Sri M. Venkaiah Naidu :—Where is the question of smuggling when there are no restrictions ?

శ్రీ జి. వెంకటస్వామి :—రైతులు కాదు, మధ్య దళారీలు ఎవరైతే స్మగుల్ చేస్తున్నారో వారిని ఆపడం జరిగింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఫ్రీ జోన్ అంటున్నప్పుడు స్మగ్లింగ్ ఎక్కడ నుంచి వస్తుంది ?

శ్రీ టి. అంజయ్య :—లెవీ తీసుకున్నాము. వేరే వారిని ఆపడం లేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—రేటు ఇవ్వరు. లెవీ ఇంపోజ్ చేస్తారు. రు. 150 లు చొప్పున మొత్తం తీసుకోండి.

శ్రీ జి. వెంకటస్వామి :—వారికి ఇంకా ఎక్కువ దొరుకుతుంది కదా బజారులో.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—మీరు పోనివ్వరు కదా.

శ్రీ జి. వెంకటస్వామి :—తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరిలో...

శ్రీ టి. అంజయ్య:—ఐదు లక్షల టన్నుల కంటె మేము తీసుకున్నది లేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—సమస్యను దాట వేయడానికి ప్రయత్నం చేయవద్దు.

శ్రీ ఎం. ఓంకార్ :— ఎన్ని టన్నులు తీసుకున్నారనేది పాయింటు కాదు రైతాంగం వద్ద పండిన పంట మొత్తం మీరే తీసుకోండి గిట్టుబాటు ధర ఇచ్చి. గిట్టుబాటు ధర ఏమిటో ప్రతిపక్షం వారు - మాకు తోచిన రేట్లు మీ ముందు పెడుతున్నాము. మీరు గిట్టుబాటు ధర నిర్ణయించి దానిని రైతుకు గారంటీ చేయకుండా ఎక్కువ ధర దొరుకుతుందని ఇతర రాష్ట్రాలకు తీసుకుపోతుంటే మీరు ఆటంకపరచవలసిన పని లేదు. మీరు గిట్టుబాటు ధర నిర్ణయించి దానిని మీరు గారంటీ చేసిన తరువాత ఇతర రాష్ట్రాలకు పోకుండా ఆపడానికి మేము అన్ని విధాలా సహకరిస్తాం, అది మీరు చేయనప్పుడు ఎక్కువ ధర వస్తుందని ఇతర రాష్ట్రాలకు పంపితే మీరు ఆటంకపరచడం ఏమిటి?

శ్రీ ఎస్. వెంకటరత్నంనాయుడు :—అధ్యక్షా, కొనబోతే కొరివి, అమ్మబోతే అడివి అనే సామెత రైతులకు పూర్తిగా అన్వయిస్తుంది. ఇందులో సాంకేతిక పరమైనది ఏదీ లేదు, సూక్ష్మమైన విషయం. పది సంవత్సరాలు వెనుకకు వెళ్ళి రైతు వినియోగించే వస్తువుల ధరలు ఏ విధంగా ఉండేవో లెక్క వేయండి ఈ రోజున రైతు కొనే ఇన్‌పుట్స్ ఎంతగా పెరిగాయో లెక్క వేయండి. అట్లాగే రైతు ఉత్పత్తి చేస్తే ధాన్యం వగైరా పంటలు ధర పది సంవత్సరాలు క్రిత. ఎంత ఉండేది. ఈ రోజున ఎంతవరకు పెరిగిందో చూడండి. దానితో స్పష్టంగా తెలిసిపోతుంది ఈ విధానం అందరి విషయంలో పాటిస్తున్నారు రైతు విషయంలో తప్ప. ఆందోళనలు లేకపోతే ఇటువంటివి ఏవీ చూడరు అనే మాటకు అవకాశం లేకుండా చూడాలని ఈ ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఉద్యోగులకు బజారులో ధరవరలు పెరిగితే కొన్ని పాయింట్లు లెక్క చూసి జీతభత్యాలు పెంచుతున్నాం. అదేవిధంగా రైతు పెట్టే పెట్టుబడులు పెరిగినపుడు రైతు చేసే ఉత్పత్తికి కూడా అదేవిధంగా పెంచవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ విషయం పదేపదే ఎందుకు చెప్పించుకోవలసి వస్తున్నదో తెలియదు. రు. 150 లు చేయాలని ప్రతిపక్షనాయకులు అన్నారు. అది కూడా సక్రమంగా ఉందా అని నేను ప్రశ్నిస్తున్నాను. ఐదు సంవత్సరాలు వెనుకకుపోయి ఇప్పటి ధరలతో పోలిస్తే డీసెలు ధర, ఎలక్ట్రిసిటి ఛార్జీలు, కూలీల రేట్లు, ఫర్టిలైజరు ధరలు విపరీతంగా పెరిగాయి. బ్యాంకులు యిచ్చే ఋణాల మీద కూడా వడ్డీ రేట్లు పెరిగాయి. ఈ వివరాలన్నీ పరిశీలించి న్యాయమైన పద్ధతిలో రైతు డిమాండును పరిష్కారం చేయడానికి ప్రభుత్వం వద్ద చాలా మెటీరియల్ ఉంది, పరిశీలన అయిన తరువాతనే, రు. 138 లో. రు. 150 లో ఇవ్వండి. ఏటా ఈ విధంగా అడుగుతుండే పరిస్థితి. కల్పించడం న్యాయం. కాదు.. పెరుగుతుండే ధరవరలను బట్టి మనమే పెంచుకుంటూ పోవాలి, ఎవరికోసమో చేసినట్లు అభిప్రాయాలు కల్పించడం సరైనది కాదు. దీనికి పెద్ద నిపుణుల సంఘం అక్కర లేదు. రైతులు, వ్యవసాయ శాఖకు చెందినవారు, సివిల్ సప్లయిస్ వారు కూర్చుని ఆలోచన చేస్తే నిర్ణయం చేయవచ్చును. అది రు. 150 లు కావచ్చు.

రు 250 లు కావచ్చు. అమ్మ పెట్టా పెట్టదు, అడుక్కు తినా నివ్వదన్నట్లు ఉత్పత్తులు మాత్రం బైటకు పోకుండా చూస్తున్నారు. అది వాస్తవం. స్మగ్లింగ్ అన్నా మరొకటి అన్నా. ఉత్పత్తి చేసిన రైతుకు మద్రాసు తీసుకువెళ్ళి అమ్ముకోడం వీలు కాకపోవచ్చు. రైతుకు రు. 100 లు ఇచ్చి మరొకరు తీసుకువెడితే అతని కొంత బేరం రావచ్చు. స్మగ్లింగ్ కాదు. రైతు తన ఉత్పత్తిలో ప్రభుత్వానికి యివ్వవలసిన లెవీ యిచ్చిమిగతా ధాన్యాన్ని ఒక రూపాయి లాభానికి అమ్ముకోనడంవల్ల తప్పు ఏమీ లేదు. రైతాంగం పరిస్థితి దిక్కుమాలినదిగా తయారు కాకూడదు అంజయ్యగారి ప్రభుత్వములో రైతాంగానికి దిక్కు వుందని అభిప్రాయం కల్గితే అందరూ వారిని ఆశీర్వదిస్తారు

శ్రీ ఎస్. చంద్రమౌళి (చీరాల) :— అధ్యక్షా, రైతులగూర్చి గొప్పగా చెప్పుకొంటున్నాము. రైతుల దినోత్సవాలు జరుగుతున్నాయి. రైతు సౌభాగ్యము కోసము కృషి చేస్తున్నాము కాని రైతులకు వట్టి మాటలు చెబుతూ వ్యాపారస్తులకు, మధ్య దళారులకు, మిల్లర్లకు గట్టి మూటలు యివ్వడం జరుగుతున్నది. రైతులను తడిగుడ్డతో గొంతులు కోసినట్లు అవుతున్నది. మొసలి కన్నీరు మాత్రము కారుస్తున్నారు. రైతు ఎంతో ఖర్చు పెట్టి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఎన్నో బాధలకు గురి కావలసివస్తున్నది అగ్రికల్చరల్ ఇన్‌పుట్స్ ధరలు పెరిగాయి. ఎరువుల ధరలు పెరిగాయి. డీసెల్ ఆయిల్ 133 శాతం పెరిగింది. ఎలక్ట్రిసిటీ టారిఫ్ పెరిగింది. అగ్రికల్చరల్ ప్రొడ్యూస్‌ని పారిశ్రామిక వేత్త ఫినిష్డ్ ప్రొడక్ట్సుగా తయారు చేసినప్పుడు ఆ రెండింటి ధరలలో వున్న వ్యత్యాసాన్ని బేరీజు వేస్తే ఎంత తేడా వున్నదీ తెలుస్తుంది. పత్తి తీసుకోండి. 60వ నంబరు యారన్ 5 కిలోలు 180 నుంచి 200 రూపాయల వరకు వుంది. పత్తి కిలో 8 రూపాయల చొప్పున తీసుకొంటే 5 కిలోలకు 40 రూపాయలు అవుతుంది. 40 రూపాయలు ఎక్కడ, 180 రూపాయలు ఎక్కడ? ప్రాసెసింగ్ ఖర్చులు వున్నా చాల వ్యత్యాసము కన్పిస్తున్నది. అట్లాగే షుగర్ కేన్, షుగర్, పొగాకు విషయంలో ఎన్నో రెట్లు తేడా వున్నది. ధాన్యానికి 150 రూపాయల వరకు అడిగామంటున్నారు. 150 రూపాయలు సరిపోదు. గత సంవత్సరం 20 శాతం బోనసు యిచ్చారు. ఈ సంవత్సరం అవి చేయడం చాల దారుణమైన విషయం. వ్యవసాయ ధరల కమీషన్‌ని కేంద్రం ఏర్పాటు చేసినది. ఆ కమీషన్‌లో మన రాష్ట్రానికి చెందిన ప్రతినిధులు గాని, రైతు ప్రతినిధులు గాని లేకపోవడం విచారకరం. చాల అవమానకరమని, మోసపూరితమైన విధానమని మనవిచేస్తున్నాను. రైతుకు బ్యాంకు 400 కోట్లు యివ్వాలంటే 4.2 కోట్లు కూడ బ్యాంకునుంచి రైతుకు రావడం లేదు. వైద్య సహాయం లేదు. నీటి వసతి టెయిల్ ఎండ్ భూములకు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. ఇక వ్యాపారి ఏవిధంగా ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నదీ అందరూ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఏమి చెప్పినప్పటికి ఖాతరు

చేయక మొత్తం శాసన సభ్యులంతా ప్రభుత్వం వెనుక వుంది అనేది దృష్టిలో పెట్టుకొని రైతుకు సరసమైన ధరను ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—అధ్యక్షా, ఈ సమస్యమీద మాట్లాడటము చాల యిబ్బందితో కూడిన విషయం. ప్రభుత్వం మేము చెప్పే దానితో సూత్ర ప్రాయంగా విభేదించడం లేదు. అయినప్పటికి అంగీకరించడం లేదు. దీనికి పెద్ద ఆర్గుమెంటు అక్కర్లేదు. 1979లో హోల్ సేల్ ప్రైస్ ఇండెక్స్ 216 వుండేది. మార్చి 1981లో రెండు సంవత్సరాలలో ప్రైస్ ఇండెక్స్ 53 పాయింట్స్ పెరిగింది ఫుడ్ ఆర్టికిల్స్ మార్చి 1979లో 186 పాయింట్స్ వుండేది మార్చి 1981లో 270 వరకు పెరిగింది. ఫుడ్ ఆర్టికిల్స్‌లో 31 పాయింట్స్ పెరిగి ది దానికి దీనికి తేడా 22 పాయింట్లు వుంది. ఫుడ్ ఆర్టికిల్స్ విషయంలో ఏ ప్రైస్ వుందో అని రైతుల దృక్పథముతో చూసినప్పుడు అది సరియైనది కాదు. వ్యాపారస్థుడు అమ్మిన ప్రైస్ చూసినపుడు కూడ 22 పాయింట్స్ తేడా వుంది. రెండు స్పష్టమైన విధానాలు వున్నాయి. 1. మార్కెటు శక్తులకు పూర్తి స్వేచ్ఛ యివ్వడం. ఇంటర్ స్టేటు రెస్ట్రిక్షన్స్ తీసివేయడం లేదు. 2. రైతులకు సరియైన గిట్టుబాటు ధర యిచ్చి మొత్తము ఫుడ్ గ్రెయిన్ ట్రేడ్ టేక్ ఓవర్ చేయడం, ఈ రెండూ ప్రభుత్వము చేయడం లేదు. గిట్టుబాటు ధర యివ్వకపోవడమే కాకుండా మార్కెటును ఏవిధంగా డిప్లేట్, డిప్రెస్ చేయడం గురించి వారు ఆలోచిస్తున్నారు. ఇంటర్ స్టేటు మూవ్‌మెంటుకి నిర్బంధాలు లేకపోయినప్పటికి అమలులో ఎన్నో రెస్ట్రిక్షన్స్ వున్నవి రైతు తాను పండించిన పంటను వేరే రాష్ట్రాలకు సొంతముగా తీసుకు వెళ్ళి అమ్మగలడా? సాధ్యము కాదు. ఆ పని ప్రభుత్వం గానీ, వ్యాపారస్థుడు గాని చేయాలి. ఫుడ్ గ్రెయిన్స్ ట్రేడును ప్రభుత్వం టేక్ ఓవర్ చేయకుండా ఆంక్షలు పెట్టమంటే మార్కెటును డిప్లేట్ చేయడానికి చేస్తున్న దుశ్చర్య తప్ప మరొకటి కాదు. 50 లక్షల టన్నుల ధాన్యము ఉత్పత్తి అవుతూ వుంటే ప్రభుత్వం 5 లక్షల టన్నులే కొంటున్నదని ముఖ్యమంత్రిగారు అన్నారు. ప్రభుత్వం 5 లక్షల టన్నులు ఒక ధరకు కొన్నపుడు దాని ప్రభావం మార్కెటుమీద పడుతుంది. రైతులకు ఎక్కువ ధర ఇచ్చినందు వల్ల వచ్చే భారాన్ని రాష్ట్రము వహించవలసిన అవసరం వుండదు. గత సంవత్సరం 20 రూపాయలు బోనసు యిచ్చినప్పటికి 2 కోట్లు మాత్రమే ప్రభుత్వానికి ఖర్చు అయినది. కాబట్టి ఇది ఆర్థిక సమస్యకాదు. ఇది కేంద్రప్రభుత్వంయొక్క, ఇందిరా కాంగెసు ప్రభుత్వం యొక్క రైతు వ్యతిరేక విధానంలో అంతర్భాగం అని మనవి చేస్తున్నాను. కేంద్రప్రభుత్వం ఒప్పుకోదు, రాష్ట్రప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించి కార్యక్రమం మాత్రం చేపట్టదు. ముఖ్యమంత్రిగారు, అయ్యా, మీ మంత్రులు కేంద్ర ప్రభుత్వానికి కట్టు బానిసలు కావచ్చు, బాండెడ్ లేబరు కావచ్చు. రైతులు మాత్రం బాండెడ్ లేబర్ కాదని మనవి చేస్తున్నాను;

1-00 p.m. శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:—కట్టు బానిసలు అని అనకూడదు.........

Sri S. Jaipal Reddy :—I have a right to express in figurative fashion.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— సభ డిగ్నిటికి లోపం కాకుండా మాట్లాడవలసి వుంది.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:—ఒక పార్టి ఫ్రేమ్ వర్క్‌లో పని చేస్తున్నప్పుడు కేంద్రం ఒక విభాగము, రాష్ట్రం ఒక విభాగము, మొత్తం భారతదేశంలో కిసాన్ ర్యాలి జరిగితే 40 లక్షల మంది ఈ పార్టీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారన్న సంగతి మర్చిపోకూడదు,

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి;— అది కిరాయి ర్యాలి కాని కిసాన్ ర్యాలి కాదు. మీరు దేశంలో వుండే గూండాలనందరినీ తీసుకువెళ్లి ర్యాలి పెట్టారు. అది కిసాన్ ర్యాలి కాదు, కిరాయ్ ర్యాలి అంటారు. 200 కోట్ల రూపాయలు ప్రజల ధనాన్ని వృధా చేసిన ర్యాలి అది.

(ఇంటరప్షన్స్)

I am not prepared to yield so long as my exepessions are not unparliamentary. I am deliberatly using strong expression.
రైతుల ర్యాలి కాదు, రైతుల పేరుతో కిరాయిగుండాలు వచ్చిన ర్యాలి అది చెప్పే స్వాతంత్ర్యం నాకు వుంది.

Mr Deputy Speaker:—It is not unparlimentary, but it does not speak of the dignity of the House.

శ్రీ సి. హెచ్. వెంకట్రామ్:— ఇంతవరకూ చర్చలు సజావుగా జరిగాయి

శ్రీ టి. అంజయ్య:— రైతులు, గూండాలు అనడం మంచిది కాదు.

Sri S. Jaipal Reddy:—Don't put me in the wrong box. You have taken goondas to Delhi in the name of farmers. I am repeating it umpteen times. (ఇంటరప్షన్స్)
ఇది అభిప్రాయవేదిక గోపరాజు రామచంద్రరాజుగారి అభినందన వేదిక కాదు. ముఖ్యమంత్రిని అభినందించేందుకూ కాదు. మేము అభిశంసించడానికి మాట్లాడుతున్నాము

శ్రీ కె. బాపిరాజు:— వారు మాట్లాడినది రికార్డు నుండి తొలగించాలి.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:— రైతులు గూండాలని అన్నారు. రైతులు గూండాలను శిక్షించేవారు, ఆ రైతులు వచ్చారు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:— వారిని కాజీపేటలో దింపేశారు.

శ్రీ కె. బాపిరాజు:— జైపాల్ రెడ్డిగారు చెప్పిన మాటలు రికార్డు నుండి తొలగించాలి.

Mr. Deputy Speaker :—I will look into the records and if it is unparliamentary, I will take action.

(Interruptions)

అన్‌పార్లమెంటరి అయితే ఎక్స్‌పంజ్ చేయవచ్చు. డిగ్నిటి ఆఫ్ ది హౌస్ చూసి మాట్లాడాలి.

It is not unparliamentary, but it does not speak of the dignity of the House.

శ్రీ టి. అంజయ్య :—రైతులు గూండాలు అనడం మంచిది కాదు, అది తీసేయాలి.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—కిసాన్ ర్యాలి పేరుతో కిరాయి గూండాలు పాల్గొన్నారు అని అన్నాను. అది నా అభిప్రాయం I will repeat this opinion of mine ad infenitum

శ్రీ యం. ఓంకార్ :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. సభ్యులు ఒక విషయంపై మాట్లాడుతూవున్నప్పుడు దానికి లింకప్ అయివున్న ఇతర విషయాలు మాట్లాడేటప్పుడు అది కొందరికి నచ్చవచ్చు, కొందరికి నచ్చకపోవచ్చు. జైపాలరెడ్డిగారు వుపయోగించిన పదంలో పార్లమెంటరీ లేదు. తమరు బాధ పడవచ్చు, గాయపడవచ్చు, వారి తరువాత మాట్లాడే వారు దానిని ఖండించవచ్చు అంతే తప్ప దానిమీద రభస పడవలసిన అవసరం లేదు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— ఆ పదం అన్‌పార్లమెంటరీ అయితే తమరు తీసివేయండి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :— అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ ఉపయోగిస్తే దానిని సభాపతి ఎక్స్‌పంజ్ చేయవచ్చు.

శ్రీ ఎం. ఆదెయ్య :—మీరు ప్రతిపక్షాలతో పక్షపాతం వహిస్తున్నారు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :—ఆదెయ్యగారూ, నేను ప్రతిపక్షాలతో పక్షపాతం వహించే ప్రమేయం లేదు. అన్‌పార్లమెంటరీ అయితే నేను ఎక్స్‌పంజ్ చేస్తాను. డిగ్నిటి ఆఫ్ ది హౌస్ కీపప్ చేసి మాట్లాడితే బాగుంటుంది మీరు విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుందని అప్పీలు చేస్తున్నాను.

శ్రీ జి. అచ్చన్న :—ఏ పదం అయినా అన్‌పార్లమెంటరి వర్డ్ అని మీ దృష్టికి వచ్చినప్పుడు ఎవరు కోరినా, ఎవరు కోరకపోయినా మీరు రద్దు చేయాలి, చేసే అధికారం మీకు వుంది. రద్దు చేయడంలో తప్పు లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇంగ్లీషు భాషలో ఫూల్ అంటే అన్‌పార్లమెంటరి, ఫూలిష్ అంటే అన్‌పార్లమెంటరి కాదు.

శ్రీ జి. లచ్చన్న :—మీరు విచారించినట్టి, అన్‌పార్లమెంటరి అయితే తీసివేయబడింది. ర్యాలీలో పాల్గొన్నవారిలో కొంతమంది కిరాయి గూండాలు-వున్నారంటే అది మన మీదే వేసుకోవాల్సిన అవసరం లేదు.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి : అఖిల భారత జనతా పార్టీ రైతు ర్యాలి జరిపినప్పుడు మా పార్టీకి సంబంధించి మేము గూండాలు అనలేదు బి.జె.పి. జరిపినప్పుడు అనలేదు, కమ్యూనిస్టుపార్టీ జరిపినప్పుడు అనలేదు. వారు అలా అనడం మంచి పద్ధతి కాదు. ఆ రోజు వచ్చిన వారంతా గూండాలు అనడం సరికాదు. ఆ మాట వారు విరమించుకోవాలి. మేమంతా ఆ ర్యాలీలో వున్నాము. రైతు ప్రతినిధులుగా వున్న మా అందరికి అపఖ్యాతి కల్గించే ఆ మాటలను వారు విత్‌డ్రా చేసుకోవాలి.

శ్రీ టి. అంజయ్య :—చరణ్ సింగ్ జన్మదినం నాడు జరిగిన దానికి మేము దండలు కూడా పంపించాము. ర్యాలీ గురించి మంచిగా మాట్లాడాము. కొంతమంది అందులో పాల్గొన్నారు కూడా. అప్పుడు మేము గూండాలు అనలేదు. ఈనాడు జైపాల్ రెడ్డిగారు కిరాయి గూండాలు అనడం మంచిది కాదు.

Sri S. Jaipal Reddy:— I want to clarify so as to pacify జనతా పార్టీ అధ్వర్యాన రైతుల ప్రదర్శన జరిగినప్పుడు వారు ఎందుకు అనలేదంటే కేవలం రైతులు వున్నారు గాబట్టి అనలేదు.

శ్రీ కె. బాపిరాజు :— చాలా ఎక్కువగా మాట్లాడుతున్నారు. విడదీసి విడదీసి మాట్లాడుతున్నారు.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :—బాపిరాజు గారు కూర్చోండి.

శ్రీ కె. బాపిరాజు :—ఏమైనా మేము చస్తే వూరుకోము.

Mr. Deputy Speaker:— We must maintain the degnity of the House. వారు మాట్లాడేప్పుడు ఒక మాట దొర్లిపోయింది. ముఖ్యమంత్రిగారు అపీలు చేశారు. సభాపతిగా నేను చెబుతున్నాను. ఆ మాట డిగ్నిటి ఆఫ్ ది హౌస్‌కు తగుంటుందా? అది విత్‌డ్రా చేసుకోవాలి. In maintaining the dignity of the House, one should not stand on the name of false prestige please.

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు :—నో ఫాల్స్ ప్రిస్టేజ్. ముఖ్యమంత్రి చెప్పినట్లు రాష్ట్రములో రైతుల ప్రదర్శనను కూడా ఏ పార్టీ నిర్వహించిన కిరాయ గూండాలు అనడంఅంటే అంతకంటే రైతులను అవమానపరిచింది మరొకటి వుండదు. వేరేకార్యక్రమాలు కిరాయి గూండాల ద్వారా చేసుకోవచ్చు

పార్టీలను విమర్శ చేయవచ్చు. కాని రైతుల ప్రదర్శనను—జనతా పార్టీ నాయకత్వములో నడిపించింది, కాంగ్రెసు (ఐ) నడిపించింది కమ్యూనిస్టు పార్టీ నడిపించింది — అటువంటి మహా ప్రజా ప్రదర్శనను కిరాయి గూండాల ప్రదర్శనగా చిత్రించాలనే ఉద్దేశము జయపాల్ రెడ్డిగారికి లేదు నేను మాట్లాడాను. ఈ సమస్య పైన ఇంత చర్చ లేవదీయడం వల్ల మనమంతా కూడ కేంద్ర ప్రభుత్వము ముందుకు గిట్టుబాటు ధరకై కేసుతో ముందుకు తీసుకుపోవాలనే విషయం మరుగునపడి పోతుంది. అన్ని పార్టీలవారు పరస్పరం అర్థం చేసుకోవాలి. జయపాల్ రెడ్డి గారి వుద్దేశము అది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. వెంకటరావు :—ఇంతవరకు యీ డిస్కషను చాలా హుందాతనంగా జరిగింది. కట్టు బానిసలు అనడం మంచిది కాదు Whether it is Parliamentary or unparliamentary' I appeal the Hon'ble Speaker to expunge the same from the records

Mr. Deputy Speaker :—What have you decided Mr. Jaipal Reddy ?

Sri S Jaipal Reddy —Sir, they have been putting words in my mouth which never lay in my mouth

Mr. Deputy Speaker — Keeping in view the dignity of the House, I appeal to the Hon'ble Member to withdraw that word in that particular context

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—ఏమన్నాను.

(interruptions)

నేను ఏమన్నానంటే ప్రదర్శనలో ... ...

Mr. Deputy Speaker : —What I wanted to say is - that is not going into the records.

Sri S. Jaipal Reddy - O. K. Sir,

దేనికి ? ఏ కాంటెక్స్ట్ ? ఆ ర్యాలీలో కొందరు పాల్గొన్నారంటే కూడా తప్పా ?

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :—వారు అన్నవి రెండు విషయాలు వున్నవి. ఇక్కడ ప్రభుత్వంగాని, మేము గాని బానిసలుగా వ్యవహరిస్తున్నారనేది ఒకటి, కిసాన్ ర్యాలీలో పాల్గొన్నవారు కిరాయి గూండాలు అన్నారు, రెండవది. ఈ ప్రభుత్వానికి సంబంధించి వాటిని వ్యతిరేకిస్తున్నాను. వారు విత్‌డ్రా చేసుకోవాలి మేము బానిసలం కాదు. ఈ ప్రభుత్వం ప్రజలకు తృప్తికరంగా పని చేస్తున్నది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ప్రదర్శనలో పాల్గొన్న వారందరూ గూండాలు అని నా అభిప్రాయం కాదు.

శ్రీ నిజాంవలి :—ఎవరు ఉన్నారనేది చెప్పగలరా?

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—మన రాష్ట్రము నుండి కొంత మంది ప్రతినిధులు యీ ప్రదర్శనలో పాల్గొని వెళ్ళడం మధ్యప్రదేశ్ రైల్వే స్టేషనులో......

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :—మరి ఎందుకు ?

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—కిసాన్ ర్యాలి గురించి సహకార శాఖా మాత్యులు ప్రస్తావించారు.

శ్రీ టి. అంజయ్య :—రైతుల గురించి మాట్లాడితే బాగుంటుంది కాని ముఖ్యమంత్రిగారు బాండ్ లేబరు అంటే నేను, మీరు ఏదో ఏజంట్లు అనవచ్చు. దానివల్ల ఏమి లాభం ? జయపాల్ రెడ్డిగారు ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ యింగ్లీషు మాట్లాడేవారు, ఇంగ్లీషులో మాట్లాడండి.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—రైతుల ప్రదర్శనను కించపరిచే వుద్దేశము లేదు. పాల్గొన్న వారందరూ గూండాలు అనే అభిప్రాయం కాదు.

మిస్టరు డిప్యూటి స్పీకర్ :—పర్టిక్యులర్‌గా గూండాలు అనే విషయం ఏదైతే చెప్పారో That is not going into the records.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి : — రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరమే రూ.180 లు యివ్వాలని సిఫారసు చేసింది. ఇంకా పెరిగింది. మరి యీ సంవత్సరానికి 115 రూపాయలు యివ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ నిర్ణయానికి కట్టబడి వుంటారా ? మార్కెటులో ధరలు పెరుగుతున్నవి. తక్కువకు అమ్ముకున్న తరువాత వ్యాపారస్తులతో కలసి చేస్తామనే పద్ధతిలో వ్యవహరిస్తున్నారు. బోనసు ఎనౌన్సు చేసేది వుంటే వెంటనే చేయండి. లేకపోతే ఫుడ్ స్టాక్స్ మిల్లర్ల చేతుల్లోకి పోయిన తరువాత బోనస్ ఎనౌన్సు చేస్తే వ్యాపారస్తులకు లాభం అవుతుంది. రైతులను కొట్టి వ్యాపారస్తులను బలపర్చాలనేది మీ విధానమని ఆరోపణ చేస్తున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—అధ్యక్షా, పెద్దలందరు చెప్పారు. ఒక విషయాన్ని ప్రధానంగా చెప్పి ముగిస్తాను. మన వ్యవసాయ పంటలు, ధాన్యం చెరుకు విషయంలో చెప్పాలి. మన రాష్ట్రములో ప్రధానంగా ప్రత్తి, పొగాకు, జనుములాంటి ముఖ్యమైనటు వంటి కొన్ని పారిశ్రామిక వస్తువులకు వుపయోగ పడేవి తయారు అవుతున్నాయి. ఈ ధరల విషయములో రెండు అభిప్రాయాలు లేవు. అందరికి తెలుసు. మొనాపలి ట్రేడ్‌లో యీ వస్తువులను వుపయోగించుకునే పారిశ్రామిక యజమానుల దోపిడీకి రైతాంగం నలిగిపోతున్నది. వారిని రక్షించడములో ప్రభుత్వం విఫలం అయింది. ఉదహారణకు చెబుతున్నాను. గత సంవత్సరం పొగాకు ఎక్స్‌పోర్టు ప్రైస్ మ అతి

తక్కువగా నిర్ణయించింది. దాని మీద కేంద్ర వాణిజ్య మంత్రి ప్రణబ్ ముఖర్జీ వద్దకు పోయి అడిగినప్పుడు వరల్డ్ మార్కెటులో పొగాకు గిరాకి లేదు, ధరలు పడిపోతున్నాయని చెప్పారు. అది వాస్తవం కాదు, ఐ.ఎల్.టి.డి. వారి సమాచారం మీద ఆధారపడి కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని పార్లమెంటు సభ్యులు మేము వాదించాము, కాదన్నారు. కాని 15 రోజుల తరువాత పొగాకు ధరలు ఎలా వున్నవి? పొగాకు ధర పెరిగింది. అలాగే పత్తి రైతులకు ధరలు న్యాయంగా లేవు గత రెండు సంవత్సరాలలో బట్టల ధరలు నూటికి 80 వంతులు పెరిగితే పత్తి ధర పెరగ లేదు. కేంద్ర ప్రభుత్వం మొనాపలి మిల్లర్సుయొక్క మాటలు విని విదేశాల నుండి పత్తిని దిగుమతి చేసుకొని రాబోయే సంవత్సరములో ధరలు పడిపోవడానికి కారణభూతమవుతున్నది. ధాన్యం, చెరుకు ప్రధానంగా వ్యాపార పంటలకు, రైతాంగానికి దేశానికి ఆదాయం తెచ్చే పొగాకు, పత్తి జనుములాంటి పంటలకు న్యాయమైనటువంటి గిట్టుబాటు ధర రైతాంగానికి లభించేట్లు చూడాలి. అలాంటి ధర రానప్పుడు, మీరు మార్కెటులోకి ప్రవేశించి సరుకు కొని ఆదుకోవలసిన అవసరం వుంది. సువిన్ ధర తగ్గిపోయి రైతులు చాలా బాధ పడుతున్నారు. రైతాంగం ఉద్యమాలు నడవకుండా మాగ్జిమం బాధ్యత తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో చెప్పి వ్యవసాయ పంటలకు న్యాయమైన ధరలు ఇప్పిస్తామనిచెప్పడం జరిగింది. ఈ నాడు వ్యవసాయ ఖర్చులు కూడా పెరిగాయి. ఈ పంటలన్నింటికి రిస్క్ ఉంది. రైతుకు రక్షణ లేదు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని సక్రమమైన గిట్టుబాటు ధరలను రైతులకు ఇప్పించుటకు ప్రయత్నం చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, ఈ సమస్య మన మంత్రిగారికి కాని ముఖ్య మంత్రిగారికి కాని తెలియదని కాదు. అందరికీ తెలుసు. కొన్ని కారణాలవల్ల కేంద్ర ప్రభుత్వం చెప్పిన మాటను కాదనలేక భయపడుతున్నారు. మాకు భయం లేదని అంటే చాలా సంతోషం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రైతులమీద అభిమానం లేదని కాదు. ప్రపంచంలో మేము రైతుకు వ్యతిరేకమని చెప్పి బ్రతికిన వారు ఒక్కరు కూడా లేరు. అందరూ రైతు అంటే అభిమానమే అంటున్నారు. కాని రైతు పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నది. ఈ విషయం అందరికి తెలుసు. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి వ్యవసాయపు ఖర్చులు ఎంత పెరిగాయి అనే లెక్క మీ దగ్గర ఉంది. కాని ఈ ధరల

నిర్ణయంలో తీరని ద్రోహం జరిగిందని మీరు చెప్పగలరా? ఒక ఫాస్పేటు బస్తా లెక్క చూస్తే 152.4% పెరిగింది. 72 నుంచి 80 వరకు ఇన్‌పుట్సు ధరలు పెరిగాయి. కల్టివేషనుకు ఎంత అవుతుందని అగ్రికల్చరల్ ప్రైసెస్ ఫిక్సేషను కమీషనరువారు లెక్క వేస్తున్నారు. వారు ఏ విధంగా లెక్క వేస్తున్నారో ఎవరికీ తెలియదు. ప్రొడ్యూసర్సు మీద సానుభూతి లేదని చరిత్ర రుజువు చేసింది. గవర్నమెంటు రైతు ర్యాలి పెడితే లాభం ఏమిటి? మీరు, మేము — అంతా రైతు ర్యాలీ పెట్టాము. కాని ఈ రైతుకు ద్రోహం జరుగుతున్నది. అందువల్ల మీరు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పిస్తే బాగుంటుంది. కేంద్రప్రభుత్వంవారు మిమ్ములను సపోర్టు ప్రయిసు ప్రకటించవద్దని అన్నారు. అమ్మ పెట్టదు, అడుక్కొని తిననివ్వదు అన్నట్లు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది. వారు ఇవ్వరు, మిమ్ములను ఇవ్వవద్దని అంటున్నారు. కాని మేమూ రైతు అభిమానులమే అంటున్నారు. అటువంటప్పుడు మీ మాటకు విలువ ఉంటుందా? మన రాష్ట్రము వ్యవసాయ రాష్ట్రము. వ్యవసాయదారులకు జరుగుతున్నటువంటి అన్యాయం గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆ అన్యాయాన్ని ఆపడానికి ఒక చర్య ఏమైనా తీసుకోవాలి. అప్పుడు సార్థకం ఉంటుంది. నూటికి 60 మంది రైతులు ధాన్యం కల్లాలలో అమ్ముకుంటే కాని అప్పులు తీర్చుకోలేరు. అప్పులు తీర్చుకున్న తరువాత ఏమైనా 10 బస్తాలు మిగిలితే 4, 3 మాసాలకు సరిపోతుంది. తరువాత ఆ రైతు కూడా కొనుక్కొని తినవలసిందే. అందువల్ల స్టోరు చేసుకునే కెపాసిటీ లేని పేద రైతులకు ఏవిధంగా సహాయం చేస్తారు? మహబూబ్‌నగర్‌లోని మార్కెట్‌లో పాత హంస ధాన్యం క్వింటాలు 180 రూపాయలకు ఈరోజున అమ్ముతున్నారు.

శ్రీ జి. వెంకటస్వామి:—సపోర్టు ప్రయిసు కన్నా బైట ఎక్కువ దొరుకుతున్నది కదా?

శ్రీ జి. లచ్చన్న:—అది పాత ధాన్యం. వారు 150 రూపాయలకు కొనాలని అడుగుతున్నారు. మీరు సకాలంలో పేద రైతులకు కూడా లాభం ఉండేట్లు ఏదైనా సపోర్టు ప్రయిసు ప్రకటిస్తే మీరు ఎంతో సేవ చేసినవారు అవుతారు. మీరు లెక్కలలోకి వెళ్ళకుండా ఈనాడు ఎంతవరకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారో చెప్పండి. మేము ఆలోచిస్తున్నాము అని చెప్పి రైతులను మోసం చేయవద్దు. మహారాష్ట్రలో జరిగినటువంటి సంఘటనలు ఇక్కడ జరుగకుండా చూడండి. మీరు ప్రజల యొక్క అభిమానంతో 10 కాలాలపాటు పరిపాలన సాగించాలని ఆకాంక్షిస్తున్నాను. మీకు ప్రజల యెడల సానుభూతి ఉందని చెప్పి మోసం చేయవద్దని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. వెంకటరావు:—అధ్యక్షా, గౌరవ సభ్యులు 12 మంది చర్చలో పాల్గొని అనేక విషయాలు చెప్పారు. రైతుల సమస్యలపట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగారు కాని, నేను కాని మిగిలిన సభ్యులంతా

We are also sharing equally the anxiety of the opposition Members. దానిలో ఎటువంటి తేడా లేదు. శ్రీ అంజయ్యగారు ముఖ్యమంత్రి అయిన -30 p. m.
తరువాత రైతులకు సహాయం చేయుటకు ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారు. నేను ఇది ముఖ్యమంత్రిగారిని పొగడడానికి చెప్పడంలేదు. చేసినది కన్నుకు కనిపిస్తూ ఉన్నది. మంత్రులను సమావేశపరచి అనేక సమస్యలు చర్చించి రైతుల సంక్షేమం పట్ల డెసిషన్సు తీసుకున్నారు. 4 కోట్ల రూపాయల తక్కావీ ఋణాలు మాఫీ చేయడం జరిగింది. మరి సుమారు వంద రూపాయలు ఎరియర్సు ఉంటే అవి అన్నీ షార్టుటరమ్ లాంగ్‌టరమ్ లోన్సుగా రీషెడ్యూలు చేయబడినాయి. పీనల్ ఇంటరెస్టు రద్దు చేయబడింది. ఇటువంటి కన్‌సెషన్స్ చెప్పుకుంటూ పోతే ఉన్నాయి, లేవని కాదు. ఇవి అన్నీ రైతుల సంక్షేమం కోసం చేసినవే, ఇప్పుడు కూడా రైతుల సంక్షేమం కోసం పోజిటివ్‌గా ఈ ప్రభుత్వం థింకు చేస్తుందని చెప్పి నేను సవినయంగా గౌరవ సభ్యులకు మనవి చేయదలచుకొన్నాను. దీంట్లో ఎటువంటి సందేహం లేదు. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి పోల్చుకున్నప్పుడు గత సంవత్సరం చాల ప్రాంతాలలో మన రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో అనావృష్టి పరిస్థితులు ఉన్నాయి. డ్రౌటు కండిషన్సు ప్రివేలు అయ్యాయి. ఈ సంవత్సరం అదృష్టం, మన రాష్ట్రం అదృష్టం, ప్రజల అదృష్టం, రైతుల అదృష్టం. అన్ని జిల్లాలలో వాతావరణ పరిస్థితులు బాగా ఉన్నాయి. వర్షాలు ఆలస్యముగా వచ్చినా సమృద్ధిగా వర్షాలు ఉన్నాయి, పంటలు పండినాయి అదృష్టం. తెగుళ్ళు కూడా వచ్చినాయి. ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా రైతులు తీసుకున్న చర్యలు కొంచెం ఖర్చుతో కూడుకున్నప్పటికి రైతాంగం తీసుకున్న చర్యలవల్ల తెగుళ్ళు కంట్రోలు అయినాయి. అక్కడక్కడ నష్టము జరిగింది. శాసన సభ్యులు కొంతమంది చెప్పారు. ప్రత్యేకించి కృష్ణా గుంటూరు జిల్లాలలో అధిక వర్షాలవల్ల పంటకు కొంత నష్టము జరిగిన మాట వాస్తవం. తుఫాను కూడా, మన అదృష్టము — రెండుసార్లు సివియర్ వార్నింగు వచ్చింది. మనం ఎంతో భయపడ్డాము. రైతాంగం అంతా తమ ప్రాణాలు గుప్పెటలో పెట్టుకొని చేతికి వచ్చిన పంట అంతా పాడయి పోతుందేమో అని వ్యక్తం చేస్తూ అనుకున్న సందర్భంలో అదృష్ట వశాత్తు మరి ఎటువంటి నష్టము లేకుండా ఈ రెండు తుఫానులు గడిచి పోవడం మన రాష్ట్ర ప్రజలయొక్క అదృష్టం, రైతాంగం అదృష్టమని చెప్పి సవినయంగా మనవి చేస్తున్నాను ఇది ఏదో అదృష్టము కలిసి వచ్చింది కాబట్టి రైతులకు చేయకూడదు అనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం లేదు. గౌరవ సభ్యులు చాలమంది ఇతర రాష్ట్రాలతో పోల్చి చెప్పారు. ఇతర రాష్ట్రాల పరిస్థితులు వేరు. మన రాష్ట్రంలో పరిస్థితులు వేరు. మన రాష్ట్రంలో రైతులకోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నాము. ముఖ్యంగా ఏటా వందల కోట్ల కొలది రూపాయలు ఇరిగేషనుమీద ఖర్చు పెడుతున్నాము. ఏ రాష్ట్రంలో కూడా భారత దేశం అంతా ఎక్కువ రైతుల కోసం ఖర్చు పెడుతున్నది, ఈ సెక్టారులో మనం ఖర్చు పెడుతున్నది

ఏ రాష్ట్రంలో కూడా చేయడంలేదని సవినయంగా చెప్పడానికి అవకాశం ఉంది. మరి పంజాబు కానివ్వండి, హరియానా కానివ్వండి, మరో రాష్ట్రం కానివ్వండి ఇరిగేషను కోసం ఇంత ఖర్చు పెడుతున్నాము అంటే ఉయి ఆర్ ట పింగు ది లీస్టు అని గర్వంగా చెప్పడానికి అవకాశం ఉంది. ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం రైతులకు, కష్టపడి పండించే రైతాంగం మనరాష్ట్రంలో ఉన్నారు– వారికి కావలసిన సకల సౌకర్యాలు ఇరిగేషన్ ఫెసిలిటీస్ కానివ్వండి, విద్యుచ్ఛక్తి కానివ్వండి అందివ్వాలని కృతనిశ్చయంతో సదుద్దేశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రైతుల సంక్షేమం కోసం కోట్లకొలది రూపాయలు వందల కోట్లకొలది రూపాయలు ఖర్చు పెడుతున్నారు. గ్రామాలకు రహదార్ల విషయంలో ఎస్.ఆర్.ఇ.పి. గ్రాంట్లు కానివ్వండి డిపార్టుమెంటల్ రోడ్సు కానివ్వండి అట్లాగే వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం ఇల్లు కట్టించడానికి గాని ఇళ్ళ స్థలాలు ఇచ్చేదానికి గాని అనేక సంక్షేమ కార్యక్రమాలు ఒక వ్యవసాయ ధాన్యానికి 5 రూపాయలు ఇవ్వడము ఇవ్వకపోవడము సమస్య కాదు. ఓవర్ ఆల్ పిక్చరు చూసుకుంటే గౌరవ సభ్యులకు తెలియనిది కాదు మొత్తం మీద మన పల్లె ప్రాంతాలు ఆల్ రౌండ్ డెవలప్‌మెంటు కోసం అన్ని మనం చేస్తూనే ఉన్నాము. రాష్ట్ర ప్రభుత్వం చాల ఎక్కువ ఖర్చుతో చేసూనే ఉంది మిగిలిన శాఖలలో ఇప్పుడు గౌరవ సభ్యులు కొంతమంది చెప్పారు. ఉద్యోగస్థులకు ఎక్కువ జీతలు ఇవ్వలేదు అన్న—

శ్రీ ఎం. ఓంకార్ :— గవర్నమెంటు ఎస్యూరెన్సెస్ మీద తరువాత చర్చ ఉన్నది కదా ఆ సందర్భంలో వారు అటువంటివి అన్నీ చెప్పవచ్చు. ఇప్పుడు అసలు ధరల గురించి చెప్పమని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. వెంకటరావు :— దయచేసి ఓపికగా వినమని గౌరవ సభ్యులు ఓంకారు గారికి చెబుతున్నాను. మా బోనా ఫైడీస్ మేము ప్రూఫ్ చేసుకోవలసిన అవసరం లేదు. But any way it is a fitting occasion to say what we are doing for the ryots. అధ్యక్షా, ధరల విషయంలో కూడా గౌరవ సభ్యులు పదే పదే చెప్పారు. గవర్నమెంటాఫ్ ఇండియాకు వ్యతిరేకంగా మాట్లాడలేక ఇందిరాగాంధి ప్రభుత్వంలో వ్యతిరేకంగా మాట్లాడలేక కాదు, తప్పనిసరిగా ఉయ్ ఆర్ బౌండు టు ఎ డిసిప్లిన్ సర్ ఏ పార్టీకి అధికారం ఉన్నా గవర్నమెంటాఫ్ ఇండియా నేషనల్ పాలసీ ఇవి అన్నీ ఉన్నాయి. మేము తప్పకుండా రైతులకొరకే చేస్తున్నాము. ఖచ్చితముగా సిన్సియరుగా చేస్తున్నామని మనవి చేస్తున్నాను. అగ్రికల్చర్ సెక్టారులో వైలెట్ స్కేలలో అయినా క్రాప్ ఇన్సూరెన్సు తెచ్చాము. అగ్రికల్చరల్ ఇన్‌కమ్ టాక్సు వేయాలని దానిని ఒక నేషనల్ పాలసీగా వేయాలని ఎంత ప్రయత్నం చేసినా మేము దానిని రెసిస్టు చేసే వీలులేదు రైతులకు భారము వేయకూడదు అని చెప్పడం జరిగింది.

అన్ని రాష్ట్రాలలో పరిస్థితులు వేరు మన రాష్ట్రంలో పరిస్థితులు వేరు కావచ్చు. నిరుడు ధాన్యానికి రెస్ట్రిక్షన్ లేనందున రైతులకు ఎక్కువ దొరికింది. మీరు 10 రూపాయలు పెంచినా మార్కెటులో దాని ప్రభావము ఉంటుంది అని కొంతమంది గౌరవసభ్యులు అన్నారు. దానిలో సత్యం లేకపోలేదు. గత సంవత్సరం పాడీ మువ్ మెంటుకి రెస్ట్రిక్షన్ లేకపోవడం వల్ల తమిళనాడు నుంచి కేరళ నుంచి వ్యాపారస్థులు వచ్చి ఎక్కువ రేటుకి కొన్నారు. దానివల్ల రైతులకు ఎక్కువ డబ్బు వచ్చింది. కన్స్యూమర్ ప్రయిస్ చాల పెద్ద ఎత్తున పెరిగింది. దీనిని ఎవరూ కాదనరు. పెరగవలసిన దానికన్న ఎక్కువగా పెరిగిన ప్పుడు దానిని కంట్రోలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. అందుచేతనే మన రాష్ట్ర ప్రభుత్వం అన్ని క్షుణ్ణంగా ఆలోచించి రైతుకి నష్టము లేకుండా కొంత డిస్ట్రిబ్యూట్ చేయడం అది అన్ని ఓవర్ ఆల్ పాలసీ. ముఖ్యంగా ధాన్యం ధర 150 రూపాయలు రికమెండు చేసిన మాట వాస్తవమే. రికమెండు చేయకపోతే రికమెండు చేయలేదు అంటారు. రికమెండు చేస్తే మీరు ఇస్తారా ఇవ్వరా అంటారు. న్యాయం కాదది. రికమెండు చేసిన దాంట్లో అన్ని కాస్టు ఆఫ్ ఇంపుట్స్, మెనేజిరియల్ కాస్టు, పొలానికి విలువ కట్టి అన్నిటికీ విలువ కట్టి ఇంటరెస్టు కూడా కట్టి రికమెండు చేయడం జరుగుతుంది. అందుచేత ఏదో ఒక విధంగా రైతుకి ఎక్కువ ఇవ్వాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా మొన్న ఢిల్లీ వెళ్ళి నప్పుడు రాష్ట్ర అవసరాలను దృష్టిలో పెట్టుకుని రావు బీరేంద్ర సింగుగారితో చెప్పడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయడం లేదు అనడం న్యాయం గాదు. కేంద్రం జవాబు ఇచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయడానికి అవకాశం ఉందో అది చేస్తుంది. సపోర్టు ప్రయిసు బయట న్న ఎక్కువగా ఉన్నప్పుడు రైతులకు నష్టములేదు. ప్రభుత్వం ఏదైనా చేయదలచుకున్నది లేనిది స్పష్టంగా చెప్పమన్నారు. క్యాబినెట్ సబ్ కమిటీ ఉంది. పీరియాడికల్ గా మీట్ అవుతుంది. బయట ధరలను దృష్టిలో పెట్టుకుని ఏమిచేయాలని చెప్పి ఆలోచిస్తుంది— గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పారు. లచ్చన్నగారు మంత్రిగా కూడా చేశారు.

శ్రీ జి. లచ్చన్న :—కాని మాకన్న ప్రభుత్వం సంగతి మిల్లర్లకు ఎక్కువ తెలుసు, ఎక్కడ ఏవిధంగా సంపాదించుకోవాలో వారికి బాగా తెలుసు. ఈనాడు పేద రైతులకు వెంటనే అమ్ముకునేవారికి మీరు ఏ విధంగా సపోర్టు ప్రైస్ ఇవ్వదలచుకున్నారో చెప్పండి? ఒక డేటు చెప్పండి. ఫలానా తేదీన మా నిర్ణయం మేము ప్రకటిస్తాము అని చెప్పండి. ఈ చర్చ ఇంకా ఎన్నాళ్ళు చేయాలి ?

శ్రీ టి. అంజయ్య :— ఇప్పుడు మన అగ్రికల్చర్ మినిస్టరుగారు చాల విషయాలు చెప్పారు చెప్పిన తరువాత కొంత సమయం ఇవ్వాలి. మేము

75లక్షల టన్నుల పాడికొనలేదు. మేము 5లక్షలటన్నులేతీసుకుంటాము. మిగిలినది బజారులో అమ్ముకుంటున్నారు దానికి ఎక్కువ రేట్లు వారికి వస్తూనే ఉన్నాయి, మీకు అందరికి తెలుసు. నేను, సివిల్ సప్లయిస్ మినిష్టరుగారు, అగ్రికల్చర్ మినిష్టరుగారు కేంద్రంతో యిక్లా బోనస్ కాని, సపోర్ట్ ప్రైస్ కాని యింక్రీజ్ చెస్తామనిచెప్పినాము, ఆల్ ఇండియా పాలసి లోపల వారందరూ మాట్లాడుతున్నారు. మరల రిప్రిజంటేషను చేసి యేవిధంగా అయినా కొంత చేయాలనే మా ఉద్దేశ్యం ఉంది. కాని ఒక సమస్య ఉంది. ఆ విధంగా చేసినప్పుడు మేము ఎంత డబ్బు ఖర్చు పెడతామో మరల అది యెక్కడ నుంచి తీసుకోవాలి ? రైతులు యిచ్చేదిలేదు. ప్రజల నుంచి తీసుకోవాలి. కన్స్యూమర్స్‌తో తీసుకోవాలి లేకపోతె తక్కువ ధరలో అమ్మివేయాలి. దానికి దీనికి చూస్తే మనకు యెన్నో కోట్ల రూపాయలు నష్టం వస్తూనే ఉంది. అయితే యివన్ని కూడా మనము చేయాలన్నప్పుడు కొన్ని లెక్కలు కూడా చూసుకోవాలి. ఏ కార్యక్రమానికి అయినా యెన్నటి దాకా 100 కోట్ల రూపాయలు దాకా ఖర్చు పెట్టినాము మనము క్రాప్ యిన్సూరెన్స్ స్కీము తీసుకున్నాము. మనము యిదివరకు 5 యకరములు, 10 యకరములకు రెవెన్యూ వేవ్ చేసినాము. అయితే రికరింగ్ డిపాజిట్స్ కూడా చేయాలని వారందరూ ఒప్పుకుంటే యెవరికయితే లేండ్ రెవెన్యూ వేవ్ చేసినామో వారికి ఆప్షన్ యిచ్చి ఆ స్కీము తీసుకొని రావాలని ఉంది. అయితే యివన్నీ రైతుల గురించి ఫస్ట్ ప్రయారిటీ యిస్తున్నాము వేటికి అని అంటె అన్నిటిలో ప్రయారిటి యిస్తున్నాము,

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చాలా తెలివిగా ప్రభుత్వం చేపట్టిన అయన ఊహాలోకంలో ఉండే సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ యీ రైతుల సమస్యను కప్పిపుచ్చడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ సమస్య గురించి మాట్లాడడం లేదు.

శ్రీ టి. అంజయ్య:—వారున్నది సమస్య అనేలేదు రైతులకు మన కన్నా ప్రైస్ వస్తూనే ఉంది

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—లేదు, పాయింట్ ఆఫ్ ఆర్డర్, సార్

శ్రీ టి. అంజయ్య:—వారు లేదు అని అంటే మేము ఈ రోజునే ఎనౌన్స్ చేస్తాము. నాకు తెలుసు రోజు రోజుకు మార్కెట్లో ప్రైస్ వారి దగ్గర ప్రైస్ ఫిగర్స్ ఉన్నాయి, వారు మిల్లర్స్‌కు యెంత అమ్ముతున్నారు, బయట యెంత అమ్ముతున్నారనే విషయాలు వారికి తెలుసు.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు :—ముఖ్యమంత్రిగారు గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఏనౌన్స్ చేసిన సపోర్టెడ్ ప్రైస్ కన్నా యెక్కువ రేటుకు బజారులో అమ్ముకుంటున్నారు కదా అంటున్నారు. మా పాయింట్ యేమిటంటె The minimum

support price announced by Government of India is not remunerntive. ఉదాహరణకు చెరకు ఉంది. 130 రూపాయలు అని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది అంటె మమ్మలను 130 రూపాయిలకు తోమంటారా చెప్పండి: అది న్యాయమా? ధాన్యానికి రూ. 115 లు అని నిర్ణయించినారు. రూ. 115లు అని మీ మనుష్యులే ఒప్పుకోవడం లేదు కదా. రూ. 150లు అవుతుందని పంపించినామని మీరే చెబుతున్నారు కదా. మేము యేదో ఆర్గ్యుమెంటు చేస్తున్నట్లుగా తీసుకుంటున్నారు.

శ్రీ జి. వెంకటస్వామి :- అప్పటి నుంచి సభ్యులు అడుగుతున్నారు పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి జిల్లాల్లో ధాన్యం రేట్సు వచ్చినాయి. ఇతర జిల్లాలో ధాన్యం రేట్సు రాలేదు. అక్కడ మార్కెట్టు రేటు 124 రూపాయిలు దొరుకుతోంది. మాది రూ. 115లు ఉంది. ఆ ప్రకారంగా యింకా పెరిగే అవకాశం ఉంది.

శ్రీ సి. శోభనాద్రీశ్వరరావు:— ఇంతకు మించి పెరగదు ధాన్యం కొత్తగా వచ్చింది కనుక పాత ధాన్యం క్రొత్త ధాన్యం కలుపుతారు. అందువల్ల ఫస్ట్ స్టేజిలో అట్లా ఉంటుంది. 10 రోజులు పోయిన తర్వాత సాంతం డౌన్ అవుతుంది.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— మీరు ఒక వైపు కేంద్రాన్ని రూ. 150 లు కావాలని అడుగుతూ మేము నిర్ణయించిన ధర కంటే రూ. 9లు యెక్కువ ఉంది కనుక పర్వాలేదు అంటే It is a strange logic మేము చెప్పేదేమిటంటే మీరు కొనేది ఎంత అని కాదు Our demand is that it should reflect on the market,

శ్రీ టి. అంజయ్య :—నష్టం కనుక రైతులకు ఉంటే వారితో మాట్లాడి యే ధర అంటే ఆ ధర యిచ్చేదానికి సిద్ధంగా ఉన్నాను. కాని యిప్పుడు చేప్పేదేమిటంటే వారు రు. 120 లు దాకా అమ్ముకుంటున్నారు. వారు చెప్పినట్లు రూ. 10లు పెంచినా రూ. 5లు పెంచినా కావి..

శ్రీ జి. లచ్చన్న :— కొత్త ధర కాదండి. గత సంవత్సరం....

శ్రీ టి. అంజయ్య :— లాస్ట్ యియర్ మేము రూ: 20 లు పెంచిన ఆ లెవీ మేము పూర్తి చేసుకోలేదు. మీకు తెలియదు. మీరెందుకు చెబుతున్నారు ? రైతులను బలవంతం చేయలేదు. మేము చెప్పిన ధర కే మీరు కొనండని రెస్ట్రిక్షన్ కూడా పెట్టలేదు. వారంతట వారే యిస్తారు. మిల్లర్స్‌తో కొంత వత్తిడి తీసుకొని వచ్చి మేము తీసుకున్నాము కాని రైతుల నుంచి జబర్దస్తీగా తీసుకోలేదు. రైస్ చాలా బంగారం. రైస్ కొన్నట్లయితే బాధపడవలసిన అవసరం లేదు. భారతదేశంలో వీట్ తినేవారు కూడా రైస్ తింటున్నారు. రైస్ రేటు చాలా చీప్‌గా లేదు. రైతులు పండించిన పంటకు నష్టపడుతున్నారనే

దినాలు లేవు. చాలా మంది రైస్ ఉపయోగించడానికి అలవాటు పడినారు. అన్ని రాష్ట్రాలలో యీ రైస్‌ను ఉపయోగిస్తున్నది మనము చూస్తున్నాము. ఈ సంవత్సరం నేను డీలర్స్‌తో మాట్లాడి, నేను యిప్పుడే మా ఆపీసర్స్‌తో మాట్లాడినాను. Why not we take over the trade. రైతులతో మాట్లాడి మొత్తం అంతా తీసుకోండని అంటే నేను సిద్ధంగా ఉన్నాను. ఏదైనా యీ ట్రేడ్ వారు లాభాలు పొందుతున్నారు. మాకు వచ్చే నష్టాలు మాకు వస్తున్నాయి. మేము సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు సిబ్బందికి ఖర్చు పెట్టిన తర్వాత మాకు వచ్చే లాభాలు లేవు. అవసరం అయినప్పుడు ఆలోచిస్తాము. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మొత్తం ట్రేడ్ తీసుకొనే దానికి సిద్ధంగా ఉన్నాము. మీరన్నట్లు మిల్లర్స్‌కు కాని బ్రోకర్స్‌కు కాని లాభాలు రాకుండా చూస్తాము. అవసరం అయినప్పుడు విచారిస్తాము. కేంద్ర ప్రభుత్వం అనుమతి యిస్తే Middleman is exploiting, Millers are exploiting. ఇప్పుడు మనము చూస్తున్నాము. చాలా మంది ధరలు పెంచుతున్నారు. బ్రోకర్స్ ధరలు పెంచుతున్నారు. అవసరం అయితే కొంత మందిని జాతీయ భద్రతా చట్టం క్రింద అరెస్టు చేయాలనుకుంటున్నాను. ధరలు పెంచుతున్నారు. ఇది యే విధంగాను రైతులకు లాభం లేదు, ప్రభుత్వానికి లాభం లేదు, కొద్ది రోజులలో చర్య తీసుకోవాలి అనుకుంటున్నాను. ధరలు కంట్రోలు కాకపోతే I am going to take strong action.

Sri S. Jaipal Reddy :—The Chief Minister is indulging in diverting tactics.

శ్రీ ఎం. ఓంకార్ :— ఈ ధాన్యం వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ముఖ్యమంత్రిగారు ఆ రకంగా ప్రకటించినందుకు సంతోషమే. కాని దానికి వారు పెట్టిన షరతు ఏమిటంటే కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంటే చేస్తామని అన్నారు. వారిప్పుడు ఒప్పుకునేది కాదు, అయ్యేది కాదు. రెండవది మేము అడుగుతున్నదల్లా వెనువెంటనే క్వింటాలుకు రూ. 20 వడ్లకు మద్దతు ధర ప్రకటించమని అడుగుతున్నాము. ఇప్పుడు లచ్చన్నగారు చెప్పినటువంటి రేటు కాని యింకొక రేటు కాని వారి అనుభవం ప్రకారం పాత వడ్లకు. క్రొత్త వడ్లకు యేది ఉన్నా ఒకటి మాత్రం చెబుతున్నాను. వరంగల్లు మార్కెట్లో రూ. 160 లు దాకా ఉన్న ధర తెల్లహంస క్రొత్త వడ్లు వగైరాలు రాగానే మొన్నటి రోజున రూ. 120 లు నుంచి రూ. 114 లకు పడిపోయింది. యాక్చువల్‌గా దిగుతోంది. అందువల్ల ధాన్యం కల్లాల నుండి రాగానే ధర పడిపోయింది. పెద్ద ఎత్తున రానున్నది వస్తుంది. ఇప్పటికే తెలంగాణాలో తెల్ల హంసలు, చిన్న వడ్లు, తవిసెలు కాని వచ్చాయి. ఇప్పటికైనా ఆలస్యము చేయవద్దు. మీ మద్దతు ధరను క్వింటాలుకు ఏదయితే రు. 115 లు నిర్ణయించారో దానికి రు. 20 లు

అదనంగా చేర్చండి. అట్లే మధ్యరకం సూపర్ ఫయిన్ వెరయిటీస్‌కు అదే ప్రకారం రు. 20 లు వర్తింపచేయండి. అది ఒకటి మాత్రం అనౌన్స్ చేయండి. దానికి మీరు పరిమితం కండి. మిగతా విషయాలు తరువాత చూద్దాము.

శ్రీ జి. వెంకటస్వామి :—అధ్యక్షా, ధరలు పెంచాలనే విషయములో పల అపోజిషన్ నాయకులు అందరూ డిమాండు చేశారు. నిన్న ఆ హౌస్‌లో కూడా జరిగింది. ఒక మిస్ అండర్ స్టాండింగ్ వుంది. దాన్ని క్లియర్ చేయాలని వున్నాను. పోయిన రబీలో రు. 20 లు కావాలని అందరూ అడిగారు. దాన్ని కష్టపడి ఇంప్లిమెంట్ చేశాము. అంతకు ముందు ఖరీఫ్‌లో చరిత్రలో లేని ఒక విషయాన్ని మనము క్లియర్ చేశాము. రు. 10 లు పెంచాలని అన్నారు, పెంచాము. ఇపుడు కూడా పెంచితీరాలి అని ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారు వ్రాశారు. రైతులయొక్క కష్టాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. కేంద్ర ప్రభుత్వ పర్మిషన్ వుంటేనే తప్ప, రాష్ట్ర ప్రభుత్వానికి పెంచే అధికారము లేదు. కేంద్రానికి వ్రాసిన తరువాత క్యాబినెట్‌లో కూడా చర్చ చేశాము. ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా సబ్ కమిటీని వేసి ఒక నిర్ణయానికి రావాలని అన్నారు, ఇంకనూ జరుగుతూ వుంది, మేము మొత్తము భారత దేశములో వున్న రాష్ట్రాల వారందరికి రు. 10 లు రేటు పెంచిన తరువాత మరల మీరు బోనస్ పెంచేదానికి వీలులేదని కేంద్రం నుండి రిప్లయి వచ్చింది. అదే విధంగా పాడీ ఎగుమతి చేసే దానికి వీలు లేదని బి రేంద్ర సింగ్ గారి నుండి రిప్లయి వచ్చింది. ఎంత మీరు ఆతురత పడుతున్నారో ప్రభుత్వము కూడా అంతే ఆతురతతో వుంది. ధరను పెంచాలనే దానిపైన పట్టుపట్టి వున్నాము. మొత్తం దేశములో పారిశ్రామిక వస్తువులకు ఇన్‌ఫ్లేషన్ ప్రయిస్ ఎక్కువ అవుతూ వుంది. 60 కోట్ల ప్రజల ముఖ్యాహారము రైస్, వీట్, వీటి ధర ఎక్కువ కాకూడదని ప్రభుత్వము యొక్క ముఖ్యోద్దేశము. రైతులను ప్రభుత్వము చూస్తున్నది. రైతులు 60 కోట్ల ప్రజలను చూస్తున్నారు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—రైతులకు ప్రజలకు మధ్య మీరు సంఘర్షణ సృష్టించుచున్నట్లు .......

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మరి ఈ మధ్య ఉద్యోగస్తుల జీతాలు పెంచారు కదా మరి ధరలు పెరగవా ?

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు :— జీతాలు పెంచారు కాబట్టి, రైతులకు కూడా మద్దతు ధర ఇవ్వమని అడుగుతున్నాము.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—60 కోట్ల ప్రజలున్నారు. అందులో 50 కోట్లు రైతులున్నారు. మీరు ప్రయిస్ లైన్ కంట్రోల్ చేయాలి.

శ్రీ జి. వెంకట స్వామి :— 50 కోట్లని అంటున్నారు. నాకు తెలియదు ఆ ఫిగర్ ఎంతవరకు వాస్తవమో.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—మీ లెక్క ప్రకారం ఎందరున్నారో చెప్పండి,

శ్రీ జి. వెంకటస్వామి :— మీరు అపోజిషన్ లీడరు చెప్పగలరు. నేను చెప్పలేను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ప్రజలే నిర్ణయిస్తారు లెండి.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— 60 కోట్ల ప్రజలకు నిర్వచనం ఏమిటి ? వెంకటస్వామి గారు రైతుల పైన దాడి చేస్తున్నారు. రైతులంటే ఎవరు ? ప్రజలంటే ఎవరు ? రైతుకు నిదర్శనం ఏమిటో చెప్పమనండి !

శ్రీ జి. వెంకట స్వామి :— ఎవరైతే వ్యవసాయం చేస్తున్నారో వారే రైతులు. మా దగ్గర లెక్కలేదు. కాస్టాఫ్ ఇండెక్స్ మీద జయపాల్ రెడ్డిగారు చర్చ చేశారు. నాగలి పట్టుకుంటే రైతులనుకుంటే కూలీలే ఎక్కువగా వున్నారు. వారొక స్టాటిస్టిక్స్ ఇచ్చారు. 1979 లో ఏదయతే కాస్టాఫ్ లివింగ్ ఇండెక్స్ వుండిందో ప్రయిస్ ఎపుడయితే ఎక్కువయిందో, అప్పటి నుండి ఇప్పటివరకు 22 పాయింట్స్ ప్యాడీలో ఎక్కువ అయిందని అన్నారు. నా దగ్గర ఫిగర్స్ చూస్తే ప్యాడీ రేట్స్ 1955 నుండి రు. 39లు. ఇపుడు వారు చెప్పిన ప్రకారం 1979లో తీసుకుంటే రు. 85లు. వచ్చింది. ఇపుడు మనం 1981 లో వున్నాము. రు. 30లు బేధం అపుడే వచ్చింది. మీరిచ్చిన స్టాటిస్టిక్స్ చెబుతున్నాను. 22 పాయింట్స్ కాస్టాఫ్ ఆఫ్ ప్రొడక్షన్స్‌లో ఎక్కడ ఎక్కువఅయిందో అక్కడ 30 ఇదివరకే ఎక్కువ అయింది. దీన్ని బట్టి ఆల్ ఇండియా లెవెల్‌లో రేటు ఫిక్స్ చేస్తున్నారు. కావున ప్రతి రాష్ట్రానికి ప్రొడక్షన్ వచ్చింది, బోనస్ పెంచేదానికి వీలులేదని, పెంచితే మొత్తం భారత దేశము మీద పెరుగుతుంది. అందువల్ల రు. 10 లు పెంచుతున్నామని వ్రాశారు. అందువల్ల సి.ఎం. గారు క్యాబినెట్ సబ్‌కమిటీని వేసి, ఇపుడే ఒక నిర్ణయం తీసుకోండి, మరొకసారి కేంద్రప్రభుత్వము దగ్గరకు వెళ్ళవచ్చునని అన్నారు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— కేంద్రము 'నో' అని అన్నప్పుడు క్యాబినెట్ సబ్‌కమిటి ఏమి చేస్తుంది ?

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—మీరు కేంద్రాన్ని డిఫెండ్ చేస్తున్నారు. ఇది 'హంగర్' 'యాంగర్' యొక్కమిక్స్చర్. మాకు మీరిపుడు సబ్సిడీ అనౌన్స్ చేయాలి.

శ్రీ సి హెచ్. రాజేశ్వర రావు :— చాలా సానుభూతితో ఆలోచిస్తున్నాము, ముఖ్యమంత్రి గారు క్యాబినెట్ సబ్‌కమిటీని వేశారు, చర్చిస్తున్నామని అన్నారు. అంతే కాకుండా కేంద్రానికి వ్రాసిన దానిలో రెమ్యూనరేటివ్

ప్రయిస్ యివ్వాలి, గిట్టుబాటు ధర యివ్వాలి అని రైతుల గురించి ఎంత గట్టిగా చెప్పినప్పటికి, కేంద్ర వైఖరి మొండిదిగా వుందని ప్రజలకు వ్యతిరేకంగా నిర్ణయం చేశారు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తన యొక్క అభిప్రాయం పైన నమ్మకముంటే, రైతులకు మనము అనుకొన్న పద్ధతిలో గిట్టుబాటు ధర చెల్లించాలని రైతుల పైన ప్రభుత్వానికి సానుభూతి వుంటే, గిట్టుబాటు ధర చెల్లించడానికి అనేక మార్గాలున్నాయని నేను చెబుతున్నాను. ఆ మార్గాలను ఆలోచించి చేస్తామంటే మేము అసలు ఆ మార్గాలు చెప్పడానికి తయారుగా వున్నాము, ప్రభుత్వము చేయదలచుకుంటే...

శ్రీ టి. అంజయ్య :— రైతుకు నష్టము లేదు. మేము యిచ్చిన ధరకన్నా ఎక్కువగానే వారు అమ్ముకొంటున్నారు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు :— లేదు.

శ్రీ టి. అంజయ్య :— నాకు తెలుసు. మేము రిపోర్టు చూచి వచ్చాము. బయట వాళ్లకు ఎక్కువ లాభాలున్నాయి.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— మీరు సేల్స్‌టాక్స్‌ను తీసివేసి, సబ్సిడైజ్ చేయండి.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—ముఖ్యమంత్రి గారు చెబుతున్నదాని ప్రకారం యిపుడు యీ కిట్టుబాటు ధర సమస్య అనేది లేదంటారా ? 2-00 p.m.

శ్రీ టి. అంజయ్య :— రైతులకు 10, 20 రూపాయలు ధాన్యానికి ధర పెంచినందువల్ల మాకేమీ యిబ్బంది లేదు. మేము కూడా యీ ధాన్యాన్ని అమ్మడానికి తగు ప్రయత్నాలు చేయాలి కదా ? కాని కన్జ్యూమర్స్‌కు ఎక్కువ ధరలు పెరిగిపోతున్నాయి. ఇవన్నీ కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఫుడ్ కార్పొరేషన్ వారు, యిక్కడ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చూసుకోవలసిన విషయాలు.

శ్రీ జి. లచ్చన్న :—రైతుల దగ్గర పని చేస్తున్న కూలీలు, రైతులు కూడా ఎక్కువ ధరకు మరల యీ ధాన్యం ఆడించిన బియ్యాన్ని కొనవలసి వస్తున్నది.

శ్రీ టి. అంజయ్య :—మీరు రెండు మూడు మంచి ప్రొపోజల్స్ యిచ్చారు. అందులో ఒకటి ఏమిటంటే సేల్సుటాక్సు ఎక్కువ చేయమన్నారు. రెండవది ధరల కంట్రోల్ కూడా చెయ్యాలన్నారు. వీటన్నింటిని కూడా మనము కూలంకుషంగా చర్చించడం జరిగింది. ఈ ధరలు కంట్రోలు చేయడానికి సేల్సుటాక్సు ఎక్కువ చేయడానికి పరిశీలన చేస్తాము కేంద్ర ప్రభుత్వంలో కూడా అన్ని విషయాలు మాట్లాడుతున్నాము. ఫైర్ ప్రెయిసెస్ విషయంలో కూడా మాట్లాడుతున్నాము. ఈ ధరల విషయంలో, కిట్టుబాటు ధరల విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు లెటర్స్ వ్రాసాము. రిప్రజెంటేషన్స్ చేసాము.

Mr. Deputy Speaker ;—I close the debate on this issue.

Sri S. Jaipal Reddy ;—We will stage a walk out as a protest against anti-farmers policy of the Government. Mr. Anjaiah's administration is against the peasantry.

(Interruptions)

శ్రీ టి. అంజయ్య :- ఈ రైతులకు యీ ధాన్యము బయట అమ్ముకోనడం వల్ల ఎక్కువ ధరలే వస్తున్నాయి. ఫుడ్ కార్పొరేషన వారికి వారిని పర్ చేజ్ చేయమని చెబుతున్నపుడు వారికి యీ ధాన్యం కొనుగోలు విషయంలో నష్టాలు వస్తున్నాయి కాని లాభాలు ఏమీ లేవు.

Sri S. Jaipal Reddy :—It is anti-farmers Government.

(Interruptions)

మిల్లర్సుతో షేరు అయి కావాలని ఈ ధాన్యం కొనుగోలు ధరను నిర్ణయించడానిక్కి, ఎక్కువ చేయడానికి ప్రభుత్వం ఈ విషయంలో ఢిలే చేస్తున్నది.

శ్రీ సి. హెచ్. వెంకటరావు :—ఫుడ్ కార్పొరేషన్ వారు అయితేనేమి, సివిల్ కార్పొరేషన్ వారు అయితేనేమి 112 కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేశారు. కాని అందులో ఎంక్వయిర్ చేయబడిన ధాన్యం 400 క్వింటాల్స్ మాత్రమే వచ్చేయి. ఈరోజువరకూ అంతకంటే ఎక్కువ ధాన్యం రాలేదు.

(ఇంటరప్షన్)

శ్రీ జి. లచ్చన్న :—ఈ ప్రభుత్వం పేదల గురించి పుట్టామని, వారిగురించే బ్రతుకుతున్నామని చెబుతూ పేదరైతులకు ఏమీ చేయకుండా వారు ధాన్యం స్టోర్ చేసుకోవడానికి వీలు కల్పించకుండా రైతులు పడించే ధాన్యం తీసుకోక పోవడం, మేము ఈ విషయంలో ఆలోచన చేస్తున్నాము అని జాప్యం చేయడం యివన్నీ వారు చెప్పే మాటలకు పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. మీరు బ్లాక్ మార్కెటీర్స్‌ను పట్టుకోకుండా వారు పడించే పంటలకు రేటు నిర్ణయించేటపుడు మిల్లర్స్‌తో లాలూచీపడే పద్ధతిలో వ్యవహరిస్తున్నారు కాబట్టి మీ యొక్క సమాధానముకు మేము వాకౌట్ చేస్తున్నాము.

(Sarvasri G. Latchanna, M. Omkar, V. Shobanadreeswara Rao, Smt. Dhanasuryavathi, E Subbarao staged a walk out).

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—ఈ సామ్రాజ్యవాద సూత్రాలకు అనుగుణంగా కాంగ్రెసుపార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా రైతాంగానికి మేలు చేకూరుస్తామని చెబుతూ వారికి ధాన్యం అమ్ముకోవడానికి కిట్టుబాటు ధరను నిర్ణయిస్తామని చెబుతూ, అటువంటిది ఏమీ ప్రభుత్వం చేయలేదు. ఈ రైతాంగం దీన స్థితిని గ్రహించి కనీసము ధాన్యం ధర క్వింటాల్‌కు 150 రూపాయల

చొప్పున అయినా నిర్ణయించడం జరుగుతుందని, మేము మీరు, కేంద్ర ప్రభుత్వము అందరూ కూడా అంగీకరించిన తరువాత కూడా కేంద్ర ప్రభుత్వము వారు యీ ధాన్యం ధరను పెంచితే దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయని చెప్పినది సమర్థిస్తూన్నట్లు అవుతుంది కాని యీ రైతాంగానికి న్యాయం చేకూర్చినట్లు కాదు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న యీ పారిశ్రామిక, రైతుల మధ్య ఒక గీతను గీసిచేస్తున్న గిట్టుబాటు ధర విధానం వల్ల ధరలు పెరుగుతాయని చెప్పడం, ఇన్‌ఫ్లేషన్ వస్తుందని చెప్పడం శోచనీయం ఇటువంటి కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసన తెలియజేస్తున్నాను. ఎన్ని ప్రతిబంధకాలు ఉన్నా యీ ధాన్యం మార్కెటింగ్‌ను టేక్ ఓవర్ చేస్తామని....

శ్రీ టి. అంజయ్య :— టేక్ ఓవర్ చేస్తామని ఫ్లోర్ మీద చెప్పి చెప్పి వినుగెత్తింది. టేక్ ఓవర్ చేస్తామని చెబితే యిప్పుడే డబ్బు తీసి యిస్తామంటారా?

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—మీరు టేకోవరు చేస్తున్నామని చెప్పారు. అట్లాగ చేస్తే మధ్య దళారీల అవసరం ఏమీ ఉండదని చెబుతున్నాను.

శ్రీ టి. అంజయ్య :—అది అంత యీజీ పని కాదు. ఈ టేకోవరు గురించి ఆలోచన చేస్తాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—మీరు 20 సూత్రాల పథకం ప్రకారం పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్‌ను బాగు పరుస్తామని ప్రకటనలు చేస్తున్నారు. మీరు 10 రూపాయలు తక్కువ యిచ్చినా కొనుగోలు కేంద్రాలు ఎక్కువ చేయమంటే, రైతులకు కిట్టుబాటు ధర యిమ్మంటే అదీ లేదు. ఏదీ లేదు. ఆలోచన చేస్తామంటున్నారు. మీరు యీ విషయంలో అసమర్థతతో వ్యవహరిస్తున్నారు. కాబట్టి మేము వాకౌట్ చేస్తున్నాము. (Sarvasri Ch. Rajeshwara Rao, K. Govindarao, Ch. Vittal Reddy staged a walk out)

శ్రీ సి. హెచ్. వెంకటరావు :— ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు ఆలోచన చేస్తున్నారు. మేము యీ విషయంలో న్యాయంగా ఆలోచన చేస్తున్నామంటే వారు వాకౌట్ చేస్తున్నారు. మేము యీ ధాన్యం కిట్టుబాటు ధర గత సంవత్సరం యిచ్చినట్లే యీ సంవత్సరం కూడా యిస్తున్నాము. దీనికి సంబంధించిన రిబేట్ కూడా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వారు గత సంవత్సరంలాగే యీ సంవత్సరం కూడా యిస్తున్నారు. అందువల్ల రైస్ మిల్లర్స్‌ను ఎవరినీ మేము సపోర్టు చేయడం లేదు. ఈ ధాన్యం ధరలో రేటు పడిపోతూ ఉంటే ఆ రేటు పడిపోకుండా చూడమనేది ప్రభుత్వం మీద బాధ్యత ఉంది. బయట ఎక్కువ ధరకే రైతులు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. ప్రతిపక్షాలవారు యిపుడు ఉన్న సిట్యుయేషన్‌ను అర్థం చేసుకోవాలి.

శ్రీ టి. అంజయ్య :—వారు వాకౌట్ చేసారంటే వారికి తెలుసును. ఎట్లాగు యీ ధాన్యం రేటును ఇంక్రీజు చేస్తున్నాము. మాకు కూడా రైతుల

బాగు చూడడం తప్ప ఇంక ఏముంది? రైతులతోనే యీ ప్రభుత్వం నడుస్తుంది. నేను కూడా రైతు కుటుంబంలో పుట్టినవాడినే. ఇక్కడ మిగతా సభ్యులు కూడా చాలా మంది రైతుకుటుంబాలనుంచి వచ్చినవారే. అయితే యీ సమస్యను ప్రతిపక్షాలవారు చిక్కులో పెట్టాలని చూస్తున్నారు. మేము యీ విషయంలో సెంట్రల్ గవర్నమెంటుతో మాట్లాడుతున్నాము. వ్యవసాయమంత్రి, సివిల్ సప్లయిస్ మినిష్టరు కూడా ఒక డెలిగేషన్‌గా వెళ్ళి తప్పకుండా యీ విషయంలో పరిశీలన చేస్తారని హామీ యిస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—సాధ్యమైనంత త్వరలో చేస్తే బాగుంటుంది.

## GOVERNMENT BILLS

The Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1981.
(As Passed By The Legislative Council) (L.C. Bill No. 5 Of 1981.)

Sri K. Satyanarayana Raju:—Sir, I beg to move:

That the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1981 (As Passed by the Legislative Council) (L.C. Bill No. 5 of 1981.) be taken into consideration.

Mr. Deputy Speaker:—Motion moved.

శ్రీ ఎమ్. ఓంకార్ :—అధ్యక్షా, ఈ బిల్లుకు తీసుకు వచ్చిన సవరణ చూడడానికి చిన్నది అయినా మొత్తం ఈ హౌసింగ్ బోర్డు పనిచేస్తున్న తీరుతెన్నులు చూస్తే మాత్రం చాలా దారుణంగా ఉంది. నిజంగా ఇందులో జరిగే అవకతవకలు తొలగించే విధంగా అర్డినెన్సును తీసుకువచ్చి ఉంటే అందరి అభిప్రాయాన్ని గ్రహించినవారుగా మీరు చేసినవారు అయ్యేవారు. అపుడు ఈ సవరణ ఉపయోగకరంగా కూడా ఉండేది. ఒక విషయం ఏమిటంటే మీరు చైర్‌మెన్‌ను ఎవరినో పెడుతున్నారు, అనేది యిక్కడ విషయం కాదు. ఈ బోర్డు పని చేస్తున్న పద్ధతి మాత్రం తీవ్రమైన ఆక్షేపణకరంగా ఉంది. ఇపుడు ఇక్కడ లాండ్ అక్విజషన్ సమస్య వస్తున్నది. ఎక్కడెక్కడైతే భూములు ఆక్రమించుకోవాలనుకుంటున్నారో వారికి ఈ బోర్డు అవకాశము యిస్తున్నది. ఈ విషయంలో పైరవీకారులు అనేకమంది తయారు అవుతున్నారు. లక్షల కొద్దీ రూపాయలు వారిచేత వసూలుచేయబడుతున్నాయి. ఎపుడు ఏ భూమి ఎగ్జంప్ట్ చేయబడుతుందో, ఏ భూమి ఎక్వైయిర్ చేయబడుతుందో ఎవరికీ తెలియకుండా ఉంది. ఇట్లా పట్టణ ప్రాంతాలలో జరుగుతోంది. ఇది అంతా కూడా అయోమయ స్థితిలో ఉంది. ఇటువంటి పరిస్థితులలో దుస్థితులలో ఈ హౌసింగ్ బోర్డు ఉండే కొంతమంది మార్కెటు విలువరాని భూములను ఈ బోర్డులో పైరవీ చేసుకొని వారి భూములకు ఎక్కువ ధర గిట్టుబాటు అయ్యేట్లు చేసుకుంటున్నారు. కొంతమంది రాజకీయ కక్షలతో మామూలువారికి సంబంధించిన భూములను బలవంతంగా ఎక్వైయిర్ చేసే ప్రయత్నంలో కొంతమంది పైరవీదారులు ఉన్నారు.

ఎక్వైయిర్ చేసిన భూములకు మీకు తక్కువ నష్టపరిహారం వస్తుంది కాబట్టి నేను పోయి ఎక్కువ నష్టపరిహారం యిప్పిస్తాను లేకపోతే అందులో నుంచి మినహాయింపు చేయిస్తానని మరి కొంతమంది బైలుదేరుతూ యీ రకంగా యిది రెగ్యులర్ బిజినెస్‌గా తయారైంది. ఇది హౌసింగ్ బోర్డ్‌కు మాయని మచ్చగా ఉంటుంది. రెండవది, నిర్మించినటువంటి యిళ్ళు-వారు వాగ్దానం చేసిన ప్రకారంగా ఆ స్పెసిఫికేషన్ ప్రకారంగా స్టాండర్డ్స్ మైన్‌టైన్ చేయబడడం లేదు అనే సాధారణంగా వస్తున్నటువంటి విమర్శ. వాటికి చేయవలసిన ఎమినిటీస్ ప్రొవైడ్ చేయబడడం లేదు అనేది కూడ యింకో విమర్శ. వీటన్నిటికి మించి ఎలాట్‌మెంట్ దగ్గర — లేటెస్ట్‌గా ఏమి తీసుకుంటున్నారో నాకు తెలియదు. ఒక మాట మాత్రం నాకు తెలిసినది, లాటరి ప్రకారంగా తీస్తున్నారని. లాటరి ప్రకారంగా ఎలాట్ చేస్తున్నాము అంటున్నారు. ఈ ప్రిన్సిపుల్ గనుక అమలు జరిగితే సంతోషించే వాళ్ళలో నేను ఒకడిని. ఇప్పటి దాకా జరిగిన ప్రాక్టీస్ ఒకటి వున్నది. ఎవరు వచ్చి పైరవి చేసుకుంటే వారికి ఎలాట్‌మెంట్, ఒక సిస్టమ్ పెట్టుకొని రిజిస్టర్ మెయిన్‌టెయిన్ చేసి ఎవరు ముందు దరఖాస్తు పెట్టుకున్నారు, ఎవరికి యిళ్లు ఉన్నాయి, లేవు, అతని అర్హత ఏమిటి? ఎవరు యోగ్యులు అని ఆ మెరిట్ మీద ఆ ప్రయారిటి ప్రకారం పోతే బాగా ఉంటుంది గాని అసలు లాటరి సిస్టమ్ కూడ మంచిదికాదని నా మనవి. మినిష్టర్స్‌కు కొంత డిస్క్రిషనరి పవర్, చీఫ్ మినిష్టరుకు కొంత డిస్క్రిషనరి పవర్, సెక్రటరికి కొంత డిస్క్రిషనరి పవర్, దాని ప్రకారంగా ఎవరి యిష్టం వచ్చినట్లు వారు యిచ్చుకోవడం, యిదంతా తప్పు పద్ధతిగా తయారైంది. చివరకు మా ఎమ్.ఎల్.ఏ. ల దగ్గరకు వచ్చి మమ్ములకు పట్టుకొని మాకు, ఏదో ఒక మంత్రిని పట్టుకొని, యిళ్లు యిప్పించమని వస్తున్నారు. మాకు వచ్చేవి కావు ఆ యిళ్ళు. ఆ యిళ్ళు యిప్పించేవారు వేరే ఉన్నారు. పుచ్చుకొనేవారు వేరే ఉన్నారు. వారి దగ్గరకు పొండి అని చెప్పి పంపించడం జరుగుతోంది. ఆ రకమైనటువంటి పద్ధతి ఉండడానికి వీలులేదు. ఇప్పుడు యిళ్ళ సమస్య చాల పెద్ద సమస్యగా అయింది. పట్టణాలలో ముఖ్యంగా పెద్ద పెద్ద మునిసిపాలిటీలు ఉన్నచోటే కాకుండా చిన్న చిన్న పట్టణాలలో కూడ యిళ్ళు లేనటువంటి సమస్య చాల తీవ్రంగా వున్నది. గ్రామీణ ప్రాంతాలలో కూడ ఈ సదుపాయాన్ని కలుగ జేస్తాము అన్నారు. ఆశయాలు, లక్ష్యాలు మంచిగానే ప్రకటిస్తున్నారు. కాని అవన్నీ సక్రమంగా అమలు జరిగేటట్లు చూడవలసి ఉంటుంది. ఇప్పటిదాకా ఈ సంస్థ చేసిన పని సముద్రంలో నీటి బొట్టులాగా వున్నది. అతి స్వల్పమైనటువంటిది. లక్షలో ఒక వంతు మాత్రమే తీర్చగలిగే స్థితిలో వున్నారు. దాని కార్యక్రమాలన్నీ కూడా ఎక్కువగా పెరగాలి. ప్రజలకు ముఖ్యంగా తక్కువ ఆదాయం, మధ్య తరగతి ఆదాయం వచ్చే వారికి వారి అవసరం మీద ప్రధానంగా కేంద్రీకరించి వారి అవసరం తీర్చాలని మనవి చేస్తున్నాను. లాండ్ ఎక్విజిషన్‌లో జరిగే అవకతవకలను ఖచ్చితంగా నివారించాలని కూడ నేను కోరుతున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, ఈ హౌసింగ్ బోర్డ్ సమస్యలో-మిత్రులు ఓంకార్‌గారు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తూ దీనిలో ఉన్నటువంటి

పాలిటిక్స్‌ను, గ్రూప్ పాలిటిక్స్‌ను ప్రక్కన పెట్టండి. వాస్తవానికి ఈనాడు అంజయ్య లాంటి శ్రామిక జీవుల నాయకుడు ముఖ్యమంత్రి అయిన తరువాత గ్రామాలలో హౌసింగ్ ఫెసిలిటీస్ పరిస్థితి నాకు తెలిసినంత వరకు కాలనీస్ ప్రోగ్రామ్ అనేది-200 రూపాయలకు ఒక గుడిసె-ఫుడ్ ఫర్ వర్క్ స్కీము క్రింద జరుగుతున్నటువంటి నిర్మాణ కార్యక్రమం ఆగిపోయింది. ఆగిపోయి సైట్స్ ఎక్వయిర్ చేసే ప్రోగ్రామ్ గ్రామాలకు ఎడాప్టు చేస్తున్నారు రివెన్యూ డిపార్టుమెంట్ ద్వారా, బస్తీలలో యిళ్ళు కట్ట వద్దు అని నేను అనను. బస్తీలలో కూడ చాల మురికి గూడెములు ఉన్నాయి. అవి బాగు చేయాలి. ఏ పట్టణానికి వెళ్ళినా మురికి కొంప వున్నది. దానిని బాగు చేయడానికి హౌసింగ్ బోర్డ్ పెట్టడం తప్పు అని కాదు. కాని ఈనాడు మీరు ఎలాట్ చేస్తున్నటువంటి డబ్బు, బస్తీలో ఖర్చు పెడుతున్నటువంటి డబ్బు-బస్తీలో ఎంత పర్సంట్ ఖర్చు పెడుతున్నారు, పల్లెటూరులో ఎంతపర్సంట్ ఖర్చుపెడుతున్నారు? పల్లెలో పేదలు తల దాచుకోడానికి గూడు లేక చెట్టు క్రింద కాపురం చేస్తున్నవారు ఎంత మంది ఉన్నారు? బస్తీలలో ఎంతమంది ఉన్నారు. బస్తీలలో చేస్తున్న దానిలో 10వ వంతు అయినా పల్లెటూరుకు చేస్తున్నారా? ఊరికే ఉపన్యాసాలు చెప్పుకుంటే లాభంలేదు. బస్తీలో చేయండి. ఇంకా ఎక్కువ చేయండి గాని దామాషాగా పల్లెటూళ్ళలో కూడ చేయడానికి ప్రయత్నం చేయాలి. పల్లెటూరులో గుడిసెలు-ఫుడ్ ఫర్ వర్కు స్కీమ్ క్రింద కట్టిన కొంపలు ఎలా వున్నాయో దయచేసి ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్ మీద వెళ్ళి చూస్తే తెలుస్తాయి. కాపురాలు పెట్టిన వారు 50 పర్సంటు ఖాళీచేసుకొని వెళ్లిపోతున్నారు. నవ్వి ఆ సమస్య ప్రక్కదాటు వేయకండి. సీరియస్ మ్యాటర్. వారు శ్రమ పడ్డారు. వీరు ఏదో కట్టారు. స్థలం యిచ్చారు. గుడిసెలు ఊడిపోతున్నాయి. ఇప్పుడు ఆ గుడిసెలు వేయడానికి కూడ సస్పెండ్ చేశారు. మొన్న నేను ఒక డిప్యుటేషన్ వెళితే పల్లెటూళ్ళలో స్థల సేకరణ విషయంలో కలెక్టరు, డిప్యూటి కలెక్టరు స్వయంగా చెప్పారు. పల్లెటూళ్ళలో కూడా మనష్యులు వున్నారు. ఇక్కడ రెండు గదుల యిల్లు కట్టి యిచ్చినా, అక్కడ ఒక గది యిల్లు, పక్కయిల్లు, అయినా కట్టి యిచ్చే కార్యక్రమం ఎందుకు ప్రవేశపెట్టరు? హౌసింగ్ బోర్డు అనేది మీరు అనుకొన్న, మీకు యిష్టం ఉన్న జాగా నోటిఫై చేస్తారు. అక్కడ మీరు పని చేస్తారు. మిగతాచోట్ల విడిచి పెట్టేస్తారు. గ్రామాలకు, బస్తీలకు సమానంగా న్యాయం కలిగేటట్లు, దీనిని విస్తరింపు చేయవలసిన అవసరం వున్నదని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సత్యనారాయణరాజు:—అధ్యక్షా, ఓంకార్ గారు చాల అవకతవకలు జరుగుతున్నాయని చెప్పారు. ఏదైనా స్పెసిఫిక్ యిన్‌స్టెన్స్ ఉంటే దాని మీద చర్య తీసుకుంటాము. 1956 లో ఆంధ్రప్రదేశ్ ఫారమ్ అయిన తరువాత హౌసింగ్ బోర్డు యాక్టు చేయడం జరిగింది. అప్పటి నుంచే 1981 వరకు 15,418 యిళ్ళు కట్టడం జరిగింది. ఇప్పుడు విస్తృత స్థాయిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం వల్ల ఈ యాక్టు ఎమెండ్ చేయవలసిన అవసరం ఏర్పడింది. లచ్చన్న

గారు రూరల్ హౌసింగ్ అన్నారు. రూరల్ ఏరియాలో హౌసింగ్ బోర్డు యాక్టివిటి చేయాలంటే కొంత యిబ్బంది వున్నది. హడ్కో నారమ్స్ ప్రకారం 50 పర్సంట్ యిస్తారు మిగత 50 పర్సంట్ రూరల్ ఏరియాలో చేయాలంటే యిబ్బంది వస్తుంది. ఎవరైనా 50 పర్సంట్ కట్టడానికి స్థోమత ఉంటే ఏదైనా స్కీమ్ యిప్పిస్తే తప్పకుండా టేకప్ చేయడానికి కృషి చేయించే ప్రయత్నం చేస్తాను. రూరల్ ఏరియాలో కూడ కృషి చేయడానికి అవకాశం వున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—అధ్యక్షా, వారు చెప్పిన ఎమెండ్ మెంట్ అర్బన్ బయస్డ్ గా వున్నది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల నుంచి ప్రభుత్వం చేత నామినేట్ చేయబడేటటువంటి వ్యక్తి ఒకరు ఉండాలని అన్నారు. జంటనగరాల నుంచే ఎందుకు నామినేట్ చేయబడాలో నాకు అర్థం కావడం లేదు. హౌస్ బిల్డింగ్ యాక్టివిటి విశాఖపట్టణంలో వున్నది, విజయవాడ కార్పొరేషన్ ఉంటే విజయవాడలో కూడ హౌస్ బిల్డింగ్ యాక్టివిటి వున్నది. రూరల్ ఏరియాలో కూడ హౌస్ బిల్డింగ్ యాక్టివిటి జరగాల్సి వున్నది. ఒక ప్రాంతాన్ని ప్రత్యేకంగా గుర్తించవలసిన అవసరం ఎందుకు వచ్చినదో నాకు అర్థం కావడంలేదు. రెండవది. 50 పర్సట్ డబ్బు యిప్పించండి అంటున్నారు.

శ్రీ గౌతు లచ్చన్న:—హైదరబాద్ లో కడుతున్న. యిళ్ళు కట్టుతుండగానే కూలిపోతున్నాయి. దాని కొరకు ఒకరిని నామినేట్ చేస్తే తప్పా?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:-రూరల్ ఏరియాలో 50పర్సంట్ కంట్రిబ్యూషన్ అంటే వారి యొక్క వంతు:వారు తీసుకురావడానికి ముందుకు వస్తే మేము ముందుకు వస్తామని చెవుతున్నారు. ఇందులో జనం యొక్క బాధ్యతే కాదు. ప్రభుత్వం యొక్క బాధ్యత వున్నది. ఫైనాన్షియల్ ఏజెన్సీస్ను, బ్యాంకును జిల్లాకలెక్టర్లు యినిషియేషన్ తీసుకొని వారి దగ్గర నుంచి బ్యాంకింగ్ ఫెసిలిటిస్ మొత్తం హౌసింగ్ ప్రోగ్రామ్ను రూరల్ ఏరియాలో తీసుకోవలసిన అవసరం ఉన్నది. మరల ఒక్క ప్రక్క పట్టణాలు తగ్గంచాలి. గ్రామాలకు తరలించాలనే పద్ధతి పెట్టుకుంటూ మరల కాన్సెన్ట్రేషన్ అంతా సిటిస్ లో చేస్తే జరిగేటటు వంటి నష్టం కూడ చాల ఎక్కువగా ఉంటుంది. అందుచేత కంపల్సరీగా ప్రతి తాలూకా కేంద్రంలో హౌసింగ్ బోర్డు యొక్క యాక్టివిటీ ఉండే విధంగా స్కీమ్ను అమలు పెట్టవలసిన అవసరం వున్నది. అలా కాకుంటే ఈ డబ్బు అంతా పట్టణాలలో పరిమితమైన వ్యక్తుల చేతులలోకి పోయే ప్రమాదం వున్నది. హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలలో ఒక నామినీ ఉండవలసిన అవసరం లేదు. కార్పొరేషన్ ఎన్నికలు జరిగిన తరువాత మేయర్ ఉంటారు. ఆ మేయరు ఆ పనిచేసుకోవచ్చు. మేయరు వారికి వ్యతిరేకమైన వారు వస్తారేమోనని వారి మనిషిని వేసుకోవడం కోసం ఈ ప్రొవిజన్ పెట్టారేమో? లేకపోతే దీని యొక్క అవసరం లేదని మనవి చేస్తున్నాము.

శ్రీ కె. గోవింద రావు :— అధ్యక్షా, ఈ హౌసింగ్ ప్రోగ్రాం ఒక వైపున హౌసింగు బోర్డు చూస్తున్నది; మరొక వైపున అర్బన్ డెవలప్ మెంట్ అథారిటి చూస్తున్నది. ఇంకొక వైపున కో ఆపరేటివ్ హౌసింగ్ ఫెడరేషన్ వుంది— హౌస్ బిల్డింగ్ సొసైటీస్ వున్నాయి, ఈ విధంగా డిఫరెంట్ ఏజెన్సీస్ ద్వారా యీ హౌసింగ్ ప్రోగ్రాం జరుగుతున్నది. ఒక దానికి మరొక దానికి మధ్య కోఆర్డినేషన్ లేకుండా దేనికదిగా జరుగుతున్నది. ఇందాక మిత్రులు ఓంకార్ గారు చెప్పినట్లుగా ఒక్కో చోట ఒక్కో రకంగా చేస్తున్నారు. విశాఖ పట్నం దగ్గర హుడా ఏరియా వుంది—అక్కడ ఎక్విజిషన్ ఎట్లా జరుగుతున్నదో గమనించండి. ఒక్కొక్క టౌన్ దగ్గర నేర్పున్న ఎక్కువ జాగాలు తీసుకుని మాస్టర్ ప్లాన్ అంటున్నారు, తప్పు లేదు, దానికి నేను తప్పు పట్టడం లేదు. కాని, విజయనగరంలో ఒక సంఘటన జరిగింది. అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ వారు ముందు డబ్బు కట్టమన్నారు, ఒక గ్రామంలో ఆర్.టి.సి. వర్కర్సు అందరూ కూడా—అక్కడ కొంత జాగా కొనుక్కుని—ఇళ్ళు కట్టుకోవడానికి మాకింకో అవకాశం లేదు. మాకు పెద్ద బస్సు డిపో డెవలప్ అయింది, అందుకని మాకు యీ లాండు కొనుక్కునే అవకాశం కల్పించండి—అని చెప్పిన తరువాత డబ్బు కట్టమన్నారు, డెవలప్ మెంట్ చార్జెస్ కోసం. వారు 22 వేల రూ.లు చెల్లించారు. డబ్బు చెల్లించిన తరువాత—మీకు దీనికి పర్మిషన్ ఇవ్వడానికి వీల్లేదు— అన్నారు. తిరిగి వేరే కొనుక్కోవడానికి అవకాశం లేదు. ఇక్కడ కోలెడంత డబ్బు చెల్లించారు; ఎగ్రిమెంటు అయిపోయింది, తిరిగి డబ్బు ఇవ్వమంటే ఆ ఓనర్ యివ్వడం లేదు. ఇవతల డెవలప్ మెంట్ చార్జెస్ కోసం రు. 22 వేలు చెల్లించారు. ఈ రకంగా జరిగింది. దీనికి ఒక క్రమమైన పద్ధతి లేకపోవడం దురదృష్టకరం. రెండవది—యీ హౌసింగ్ గురించి, గ్రామసీమలలో చేస్తున్న దేమిటో గమనించండి. కొన్ని టైపు డిజైన్స్ వర్కవుట్ చేస్తున్నారు. అందులో నాలుగు వేలకు—అని కొన్ని సార్లు అంటున్నారు. 4,500 లకు అని కొన్నిసార్లు అంటున్నారు, కొంత బ్యాంకులు ఇవ్వాలి అంటున్నారు, కొంత ప్రజలు చెల్లించుకోవాలి అంటున్నారు. రకరకాల పద్ధతులు చెబుతున్నారు. 4,500 లకు ఒక పెంకుటిల్లు కట్టండి అంటున్నారు, అదెలా సాధ్యమవుతుంది? కాస్టు విపరీతంగా ఎస్కలేట్ అవుతున్న యీ రోజుల్లో 4,500 లకు ఒక పెంకుటిల్లు కట్టమంటే అది సాధ్యమయ్యే పని కాదు కాబట్టి, మనం చెప్పేది ఆచరణయోగ్యమైనది కావాలి. కేంద్రీకృతమైన పద్ధతిలో యీ ఏజెన్సీస్ అన్నీ కలిపి చెయ్యాలి. హౌసింగ్ ప్రోగ్రాం సక్సెస్ ఫుల్ కావాలంటే వీటి మధ్య కో ఆర్డినేషన్ సాధించి, సక్రమమైన పద్ధతిలో చెయ్యాలని నేను కోరుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయణరాజు:—అధ్యక్షా, ట్విన్ సిటీస్ లో ఎందుకు ఇచ్చారు? అన్నారు వెంకయ్యనాయుడుగారు. ఇంతవరకు హౌసింగ్ బోర్డు వారు 12,380 ఇళ్లు కడితే, అందులో పదివేల ఇళ్లు సిటిలోనే కట్టడం జరిగింది. ఇప్పుడు 87 వేల ఇళ్లు కట్టే కార్యక్రమం సిటీలోనే వున్నది, ఆసియాలోనే వన్ ఆఫ్ ది బిగ్గెస్టు కాలనీ—వస్తుంది. ఇక్కడి అవసరం దృష్ట్యా ఆ విధంగా చేయడం జరుగు

తున్నది. గోవిందరావుగారు కోఆర్డినేషన్ లేదు—అన్నారు. మేము వచ్చిన తరువాత-సెక్రెటేరియట్ లెవల్‌లో ప్రత్యేకంగా ఒక సెక్రెటరీని దీని కొరకు పెట్టడం జరిగింది. కోఆపరేటివ్ బిల్డింగు సొసైటీ అయితే—అది లోనింగ్ మాత్రమే చూస్తుంది; అర్బన్ డెవలప్‌మెంట్‌లో అథారిటీ అన్నది ట్విన్ సిటీస్‌కి మాత్రమే పరిమితమైనది అయితే, 116 టౌన్సులో మేం హౌసింగ్ యాక్టివిటి చేపట్టి సర్వే చేశాం, ఎన్నో కార్యక్రమాలు తీసుకుంటున్నాం, 7,900 ఎకరాలు ఎక్వయిర్ చేయడం కూడా జరిగింది. 2 వేల ఎకరాలు పొసెషన్ తీసుకున్నాం, ఈ కార్యక్రమాన్ని అన్ని పట్టణాలకూ విస్తరింప జెయ్యాలని ప్రయత్నిస్తున్నాం.

Mr. Deputy Speaker;—The question is :

"The Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1981 (As passed by the Legislative Council) (L.C. Bill No. 5 of 1981) be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker.—Now the question is :

That "Clause 2 to 11, Enacting Formula and long title do stand part of the Bill".

The Motion was adopted and Clause 2 to 11, Enacting Formula and Long titles were added to the Bill.

Sri K. Satyanarayana Raju :—Sir. I move that the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1981 as passed by the Legislative Council be passed.

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ ఎం. ఓంకార్ :— మంత్రిగారు ఒక విషయంలో హామీ ఇవ్వాలి. 1981-82 వ ఆర్థికసంవత్సరంలో ఏఏ నగరాలలో సుమారు ఎన్ని ఇళ్ళనిర్మాణం పూర్తి చెయ్యాలనుకుంటున్నారు ?

శ్రీ ఎం, వెంకయ్య నాయుడు :— హవుసింగ్ బోర్డు 80వ సంవత్సరానికి కట్టిన 12 వేల ఇళ్ళలో పది వేల ఇళ్ళు హైదరాబాదులోనే కట్టడం జరిగిందన్నారు మంత్రిగారు, మేము ఇందాకటి నుండి మొత్తుకుంటున్నది అదే. మొత్తం రాష్ట్రవ్యాపితంగా జరగవలసిన హౌసింగ్ కార్యక్రమం ఒక్క నగరానికే పరిమితం అయిపోతున్నది. ఈ కార్యక్రమం అన్ని నగరాలకు, తాలూకా కేంద్రాలకు, చిన్న పట్టణాలకు కూడా విస్తరింపజేసి చేయడం కాక, ఒక్క హైదరాబాదులో పది వేల ఇళ్లు కట్టామంటున్నారు మంత్రిగారు పైగా 30 వేల ఇళ్లు కట్టే కార్యక్రమం హైదరాబాదులో వున్నది— అంటున్నారు

శ్రీ టి. అంజయ్య :— అధ్యక్షా, వారు ప్రతిసారీ, ప్రతిదానికి మధ్య డిస్పారిటీ చూపిస్తూ మాట్లాడుతూ వుంటారు, ఢిల్లీలో గాని, కలకత్తాలో గాని యీ మొదలయిన కాపిటల్ సిటీస్‌లో ఇండస్ట్రియల్, ఇతరత్రా అవసరాల దృష్ట్యా ఎక్కువ ఇళ్ళు నిర్మించడం జరుగుతూ వుంటుంది, రూరల్ సైడున కూడా మేము 2 లక్షల ఇళ్ళు కట్టాలని నిర్ణయించుకున్నాం, డిస్ట్రిక్ట్సులో నాలుగు వందల నుంచి వెయ్యి రు.ల దాకా అన్నాం, దానిని వెయ్యి నుంచి రెండు వేల రు.లు చెయ్యాలనే కూడా వుంది. రూరల్ ఏరియాలో కూడా ఎక్కువ మొత్తం ఖర్చు పెట్టాలని మా ఉద్దేశం. పేపర్సులో రావాలని వారా విధంగా మాట్లాడుతున్నారు తప్ప, వారికి కూడా మేము చేస్తున్న కార్యక్రమం తెలుసు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి ఇప్పుడు తిరుపతిలో కూడా పెడుతున్నాం. అక్కడ కూడా ఇళ్ళు కట్టే కార్యక్రమం తీసుకున్నాం. మొన్ననే నేను వెళ్ళి ఫౌండేషన్ స్టోన్ వేశాను, గుంటూరులో కూడా తీసుకుంటున్నాం, హైదరాబాదు సిటీలో ఎక్కువగా జరగడానికి కారణం—యిది కాపిటల్, ఇండస్ట్రీస్ వుండడం, ఇక్కడ ఎక్కువ మంది గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఉన్నారు— 45–50 వేల మంది వరకు వున్నారు ; రిటైరై అయిన వారికి ఇళ్లు ఇవ్వాలనే కార్యక్రమం కూడా తీసుకుంటున్నాం.

శ్రీ కె. సత్యనారాయణ రాజు:—ఒక కోటి రూపాయల ఖర్చుతో నిర్మింపబడే సముదాయానికి ఇటీవల శ్రీకాకుళంలో ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చెయ్యడం జరిగింది. అప్పుడూ లచ్చన్నగారు రాలేదు, దానికి టెండర్లు పిలవడం కూడా జరిగింది.

శ్రీ జి. లచ్చన్న :—ఆ పునాది రాయి సమాధి రాయి కాకుండా చూడాలని నేను కోరుతున్నాను, ఇక్కడ ముఖ్యమంత్రి గారు ఏమి చెప్పినా పత్రికలలో పడడానికి చెప్పరు, వారి స్వంతానికి చెబుతూ వుంటారు, మేము ఏమి చెప్పినా పత్రికలలో పడడానికే చెప్పామని అంటూ వుంటారు.

శ్రీ టి. అంజయ్య :— మేము వుండగా పునాదిరాయి సమాధి రాయి కాదని లచ్చన్నగారికి మనవి జేస్తున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ రాజు ;— మేము వచ్చిన తరువాత బ్రహ్మాండమైన హౌసింగ్ కార్యక్రమం తీసుకుని చేస్తున్నాం.

శ్రీ టి. అంజయ్య :—రూరల్ ఏరియాలో కూడా కొన్ని ఇళ్ళు కట్టాము, అవి ఆక్యుపై కాలేదు, ఇక్కడ చాలా ఎక్కువ మొత్తాలు వెచ్చించి కట్టడం జరుగుతున్నది. అయితే, ఆ విషయం, యీ విషయం వేరు, ఇక్కడ 50 వేలు, లక్ష వరకు కూడా నిర్మాణ వ్యయం వుంది.

2-30 p. m.

శ్రీ గౌతు లచ్చన్న :— నేను చెప్పింది వక్రీకరిస్తున్నారు. 20 వేల రూపాయలు పెట్టి రూరల్ ఏరియాలలో ఇండ్లు కట్టాలని చెప్పలేదు. అక్కడ అవసరమైన పద్ధతిలోనే కార్యక్రమం చేయవచ్చును. ఒక గది అయినా ఇవ్వాలని

చెప్పాను. గృహ మంత్రి గారు ఇప్పుడు 50 శాతం కంట్రిబ్యూషన్ కట్టిన వారికి టేకప్ చేస్తున్నాం అన్నారు. ఆ విధంగా ఇస్తే పల్లెటూళ్ళలో కూడా టేకప్ చేస్తామని అన్నారు. అంటే డబ్బున్న వారికే మేము చేస్తామని చెప్పడం కాదా. పల్లెల్లో పేద వారికి హౌసింగ్ బోర్డు పరిధిలో వారికి పరిపడిన కార్యక్రమం రూపొందిస్తారా ?

శ్రీ కె. సత్యనారాయణరాజు:—రెండు లక్షల ఇండ్లు కట్టించే స్కీము తీసుకున్నాము. ప్రతి జిల్లాకు పది వేలు ఇండ్లు కట్టించే కార్యక్రమం తీసుకున్నాం.

శ్రీ గౌతు లచ్చన్న :—వారం రోజుల క్రితం మా కలెక్టరు గారిని కలిస్తే ఇప్పుడు సైట్స్ ఎక్విజిషను స్కీము తప్ప మరొక స్కీము లేదని చెప్పారు.

శ్రీ కె. సత్యనారాయణరాజు:—గ్రామ పంచాయతీల్లో రు. 250 లు కట్టి డాక్యుమెంట్సు కంప్లీట్ చేసుకోగలిగితే వారి నియోజక వర్గంలో వెయ్యి ఇండ్లు కట్టిస్తామని చెబుతున్నాను. ప్రపోజలు ఇవ్వండి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—మమ్మల్ని అడిగారు, కట్టిస్తున్నాం కూడా. సమితికి 200 ఇండ్లు చొప్పున ఇవ్వాలని అన్నారు. సమితి అధ్యక్షుణ్ణి శాసన సభ్యుణ్ణి రికమెండ్ చేయమన్నారు, తాలూకా కేంద్రాలలో కూడా సగం డబ్బు కట్టే వాళ్ళుంటే తాలూకా కేంద్రాలకు ఫిర్కా కేంద్రాలకు కూడా ఇది వర్తింపచేస్తారా ? మేము ఏమి మాట్లాడినా పత్రికలలో పడాలని మాట్లాడుతాం అని ముఖ్యమంత్రి గారు మాపై చెబుతున్నారు. నిజమే, ప్రజలకు తగిన గుణ పాఠం వస్తుందని మేము చెబుతున్నాం. వారికి తెలుస్తుంది.

శ్రీ కె. సత్యనారాయణరాజు:-116 పట్టణాలలో డిమాండు సర్వే చేసాం. ఎన్నో స్కీములు శాంక్షన్ అవుతున్నాయి. ఈ సంవత్సరం 9 స్కీములు శాంక్షన్ ఐనాయి. వివరాలు కావాలంటే ఇస్తాను.

Mr. Deputy Speaker :—The question is :

"That The Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1981 be Passed."

The motion was adopted and the Bill was passed.

Mr. Deputy Speaker ;—Now the House stands adjourned to meet again at 5.00 p. m. today. 2-35 p. m.

(The House then adjourned to meet again at 5.00 p. m.)

The House re-assembed at 5-00 p.m.
(Mr. Deputy Speaker in the Chair).

## MESSAGES FROM THE COUNCIL

Mr. Deputy Speaker :—I have received the following message from the Chairman, Legislative Council.

1. "In accordance with Rule 147 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh General Sales Tax (Second) Amendment Bill, 1981 (L.A.Bill. 30/81) as passed and agreed to by the Legislative Council on the 13th November, 1981 without any amendment and signed by me.

Syed Mukassir Shah,

Chairman, Andhra Pradesh
Legislative Council ".

2. "In accordance with Rules 127 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Khadi and Village Industries Board (Amendment) Bill, 1981 (L C. Bill 8/81)as passed by the Legislative Council on Friday 13th November, 1981 and signed by me for the the concurrence of the Assembly.

Chairman, Andhra Pradesh
Legislative Council ".

3. "In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Excise (Amendment) Bill, 1981 (L.A. Bill 28/81) as passed and agreed by the Legislative Council on the 13th November, 1981 without any amendment and signed by me.

Syed Mukassir Shah,

Chairman, Andhra Pradesh
Legislative Council."

4. "In accordance with Rule 145(5) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return here with a copy of the Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax (Amendment) Bill, 1981 which was passed by the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 9th November, 1981 and transmitted to the Legislative Council for its recommendation duly signed by me and state that this House has no recommendation to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bill.

Chairman, Andhra Pradesh
Legislative Council.

## GOVERNMENT BILLS

## THE VIJAYAWADA MUNICIPAL CORPORATION BILL, 1981

Sri S. Alwardass :—Sir, I beg to move:

"That the Vijayawada Municipal Corporation Bill, 1981" as passed by the Legislative Council be taken into consideration.

Mr. Deputy Speaker:—Motion moved.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :—అధ్యక్షా, విజయవాడ మునిసిపాలిటిని నగర పాలక సంస్థగా చేసిన ఆర్డినెన్స్ బదులు ఈ బిల్లు ప్రవేశ పెట్టబడింది. విజయవాడ పట్టణం అమిత వేగంలో అభివృద్ధి చెందుతూవుంది. జనాభా 5 లక్షలు దాటింది. ఆదాయం 3 కోట్లు దాటింది. కేంద్ర ప్రభుత్వం మోడల్ బిల్లులో నిర్ణయించిన ప్రమాణాలను దాటింది. మధ్యప్రదేశ్ లో ప్రతి లక్ష జనాభా చోటా కార్పొరేషన్ చేయబడింది. విశాఖపట్టణం చేశారు. విజయవాడ చేయలేదనే ఆతృత ప్రజలలో కన్పించింది. ఆర్డినెన్స్ తేవలసిన అవసరం ఎందుకు కలిగిందంటే ఎన్నికలు జరపాలనే ఆతృత వుండటం వల్ల ఆర్డినెన్ తీసుకువచ్చాము. మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలు జరిపితే చైర్మన్ ఆయిదు సంవత్సరాలు వుంటారు. అయిదు సంవత్సరాల వరకూ కార్పొరేషన్ చేయటానికి వీలులేదు. కనుక ఆర్డినెన్స్ తీసుకురావలసి వచ్చింది. మునిసిపల్ చట్టాన్ని అధిగమించి పెద్దది అయినది. డైరెక్టుగా గవర్నమెంటులో డీలింగ్స్ పెట్టుకోవలసి వుంది. Mayor is not an authority ; only standing committee, commissioner and the Corporation. ఇది మనం చేసింది కాదు, ఆలిండియా పాటర్న్ మీద చేసింది. మేయర్ బాధ్యత పెరిగింది టరమ్ రెండు సంవత్సరాలు పెట్టారు. మేయర్ కు, చైర్మన్ కు పోలికే లేదు. వాషింగ్టన్ లో మేయర్ ఫస్ట్ పర్సన్. వారిని పైన వుంచి, గౌరవంగా చూస్తూ వారి క్యారెక్టర్ కు ఇన్స్పైర్ అయి మిగిలిన వారు పని చేసుకోవాలి. బాధ్యతలు వారిపై పెట్టటానికి వీలులేదు. అందువల్ల ఓంకార్ గారు పెట్టిన ఎమెండ్ మెంటు సరైనది కాదు కనుక వారు విత్ డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. సభ్యులు మాట్లాడిన తరువాత తిరిగి సమాధానం ఇస్తానని మనవి చేస్తూ ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, విజయవాడ మునిసిపాలిటిని కార్పొరేషన్ చేయడం సంతోషకరమైన విషయం. కాని ఆర్డినెన్స్ తీసుకురావడానికి చెప్పిన కారణం మాత్రం సరిగా లేదు. మీ ముందు స్పష్టమైన ప్లానులు వున్నాయి. ఏ పట్టణాన్ని కార్పొరేషన్ చేయాలి అనేవి వున్నాయి. అనేక సమావేశాలలో సూచనలు చేయబడ్డాయి. మన రాష్ట్రంలో వున్న జనాభాను బట్టి, ఆదాయాన్ని బట్టి ఏయే పట్టణాలను మునిసిపాలిటీలు చేయాలి, ఏయే పట్టణాలను కార్పొరేషన్స్ చేయాలి.అనే దానిని బట్టి ప్లానులు వున్నాయి. వాటి ప్రకారం చేయవచ్చు. ఆర్డినెన్స్ తెస్తేనే విధిగా యాక్టు అవుతున్నాయి కాని బిల్లులు

మామూలుగా ప్రవేశపెట్టినపుడు సంవత్సరాల తరబడి అట్లాగే పడివుంటున్నాయి. యాక్టులు కాకుండా ఆపుతున్నారు. 79, 80 నుండి బిల్ ఈజ్ ఇంట్రడ్యూస్డ్ అంటున్నారు తప్ప కొన్ని పాస్ కావడం లేదు. విజయవాడను కార్పొరేషన్‌గా మార్చడం శుభదాయకం, మంచిది, దానిని బలపరుస్తున్నాము. ఆర్డినెన్స్‌ను తీసుకురావడాన్ని సమర్థించటానికి సిద్ధంగా లేము, దానిని వ్యతిరేకిస్తున్నాము. ఈ సందర్భంలో కొన్ని విషయాలు చెప్పాలి. మేయర్ పోస్టును అలంకారప్రాయమైన పోస్టుగా చేయడం మంచిదికాదు, సంవత్సరం వున్నా సరే. పట్టణాలను అభివృద్ధి చేయటానికి చాలా పనులు నిర్వహించవలసి వుంది. వున్నతమైన స్థానంలోవున్న వ్యక్తి మేయరు. దైనందిన కార్యక్రమాలలో, అధిపత్యం లేకుండా వుండటంలో ఉపయోగం లేదు. న్యూయార్క్‌లోనో, మరెక్కడో వున్నంత మాత్రాన ఇక్కడ అనుసరించవలసిన అవసరం లేదు. దైనందిన కార్యక్రమాలలో పాల్గొనినంత మాత్రాన ఆయన హోదా తగ్గదు. ఆలిండియా పాట్రన్ మార్చుకోవలసివుంది. ఇక, స్టాండింగ్ కమిటి యొక్క సభ్యులను పెంచాలి. స్టాండింగ్ కమిటీలలో మేయర్ అధ్యక్షుడిగా, డెప్యూటి మేయర్ ఉపాధ్యక్షుడిగా వుండి వారిని కలుపుకొని మొత్తం సభ్యుల సంఖ్య పది మందికి తగ్గకుండా వుండాలి ఈ సంవత్సరంలో మరో ముఖ్య విషయం మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. విజయవాడ రాజకీయంగా ఆంధ్ర దేశంలో కీలకమైన ప్రాముఖ్యం గలిగినది. డెల్టా ప్రాంతంలో వుంది. పారిశుధ్యం విషయం చూస్తే అంతకంటే అధ్వాన్నమైన పరిస్థితి వున్న మరో పట్టణం లేదు. పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. అండర్ డ్రయినేజ్ అని, స్లమ్ క్లియరెన్స్ అని ఎన్నో విషయాలు ప్రతిసారి చెబుతూ వస్తున్నాము. కాని వాస్తవంగా జరిగింది చాలా తక్కువ. రెండవది పేదల ఇండ్ల సమస్య. గుడిసె మీద గుడిసె, ప్రతి సంవత్సరం అగ్ని ప్రమాదాలకు గురి అవుతున్నాయి. మూడవది ట్రాఫిక్ సమస్య. రద్దీని తగ్గించడానికి తీసుకుంటున్న చర్యలు చాలా నిదానంగా అమలు జరుగుతున్నాయి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఓంకార్ గారు విజయవాడ ఎప్పుడు చూశారో ఏమో కాని ఎ. వి. ఎస్. రెడ్డి గారు వచ్చిన తరువాత చాలా రాపిడ్‌గా పనులు జరుగుతున్నాయి. రిహాబిలిటేషన్ పనులు కూడా త్వరగా జరుగుతున్నాయి. నేను రెండు మూడు నెలల క్రిందటే వెళ్లి చూశాను.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇప్పుడు కలెక్టరు వచ్చిన తరువాత వేగంగా జరుగుతున్నదన్న దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఇంకా చాలా చేయవలసి వుంది. ఆయనను అక్కడ ఎంత కాలం వుంచుతారో తెలియదు. అటువంటి ఆఫీసర్‌ను కొంత కాలం పాటు వుంచితే, పూర్తి స్వేచ్ఛ ఇస్తే వేగంగా అభివృద్ధి చెందుతాయి. ఎసంబ్లి సమావేశాలు రెండు రోజులకు ప్రారంభం అవుతాయి అనగా నేను విజయవాడ వెళ్లాను. నెలకు మూడు సార్లయినా విజయవాడ వెళుతూవుంటాను. అన్ని ప్రాంతాలు చూస్తూ

వుంటాను. విజయవాడ పట్టణానికి కావలసిన సౌకర్యాలను ప్రతి సమావేశంలోను ఇక్కడ శాసన సభ్యులు చెబుతూనే వుంటారు. మీ దగ్గరకు అనేక రిప్రజెంటేషన్స్ కూడా వచ్చాయి. ఇండ్ల మీద పెంచిన పన్ను ఇన్‌డిస్క్రిమినేట్‌గా వుందంటున్నారు. పక్షపాతంగా వేశారంటున్నారు. మంచి భవనాలపై తక్కువ, సామాన్యమైన ఇండ్లపై ఎక్కువ వేశారని ఫిర్యాదులు వచ్చాయి. కృష్ణానది ప్రక్కనే వున్నా నీటి సమస్య ఎక్కువగా వుంది. సముద్రం పక్కనే వున్న కొంగ నీళ్లకు ఏడ్చింది అన్న సామెత మాదిరిగా విజయవాడలో మంచి నీటి సమస్యను ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. భిక్షగాళ్ల సమస్య అన్నింటికన్నా పెద్దది. అక్కడ పెద్ద రైల్వే కూడలి ఉంది. అక్కడ కుష్టు రోగులు చాలా మంది ఉన్నారు. వారు తమిళనాడు నుంచి వచ్చారా, కర్నాటక నుంచి వచ్చారా అనేది వేరే విషయం. వారు చాలా విపరీతంగా వున్నారు. ఆ వ్యాధి చాలా ప్రమాదకరం. ఇవన్నీ ఛాలెంజి చేసే సమస్యలుగా ఉన్నాయి. తీవ్రమైన సమస్యలుగా ఉన్నాయి. ఈ కార్పొరేషను అవతరించిన సందర్భంలో దానికి తగిన వనరులు ఇవ్వాలి కృష్ణా పుష్కరాల సందర్భంలో ఆ మునిసిపాలిటీనుంచి మీరు సుమారు రు. 4 కోట్లు ఖర్చు పెట్టించారు. ఆడబ్బు ఎంతో నాకు సరిగా గుర్తు లేదు. కాబట్టి ఆ డబ్బు ఆ కార్పొరేషనుకు వాపస్ ఇవ్వవలసిన అవసరం ఉంది. లేకపోతే దాని అభివృద్ధి కార్యక్రమాలలో నష్టం ఉంటుంది. ఆ నగరాన్ని సుందర నగరంగా అభివృద్ధి చేయుటకు పూనుకోవాలి. ఈ అభివృద్ధి అంతా జరగాలి అంటే ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తి మేయరు స్టాండింగు కమిటీ అధ్యక్షులుగా, డిప్యూటీ మేయరు ఉపాధ్యక్షుడుగా ఉండడం, స్టాండింగు కమిటీ సభ్యుల సంఖ్య పెంచడం అనేది మంచిది. మేము ఈ బిల్లును అంగీకరిస్తున్నాము. మేము పెట్టిన ఈ అమెండుమెంటును వారు అంగీకరిస్తే ఇంకా బాగుంటుందని మనవిచేస్తున్నాను

శ్రీ బి. రామారావు :—అధ్యక్షా, విజయవాడను కార్పొరేషను చేసినందుకు ముఖ్యంగా కృష్ణా జిల్లా ప్రజల తరఫున ప్రభుత్వానికి నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను. విజయవాడ పట్టణ పరిస్థితి తమందరికి తెలుసు. అటు రాజకీయంగా కాని పారిశ్రామికంగా కాని అటు వ్యవసాయ రంగంలో కాని ముందంజ వేసిన సంగతి అందరికీ తెలుసు. దీనిని ఈవేళ కార్పొరేషను చేసిన తరువాత ఎన్నో విధులు నిర్వహించవలసిన పరిస్థితి ఉంది. ఈ కార్పొరేషను ఎలక్షనులో ఏ పక్షం వచ్చినా దానిని అభివృద్ధి పరచవలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు నడిబొడ్డు అయిన ఈ విజయవాడ మహాపట్టణాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం ఏ మాత్రం వెనుకంజ వేయదని నేను అనుకొంటున్నాను. ప్రక్కన కృష్ణా నది ఉంది. ఆ నది నుంచి మంచి నీరు సరఫరా చేయాలని నేడు శాసనసభ్యులు అడుగుతున్న విషయం మీకందరికీ తెలుసు. నదిలో నీరు ఉంది కాని జనానికి నీరు లేని పరిస్థితి ఉంది. అది వెంటనే అందించాలని

మంత్రిగారిని కోరుతున్నాను విజయవాడలో మురికి వాడలు చాలా ఉన్నాయి. ఈ మహాపట్టణంలో ఎంతో మంది పూరి గుడిసెలలో నివశిస్తున్నారు. అనేక పేటలు పూరి గుడిసెలతో ఉన్నాయి. శ్రీ ఓంకార్ గారు చెప్పినట్లు ఇవన్నీ ఎప్పుడూ అగ్నికి ఆహుతి అవుతున్నాయి. విజయవాడలో శాశ్వత గృహ నిర్మాణ పథకాన్ని అమలులోకి తీసుకొని రావడానికి మంత్రిగారు సహకరించాలని మనవిచేస్తున్నాను. విజయవాడలో ఫ్లోటింగు పాపులేషను ఎక్కువ. ఇక్కడ పెద్ద రైల్వే కూడలి ఉంది. ఎన్నో ట్రెయిన్సు విజయవాడను టచ్ చేయనిదే ఏ ప్రాంతానికి పోవు. విజయవాడ రోజూ వచ్చిపోయేవారి సంఖ్య 50 లక్షలు ఉంటుందని అంచనాలు ఉన్నాయి. కాని అక్కడ పారిశుధ్యం సక్రమంగా లేని పరిస్థితులు ఉన్నాయి. ఇరుకు గొందులు, మురికివాడలు నిత్యం ఎక్కువ అవుతున్నాయి. వాటిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తక్షణమే తోడ్పడి దాని అభివృద్ధి కార్యక్రమాలకు చేయూతనివ్వాలని అర్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు తీసుకొని వచ్చిన బిల్లుయొక్క ఉద్దేశాలు మాత్రం మంచివే. విజయవాడను కార్పొరేషను చేయాలని ప్రజలందరూ కోరుకొంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వం దానికి ఒక స్వరూపం ఇచ్చింది. దానిలో మాకు రెండవ అభిప్రాయం లేదు. ఇది సంతోషించవలసిన విషయమే. కాని ఇది ప్రజాస్వామ్య పద్ధతులలో చేసి ఉంటే బాగుండేది. ఈ ఆర్డినెన్సును జూన్‌లో ఇష్యూ చేశారు. విజయవాడ జనాభా 6 లక్షలు ఉందని, ఆ ప్రజలలో కార్పొరేషను కావాలనే చిరకాల వాంఛ ఉందని మీకు తెలియదా? ఆంధ్రప్రదేశ్‌లో 1978 నుంచి కాంగ్రెస్-ఐ పార్టీ ప్రభుత్వమే ఉంది. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత మునిసిపల్ ఎన్నికలు జరపాలని అనుకున్నప్పుడు శాసనసభ సమావేశాలు జరిగాయి. ఏప్రిల్ వరకు జరిగాయి. ఆ సందర్భంగా ఒక బిల్లు తయారుచేసి ఆ బిల్లును శాసనసభ ద్వారా అంగీకరింపజేసి శాసనసభకే ఆ గౌరవం కలిగించి, ఉంటే తద్వారా ఎన్నికలు జరిపించి ఉంటే అది ఎంతో పద్ధతిగా ఉండేది. ఎంతో ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగి ఉండేది. ప్రజా స్వామ్యాన్ని మీరు గౌరవించినట్లు ఉండేది. మనకు మెజారిటీ ఉంది కదా. మనం ఏ ఆర్డినెన్సు చేసినా శాసనసభ ఆటోమాటిక్‌గా దానిని అంగీకరిస్తుంది, అంగీకరించక చేయగలిగింది ఏమీ లేదు అనే ధోరణి ఉండబట్టే మీ ఇష్టం వచ్చినట్లు ఆర్డినెన్సులు పాస్‌చేసి ఆ ఆర్డినెన్సు ద్వారా ఇది తీసుకొని వచ్చారు. ఈ ఆర్డినెన్సువల్ల ఎవరికి నష్టం కలిగింది? ఇది ప్రజలకు ఉపయోగపడే ఆర్డినెన్సు కాదా? ప్రజలకు ఉపయోగపడే పనులన్నీ ఆర్డినెన్సు ద్వారా చేసి ప్రజలకు ఉపయోగపడని పనులన్నీ శాసనసభ ద్వారా చేద్దామని మనం చట్టం చేసుకుందామా? శాసనసభలో కూడా ప్రజలకు ఉపయోగపడే పనులే చేస్తాము. ఒకవేళ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకమైన బిల్లు పెట్టి ఇది ప్రజలకు ఉపయోగపడే బిల్లు అని శాసనసభలో ప్రవేశపెట్టడం, శాసనసభలో దానిమీద చర్చలు జరగడం జరుగుతుంది. అటువంటప్పుడు

ప్రజా వ్యతిరేకమైన ఆర్డినెన్సు అనేది తప్పనిసరి అయిన పరిస్థితులలో ఇష్యూ చేయవలసినది. కాని గవర్నమెంటు ఈ విధంగా తన అధికారమును ఎందుకు మిస్‌యూజ్ చేయడానికి సిద్ధమవుతున్నదో అర్థం కావడం లేదు. న్యాయశాస్త్ర నిపుణులు, అనుభవజ్ఞులు అయిన శ్రీ అయ్యపురెడ్డిగారు ఈ వైపు ఉన్నప్పుడు ఆర్డినెన్సు క్రింద తీసుకొని రావడం మంచిది కాదని చాలా సార్లు వాదించి ఉన్నారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—గతసారి అసెంబ్లీ సెషనులో ఉండగా శ్రీ అళ్వార్ దాసుగారు కార్పొరేషన్సు యాక్టు అనేది ఒకటి తయారు చేయాలని అన్నారు. దానిని లా డిపార్టుమెంటువారు అప్పుడు ఎగ్జామిన్ చేస్తున్నారు.దానికి త్వరగా క్లియరెన్సు ఇవ్వాలని శ్రీ దాసుగారు 10 సార్లు చెప్పి ఉంటారు. దానిపైన కాన్‌స్టిట్యూషనల్ డౌటు వచ్చింది. అది ప్రెసిడెంటుగారి ఎసెంట్ కావాలా లేదా అనేది. దాని మీద చాలాకాలం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కంకరెన్సు కావాలా లేదా, వారి క్లియిరెన్సు కావాలా లేదా అని డౌట్ వచ్చింది. ఆ డౌట్ క్లియర్ చేయడానికి అడ్వకేట్ జనరల్ ఒపీనియన్ తీసుకున్న తరువాత, నా ఒపీనియన్ తీసుకున్న తరువాత కార్పొరేషన్సు యాక్టు ఒకటి తయారు చేయాలని, అది సక్రమంగా రూపొందించాలనే పరిస్థితులలో లా డిపార్టుమెంటు వారు అది టాకిల్ చేస్తూ ఉన్నారు. ఈలోగా ఎలక్షన్సు రావడం వల్ల ఈ కార్పొరేషను యాక్టు పెట్టవలసిన అవసరం వచ్చింది ఏదో క్యాజువల్ వేలో తీసుకున్నది కాదు. టెక్నికల్, లీగల్ డిఫికల్టీస్ వల్ల యాక్టు పెట్టడానికి వీలు లేకపోయింది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:— అధ్యక్షా, యీ విషయములో 5-30 p m
వివరణ యిచ్చారు బాగేనే వుంది, అల్వార్ దాస్ గారిని అభినందిస్తున్నాను వారికి ప్రజాస్వామ్యం పట్ల గల ప్రేమకు. లా డిపార్టుమెంటు తొందరగా సిద్ధం చేసి వుండవచ్చు. వారి ఒపీనియన్ యిచ్చి వుండవచ్చు, మన బ్యూరోక్రసీ ఏ విధంగా డిలే చేస్తున్నదో తెలుస్తున్నది. దాని గురించి ప్రెస్ చేయదలచుకోలేదు. భవిష్యత్తులో కనీసం యిటువంటి అవకతవకలు జరుగకుండా శాసనసభ జరుగుతున్నప్పుడు ఏదో బిల్లు పెట్టి చేశాము అయిదు నిమిషాల్లో అయిపోతుంది అనుకోవద్దు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ, యీ వ్యవస్థ ద్వారా మనం పోవాలి ఇంజక్షను యిస్తే పిల్లకాయలు పుట్టించే మార్గం వుందంటే యింజక్షను తీసుకొని పిల్లకాయలు పుట్టించుకుంటారా? ఒక పద్ధతి ప్రకారం జరిగితే ఏదైనా బాగుంటుంది, నలుగురు హర్షిస్తారు, దానికి సాంక్టిటి వుంటుంది. అందువల్ల ఆర్డినెన్సుల పద్ధతి మానివేసి యీ శాసనసభలో చట్టాలు తీసుకురావచ్చు. మీకు మెజారిటి వుంది, మీరు చెప్పింది ఒప్పుకోడానికి మీ మనుష్యులు సిద్ధంగా వున్నారు, ఆ మెజారిటి ప్రజలు మీకు యిచ్చారు. మేము పొమ్మంటే మెజారిటి పోదు. పైపెచ్చు కేంద్రములో కూడా మీ ప్రభుత్వమే వుంది. అందువల్ల భవిష్యత్తులో యిలాంటి అధికారాలు కావలసివస్తే చట్టం ద్వారా తీసుకురావాలి,

ఆర్డినెన్సును తీసుకురావద్దని కోరుతున్నారు. ఇంత టైము తీసుకున్న తరువాత ఏమి వాళ్ళాకారంచే క్లాజు 7 లో It is said...."Severely as otherwise expressly provided herein all the provisions of the Hyderabad Municipal Corpporations Act 1955 (hereinafter in this section called "This State Act") including the provisions relating to the levy and collection of any tax.... shall apply to the Corporations, subject to the adoptations and modifications made....." ఏమండ, సెపరేటు మునిసిపల్ కార్పొరేషను బిల్లు ప్రవేశపెట్టేప్పుడు దానికి సెపరేటుగా తెస్తే ప్రమాదం ఏముంది? చాలా ఒపిగ్గా తయారు చేశారనే విషయం కరక్టు కాదని చెప్పడానికి యీ విషయం చెబుతున్నాను. మేయరు పదవికి సంవత్సరానికి ఒక సారి ఎన్నిక పెట్టారు. నాకు అర్థం కావడం లేదు చాలా గురుతరమైనటు వంటిది డిగ్నిటితో కూడుకున్నటువంటిది ఆ పదవి. అయితే ముఖ్యమంత్రిగారికే 5 ఏండ్ల వరకు స్థిరత్వం లేదు మేయరుకు స్థిరత్వం ఎందుకు అనే పద్ధతి పెట్టు కొని హార్స్‌ట్రేడింగ్ ప్రోత్సహించాలనే వుద్దేశం ప్రభుత్వానికి ఏమైనా వుందేమో అర్థం కావడంలేదు. అవసరమైతే ఆ యాక్టును కొంత అమెండుచేసి వారికి కొంత టైము యివ్వండి. వారు ఆలోచన చేయడానికి అవకాశం కల్పించాలి. మొన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు స్టెబిలిటి లేనిది ఏమి జరుగుతుందని. ఇక్కడ స్టెబిలిటి వుండాలని ప్రభుత్వం ఎందుకు అనుకోవడం లేదో అర్థం కావడం లేదు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మునిసిపల్ కౌన్సిల్ టాక్సు వేస్తే రివిజను చేసే పవరు దానికి లేదు, ప్రభుత్వానికి అపీలు పెట్టుకోవాలి. ఆ వూరిలో ఎక్స్ట్రా పన్ను వేసి రివిజనుకు పవరు యివ్వకుండా మేయరును సమాధానం చెప్పుకోమంటే ఎంతవరకు న్యాయమో సమంజసమో ఆలోచించండి. ప్రజలచేత ఎన్నుకోబడిన మున్సిపల్ కౌన్సిల్‌కు కార్పొరేషనుకు పన్నులు వేయడానికి పన్నులు రివైజ్ చేయడానికి. తగ్గించడానికి వారికి అధికారం వుండాలి తప్పితే మేము హైదరాబాదులో కూర్చుని వుంటాము మా అధికారులకు అపీలు చేసుకోండి అని ప్రొవిజన్ పెట్టడం న్యాయమైనటువంటిది కాదు. ప్రజాతంత్ర స్పిరిట్ యిందులో లేదు. What are the answers that the Mayor have to give to the people? ఆయనను అడుగుతారు, యీ విధంగా యింటి పన్నులు పెంచారు. మీరు ఏమి చేస్తున్నారు అని. రేపు మునిసిపల్ కౌన్సిల్ ఒక రెజల్యూషను పాసు చేస్తుంది తగ్గించాలని. What is its effect? వారు అప్పెలెట్ అథారిటి కానప్పుడు దాని గురించి చేసే ప్రసక్తి ఏముంటుందో అర్థం కావడం లేదు. పోతే విజయవాడ కార్పొరేషను విషయములో మిత్రులు ఓంకారు గారు చెప్పినట్లు వార్ ఫుటింగ్ మీద టాకిల్ చేయవలసిన సమస్యలు రెండు వున్నవి. ఒకటి పరిశుభ్రతకు సంబంధించింది. రెండవది, మంచినీటికి సంబంధించింది. విజయవాడతో మాకు బాగా అనుభవం వుంది. మొదటి నుండి కూడ ఏ వుద్యమం నడిపినా విజయవాడ మాకు కేంద్రంగా వుంది. ఈ విజయవాడ పట్టణం యిటీవలి రోజుల్లో జనం

విపరీతంగా పెరిగిపోయి కంజెస్టెడ్ అయిపోయి ట్రాఫిక్‌కు యిబ్బందిగా వుంది. స్లం పెరిగిపోతున్నది. ఎ. ఎస్. రెడ్డిగారు కలక్టరుగా వచ్చిన తరువాత ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అక్కడ వుండే జనాన్ని ఒప్పించి స్లం ఏరియాస్ నుంచి వారికి ఆల్టర్నేటివ్ ఎకామొడేషను చూపించడానికి కార్యక్రమం చేపట్టారు. కొంతవరకు కృతకృత్యులు అయినారు. దానికి వారిని అభినందిస్తున్నాను. అది ఒకటే చాలదు. ఇంకా పెద్ద ఎత్తున విజయవాడలో వుండే స్లమ్స్‌ను నివారించడానికి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టి ఫైనాన్సియల్ అసిస్టెన్స్, రెవిన్యూ డిపార్టుమెంటు ద్వారా యితర అన్ని డిపార్టుమెంట్సుద్వారా మునిసిపల్ కార్పొరేషనుకు అందించనట్లయితే విజయవాడ యింకా అపరిశుభ్రంగా తయారయ్యే ప్రమాదం వుంది. భాస్కరరావుపేటలో వుండే జనాన్ని తీసుకువెళ్ళి యింకొక చోట పెట్టినంత మాత్రానా స్లం అయిపోయింది అనుకోవద్దు. విజయవాడలో అనేక స్లంఏరియాస్ వున్నవి అని పేరుకొనిపోవడం వల్ల అపరిశుభ్రత పెరిగిపోయింది. రెండవది, మంచినీటి సమస్య. ఈ మునిసిపల్ కార్పొరేషను తన నిధుల ద్వారా మాత్రమే యివి అన్ని చూసుకోవాలంటే సాధ్యం అయ్యే పని కాదు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి యీ కార్పొరేషనుకు సహాయం యిచ్చి మంచి నీటి కొరతను తీర్చవలసిన కార్యక్రమం ఎంతో వుంది.

పోతే విజయవాడ మునిసిపల్ కార్పొరేషనును మేము ఎంతో ప్రజాస్వామ్య పద్ధతిలో ఏర్పాటు చేశాము మాకే ఆ క్రెడిటు రావాలంటున్నారు ఆ క్రెడిటు అంతా మీరే తీసుకోండి కాని మీరు ఏర్పాటు చేసినటువంటి మునిసిపల్ కార్పొరేషనును పట్టుకోవడంకొరకు మీరుచేసినటువంటి పనులు. మీరు అవలంభించిన పద్ధతులుమీరు చేసినటువంటి అధికార దుర్వినియోగం గురించి చెప్పకతప్పదు. మునిసిపల్ సహాయ శాఖామాత్యులు అల్వార్ దాసు గారు విశాఖపట్నములో క్యాంప్. మునిసిపల్ శాఖామాత్యులు సరోజినీ పుల్లారెడ్డి గారు విజయవాడలో క్యాంప్ ఈశాఖను పరిపాలనచేసే మంత్రులుఅక్కడవుండి అధికారులను తీసుకువెళ్ళి మీకూ ఏమి కావాలన్నా మేము వున్నాము మీ అల్వార్ దాసు మంత్రి, నేను మంత్రిని, నాపైన అంజయ్యగారు, వారి మీద యిందిరా గాంధీ గారు. అధికారం అంతా మా చేతిలో వుంది ఎన్. ఎస్. ఎన్. రెడ్డి మేయరుగా వుండి ఏమి చేస్తాడు అని ప్రచారం. నేను విశాఖపట్నములో 15 రోజులు వున్నాను. నేను సరోజినీ పుల్లారెడ్డిగారు ప్రక్క ప్రక్కన మీటింగులు ఎడ్రెసు చేస్తూ వుంటే వారు చేసిన ప్రచారం యిది మా చేతిలో అధికారం వుంది. ఒక్క ఎన్. ఎస్. ఎన్. రెడ్డి ఏమి చేస్తాడు రెడ్డి రెడ్డి అంటున్నారు. ఏమి చేస్తాడు అనేది ప్రచారం, మంత్రిగా వుండి ఏలక్షన్సులో అఫిషియల్‌గా తిరుగుతుంటే ప్రభుత్వ వాహనాలు వాడుతూ వుంటే ప్రభుత్వ చార్జీల మీద విమానములో విజయవాడ వస్తూ వుంటే ఎట్లా ? పాలడుగు వెంకట్రావుగారు సరోజినీ పుల్లారెడ్డి గారు విజయవాడ వచ్చారు, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీవారి కోఆపరేషను గురించి చెబుతున్నాను. ప్రభుత్వ విమానాల్లో వచ్చారు, అప్పుడే మేము ఛీఫ్

సెక్రిటరీ గారికి చెప్పడం జరిగింది. ఈ సంబంధంగా అయిన ఖర్చులు, చార్జీలు, వుపయోగించిన వాహనాలకు అయిన పెట్రోలు ఖర్చులు ప్రభుత్వం యివ్వవలసిన అవసరం లేదు. ప్రభుత్వ నిధుల నుండి ఖర్చు పెట్టవద్దు అని. In the very presence of the Municipalities it will have some impact or the other on the Electorate. అయితే ప్రజలు విజ్ఞులు తెలివిగా వ్యవహరించారు గాబట్టి విజయవాడ ప్రజలు వారి పార్టీకి వారికి బాగా బుద్ధి చెప్పారు. అది వేరే విషయం అనుకోండి. కాని ప్రభుత్వం ఏ ధోరణితో ఆలోచిస్తున్నది, న్యాయం చెప్ప వలసిన ప్రభుత్వ పెద్దలు ఏ విధంగా అధికార దుర్వినియోగం చేస్తున్నారనేది చెబుతున్నాను. పై పెచ్చు యిదంతా చేసి మమ్ములను కొట్టారు, మామీద రాళ్లు వేశారన్నారు, ఎప్పుడు? రాళ్లు వేసిన తరువాత కొట్టిన తరువాత మూడు రోజుల తరువాత ఢిల్లీ నుండి స్టేటుమెంటు యిస్తారు– మమ్ములను కొట్టారు, మా మీద రాళ్లు వేశారు అందుకని మేము విజయవాడలో ఓడిపోయామని. ఏమిటీ యీ విచిత్రం మగడిని కొట్టి మొత్తుకున్న చందంగా, వారు రౌడిజం చేసి దౌర్జన్యం చేసి జనాన్ని బయటి నుండి తీసుకొవచ్చి అధికార దుర్వినియోగం చేసి మమ్ములను కొట్టారని ఢిల్లీ నుండి స్టేటుమెంటు యిస్తారా? విజయవాడలో ప్రెస్‌వారు లేరా? మీకు దెబ్బలు తగిలితే వారిని పిలిచి చూపకూడదా? నిజంగా దెబ్బలు తగిలిన మాట వాస్తవం అయితే మంత్రులకు గాని మంత్రికి గాని ఎవరికైనా కూడ, ఇదంతా కూడ ఐవాష్ – ఢిల్లీలో వున్న కేంద్ర ప్రభుత్వానికి చెప్పడానికి – రాష్ట్రములో మీకు జరిగినటువంటి పరాభావాన్ని కప్పిపుచ్చుకోడానికి నెపం యింకొకరి మీద వేయడానికి సమాచార శాఖను దుర్వినియోగం చేశారు. ఆ రోజు నేను ఢిల్లీలో వున్నాను – ఆంధ్ర ప్రదేశ్ గెస్ట్ హౌస్‌లో టెలిప్రింటరు ద్వారా అక్కడి నుండి మెసేజ్‌ను రిలీజ్ చేశారు, ఏమంటే విశాఖపట్నములో ముఖ్యమంత్రి గారి కారుకు ఒకాయన అడ్డం వచ్చాడట. హైదరాబాదులో ఆబిడ్స్‌కు పోతే ఎంత మంది కార్లకు అడ్డము రావడం లేదు, విజయవాడలో పాలడగు వెంకటారావుగారి మీద శ్రీమతి రోజిని పుల్లారెడ్డిగారి మీద దౌర్జన్యం జరిపారట. అందుకని దౌర్జన్య చర్యల ద్వారా బూతులు ఆక్రమించుకొని ఓట్లు వేసుకున్నందువల్ల ప్రతి పక్షాలు గెలిచాయని చెప్పడానికి—కనీసం మీకు పౌరుషం లేదా? ప్రభుత్వం మీ చేతిలో వుంది, మిషనరీ మీ చేతిలో వుంది, లా అండ్ ఆర్డరు మీ చేతిలో వుంది. పోలీసు మీచేతిలో వుంది. అలాంటప్పుడు బూతులు మేము క్యాప్చర్ చేశామని చెబితే మీరు చేస్తున్నది ఏమిటి? మీరు అధికారములో ఎందుకు వున్నారు, దిగిపోవచ్చుగదా. అయ్యా, మాకు చేత కాలేదు రౌడీజం చేశారు, దౌర్జన్యం చేశారు అని చెప్పవచ్చు. ఎక్కడైనా ఒక కేసు పెట్టారా? మీకు ఛాన్సు దొరికితే మీరు వదిలిపెడుతారా మమ్ములను కేసుల్లో ఇరికించకుండా. Is there any one case in Vijayaw. da or Visakhpatnam where you have prosecuted మీకు ఈ విధంగా చెప్పుకోడానికి కనీసం అవకాశం దొరికింది, అందువల్ల యీ విధమైన అధికార దుర్వినియోగం అధికార పార్టీకి మంచిది కాదని చెబుతున్నాను భవిష్యత్తులో ఇటువంటి పద్ధతులు మానుకోండి.

హైదరాబాదు మునిసిపల్ ఎలక్షన్సు వస్తున్నాయి. ఇప్పుడు కాకపోతే ఒకప్పుడు పెట్టకతప్పదు. ఎంతో కాలం వాయిదా వేస్తూనుపోవడం లేదు. వీలైనంత తొందరలో ఆ ఎన్నికలు పెట్టవలసి వుంది. ఆ ఎన్నికలలో అధికార పార్టీకి తప్పనిసరిగా ప్రజానీకం గుణపాఠం చెబుతారనే నమ్మకం మాకు వుంది. అందుకే భయపడి ఎన్నికలను వాయిదా వేస్తున్నారు. ఈ సందర్భంగా కనీసం మంత్రిగారు హైదరాబాదు మునిసిపల్ ఎన్నికలు ఎప్పుడు జరుపుతున్నారో ప్రకటించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యవతి.— అధ్యక్షా, పెద్దలు ఓంకారు గారు వెంకయ్య నాయుడు గారు అన్ని విషయాలు చక్కగా చెప్పారు. కాని ఒక విషయం విజయవాడ కార్పొరేషను అయింది అంటే విజయవాడ సిటీవాసులు అదృష్టవంతులు అని చెప్పకతప్పదు. అక్కడ కార్పొరేషను అయింది గాని అభివృద్ధి కార్యక్రమాలు యింతవరకు పైకి రాలేదు. దానిని డెవలప్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ముఖ్యంగా మాకు ఎ. ఎస్. రెడ్డిగారు కలక్టరుగా వచ్చిన తరువాత రోడ్డు ప్రక్కన వున్నటువంటి చిన్న చిన్న దుకాణదారులను లేవనెత్తారు, చాలా సంతోషం కాని యింకా కొన్ని వున్నవి. వి కూడ తీసి వేస్తే యాక్సిడెంట్సు కాకుండా చూడడానికి వీలుంటుంది. కృష్ణా జిల్లా కలెక్టరు He is one of the best Collectors in Andhra Pradesh- అని చెప్పడానికి సంతోషిస్తున్నాను. అక్కడ యిండ్ల స్థలాల విషయం మా నాయకులు చెప్పారు- అక్కడ యిండ్లకు అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ఎప్పుడు ? మనకు ఎండా కాలములో సామాన్యంగా జరుగుతాయి. కాని అక్కడ వర్షా కాలం అని లేదు ఏ కాలం అని కూడ లేదు, ఎందుకంటే యిండ్లు ఒక యిల్లు మీద ఒక యిల్లు క్రిక్కిరిసి వుండడం వల్ల జరుగుతున్నాయి. ఒకింటి మీద ఒకయిలు క్రిక్కిరిసి ఉండడంవల్ల ఇవి జరుగుతున్నాయి. తరువాత కూడు లేకపోయినా కొంత కాలం బ్రతుక వచ్చుగాని మంచినీళ్లు లేకపోతే ఎట్లా బ్రతుకుతారు, కృష్ణానది దగ్గర ఉండి కూడా మాకు మంచినీళ్లు లేవు. అందరు క్యూలలో నిలబడి చాల దూరమునుంచి మంచినీళ్లు తెచ్చుకోవాలి విజయవాడకు మంచి నీళ్లు ఇప్పించమని విజ్ఞప్తి చేస్తున్నాను. మరుగుదొడ్లు లేక స్త్రీలు మానాభిమానాలు లేకుండా కస్తూరిబాయి పేటలో ఉన్న లెట్రిన్ దగ్గర క్యూలో నిలబడి పోయి మల విసర్జన చేసుకోవలసిన దౌర్భాగ్య పరిస్థితి ఉంది. మరుగుదొడ్లు ఎక్కువగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అక్కడ హాస్పటల్సు ప్రయివేటువి చాలా ఉన్నాయనుకోండి. కాని ప్రభుత్వ హాస్పటల్సు లేవు. ఇది తమకు సంబంధంలేకపోయినా అభివృద్ధి కార్యక్రమాలలో అది ఒకటి కనుక తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఉన్న ప్రభుత్వ హాస్పటల్సుకి వెళ్లితే లేని రోగాలు వచ్చే పరిస్థితిలో అది ఉంది. నేను ఈ తీర్మానాన్ని అంగీకరిస్తూ శలవు తీసుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రమౌళి:— అధ్యక్షా, ఈ కార్పొరేషనులు ఏర్పాటు చేసే దానిలో కొంత క్రైటీరియా ఉంది. ముఖ్యంగా పాపులేషను ఒకటి. ఇన్కం

ఒకటి. ఇండస్ట్రీస్, జాగ్రాఫికల్ పొజిషన్ కల్చరల్ ఏస్పెక్ట్సు ఇవి తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగానే విజయవాడని తీసుకున్నారు. అట్లానే విశాఖ పట్టణాన్ని కూడా తీసుకున్నారు. బాగానే ఉంది గుంటూరుని కూడా ఆ విధంగానే తీసుకోవాలని ఆలోచన జరుగుతూ ఉంది. కాని గుంటూరు ఎక్కువగా రూరలు పాపులేషన్ ఉన్నటువంటి ఏరియా కాబట్టి ఇది తీసుకోవడంవల్ల మరి ప్రజలయొక్క డబ్బు పన్నుల రూపేణా దుర్వినియోగం అవుతుందేమో గాని ఉపయోగ పడదేమో అని నా మనవి, అదీగాక లీగల్ ఏస్పెక్ట్సు కూడా కొన్ని ఉద్భవిస్తాయి. అక్కడ ఇప్పటివలే సమితులు గ్రామపంచాయతీలు ఎలక్షన్సు అయి అవి అన్నీ ఏర్పడి ఉండి దానిని కార్పొరేషను చేసేపద్ధతిలో ఉంటే వారి పొజిషన్ ఏమిటి అనే ప్రశ్న కూడా రావచ్చు. తరువాత కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే ఎక్కువగా ఉపయోగపడేది ఏమిటి అనేది కూడ చూడాలి, వీటి విషయంలో పబ్లిక్ హెల్తుకి ఇంపార్టెన్సు ఇవ్వాలి, ఇందాక ధనసూర్యవతిగారు చెప్పారు పబ్లిక్ హెల్త్ చాల అధ్వాన్నంగా ఉందని. అందుచేత పబ్లిక హెల్త్‌ని ఇంప్రూవ్ చేయాలని. ప్రొటెక్టెడ్ డ్రింకింగు వాటరు కూడ ప్రజలకు అందచేయవలసిన అవసరం ఉంది. డ్రయినేజీ పరిస్థితి కూడా చాల అధ్వాన్నగా ఉంది. వీటివల్ల ప్రజలకు జాండిస్ వ్యాధికూడా వస్తున్నది. మున్సిపాలిటీలు కార్పొరేషనులు అయినందువల్ల పేరు మార్పు ఏ కొద్దిమందికి పదవులు కల్పించడమే కాకుండా ప్రజలకుఏమైనా ఉపయోగం ఉందా అనేది ఆలోచించాలి. అండర్ గ్రవుండు డ్రయినేజీఉండడం చాలఅవసరం. అలాగే స్లమ్‌క్లియరెన్సు కూడా చాలా ముఖ్యమైనది. కానివాళ్లకు ఆల్టర్ నేట్ హౌస్ సైట్సు చూపించకుండా బుల్ డోజర్సపెట్టి తొలగించడం మంచిదికాదు. అది అన్యాయం వారికి వేరే హౌస్ సైట్సు ఇచ్చి ఇళ్లు కట్టించి స్లమ్స్ క్లియరెన్సు చేయాలి తరువాత హోమ్ ఫర్ ది ఏజిడ్ ఎడ్వాన్సు కంట్రీస్‌లో కూడా ముసలివారికి హోమ్స్ ఉన్నాయి. మనం కూడా ముసలి తనము వచ్చి చూసే వారు ఎవరూ లేక ఏ విధమైన ఆదరాభిమానాలు లేనివారికి ఉండడానికి వీలుగా హోమ్ ఫర్ ది ఏజిడ్ ఏర్పాటు చేయాలి. లెప్పర్స వారికి కూడా ఒక విధమైన హోమ్ కల్పించ వలసి ఉంది మనం వసూలు చేసే పన్నులో హెల్త్ సెస్సునుండి లెప్పర్స-వారికి ఒక కాలనీ వలె ఏర్పాటు చేయాలి.

ఇక మేయరు విషయంలో ఒక సంవత్సరం పెట్టారు. ఒక్క సంవత్సరంలో ఆయన ఏమి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలరు. తరువాత దీనికి మద్రాసులో రొటేషన్ పద్ధతి ఉంది. ప్రతి కులానికి ఇది ఏర్పాటు అయ్యేటట్లు చూస్తే ప్రతి కులానికి వారి ప్రతినిధులకు ఈ పదవికి అవకాశం ఇచ్చినవారము అవుతాము. ఆర్థిక వనరులు సమకూర్చే దానిలో, ఆర్థికవనరులు ముఖ్యంగా సినిమా హాలులు విపరీతమైన టాక్సెస్ ఆదాయం రావలసినవి అవి చాల దుర్వినియోగం జరుగుతున్న సంఘటనలు జరుగుతున్నాయి. అందువల్ల దీనిమీద అజమాయిషి ఈ కార్పొరేషనులకు ఇవ్వడం చాల అవసరం అని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఆదెయ్య :—హైదరాబాదు తరువాత విజయవాడ పట్టణం చాల ప్రధానమైనటువంటి పట్టణం ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం దీనిని కార్పొరేషనుగా చేయడం ఒక విధంగా ముఖ్యమంత్రిగారిని దానికి సంబంధించిన పురపాలక శాఖామాత్యులుగారిని ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ నాడు విజయవాడ పట్టణాన్ని త్వరగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది పెరిగినటువంటి జనాభా దృష్ట్యా ఇక్కడ శానిటేషన్ ఫెసిలిటీస్ కూడా బాగా పెరగాలి. విశాఖపట్టణంలో చక్కటి హవుసింగు ప్రోగ్రాము పెట్టారు ఏ పట్టణంలో ఇటువంటి స్కీమ్సు పెట్టినాగాని ముందు ఎగ్జిస్టింగు స్లమ్స్‌ని క్లియరు చేసి తరువాత మిగతావి చేయాలని కోరుతున్నాను. నూటికి 80 మంది మురికి వాడలలో నివశించే ప్రజలు విజయవాడలో ఉన్నారు. పెర్మనెంటు హౌసింగు ప్రోగ్రాము ఏర్పాటు చేసి ఎగ్జిస్టింగు స్లమ్స్ అన్ని పట్టణాలలోను ఉన్నవాటిని క్లియర్ చేయించమని కోరుతున్నాను. అటువంటప్పుడే మనం ఈ కార్పొరేషన్లు చేసినందు వల్ల ఉపయోగం ఉంటుందని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—అధ్యక్షా, మన మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ సందర్భంగా మంత్రిగారికి ఒక విషయాన్ని మనవి చేయదలచుకున్నాను. మొన్న మున్సిపల్ కార్పొరేషను ఎలక్షన్ల సమయంలో ముఖ్యమంత్రిగారు దాదాపు 14, 15 మంది మంత్రులు ఇంకా చాలామంది పెద్దలు ఆ ఎలక్షన్ల విషయంలో విజయవాడ మీదకు దండెత్తి వచ్చేశారు. మా కాంగ్రెసు (ఐ)ని మీరు గెలిపించకపోయినట్లయితే మీ కార్పొరేషనుకి పనులు ఏమీ జరగనివ్వము మేము ఫండు ఇవ్వము అని హెచ్చరిక చేశారు. ఇది చాల దురదృష్టకరమైన విషయం. అక్కడ ప్రజలు మా మిత్ర పక్షాల అభ్యర్థులకు అవకాశాలు ఇచ్చారు అనుకోండి కాంగ్రెస్(ఐ)ని ఓడించారు. దానిని మీరు స్పోర్ట్స్‌మాన్ స్పిరిటుగా తీసుకుని మొన్న మీకు కార్పొరేషన్ ఎలక్షన్లలో విశాఖపట్టణంలోగాని విజయవాడలోగాని ఎదురైన ఓటమికి కారణాలు ఏమిటి అనేది మీరు ఆలోచన చేసుకొని మీ విధానాలలో తప్పు ఉంటే పరిపాలనలో లోటు ఉంటే దానిని సరిచేసుకోడానికి ఇక్కడ అవకాశంగా తీసుకోవాలిగాని మీరు క్రోధము పెట్టుకుని మీరు కార్పొరేషనులకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలకు సహాయాలను అందించకపోయినట్లయితే అది విచారకరమైన పరిస్థితి అవుతుంది. అటువంటి దానికి అళ్వారు దాసుగారు అవకాశం ఇవ్వరని నేను ఆశిస్తున్నాను. కృష్ణా పుష్కరాల విషయంలో విజయవాడ నగరానికి దేశం మొత్తం మీదనుండి అనేక లక్షలమంది యాత్రికులు వచ్చారు అటువంటి పరిస్థితిలో అక్కడి జిల్లా కలెక్టరు, మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు చాల చక్కని ఏర్పాట్లు చేశారు. అన్నిరకాల సౌకర్యాలు కలుగజేశారు. ఆ సందర్భంలో మున్సిపల్ నిధులను చాల ఎక్కువగా ఖర్చు పెట్టడం జరిగింది దాదాపు ఖజానా ఖాళీ అయింది. అది అంతా విజయవాడ

కార్పొరేషను ఒకటే భరించవలసిన పని లేదు. రాష్ట్ర ప్రభుత్వ నుంచి కూడా దానికి కావలసిన మొత్తాన్ని ఇవ్వాలని ఆ బాపతు ఖర్చు తాలూకు ఇంకా రాష్ట్రప్రభుత్వం ఇవ్వవలసి ఉందని మాకు ఉన్న సమాచారం.

అటువంటి పరిస్థితి ఉంటె ఆ డబ్బును కను రిలీజ్ చేసినట్లయితే యింకాక చంద్రమౌళిగారు, ధనసూర్యావతిగారు యింకా అనేకమంది సభ్యులు వెలిబుచ్చిన సలహాలు, సూచనలు ఆ మున్సిపల్ కార్పొరేషన్‌కు యిప్పుడున్న పాలకవర్గం కాని అక్కడున్న చక్కటి మున్సిపలు యింజనీర్ సత్యనారాయణగారు వారే చేయగలుగుతారు. కనుక మీరు నిధులను రిలీజ్ చేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బి. చెన్న మల్లప్ప:—ఇది చరిత్రాత్మకమైన బిల్లు. ఎందుచేతనంటే ప్రతిపక్షాల చేత కూడా ఆమోదయోగ్యమైన బిల్లును మనము ప్రవేశ పెట్టినాము. మేము యీ బిల్లును సమర్థిస్తున్నాము. అయితే మేము మంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకురాదలచుకున్నాను. ఏదో కొత్త కాలనీలు కడుతున్నారు. అవి కొంత ప్రాంతం వరకే కాకుండా మనకు కావలసిన ఆ టౌన్ చుట్టూ ఫర్లాంగు లేక రెండు ఫర్లాంగులు కంప్లసరీగా ఎక్వైర్ చేసి అవి కట్టడం మంచిది. మంచినీటి కొరత ప్రతి చోట ఉంది. దీనిని కనీసం తీరిస్తే బాగుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్:— సభ్యులందరూ కూడా మంచి పనులు చేసినందుకు అభినందించారు. వారందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అయితే 2, 3 విషయాలలో కొంత విచారాన్ని కూడా వెలియజేశారు. ఆర్డినెన్స్ విషయంలో మా సభా నాయకులు చెప్పినట్లు క్రిందటి సెషన్‌లోనే యీ కాంప్రెహెన్సివ్ కార్పొరేషన్స్ బిల్లు మాదిరిగానే తీసుకు రావాలని ప్రయత్నం చేశాము. అంతకుముందే శ్రీ వెంకయ్యనాయుడుగారు, శ్రీ జయపాలరెడ్డిగారు విశాఖపట్నానికి ఆర్డినెన్స్ పెట్టినప్పుడు చెప్పినారు ప్రతిదానికి ఒక యాక్టు నేమిటి ఒక కాంప్రెహెన్సివ్ బిల్లు పెట్టినట్లయితే యూనిఫారమ్‌గా ఉంటుందని. దానిని యెంత ప్రయత్నం చేసినా ఫైనలైజ్ చేయలేకపోయినాము. అందువలన విజయవాడది కూడా పెట్టినాము. సరే సెషన్ అయిపోయింది. ఎలక్షన్స్ వస్తున్నాయి. So we decided to delink it from the Corporation Bill. ఒకసారి ఎలక్షన్ పెడితే మరల 5 సంవత్సరములకు చైర్మన్ ఎలక్టు అవుతారు. మధ్యలో కార్పొరేషన్‌ను చేసి వారిని తీసివేసి యిబ్బంది పెట్టడం మంచిది కాదని 5 సంవత్సరములు ఆగడం మంచిది కాదనే అభిప్రాయంతో, ప్రజాభిప్రాయం కూడా అట్లాగే ఉంది. సభ్యులందరూ వెల్‌కమ్ చేస్తూన్నారనే దానివల్ల ఆర్డినెన్సు పెట్టినాము. కాని యీ సభను అమర్యాద చేద్దామని కాని మరొక యే ఉద్దేశ్యం కాని కాదని మనవి చేస్తున్నాను. ఇకపోతే కృష్ణా పుష్కరాలకు యేదో రావలసి ఉందన్నారు కృష్ణా పుష్కరాలకు 50 లక్షల రూపాయలు దాకా గవర్నమెంటు యిచ్చా

మన్నారు. కాని మున్సిపల్ నిధుల నుంచి యెక్కువ ఖర్చు పెట్టారు. నిజమే. అది అంతరూ భరించవలసిందే. అయితే చెన్నారెడ్డిగారి పరిపాలనలో ఇస్తామని కాని యేదీ కూడా వ్రాసి ఉండలేదు తర్వాత యిస్తే జనరల్ ఫండ్స్ నుంచి యివ్వాలి కాని మున్సిపల్ ఫండ్స్ లేవు. అది ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తే బాగుంటుంది. వారేదైనా సహాయం చేస్తే బాగుంటుంది. ఎందుచేతనంటే మున్సిపాలిటీకి వనరులు చాలా తక్కువ. అని గవర్నమెంటు గ్రహించింది. ఇప్పుడు కేబినెట్ సబ్ కమిటీ ఒకటి వేశారు. ముఖ్యమంత్రిగారు....

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— జరిగిన కార్యక్రమం అంతా మున్సిపాలిటీ లోపల చెన్నారెడ్డిగారు వాయిదా వేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారికి వినతిపత్రం యిచ్చుకోమనడం అట్లా మాట్లాడడం సబబు కాదు. You are responsible for meeting those demands. ఇక్కడ నుంచి ఫండ్స్ యివ్వవలసిందే. కాని ముఖ్యమంత్రిగారికి దరఖాస్తులు పెట్టుకోమని చెప్పడం సబబుకాదు ఎందుచేతనంటే పుష్కరాలకు ఆంధ్రప్రదేశం నుంచి జనం అంతా అక్కడకు వస్తే విజయవాడ మున్సిపాలిటీ తరఫున అది యేమి చేసింది?

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :— ఇందులో రెండు విషయాలు ఉన్నాయి. ఒకటి విజయవాడకు సంబంధించినంతవరకు పుష్కరాల విషయం. కాని జనరల్‌గా అన్ని మున్సిపాలిటీలకు సంబంధించి వనరులు చాలా తక్కువగా ఉన్నాయి. వారి బాధ్యతలకు వనరులకు యెక్కడా సంబంధం లేదు. పుష్కరాల విషయం గవర్నమెంటుకు ప్రత్యేకంగా రిప్రజంట్ చేయవలసి ఉంటుంది. కాని వనరులను యింప్రూవ్ చేయడానికి ప్రత్యేకంగా విశాఖపట్టణం, విజయవాడ, హైదరాబాదు తర్వాత ముఖ్యమైనది. అందుచేత సబ్ కమిటీని ఒకటి వేశారు, వారు తర్వాత కొన్ని మంచి సలహాలు యిచ్చారు, దాని ప్రకారం వారికి వనరులు యింప్రూవ్ చేయడానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను.

Sri V. Sobhanadreeswara Rao:— Hon. Minister himself is convinced that good amount was spent by Vijayawada Municipality for Pushkaram arrangements. He should try to convince the Chief minister and the Cabinet and release the amount to enable it to take up further developmental programmes.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :— శోభనాద్రీశ్వరరావుగారు అర్థం చేసుకోవడం లేదు. నేను కార్పొరేషన్ ఒకటే. వారు యిస్తాను అంటే సంతోషమే. కాని యెట్లా తెచ్చుకోవాలనేది ఆలోచించాలి. అయితే గవర్నమెంటుకు సంబంధించినంతవరకు వారు రికగ్నైజ్ చేశారు. వారికి వనరులు తక్కువ ఉన్నాయి. అని అందుకే ఒక సబ్ కమిటీని వేశారు. వారు రికగ్నైజ్ చేశారు.

Sri P Janardhana Reddy:—Your Senior Minister is Capable.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :— వారి సిఫార్సుల ప్రకారం వనరులు యింకా యెక్కువ చేయడానికి అవకాశం ఉంటుంది. ఇకపోతే స్లమ్ యింప్రూవ్‌మెంటు యివన్నీ చెప్పారు. యాక్టు గురించి వచ్చినప్పుడు ఆ విషయం వివరంగా చెబుతాను. కానీ యిుద్ధప్రాతిక మీద యివి తీసుకుంటున్నామని మనవిచేస్తున్నాను. We want to make at least in some cities. ప్రత్యేకంగా

యిళ్ళు కట్టే పథకానికి రూ. 6,500 అట్లాగే ఒక్కొక్క సంవత్సరానికి రెండున్నర కోట్ల రూపాయలు యీ ఎన్విరాన్‌మెంటల్ స్కీము క్రింద ఒకదానికే పెడుతున్నాము. అందువల్ల స్లమ్ యేరియాస్‌ను నెగ్లెక్టు చేస్తున్నారనేది నిజం కాదు. వనరులు యిబ్బంది వలన కాని లేకపోతే యింకా యెక్కువగా చేయడానికి అవకాశం ఉండేది. ఏది యేమైనా యుద్ధ ప్రాతిపదిక మీద చేయబడుతోందని. మనవిచేస్తున్నాను. తర్వాత మేయర్ విషయంలో మరల నేను మనవిచేసేదేమిటంటే మనము కార్పొరేషన్ చేసేది విజయవాడ ఒకటే విశాఖపట్టణం, హైదరాబాదుకు ఉంది, అలాగే ఆల్ యిండియా మేయర్ కాన్ఫరెన్స్ వచ్చింది. ఈ కార్పొరేషన్స్ అన్నీ కూడా యూనిఫారమ్‌గా దీనిలో జరిగినాయి ఈ లోకల్ బాడీస్‌కు సంబంధించినంతవరకు పొలిటికల్ పార్టీలు కలుగ జేసుకోకుండా ఉంటే ఆరోగ్యకరంగా ఉంటుందనేది మా ధ్యేయం. కానిఆల్ ఇండియా బేసిస్ మీద ఈపరిధిలో పార్టీ బేసిస్ పెట్టవలసి వచ్చింది. కనుకనే రెలెక్టెంట్‌గా ఒప్పుకున్నాము. అంతేకాని యీ పార్టీ బేసిస్‌ను మేము యిన్‌క్లూడ్ చేయడం లేదు. అట్లాగే మేయర్ ది కూడా ఆల్ యిండియా బేసిస్ మీద వస్తుంది. ప్రత్యేకంగా విజయవాడలో వారిని యేదో కమిటీలో మెంబర్స్‌గా చేయాలని వారి డిగ్నిటిని తగ్గించాలనడం మంచిది కాదు ఇది ఆల్ యిండియా బేసిస్ మీద యూనిఫారమ్‌గా లింక్ చేయాలి. అందువల్ల వారిని దయచేసి యీ ఎమెండ్‌మెంట్‌ను విత్‌డ్రా చేసుకొని యీ బిల్లును యేకగ్రీవంగా పాస్ చేయాలని కోరుతున్నాను.

Sri V.Sobhanadreeswara Rao:—The most responsible Ministers of Government of Andhra Pradesh have warned the people of Vijayawada that the Government of Andhra Pradesh will not release the funds for development of Vijayawada if it elects non-congress people. నేనెందుకు చెబుతున్నానంటే ప్రజల్లో చాలా అపోహాలు మీ మంత్రులే కల్గించారు. వేరే రాజకీయ పార్టీలు కల్గించింది కాదు. దీనిని దయచేసి రిలీఫ్ చేయడానికి ఒక మాట చెబితే బాగుంటుంది.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :— ఇదొక అపోహ తప్పితే నిజం కాదు. నేను ఇంతకుముందు చెప్పినాను హైదరాబాద్ తర్వాత విశాఖపట్టణం, విజయవాడ చాలా ముఖ్యమైనదని. ప్రభుత్వం వీలైనంతవరకు అక్కడ సహాయం చేస్తుంది. ఏ పార్టీ అయినా ఉండనివ్వండి, యే మేయర్ అయినా ఉండనివ్వండి దానితో సంబంధంలేదు. వారి సంక్షేమమే మా ధ్యేయం. తప్పకుండా అట్లా చేస్తామని అపోహాలు యేమి పెట్టుకోవద్దు అని మనవి చేస్తున్నాను.

-00 p.m. శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : — విశాఖపట్టణములో ఏమి జరిగిందో ముఖ్య మంత్రి గారికి తెలుసు.

శ్రీ బి. రామారావు :—ఏ ఏ మునిసిపాలటీలను కార్పొరేషన్స్‌గా చేసేది వుందో చెప్పగలరా ?

శ్రీ ఎం. ఓంకార్ :— కౌన్సిల్ స్టాండింగ్ కమిటీ విషయంలో కొన్ని హామీలు యిచ్చారు. ఇక్కడ అదికూడా ఒప్పుకోకుండా పోతే ఎట్లా? కౌన్సిల్‌లో 8 మందికి ఇద్దరు అంగీకరించినట్లు నాకు తెలిసింది. నిజమేనా? ఏమి జరిగింది?

శ్రీ ఎస్. అల్వార్ దాస్ :— మేము యిచ్చిన అస్యూరెన్స్ ప్రకారం ఇచ్చాము 11వ తేది జి. ఓ. కూడా ఇస్యూ చేయడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ :— జి. ఓ. ఇస్యూ చేసినారు కాబట్టి నేను యిచ్చిన అమెండ్‌మెంట్స్‌ని ప్రెస్ చేయడం లేదు మీ దృష్టిలో ఏ ఏ మునిసిపాలిటీలను కార్పొరేషన్‌గా చేయాలనే ఉద్దేశముందో వివరిస్తారా? అందులో వరంగల్, గుంటూరు వుందా?

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :— క్రైటీరియాను బట్టి ఏది తృప్తిపరచునో అది అధికారరీత్యా ఏదయినా ఒక అవగాహనకు వచ్చేట్లు అనుకున్నారా? లేక పోతే లేదని చెప్పుకోండి. ఏదయినా క్యాబినెట్ ముందుకు రావాలి.

శ్రీ ఎం. ఓంకార్ :— మంత్రి గారు చర్చించారు. దయచేసి వారికి అనుమతి యివ్వండి.

శ్రీ ఎస్. అల్వార్ దాస్ :— 5 లక్షల జనాభా, 5 లక్షల ఆదాయము పెట్టాలని వుంది.

Mr. Deputy Speaker:—The question is .

That the Vijayawada Municipal Corporation Bill, 1981 be taken into consideration.

The motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker :—The question is:

Clauses 2 to 6 do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clauses 2 to 6 were added to the Bill.

Mr. Deputy Speaker:—There is one amendment given notice of by Sri M. Omkar, to Clause 7.

Sri M. Omkar:—Sir, I am not moving my amendment.

Mr. Deputy Speaker:—Alright. The question is:

Clause 7 do stand part of the Bill.

The motion was adopted and Clause 7 was added to the Bill.

Mr. Deputy Speaker :—The question is:

Clauses 8 to 12, 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clauses 8 to 12, 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri S. Alwardas :-Sir, I beg to move:

"That the Vijayawada Municipal Corporation Bill, 1981" be passed.

Mr. Deputy Speaker :-Motion moved.

The question is:

"That the Vijayawada Municipal Corporation Bill, 1981" be passed.

(Pause)

The motion was adopted and the Bill was passed.

6-05 p. m. Mr. Deputy Speaker :-The House now stands adjourned till 8-30 A.M. on 16th November, 1981.

(The House, then adjourned to meet again at 8-30 A.M. on Monday, the 16th November, 1981.